ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

హైదరాబాద్

24

మంగళవారం 29 ఆగస్టు 2017

సోమవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 27.1 | కనిష్ఠం 22.3 | వర్షసూచన

వయా.. సికింద్రాబాద్

'గంజాయ్' దారులు 2

(అడ్డగుట్ట)

ఇతర ప్రాంతాల నుంచి నగరానికి గంజాయి వచ్చేదీ, ఇక్కడి నుంచి ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్లేదీ సికింద్రాబాద్ స్టేషన్ ద్వారానే. మన పోలీసులకు అడపాదడపా దొరికేది కిలోలే. సరఫరా జరిగే మొత్తం మత్తు పదార్థం టన్నుల్లో ఉంటుంది. పోలీసులకు పట్టుబడేది కూడా.. గంజాయి మాఫియా ఇచ్చే డబ్బులకు ఆశపడే పేదలే! వందల కోట్ల గంజాయి స్మగ్లింగ్ కొందరికి 'సిరి'అయితే.. ప్రజారోగ్యానికి 'ఉరి' అవుతోంది.

ఇలా జరుగుతోంది..

- నలుపురంగు కవర్లలో స్మగ్లింగ్
- వాసన రాకుండా సెంట్ స్ప్రే
- విశాఖ నుంచి మెయిన్ సప్లై
- సరఫరా చేసే వారికి అసలు డాన్ ఎవరో తెలియదు
- వాట్సప్ ద్వారా ఆదేశాలు
- రైల్వే పార్సిల్స్ ద్వారా కూడా భారీఎత్తున రవాణా

వివరాలు 4

ప్రకంపనలు

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పీఠాలు కదులుతున్నాయి..కాదు కలెక్టర్ యోగితారాణా కదిలిస్తున్నారు. ఎనిమిది మంది తహసీల్దార్లు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సహా భారీ బదిలీలతో జిల్లా రెవెన్యూ యంత్రాంగంలో పెను ప్రకంపనలు మొదలు అయ్యాయి.

- సొంతంగా రిపోర్టు తయారు చేసుకున్న కలెక్టర్
- బాధ్యతలు స్వీకరించకముందే..
- రిపోర్టు ఆధారంగానే బదిలీలు
- త్వరలో మరో ఇద్దరు కీలక అధికారులపై కూడా..
- సీసీలను మరోచోటుకు కేటాయించిన యోగితా..
- ఇన్‌చార్జి ఏఓ గా డిప్యూటీ కలెక్టర్ రాధికారమణి

వివరాలు 9

హాట్ సీట్

- శంషాబాద్ ఏసీపీ స్థానానికి విపరీతమైన పోటీ
- నాలుగు నెలలు గడుస్తున్నా భర్తీ కాని స్థానం
- ముమ్మర ప్రయత్నాల్లో ఏసీపీలు
- అమాత్యుల చుట్టూ ప్రదక్షిణలు..!

2 లో

ఫలక్..వాక్!

ఫలక్‌నుమా ప్యాలెస్‌లో 'వాక్ ఫర్ ఎ కాజ్' కార్యక్రమంలో కాజల్ అగర్వాల్. ఉత్సాహంగా దివినోస్ లేడీస్ క్లబ్ సభ్యులు

ఫొటో ఫీచర్ 24

తిరుమల ఇన్‌ఫ్రా బిల్డర్‌పై కేసు నమోదు

- అనుమతి లేకుండా నాలా దారిమళ్లింపు

వివరాలు 11

ఆన్‌లైన్‌లో ఫైర్ ఎన్‌ఓసీ

వివరాలు 5

ప్రతి నీటి చుక్కకూ కచ్చితమైన లెక్క

10 లో

ఫలక్‌నుమా రూట్‌లో నిలిచిన రైళ్లు

మూడుగంటల పాటు ప్రయాణికుల నరకయాతన

వివరాలు 23

ఫ్లైఓవర్.. హెచ్‌ఎండీఏ నజర్

వివరాలు 10

రైళ్లలో ట్రాన్స్‌జెండర్స్ బెడద

- అడిగినంత డబ్బు ఇవ్వకపోతే వెకిలిచేష్టలే..
- అశ్లీలపు చేష్టలతో అందినకాడికి దోపిడీ
- అవమానం ఎదుర్కొంటున్న ప్రయాణికులు
- డబ్బులు ఇవ్వకుంటే అసభ్య ప్రవర్తన
- నిద్రలో ఉన్నా లేపుతారు.. ఇవ్వకుంటే చెంపదెబ్బలే
- జనరల్‌బోగీల్లో ట్రాన్స్‌జెండర్ల ఇష్టారాజ్యం

అడ్డగుట్ట: రైళ్లలో ట్రాన్స్‌జెండర్స్ బెడద రోజు రోజుకు పెరిగిపోతోంది.. గుంపులు గుంపులుగా రావడం..బెదిరించడం.. డబ్బులు డిమాండ్ చేయడం ఇవ్వకపోతే తిట్లపురాణం, అవమానాలు ఇవి రైళ్లో ప్రయాణికుల అవస్థలు. రాత్రి అయిందంటే చాలు ప్రయాణికుల్లో గుబులు.. సికింద్రాబాద్‌రైల్వే స్టేషన్ కేంద్రంగా ట్రాన్స్‌జెండర్ల ఆగడాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. వీరిపై అనేక సార్లు రైల్వే పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఆర్పీఎఫ్ పోలీసులు ఈ ఆగడాలు చూసీ చూడనట్లు వదిలేస్తున్నారంటూ ఆరోపణలు వస్తున్నాయి.

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి సాయంత్రం సమయంలో ఆంధ్రా వైపు వెళుతున్న ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లను టార్గెట్ చేసుకుంటున్న ట్రాన్స్‌జెండర్లు ప్రయాణికులపై దౌర్జన్యం చేస్తున్నారు. సికింద్రాబాద్ నుంచి కాకినాడకు వెళ్లే గౌతమి ఎక్స్‌ప్రెస్ రైళ్లో జనరల్ బోగిలో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. సికింద్రాబాద్ నుంచి గౌతమి ఎక్స్‌ప్రెస్ రైలు బయల్దేరిందంటే చాలు రైల్వే స్టేషన్ దాటి కొద్ది దూరం వెళ్లగానే ట్రాన్స్‌జెండర్లు ఇక రంగంలో దిగుతున్నారు. సికింద్రాబాద్ నుంచి ఒక బ్యాచ్ ఖాజీపేట్ వరకు వెళుతారు. ముఖ్యంగా జనరల్ బోగిలనే టార్గెట్ చేసుకుంటున్నారు. జనరల్‌బోగిలో మీద బెర్తుపై పడుకుంటున్న ప్రయాణికుల్ని మరీ నిద్ర నుంచి లేపి అడుక్కుంటున్నారు. డబ్బులు ఇవ్వకపోతే కిందికి దింపి ముద్దులు పెడుతూ వెకిలి చేష్టలకు పాల్పడుతున్నారు. బోగిలో ప్రయాణిస్తున్న మహిళా ప్రయాణికులు చూడలేకపోతున్నారు. ఇంతో అంతో ముట్టజెప్పందే వదిలిపెట్టడంలేదు. దాదాపు ఐదు నుంచి పదిమంది గ్రూపుగా ప్రయాణికుల జేబుల్ని ఖాళీ చేస్తున్నారు.

రిజర్వేషన్‌లోనూ బరితెగింపు

ఊరేళ్లేందుకు ప్రయాణికుడికి టికెట్ రిజర్వేషన్ దొరికితే చాలు హాయ్‌గా ఊరెళ్లొచ్చని అనుకుంటున్న ప్రయాణికులు చేదు అనుభవం ఎదురవుతోంది. సికింద్రాబాద్ నుంచి వెళ్లే గౌతమీ, శాతవాహన, నర్సాపూర్, మచిలిపట్నం, గోరక్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ట్రాన్స్‌జెండర్లు మరింత దోపిడీకి పాల్పడుతున్నారు. ప్రతి రైలుకు ముందు రెండు జనరల్ బోగీలు, వెనుక వైపు రెండు జనరల్ బోగీలు ఉంటాయి. సికింద్రాబాద్ నుంచి రైలు కదిలితే చాలు రైళ్లలో మాటు వేస్తారు. బలవంతపు వసూళ్లకు పాల్పడడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. వీటి ఆగడాలు భరించలేక ప్రయాణికులు ఇంటిముఖం పట్టిన సం దర్భాలు ఉన్నాయి. ఇక లాభం లేదనుకుంటున్న ప్రయాణికులు ఇంటి ముఖం పడుతున్నారు. జేబులో ఎంత డబ్బు ఉంటే చాలు అందినంత డబ్బు దోచుకుంటున్నారంటూ అనేక సార్లు రైల్వే పోలీసులు, ఆర్పీఎఫ్ పోలీసులకు ఫిర్యాదులు అందుతున్న అవే మి పట్టించుకోవడంలేదన్న విమర్శలు వస్తున్నాయి.

జరిమానాలకే పరిమితం చేస్తున్న పోలీసులు

ఫలక్‌నుమా నుంచి సికింద్రాబాద్ మీదుగా హైటెక్‌సిటీ వైపు వెళుతున్న ఎంఎంటీఎస్ రైళ్లలో హిజ్రాల బెడద ఉందంటూ అనేక సార్లు ఎంఎంటీఎస్ రైళ్లలో విధులు నిర్వహిస్తున్న ఆర్పీఎఫ్ హోంగార్డులు ప్రత్యేక్షంగా చూస్తున్నా ఏం చేయలేకపోతున్నారు. అయితే సికింద్రాబాద్ రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) పోలీసులు వారానికి రెండురోజులు స్పెషల్ డ్రైవ్ చేపడుతుంటారు. ఎంఎటీఎస్ రైళ్లలో టికెట్ లేకుండా ప్ర యాణిస్తున్న ట్రాన్స్‌జెండర్లను అదుపులోకి తీసుకుంటున్న ఆర్పీఎఫ్ పోలీసులు చిన్నచిన్న పెట్టీ కేసులు నమోదు చేసి రైల్వే కోర్టులో హాజరు పరుస్తూ చేతులు దులుపుకుంటున్నారు. కానీ ఎంఎంటీఎస్ రైళ్ల లో ట్రాన్స్‌జెండర్లు ప్రయాణికుల్ని బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై ఏనాడు కేసులు నమోదు చేయడంలేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ప్రయాణికుల్ని రక్షించాల్సిన ఆర్పీఎఫ్ పోలీసులు పట్టించుకోకపోతే వీరి బెడద రోజు రోజుకు పెరిగిపోతుందని కొందరు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఖాజీపేట్ టు సికింద్రాబాద్

ఖాజీపేట్ నుంచి సికింద్రాబాద్ వైపు వచ్చే భాగ్యనగర్, సిర్‌పూర్ కాగజ్‌నగర్, పుష్‌పుల్, ఇంటర్‌సిటీ వంటి రైళ్లలో ఖాజీపేట్‌లో ట్రాన్స్‌జెండర్లు రైలు ఎక్కుతారు. దారిపొడవునా జనరల్ బోగితో పాటు రిజర్వేషన్ బోగిలో నడుపుకుంటూ ట్రాన్స్‌జెండర్లు ప్రయాణికుల్ని వేధింపులకు పాల్పడుతున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు రైళ్లు రాకముందు ప్లాట్‌ఫాం చివరిలో దిగిపోతుంటారు. ప్లాట్ ఫాం నెంబరు 10 మీదుగా పోలీసులకు కంట పడకుండా బయటికి వెళ్లిపోతున్నారు. ప్లాట్‌ఫాం నెంబర్ 1లో రేతిఫైల్ బస్టాండు మార్గం మీదుగా ట్రాన్స్‌జెండర్లు పోలీసుల కంట పడకుండా జారుకుంటున్నారు. ఇప్పటికైనా ట్రాన్స్‌జెండర్ల బెదిరింపులను కట్టడి చేయాల్సిన బాధ్యత పోలీసులకు ఉందని ప్రయాణికులు అంటున్నారు.

రైల్వే యార్డులో సిద్ధమవుతారు..

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ శివారులో ఉండే రైల్వే యార్డు వద్ద ట్రాన్స్‌జెండర్లు కలుసుకుంటారు. రైల్వేస్టేషన్ ప్రధాన మార్గం మీదుగా లోపలికి రావాలంటే పోలీసులు పట్టుకుంటారని భావించి రైల్వే యార్డు మీదుగా ప్లాట్ ఫాం శివారులో నిలబడి రైలు కోసం ఎదురుచూస్తారు. ఎందుకంటే జనరల్ బోగి వెనుక వైపు ఉండడంతో జనరల్ బోగిలోకి ప్రవేశిస్తారు. ఇక పోతే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ రేతిఫైల్ బస్టాండు మార్గంలో కొంత మంది రైలు ఎక్కుతారు. ఇలా గ్రూపులు గ్రూపులుగా చాలా మంది ట్రాన్స్‌జెండర్లు ఎంచుకున్న రైళ్లు ఎక్కుతారు సికింద్రాబాద్ నుంచి ఉదయం వెళ్లే ఇంటర్‌సిటీ, తెలంగాణ, సిర్‌పూర్ కాగజ్‌నగర్, శతాబ్ధి, దానాపూర్ ఎక్స్‌ప్రెస్, గుంటూరు ఇంటర్‌సిటీ, సికింద్రాబాద్ కర్నూల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో వీరి గుంపుల వెకిలిచేష్టలు ఎక్కువగా ఉంటాయి.

మెట్రో రూట్లలో.. బస్సులపై ఆర్టీసీ నజర్..!

- ప్రయాణికుల అభిప్రాయ సేకరణ
- కాలనీలకు ప్రత్యేక సర్వీసులు
- డిపోల వారీగాప్రణాళికలు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 27 (ఆంధ్రజ్యోతి): నగరంలో మరికొన్ని నెలల్లో మెట్రో రైళ్ల పరుగులు పెట్టనున్న నేపథ్యంలో గ్రేటర్ ఆర్టీసీ మెట్రో రూట్లలో నడుస్తున్న బస్సులపై దృష్టి సారించింది. మె ట్రో కారిడార్‌లలో ప్రయాణికుల అవసరాల మేరకు ఆర్టీసీ బస్సులు నడిపించేలా రూట్‌మ్యాప్‌లు సిద్ధం చేస్తోంది. నవంబర్‌లో మొదటిదశలో అమీర్‌పేట నుంచి నాగోల్ వరకు, అమీర్‌పేట నుంచి మి యాపూర్ వరకు ప్రారంభం కానున్న మెట్రో రైలును దృష్టిలో పెట్టుకొని గ్రేటర్ ఆర్టీసీ అధికారులు కొత్త బస్ రూట్ మ్యాప్‌లు ఏర్పాటు చేసేందుకు సర్వేలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఎల్‌బీనగర్ నుంచి 760 బస్సులను నగరంలోని వివిధ మార్గాల్లో నడుపుతున్నామని, నవంబర్‌లో ప్రారంభమయ్యే మెట్రో రైలు ప్రభావం ఈ మార్గంపై పెద్దగా ఉండబోదని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం నాగోల్ నుంచి మియాపూర్ వరకు నేరుగా వెళ్లే బస్సులు 10కి మించిలేవు. మియాపూర్ నుంచి 940 బస్సులను వివిధ మార్గాల్లో ఆర్టీసీ నడుపుతోంది. ఈ మార్గంలో మెట్రో రైలు అమీర్‌పేట వరకే వెళుతుంది. ఆర్టీసీ బస్సులు మాత్రం అమీర్‌పేట మీదుగా నాంపల్లి, కోఠి, మెహిదీపట్నం, దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతాలకు వెళతాయి. ఈ మార్గంలోనూ మెట్రో రైలు వల్ల ఆర్టీసీ బస్సులపై పెద్దగా ప్రభావం ఉండబోదని ఆర్టీసీ అధికారులు అంటున్నారు.

ఆర్టీసీ రూట్ సర్వేలు..

మొదటి దశలో అందుబాటులోకి వస్తున్న మెట్రో రైళ్లతో పెద్దగా ఆర్టీసీ బస్సులకు ఇబ్బందులు లేకపోయినా భవిష్యత్‌లో మెట్రోరైళ్లు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే బస్‌రూట్లలో తీసుకురావాల్సిన మార్పులపై గ్రేటర్ ఆర్టీసీ క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహిస్తోంది. మెట్రో రూట్లలో తగ్గించిన బస్సులు కాలనీలు, ఇతర ప్రాంతాలకు ఏ రూట్లలో నడపాలనే విధంగా డిపోల వారీగా ఆర్టీసీ అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

మెట్రోస్టేషన్ల సమీపంలో..

మెట్రోస్టేషన్‌లకు 5నుంచి 8కి.మీ దూరం రేడియల్‌లో ఆర్టీసీ బస్సులు ప్రయాణికులను వారి గమ్యస్థానాలను చేర్చేలా కొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. మెట్రోస్టేషన్లకు సమీపంలోని కాలనీలు, బస్తీలకు బస్సులు నడిపించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

మెట్రో అధికారులతో కలిసి పనిచేస్తున్నాం

మెట్రో రైలు ప్రాజెక్టు అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ బస్సులు నడిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాం. నిర్మాణం పూర్తయిన మెట్రోస్టేషన్‌ల వద్ద ఆర్టీసీ బస్సుల కోసం పార్కింగ్ స్థలాలు కేటాయిస్తున్నాం. ఇప్పటి వరకు కొన్ని చోట్ల పార్కింగ్ స్లాట్‌లను కేటాయించాం. బస్సుబేలను ఏర్పాటు చేయాలని హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ అధికారులను కోరాం.

- పురుషోత్తం, గ్రేటర్ ఆర్టీసీ ఈడీ

ఆ 'సీటు' హాట్‌కేక్..!

- శంషాబాద్ ఏసీపీ స్థానానికి విపరీతమైన పోటీ
- నాలుగు నెలలు గడుస్తున్నా భర్తీ కానీ స్థానం
- ముమ్మర ప్రయత్నాల్లో ఏసీపీలు
- అమాత్యుల చుట్టూ ప్రదక్షిణలు..!

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): అది వీఐపీ జోన్.. నిత్యం వందలాది ప్రముఖులు రాకపోకలు సాగిస్తుంటారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ప్రాంతం కూడా.. అక్కడ ఏసీపీ కొలువంటే మాములుగా ఉండదు. స్వల్పకాలంలోనే ప్రభుత్వం దృష్టిలో ఇట్టే పడవచ్చు. అందుకే పదుల సంఖ్యలో ఉద్యోగులు ఆ స్థానానికి పోటీ పడుతుంటారు. ఆ స్థానం ఖాళీగా ఉందంటే.. మామూలు పోటీ ఉండదు. నాకంటే నాకని పైరవీలు చేస్తుంటారు అధికారులు. ఇంతకు ఆ స్థానం ఏదనుకుంటున్నారు.? అదే శంషాబాద్ ఏసీపీ..! విపరీతమైన పోటీ వల్ల నాలుగు నెలలుగా ఉన్నతాధికారులు ఆ స్థానాన్ని భర్తీచేయలేదు. ఎవరికీ ఆ స్థానాన్ని కేటాయించాలో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. జిల్లాల్లో పనిచేస్తున్న కొంతమంది ఆశపడుతుంటే కమిషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్న ఏసీపీలు ఉన్నతాధికారులను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఆ స్థానానికి అధికారుల చూపిస్తున్న ఆసక్తిని చూసి ఉన్నతాధికారులు ముక్కున వేలేసుకోవడం గమనార్హం.

పైరవీనే శరణ్యం..!

పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో పైరవీలు చేస్తేనే పదవులని కొంతమంది అధికారులు నమ్ముతారు. అందుకే డిమాండ్‌ను బట్టి పైరవీలు చేస్తుంటారు. పోటీ ఎక్కువగా ఉండటం.. ప్రభుత్వం దృష్టిలో త్వరగే పడే పోస్టింగ్ అయితే.. లక్షల్లో డబ్బు ముట్టజెప్పడానికి కూడా వెనకాడరు. పదవీ దక్కిన తర్వాత సులువుగా సంపాదించుకోవచ్చని వారు భావిస్తుంటారు. అందుకే శంషాబాద్ ఏసీపీ స్థానానికి ఎక్కడలేని పోటీ ఏర్పడింది. గతంలో ఏసీపీగా విధులు నిర్వహించిన అనురాధ అదనపు డీసీపీగా పదోన్నతి పొందారు. ప్ర స్తుతం ఆమె సైబరాబాద్ కమిషనరేట్ అడ్మిన్ విభాగంలో పనిచేస్తున్నారు. అప్పటి నుంచి అంటే నాలుగునెలలుగా శంషాబాద్ ఏసీపీ స్థానం ఖాళీగానే ఉంది. దీంతో మంత్రి, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేల వద్ద కొంతమంది అధికారులు క్యూ కడుతున్నారు.

కథ అడ్డం తిరిగింది..!

రాచకొండ క్రైం విభాగంలో పనిచేసే ఒక ఏసీపీ.. శంషాబాద్ స్థానం కోసం విశ్వప్రయత్నాలు చేశారు. సీఎం లెవల్లో పైరవీలు చేశారు. కొంతమంది మంత్రులను మచ్చిక చేసుకున్నారు. ఆయన అతి చూసి పోలీసు వర్గాలు కూడా పోస్టు ఖాయమనుకున్నాయి. కానీ అనుకోకుండా ఒక కేసులో ఇరుక్కున్నారు. మీర్‌పేట్‌లో సివిల్ తగదాలో తలదూర్చి అభాసుపాలయ్యాడు. అతడిపై కేసు కూడా నమోదైంది. దీంతో డీజీపీ ఆఫీస్‌కు అటాచ్ చేశారు ఉన్నతాధికారులు. ఆ తర్వాత అంతగా ప్రాధాన్యం లేని పోస్టును కేటాయించారు. దీంతో ఒక్కసారిగా శంషాబాద్ ఏసీపీ కోసం మిగతా అధికారులు పోటీలోకి వచ్చారు. ఎవరికి వారు ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. కమిషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్న కొందరు ఏసీపీలు లా అండ్ ఆర్డర్ మాత్రమే చేస్తామని భీష్మించినట్లు సమాచారం. ఇదిలా ఉంటే, ఉన్నతాధికారులు మాత్రం వీఐపీ జోన్ కావడంతో మంచి సామర్థ్యం ఉన్న అధికారినే శంషాబాద్ ఏసీపీగా నియమించాలని భావిస్తున్నారు. కొంత మందిని ఎంచుకున్నా స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రుల నుంచి వ్యతిరేకత వచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

మా సామాజిక వర్గానికే..!

శంషాబాద్ ఏసీపీ పోస్టుకు రెండు సామాజిక వర్గాల మధ్యే పోటీ ఉంది. అవి రెండు బలమైన సామాజిక వర్గాలు కావడంతో.. మిగతా అధికారులు ఆ స్థానం వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. ఆ సమీకరణల కారణంగా ఇతర ప్రాంతాలలో రెండేళ్లుగా లా అండ్ ఆర్డర్ ఏసీపీలుగా బాధ్యతలు నిర్వహిస్తున్న వారు కూడా ఆసక్తి కనబరుస్తున్నారు. సామాజిక వర్గాల దృష్ట్యా పోస్ట్ దక్కే అవకాశం ఉందని భావిస్తున్నారు. వారి సామాజిక వర్గాల్లోని బలమైన ప్రజా ప్రతినిధులు కలుస్తున్నారు. ఆ స్థానాన్ని ఇప్పిస్తే ఎలాంటి పనైనా చేసి పెడుతామని హామీ ఇస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. 'ఇంకెన్ని రోజులు ఈ విభాగా ల్లో పనిచేయాలి సర్. శంషాబాద్ ఏసీపీ పోస్టింగ్ ఇప్పించండి.' అని వేడుకుంటున్నారు. దీంతో శంషాబాద్ ఏసీపీగా ఏ అధికారిని నియమిస్తారో చూడాలి మరీ..!

తప్పని తిప్పలు..!

'శంషాబాద్ ఏసీపీ స్థానం ఖాళీఅయి 4 నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఎవరినీ కేటాయించలేదు. వీ ఐపీ జోన్ కావడం వల్ల శాంతి భద్రతల పరిరక్షణ..దెబ్బతినే ప్రమాదముంది. ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. అంతేకాదు శంషాబాద్, ఎయిర్‌పోర్ట్ ఠాణాల పరిధిలో అనేక సమస్యాత్మక ప్రాంతాలున్నాయి. వర్గాల పోరు కూడా అధికంగా ఉంది. ఏసీపీ లేకపోవడం వల్ల ఇన్‌స్పెక్టర్లకు కష్టంగా మారింది. సిబ్బంది కూ డా ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. చెప్పే వారే లే కుండా పోయింది.' అని ఒక సైబరాబాద్ ఉన్నతాధికారి ఆంధ్రజ్యోతితో అన్నారు. పోటీ విషయాలు చెప్పుకొచ్చారు.

వర్షాకాలం వచ్చిందంటే మహా నగరం పక్క చిత్రంలా ఉంటుంది. కాలనీలు, బస్తీలు రోజుల తరబడి నీట మునుగుతాయి. ముంపునకు గురైన ప్రతి సారీ హడావిడి చేసే అధికార యంత్రాంగం.. ఆ తర్వాత షరా మామూలే. గతేడాది ఏర్పడిన దుస్థితి నేపథ్యంలో నాలాలపై ఆక్రమణలు తొలగిస్తామని ప్రకటించారు. అధ్యయనం చేయించి... 12,182 ఆక్రమణలు ఉన్నాయని గుర్తించారు. మొదటి దశలో కొన్ని ప్రాంతాల్లో తొలగిస్తామని చెప్పారు. ఇటీవల వెస్ట్‌జోన్‌లో తొలి విడత తొలగింపు ప్రారంభించినా రెండు, మూడు రోజులు కూడా కొనసాగలేదు. దీంతో యథా వర్షం.. తథా ముంపు అన్నట్టు మారింది పరిస్థితి.

ఇటీవల కురిసిన వర్షాలకు జలమయమైన దీప్తిశ్రీనగర్

- నీట మునుగుతున్న శివారు ప్రాంతాలు
- గ్రీన్‌సిగ్నల్ వచ్చాకే పనుల ప్రారంభం
- ముంపు ముప్పును పట్టించుకోని జీహెచ్‌ఎంసీ
- వర్షం పడితే అంతే
- ఆది నుంచీ జీహెచ్‌ఎంసీ నిర్లక్ష్యం
- ముందుకు పడని విస్తరణ అడుగు
- పరిహారం చెల్లింపుపై అస్పష్టత
- సర్కారుకు సంస్థ లేఖ

నాడు బండారి.. నేడు దీప్తిశ్రీనగర్

సెప్టెంబర్ 21, 2016..

భారీ వర్షానికి బండారి లే అవుట్ నీట మునిగింది. మూడు, నాలుగు రోజుల పాటు అక్కడి ప్రజలు నీటిలోనే గడిపారు.

ఆగస్టు 25, 2017..

అత్యధికంగా 12.8 సెం.మీల వర్షపాతం నమోదవగా.. మియాపూర్‌లోని దీప్తిశ్రీనగర్ నీట మునిగింది. అక్కడా అదే దుస్థితి.

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి)

లేక్ సిటీగా ప్రసిద్ధిగాంచిన హైదరాబాద్‌లో ప్రధాన వరద ప్రవాహ వ్యవస్థ నాలాలు. అభివృద్ధి క్రమంలో చెరువులు, కుం టలు కనుమరుగైతే... నాలాలు ఆక్రమణకు గురయ్యాయి. దీంతో నీరు నిలిచే, దిగువకు ప్రవహించే పరిస్థితి లేక ఎక్కడికక్కడ నిలిచి పోతున్నాయి. ఈ దుస్థితికి చెక్ పెట్టేందుకు యుద్ధప్రతిపాదిన నాలాల విస్తరణ చేపడతామని జీహెచ్‌ఎంసీ ప్రకటించింది. ఇందులో భాగంగా మొదటి విడతలో రూ.230 కోట్లతో 16.6 కిలోమీటర్ల మేర ఉన్న 832 ఆక్రమణలు తొలగించాలని అధికారులు నిర్ణయించారు. వెస్ట్‌జోన్‌లోని పలు ప్రాంతాల్లో నాలాలను ఆక్రమించి నిర్మించిన ప్రహారి గోడలు, రేకుల ఇళ్లను కూల్చివేశారు. ఒకటి, రెండు రోజులు మాత్రమే కొనసాగిన ఈ ప్రక్రియ అర్ధాంతరంగా నిలిచిపోయింది. ప్రస్తుతం వర్షాలు వి స్తారంగా కురుస్తోన్న నేపథ్యంలో ఇప్పట్లో నాలాల పునరుద్ధరణ పనులు మొదలయ్యే అవకాశం లేదు. గతంలో మాదిరిగానే ఇప్పు డూ నాలాల విస్తరణ మూలన పడినట్టే. తాజాగా దీప్తిశ్రీనగర్ మునడానికి నాలా ప్రవాహ వ్యవస్థ సరిగా లేకపోవడమే కారణం. నాలాలను ఆక్రమించి అడ్డంగా భవన నిర్మాణాలు చేపట్టారు. వాటికి జీహెచ్‌ఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం అధికారికంగా అనుమతి ఇవ్వడం గమనార్హం. ఆ ప్రాంతం మీదుగా వెళ్లే నాలా అలైన్‌మెంట్‌పైనా అయోమయం ఏర్పడింది. గతంలో మాజీ ఎమ్మెల్యే నాలా అలైన్‌మెంట్ మార్పించాడని కొందరు చెబుతుండగా.. ప్రస్తుతం సెల్లార్ తవ్విన్ ప్లాట్ మీదుగానే నాలా ఉండేదని మరి కొందరు చెబుతున్నారు. 10 మీటర్లకుగాను కొన్ని చోట్ల కేవలం రెండు, మూడు మీటర్లు మాత్రమే నాలా ఉంది. దీంతో వర్షపు నీరు వెళ్లే పరిస్థితి లేక అపార్ట్‌మెంట్‌ల సెల్లార్‌లు, ఇళ్లలోకి చేరుతోంది.

ఆది నుంచీ నిర్లక్ష్యమే..

నాలాల విస్తరణ విషయంలో జీహెచ్‌ఎంసీ ఆది నుంచీ నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తోంది. పాలకులు చెప్పిన వెంటనే సర్వే.. నివేదికల రూపకల్పన.. ప్రతిపాదనల తయారీ.. అక్రమ నిర్మాణాల గుర్తింపు అంటూ హంగామా చేసే సంస్థ అనంతరం విస్తరణను విస్మరిస్తోంది. 'ఈసారి ఎట్టి పరిస్థితుల్లో వెనుకడుగు వేయొద్దు.. నాలాల విస్తరణ జరగాల్సిందే' అని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు, పురపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కే.తారకరామారావు పలుమార్లు ప్రకటించారు. అయినా పూర్తిస్థాయిలో అధికారులు రంగం సిద్ధం చేయలేదు. దాదాపు దశాబ్దంన్నర కాలంగా ఇదే పరిస్థితి. సీజన్ లాగానే ఈ అంశం వర్షాకాలంలో తెరపైకి వచ్చి అనంతరం కనుమరుగవుతోంది. దీప్తిశ్రీనగర్‌లో నాలాను విస్తరించాలంటే కొన్ని భవనాలు కూల్చివేయాల్సి వస్తుందని చెబుతున్నారు. ఈ క్రమంలో ఆదివారం ఆ ప్రాంతంలో పర్యటించిన మేయర్ బొంతు రామ్మోహన్, స్థానిక ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.

నీట మునిగిన బండారి లే అవుట్ (ఫైల్)

సర్కారుకు ప్రతిపాదనలు..

నాలాలపై ఆక్రమణల తొలగింపులో భాగంగా ఆస్తులు కోల్పోతున్న వారికి పరిహారం చెల్లింపుపై సంస్థకు సందేహం వచ్చింది. ప్రభుత్వ భూముల్లో ఇల్లు కట్టుకున్న వారికి పరిహారం ఇవ్వాలా..? వద్దా..? భూమి సర్కారుది కనుక కేవలం నిర్మాణ విలువ చెల్లిస్తే సరిపోతుందా..? ప్రైవేట్ స్థలాల్లో భవనాలు/ఇల్లు నాలాను ఆక్రమించి నిర్మిస్తే వారికి పరిహారం ఎలా చెల్లించాలి..? మురికివాడల్లో నివసించే వారికి ఎలాంటి ప్రత్యామ్నాయం కల్పించాలి..? అన్న దానిపై స్పష్టత కోరుతూ జీహెచ్ఎంసీ ఇటీవల సర్కారుకు లేఖ రాసింది. సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తరువాత తొలగింపు ప్రక్రియ షురూ చేస్తామని ఓ ఉన్నతాధికారి తెలిపారు. మొదటి విడతలో చేపట్టాలనుకున్న నిర్మాణాల విలువ అంచనా..? చెక్కులు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు.

JESUS PG COLLEGE
Temple Road, Keesara Mandal, Medchal Dist. - 501301.
(Approved by AICTE, Recognised by Govt. of TS and Affiliated to OU)
Applications are invited for admissions into SPOT Admissions & B-Category seats - 2017-18

Course	Seats in Spot-Category	Seats in B-Category
MBA	49 Seats	54 Seats

Eligibility: Minimum 50% marks in the qualifying Examination. Admissions are based on merit. Application form and instructions booklet can be obtained from office. For further details contact central office: **Hasvita Group of Institutions #H.No: 7-1-613/13, Tarun Towers, Ameerpet, Hyderabad-16. Ph: 9948211644.**

Sd/-
PRINCIPAL

HASVITA PG COLLEGE
Temple Road, Keesara Mandal, Medchal Dist. - 501301.
(Approved by AICTE, Recognised by Govt. of TS and Affiliated to OU)
Applications are invited for admissions into SPOT Admissions & B-Category seats - 2017-18

Course	Seats in Spot-Category	Seats in B-Category
MBA	69 Seats	72 Seats

Eligibility: Minimum 50% marks in the qualifying Examination. Admissions are based on merit. Application form and instructions booklet can be obtained from office. For further details contact central office: **Hasvita Group of Institutions #H.No: 7-1-613/13, Tarun Towers, Ameerpet, Hyderabad-16. Ph: 9948211644.**

Sd/-
PRINCIPAL

ఉన్నత చదువు కోసం ఆస్ట్రేలియా వెళ్లాలనుకుంటుండగా..

డీసీఎం ఢీకొని యువకుడి దుర్మరణం

సుమంత్ (ఫైల్)

బౌద్ధనగర్: ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఇద్దరు యువకులను సీతాఫల్‌మండి చౌరస్తాలో డీసీఎం ఢీకొట్టగా ఒకరు మృతి చెందగా.. మరొకరు గాయపడిన ఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి జరిగింది. సీతాఫల్‌మండికి చెందిన స్థానిక నాయకుడు వీసీ చంద్రశేఖర్ కుమారుడు వీసీ సుమంత్(21), మైలార్‌గడ్డకు చెందిన బాణాల అజయ్(22) స్నేహితులు. సుమంత్ డిగ్రీ పూర్తి చేశాడు. ఉన్నత చదువు కోసం వారంరోజుల్లో ఆస్ట్రేలియా వెళ్లనున్నాడు. ఇందుకు సంబంధించి వీసా కూడా వచ్చింది.ఆదివారం రాత్రి 11.45గంటల సమయంలో సుమంత్, స్నేహితుడు అజయ్‌ను ఇంటి వద్ద దింపటానికి ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. వేగంగా వచ్చిన డీసీఎం వీరి వాహనాన్ని ఓవర్‌టేక్ చేస్తూ ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన సుమంత్‌ను గాంధీ ఆస్పత్రికి తరలించగా.. మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. అజయ్‌కు స్వల్పగాయాలయ్యాయి. అతడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉస్మానియా ఆస్పత్రిలో షార్ట్ సర్క్యూట్

- నెఫ్రాలజీ విభాగంలో కాలిపోయిన ఏసీ
- ప్రాణభయంతో రోగులు, సహాయకులు, సిబ్బంది బయటకు పరుగు

అఫ్జల్‌గంజ్: ఉస్మానియా ఆస్పత్రి కులీకుతుబ్‌షా భవనం రెండో అంతస్తులో ఉన్న నెఫ్రాలజీ హెచ్‌వోడీ కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్‌తో ఏసీ కాలిపోయింది.పొగ వ్యాపించి మంటలు చెలరేగడంతో రోగులు, వారి సహాయకులు, సిబ్బంది బయటకు పరుగుతీశారు.ఆస్పత్రి పాలకవర్గం తెలిపిన వివరాల ప్రకారం.. నెఫ్రాలజీ హెచ్‌వోడీ డాక్టర్ మనీషాసహాయ్ సోమవారం మధ్యాహ్నం 1.30గంటల సమయంలో రోగులను పరిశీలించటానికి వెళ్లిన సమయంలో ఏసీలో మంటలు చెలరేగడంతో రౌండ్స్‌లో ఉన్న సూపరింటెండెంట్ జీవీఎస్ మూర్తి, ఆర్‌ఎంలోలు అంజయ్య, రఫి ఘటనా స్థలానికి చేరుకుని గౌలిగూడ అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు.ఫైర్ సిబ్బంది చేరుకుని కార్యాలయం అద్దాలు పగులగొట్టి కాలిపోయిన ఏసీనీ తొలగించారు. గంట తర్వాత పరిస్థితి అదుపులోకి వచ్చింది.

కిరోసిన్ పోసి నిప్పంటించిన భర్త

చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న భార్య

అడ్డగుట్ట: భార్యాభర్తల మధ్య చిన్నచిన్న గొడవలు... భర్తలో అనుమానం పెనుభూతమైంది. చేతిలో కిరోసిన్ డబ్బా... అగ్గిపెట్టె పట్టుకుని చంపేస్తానని భయపెడుతూ నిప్పంటించాడు భర్త. కాలిన గాయాలతో ఆమె కేకలు వేయగా స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్డగుట్ట కమ్యూనిటీహాల్ వెనుక హనుమాన్ దేవాలయం సమీపంలో ఉంటున్న కనకయ్య, అంజలి(35) భార్యాభర్తలు. కనకయ్య సికింద్రాబాద్ పాస్‌పోర్టు కార్యాలయం వద్ద బ్రోకర్‌గా పనిచేస్తున్నాడు. వీరికి త్రిష, వర్ష, మధుకర్ సంతానం. భార్యపై అనుమానంతో వారిద్దరి మధ్య నిత్యం గొడవలు జరుగుతున్నాయి. ఓ బంధువు చావుకు అతడు ఆదివారం వెళ్లి ఇంటికి వచ్చాడు. ఎక్కడికి వెళ్లారు.. తనను కూడా తీసుకెళ్లవచ్చు కదా అని ఆమె అడగగా... భార్యను విపరీతంగా కొట్టాడు. ఇద్దరి మధ్య మాటామాటా పెరగడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన భర్త కిరోసిన్‌ను భార్యపై పోసి నిప్పంటించాడు. తీవ్రంగా గాయపడిన ఆమెను స్థానికులు గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఎమ్మార్పీఎస్ మహిళా సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు జెరిపోతుల లత బాధితురాలిని పరామర్శించారు. భార్యను కడతేర్చబోయిన భర్తపై పోలీసులు కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బాధితురాలి వాంగ్మూలం సేకరించిన న్యాయమూర్తి

గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అంజలి నుంచి సికింద్రాబాద్ కోర్టు న్యాయమూర్తి వివరాలు సేకరించారు. తన చావుకు భర్తే కారణమని, ఒంటిపై కిరోసిన్ పోసి నిప్పంటించాడని బాధితురాలు న్యాయమూర్తికి వాంగ్మూలం ఇచ్చింది. తుకారాంగేట్ పోలీసులు కనకయ్యను అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు. మూడు నెలల క్రితం వరంగల్‌లో ఓ గ్రామానికి వెళ్లిన సమయంలో చిన్న గొడవ కారణంగా భార్య తల పగులగొట్టిన అతడిపై వరంగల్ సుబేదారి పీఎస్‌లో కేసు నమోదైంది. అంతకు ముందు వేధింపులకు గురిచేయడంతో బేగంపేట్ మహిళా పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టడంతో కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. కనకయ్యను కఠినంగా శిక్షించాలని బాధితురాలి సోదరి పోలీసులను కోరింది.

గంజాయి కేంద్రంగా సికింద్రాబాద్

● విశాఖ నుంచి ఢిల్లీకి రైళ్ల ద్వారా సరఫరా.. ● దొరకని సూత్రధారులు.. ● పట్టుబడుతున్న అమాయకులు

గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి (ఫైల్)

అడ్డగుట్ట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్తీలేని నగరంగా... డ్రగ్స్ (మత్తు)లేని మహానగర రహితంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని ప్రతిష్ఠాత్మకమైన నిర్ణయం తీసుకోవడంతో గంజాయి, డ్రగ్స్ విక్రయాలపై నగర పోలీసులు ఉక్కుపాదం మోపారు. హైద్రాబాద్‌లో గ్రడ్స్‌కు అలవాటుపడ్డ విద్యార్థులు పట్టుబడడం ఇదే మొదటిసారి. దీనికి బానిసైన వారు కొందరైతే... సాధారణ వ్యక్తులు గంజాయి పీల్చటానికి అలవాటుపడ్డారు. నగరంలో ఎన్నో ఏళ్ల నుంచి గంజాయి గుట్టుచప్పుడు కాకుండా సరఫరా అవుతున్నా పోలీసులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో మత్తు పదార్థాల విక్రయం ఒక్కొక్కటీ వెలుగులోకి వస్తోంది. నగరంలో గంజాయి విక్రయాలు ప్రస్తుతం తగ్గుముఖం పట్టినా.. సికింద్రాబాద్ మీదుగా ఇతర రాష్ట్రాలకు తరలివెళుతోంది. దాన్ని తరలిస్తున్న అమాయకులు జైలుకు వెళుతుంటే..సూత్రధారులు తప్పించుకుంటున్నారు. గంజాయి సరఫరా చేస్తున్నట్టు రైల్వే పోలీసులకు సమాచారం అందగా.. రెండు నెలల క్రితం వికారాబాద్‌లో ఎల్‌టీటీ రైలులో తనిఖీ చేయగా పెద్దమొత్తంలో సరుకు దొరికింది. పోలీసులకు పట్టుబడిన వారంతా 18 ఏళ్ల లోపు వారే. ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరమై గంజాయి సరఫరా చేస్తున్నారని దర్యాప్తులో తేలింది. డాన్‌లకు సంబంధం ఉండదని వెల్లడైంది.

రైళ్లలో ఇతర రాష్ట్రాలకు

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ బయట ఉన్న పార్శిల్ కార్యాలయం నుంచి ఇతర రాష్ట్రాలకు రైళ్ల ద్వారా గంజాయి సరఫరా అవుతున్నట్టు సమాచారం. ఆ కార్యాలయంలో ఆర్పీఎఫ్ పోలీసులు తనిఖీలు చేయడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.

ట్రాన్స్‌పోర్టులో...

హైద్రాబాద్‌కు రహస్యంగా చేరుతున్న గంజాయిని ఇతర జిల్లాలకు తరలించడానికి సూత్రధారులు ట్రాన్స్‌పోర్ట్‌ను ఎంచుకున్నారు. మహానగరంలో అనేక ట్రాన్స్‌పోర్టు కార్యాలయాలు ఉన్నా.. వాటి ద్వారా ఎలాంటి సరుకులు సరఫరా అవుతున్నాయో తెలుసుకునేందుకు పోలీసులు ఇప్పటి వరకూ ప్రయత్నించలేదు. ఎవరైనా సమాచారం ఇస్తేనే దాడిచేస్తున్నారు. గంజాయి ఎక్కడి నుంచి వస్తుంది... సూత్రధారి ఎవరనేది ఇప్పటి వరకూ ఎవరికీ తెలియదు. పార్శిళ్ల రూపంలో నగరం నుంచి ఇతర ప్రాంతాలకు సరఫరా అవుతున్నట్టు సమాచారం.

విశాఖ నుంచి సికింద్రాబాద్ మీదుగా ఢిల్లీకి

విశాఖపట్నం, పెరంబూర్, అసోం, యూపీ రాష్ట్రాల నుంచి ఢిల్లీకి గంజాయి తరలించేందుకు వ్యాపారులు రైళ్లను ఎంచుకుంటున్నారు. విశాఖపట్నం నుంచి ఢిల్లీ వెళ్లాలంటే సికింద్రాబాద్ స్టేషన్‌లో దిగాల్సిందే. ఇక్కడి నుంచి మరో రైలులో ఢిల్లీకి వెళుతున్నారు.

సరుకు వివరాలు వాట్సప్‌లో మెసేజ్

నలుపు రంగు కవర్లలో గంజాయి ప్యాక్ చేసి వాసన రాకుండా వాటిపై సెంట్ స్ప్రే చేసి విశాఖపట్నం, అసోం నుంచి ఢిల్లీకి తరలిస్తున్నారు. ఢిల్లీలో ఉన్న వ్యక్తికి సరుకు అప్పగిస్తే ఒక్కొక్కరికి రైలు టికెట్లు కాకుండా వెయ్యి నుంచి రెండువేల వరకు ఇస్తారు. సరఫరా చేస్తున్న వ్యక్తులు నిరక్షరాస్యులు.. ఆర్థికంగా వెనుకబడిన వారు. ఎంత గంజాయి పంపుతుంది.. రైలు బోగీ, సీటు నెంబర్లు ఢిల్లీలో అందుకునే వ్యక్తికి వాట్సప్‌లో మెసేజ్ వెళుతుంది. సూత్రధారి గంటకోసారి రైళ్లలో సరుకు తీసుకెళుతున్న వ్యక్తులకు ఫోన్ చేసి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటాడు. సరఫరా చేస్తున్న.. అందుకుంటున్న వ్యక్తికి సరుకు చేరుకునే వరకే సంబంధాలు ఉంటాయి. ఆ తరువాత సెల్‌ఫోన్లు స్విచ్చాఫ్‌లో ఉంటాయి. వాట్సప్ మెసేజ్‌ల ద్వారానే వ్యాపారం జరుగుతోంది.

గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి స్వాధీనం

ఢిల్లీ ఖాంజ్‌వాలా కర్లా ప్రాంతానికి చెందిన వికాస్(28) స్వీపర్‌గా పనిచేస్తున్నాడు. (ఈ ముఠాకు సూత్రధారి)అదే ప్రాంతానికి చెందిన రతన్‌దీప్(32) గాజులు దుకాణంలో పనిచేస్తున్నాడు. ఇదే ముఠాకు చెందిన ఉత్తరప్రదేశ్ సోనిపేట జిల్లా, బింద్రాలి గ్రామానికి చెందిన ప్రదీప్ (30), యూపీ తిలావ్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పప్పుచోరాసీయా(24) నలుగురు విశాఖపట్నంలో గోదావరి ఎక్స్‌ప్రెస్ ఎక్కారు. ఈ రైలు సికింద్రాబాద్ వరకే స్టాపు కావడంతో మరో రైలులో ఢిల్లీకి వెళతారు. గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకోగానే గంజాయి వాసన రావడంతో రైల్వే సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్, నాగేశ్వర్‌రెడ్డితో పాటు కానిస్టేబుల్ రమేష్‌ల బృందం ప్లాట్ ఫాం నెంబరు 2పై బ్యాగుల్ని తనిఖీ చేశారు. గంజాయి తీసుకొస్తున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని విచారించారు. వికాస్‌ను సూత్రధారిగా గుర్తించారు. పోలీసుల స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ. 1.5 లక్షలు ఉంటుందని రైల్వే ఇన్‌చార్జి ఎస్పీ రాజేంద్రప్రసాద్ చెప్పారు.

ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలులో 50 కిలోల పట్టివేత

ముంబైకి రైలులో గంజాయి సరఫరా చేస్తున్న ముగ్గురిని సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 50 కిలోల సరుకు స్వాధీనం చేసుకున్నారు. రైల్వే ఇన్‌చార్జి ఎస్పీ రాజేంద్రప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా పడ్వా, గెమ్లాపూర్ గ్రామానికి చెందిన జమున, కాంతమ్మ, ముట్టి ముంబై వెళ్లేందుకు విశాఖపట్నంలో ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలు జనరల్ బోగీలో ఆదివారం ఎక్కారు. అర్ధరాత్రి సమయంలో రైలు సికింద్రాబాద్ చేరుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్రయ్య, ఎస్‌ఐ ప్రమోద్‌కుమార్, నాగేశ్వర్‌రెడ్డి సిబ్బందితో జనరల్ బోగీలు తనిఖీ చేశారు. బెర్తుకింద దాచిపెట్టిన బాగుల్లో 50 కిలోల గంజాయి లభించింది. నిందితులను ముగ్గురినీ అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి సికింద్రాబాద్ రైల్వే కోర్టులో సోమవారం హాజరు పర్చారు.

లష్కర్‌లో గంజాయి విక్రయ కేంద్రాలు

- లాలాగూడ రైల్వేస్టేషన్ సమీపంలో గంజాయి విక్రయాలు గత ఏడాది జోరుగా సాగాయి. ప్రస్తుతం అక్కడి ఎలాంటి విక్రయాలు జరగడం లేదు.
- తిరుమలగిరి, లాలాపేట్, శాంతినగర్ రైల్వే బ్రిడ్జిల వద్ద విక్రయించేవారు. గంజాయి డాన్‌గా పేరున్న మహేందర్ ఇప్పుడు ఎక్కడున్నాడో పోలీసులకు తెలియదు.
- ఏడాది క్రితం సికింద్రాబాద్ ఆలుగడ్డబావి సమీపంలో రైలు పట్టాల వద్ద గంజాయి విక్రయం జరిగేది. పోలీసుల గస్తీ పెరగడంతో అక్కడ ఎవరూ విక్రయించడం లేదు.
- సికింద్రాబాద్ క్లాక్‌టవర్ సమీపంలో నగర శివారు ప్రాంతం నుంచి బైక్‌పై వచ్చిన ఓ వ్యక్తి గతంలో ఇక్కడ ఉద్యోగం కోసం ఫుట్‌పాత్‌పై నిలబడ్డ వారికి విక్రయించేవాడే. ఇప్పుడు కూడా చాటుమాటుగా వ్యాపారం సాగుతోంది. ఇక్కడ గంజాయి విక్రయిస్తున్నారనే సమాచారం పోలీసులకు లేదు.

తేదీ	పట్టుబడిన నిందితులు	గ్రామం
2017 మే 31న	16 ఏళ్ల బాలుడు	ఒడిశా ధర్మాపూర్ గ్రామం
2017 జూలై 6	విద్యార్థి(17),	ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రకాశం జిల్లా, అద్దంకి గ్రామం
2017 ఫిబ్రవరి 2	**కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి ఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు సరుకును స్వాధీనం చేసుకోగా.. నిందితులు పారిపోయారు**	
2017 జూలై 21	వికాస్(28), స్వీపర్	ఢిల్లీ, ఖాంజ్‌వాలా
2017 జూలై 21	దీప్(32)	గంగాసాగర్, ఢిల్లీ, ఖాంజ్‌వాలా
2017 జూలై 21	ప్రదీప్(30)	హర్యానా, సోనిపేట్ జిల్లా, బింద్రాలి గ్రామం
2017 జూలై 21	పప్పు చౌరాసియా(24)	ఉత్తరప్రదేశ్ సిద్ధార్థనగర్‌జిల్లా, గగాపూర్ గ్రామం
2017 జూలై 21	అజార్ ఖాన్(26)	ఢిల్లీ రతక్ పోలీస్‌స్టేషన్, మంగళ్‌పురి గ్రామం

హుక్కా సెంటర్‌పై పోలీసుల దాడి

హిమాయత్‌నగర్: నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న హుక్కా సెంటర్‌పై నారాయణగూడ పోలీసులు దాడి చేశారు. ఇన్‌స్పెక్టర్ బండారి రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం...నోమాన్ అనే యువకుడు హిమాయత్‌నగర్‌లో ఫిల్టర్ పేరుతో హుక్కా సెంటర్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడి చేశారు. నిర్వాహకుడితోపాటు మరో నలుగురిని అరెస్టు చేశారు. దాడి చేసిన సమయంలో సెంటర్‌లో ఉన్న కొంతమంది యువకులకు కౌన్సెలింగ్ ఇచ్చి.. హుక్కా పీల్చడం వల్ల కలిగి అనర్థాలను వివరించారు. నిబంధనలు ఉల్లంఘించి హుక్కా సెంటర్లు నిర్వహిస్తున్న నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు.

నాలాలోపడి వాచ్‌మన్ మృతి

కూకట్‌పల్లి: శక్తినగర్ వద్ద నాలాలోపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. జగద్గిరిగుట్ట శ్రీనివాసనగర్‌లో నివసిస్తున్న షేక్ బషీర్(65) కూకట్‌పల్లిలో ఓ ప్రైవేట్ ట్రావెల్స్ షెడ్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. సోమవారం ఉదయం కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువు సమీపంలో శక్తినగర్ వద్ద ఉన్న నాలాలో పడిపోయి చనిపోయి ఉన్నాడు. పారిశుధ్య కార్మికులు గుర్తించి కూకట్‌పల్లి పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ గోపీనాథ్ తెలిపారు.

ఎస్ఆర్‌నగర్ పీఎస్ పరిధిలో..

- ఫిర్యాదు అందిన గంటల్లోనే దర్యాప్తు ప్రారంభం
- పాపిలాన్ సీడాటా వెరిఫై అప్లికేషన్లతో నిందితుల గుట్టురట్టు
- కేసుల మిస్టరీ ఛేదింపులో పట్టుబిగుస్తున్న పోలీసులు

నేరాల అదుపు

సెంచరీ చోరీలు చేసిన మహ్మద్ సిద్ధిఖీ వేలిముద్రలు సేకరిస్తున్న క్రైమ్ పోలీసులు (ఫైల్)

సీడాటాతో క్షణాల్లో నేరస్థుల గుర్తింపు

హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సీడాటా అప్లికేషన్ నేరాల నియంత్రణకు రారాజులా పనిచేస్తోంది. కేవలం ఫోన్ నెంబర్ ఆధారంగా నిందితుల నేర జాబితాను బట్టబయలవుతోంది. సాధారణంగా రాత్రివేళ పోలీసులకు తారసపడే వారి ఫోన్‌నెంబర్‌ను సేకరించి ఈ అప్లికేషన్‌లో పోస్టు చేసిన వెంటనే అతడు నేరస్థుడు కాకపోయినప్పటికీ నేరాలు చేసే వారితో ఉన్న సంబంధం, ఎన్ని రోజుల నుంచి వీరికి పరిచయం ఉంది, నేరస్థుడికి దగ్గరి బంధువా, దూరపు చుట్టమా అనే వివరాలను వెల్లడిస్తుంది. విజయ్ డంబ్లీ అనే వ్యక్తిని ఇటీవల అదుపులోకి తీసుకున్న ఎస్ఆర్‌నగర్ క్రైమ్ పోలీసులు ఫోన్ నెంబర్ ఆధారంగా అతడిపై మహబూబ్‌నగర్, సైబరాబాద్, హైదరాబాద్ ప్రాంతాల్లో ఉన్న కేసులను వెలికితీశారు.

అమీర్‌పేట: నేరాల నియంత్రణ, నిందితుల పట్టివేత, చోరీ సొమ్ము రికవరీలో ఎస్ఆర్‌నగర్ పోలీసులు పట్టుబిగిస్తున్నారు. అందుబాటులోకి వచ్చిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ నేరాలు చేయడంలో ఆరితేరిన నిందితుల గుట్టును రట్టు చేస్తున్నారు. మూడేళ్ల క్రితం క్రైమ్ రేట్ విషయంలో నగరంలోనే ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ మొదటి స్థానంలో నిలిచింది. ఈ పోలీస్‌స్టేషన్ పరిధిలో గతంలో అంతర్రాష్ట్ర దొంగల ముఠా ఉదయం వేళ రెక్కీలు నిర్వహించి రాత్రివేళ ఇళ్లలోకి చొరబడి చోరీలకు తెగబడుతుండగా.. మరొక ముఠా పగటి వేళ ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న మహిళల మెడలో ఉన్న బంగారు గొలుసులను పల్సర్ బైక్‌లపై వచ్చి లాక్కుని పారిపోయిన ఘటనలు అనేకం.

మహారాష్ట్రకు చెందిన ఓ చైన్‌స్నాచర్ ఒకేరోజు ఎల్లారెడ్డిగూడలో ప్రారంభించి ధరమ్‌కరమ్‌రోడ్డు మీదుగా సిక్టీఫిటీ రోడ్డు సనత్‌నగర్ జెక్ కాలనీలో 8 చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడిన సంఘటనలూ ఉన్నాయి. తర్వాత కూడా వరుస చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతూ ఎస్ఆర్‌నగర్ పోలీసులకు సవాలు విసిరేవారు. దీనిని అధిగమించేందుకు పోలీసులు పలుచోట్ల గస్తీని పెంచి ప్రజల్లో అవగాహన కల్పించే పనిలో భాగంగా సీసీ కెమెరాల ఆవశ్యకతను వివరించారు. ఇందుకు పలు కాలనీ, బస్తీలవాసులు సహకరించడంతో అధునాతన హంగులతో కూడిన సీసీ కెమెరాల ఏర్పాటుకు సిద్ధమయ్యారు. వీటి సహకారంతో ఎంతోమంది నిందితులను ఎస్ఆర్‌నగర్ క్రైమ్ పోలీసులు గుర్తించి క్షణాల్లో పట్టుకోగలిగారు. ఇందులో అంతర్‌జిల్లా, రాష్ట్ర నిందితులు ఎందరో ఉన్నారు. నేడు అందుబాటులోకి వచ్చిన పాపిలాల్ (ఫింగర్ ప్రింట్స్) అప్లికేషన్, సీడాటా వెరిఫై అప్లికేషన్‌తో నిందితుల గుట్టును క్షణాల్లో రట్టు చేస్తున్నారు. నేరం చేసి తాను చేయలేదంటూ బుకాయించే ఘరానా దొంగల వివరాలను వెల్లడిస్తూ కంగుతినిపిస్తున్నారు.

క్రైమ్ రేట్ అధికంగా ఉండే ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో.. అందుబాటులోకి వచ్చిన ఆధునిక పరిజ్ఞానంవల్ల నేరాలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. నెలలో పదుల సంఖ్యలో, సంవత్సరంలో వందల సంఖ్యలో చైన్ స్నాచింగ్‌లు, ఇళ్లు, హాస్టళ్లలో జరిగే దొంగతనాలు తగ్గిపోయాయి. 2015 నుంచి నేటి వరకు రెండే చైన్‌స్నాచింగ్‌లు జరగడం గమనార్హం.

కేసుల బట్టబయలు

గతంలో నిందితుల నుంచి నిజాలు రాబట్టాలంటే తమదైన పద్ధతిలో విచారించడం, వేలిముద్రలు సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌లకు పంపించడం, నివేదిక రావడానికి రోజులు సమయం పట్టేది. కరుడుగట్టిన నిందితుల నుంచి చోరీ సొత్తును రికవరీ చేయాలంటే పోలీసులకు తలప్రాణం తోకకు వచ్చేది. విచారణలో భాగంగా దొంగలను చితకబాదినా.. కొంతమంది తాము చోరీ చేయలేదంటూ బుకాయించేవారు. నేడు అందుబాటులోకి వచ్చిన వెరిఫై అప్లికేషన్ వీరి నేరాల గుట్టు రట్టు చేస్తోంది. అబ్రహార్ అనే వ్యక్తి స్నేహితుడితో కలిసి మధురానగర్‌లో ఇటీవల చైన్ స్నాచింగ్ చేసిన ఘటన సీసీ పుటేజీలో లభించింది. అతడిని ఎస్ఆర్‌నగర్ క్రైమ్ డీఐ సతీష్ గంటల వ్యవధిలో అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి ఫోన్ నెంబర్‌ను ఈ అప్లికేషన్‌లో జోడించాడు. 2008లో చైన్ స్నాచింగ్ చేసినట్టు సెకన్లతో సహా డెస్క్ స్ర్కీన్‌పై ప్రత్యక్షమైంది. కంగుతిన్న అబ్రహార్ నేరం చేసినట్టు అంగీకరించాడు. నేరస్థులపై దేశంలో ఏయే రాష్ట్రంలో ఎన్ని కేసులున్నాయనేది వెరిఫై అప్లికేషన్ ద్వారా బట్టబయలవుతోంది. ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎస్ఆర్‌నగర్ పోలీసులు విరివిగా ఉపయోగించుకుంటూ నేరాలు చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్నారు. అమీర్‌పేటలో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో దొంగతనం చేసేందుకు వెళ్లిన మహ్మద్ సిద్ధిఖీని సీసీ పుటేజీ ఆధారంగా అదుపులోకి తీసుకున్నారు. అతడి ఫోన్ నెంబర్‌ను అప్లికేషన్‌లో నమోదు చేయగా.. సెంచరీ చోరీలు చేసినట్లు వెల్లడైంది. ఈ సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నిందితుల గుట్టును ఎస్ఆర్‌నగర్ పోలీసులు రట్టు చేస్తున్నారు.

[క్రైం పాయింట్]

నిందితులను ఒకే రోజులో గుర్తించి చోరీ సొమ్మును రికవరీ చేశారు. ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోరీలు చేస్తే దొరికిపోతామన్న భావన రావడంతో అటువైపు రావడానికి దొంగలు జంకుతున్నారు.

పాపిలాన్ అప్లికేషన్‌లో

8 లక్షల నిందితుల ఫింగర్ ప్రింట్లు

నేరస్థుల పట్టివేతకు పాపిలాన్ (ఫింగర్ ప్రింట్) అప్లికేషన్ పోలీస్ శాఖకు ఎంతో ఉపయోగపడుతోంది. హైండ్ హెల్డ్ బయోమెట్రిక్ ఐడీ టెర్మినల్ పేరుతో తెలుగు రాష్ట్రాల్లో 8 లక్షల నిందితులకు సంబంధించిన ఫింగర్ ప్రింట్లను ఇందులో పొందుపరిచారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించకుండా పెట్రోలింగ్ కార్ కానిస్టేబుళ్లు వీరి ఫింగర్ ప్రింట్ సేకరిస్తే నేరస్థుడా.. కాదా అనేది అక్కడే తెలిసిపోతుంది. ఉదాహరణకు... ఎస్ఆర్‌నగర్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న దినేష్‌కుమార్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని అతడి ఫ్రింగర్ ప్రింట్లు తీసుకోగా.. పాత నేరస్థుడిగా పాపిలాల్ అప్లికేషన్ బట్టబయలు చేసింది. ఇతడి స్వస్థలం కడప జిల్లా, ఓబులవారిపల్లె. దినేష్‌కుమార్‌రెడ్డిపై ఐపీసీ 457, 380 సెక్షన్ల కింద కేసులు నమోదైనట్టు ఫింగర్ ప్రింట్ వల్ల వెల్లడించింది.

భానుచందర్ అనే సెల్‌ఫోన్‌ల దొంగ పది రోజుల క్రితం బాపునగర్‌లో ఓ హాస్టల్‌లో చొరబడగా.. పట్టుకుని ఎస్ఆర్‌నగర్ పోలీసులకు అప్పగించారు. అతడి ఫింగర్ ప్రింట్లను సేకరించగా.. నేర జాబితా బయట పడింది. ఈ విషయమై నిందితుడిని ప్రశ్నించగా.. వాస్తవమేనని అంగీకరించాడు. అనుమానిత ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించేటప్పుడు పాపిలాన్ అప్లికేషన్‌తో నేరస్థులను గుర్తిస్తున్నారు.

వ్యక్తిగత అవసరాల నిమిత్తం రాత్రివేళ ప్రయాణించే వారి ఫింగర్ ప్రింట్లను తీసుకుంటే... నేరస్థులు కాదని ఫింగర్ ప్రింట్ నాట్ మ్యాచ్ అనే జవాబును ఈ అప్లికేషన్‌లో క్షణాల్లో ఇచ్చేస్తుంది. దీంతో అమాయకులకు పోలీసుల వేధింపుల నుంచి ఊరట కలుగుతుండగా... పోలీస్‌శాఖకు కూడా సమయం వృథా కావడం లేదు.



పాత నేరస్థుడు దినేష్ కుమార్ రెడ్డి డాటా

ఆన్‌లైన్‌లో ఫైర్ ఎన్ఓసీ

అందుబాటులోకి సేవలు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్(ఈఓడీబీ)లో జీహెచ్ఎంసీ మరో ముందడుగు వేసింది. అగ్నిమాపక నిరభ్యంతర పత్రాల జారీని సోమవారం ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకువచ్చారు. దరఖాస్తు నుంచి ఆమోదం వరకు అన్నీ ఆన్‌లైన్‌లోనే. జీహెచ్ఎంసీ వెబ్‌సైట్ www.ghmc.gov.inలోకి వెళ్లి ఫైర్ ఎన్ఓసీ ఆప్షన్ ద్వారా నిరభ్యంతర పత్రం పొందవచ్చు. పట్టణ ప్రణాళికా నిబంధనల ప్రకారం నివాస కేటగిరీలో 18 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తున్న భవనాలకు ఫైర్ ఎన్ఓసీ అవసరం. కమర్షియల్ కేటగిరీలో 15 మీటర్ల ఎత్తు దాటిన భవనాల్లో అగ్నిమాపక చర్యలు తప్పనిసరి. ఎత్తుతో సంబంధం లేకుండా పాఠశాలలు, కళాశాలలు, ఫంక్షన్ హాళ్లు, ఆస్పత్రులు, రెస్టారెంట్‌లు కొనసాగే భవనాలకు ఎన్ఓసీ తీసుకోవాలి. 15 మీటర్ల వరకు ఎత్తున్న భవనాలకు మాత్రమే ఫైర్ ఎన్ఓసీ జారీ చేసే అధికారం జీహెచ్ఎంసీకి ఉంది. చదరపు మీటర్‌కు రూ.10 చొప్పున ఫైర్ ఎన్ఓసీ రుసుము చెల్లించాల్సి ఉంటుంది. సెల్లార్‌తో సహా మొత్తం భవనం విస్తీర్ణం లెక్కలోకి వస్తుంది. 15 మీటర్ల కంటే ఎత్తైన భవనాలకు ఫైర్ డైరెక్టర్ జనరల్ నుంచి నిరభ్యంతర పత్రం తీసుకోవాలి. డాక్యుమెంట్లు అన్నీ సక్రమంగా ఉంటే ఏడు రోజుల్లో ఎన్ఓసీ జారీ చేస్తారు. షార్ట్ ఫాల్ (జతపర్చని డాక్యుమెంట్లు)సమాచారం మొబైల్ నెంబర్‌కు ఎస్ఎంఎస్ రూపంలో వస్తుంది. ఆ పత్రాలు సమర్పించిన వెంటనే ఫైల్ ప్రాసెసింగ్ ప్రారంభమవుతుంది.

కామన్ అప్లికేషన్‌తో...

నిర్మాణపరమైన అనుమతుల నుంచి ఫైర్, ఇరిగేషన్, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా తదితర విభాగాల ఎన్ఓసీ వరకు అన్నింటికీ ఒకే దరఖాస్తును అందుబాటులోకి తీసుకురానున్నారు. కామన్ అప్లికేషన్ పేరిట అన్ని శాఖల సేవలు పొందేలా దీనిని తీర్చిదిద్దుతున్నారు. ఈ అప్లికేషన్‌తో ఫైర్ ఎన్ఓసీ కూడా పొందే వెసులుబాటు ఉంటుంది. ఇది కేవలం కొత్త నిర్మాణాలకు మాత్రమే వర్తిస్తుంది. పాత భవనాల యజమానులు ఎన్ఓసీ తీసుకోవాలంటే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సిందే.

లాటరీ పేరుతో డాక్టర్‌కు మోసం

- రూ.4.5 కోట్లు గెలుచుకున్నారంటూ ఫోన్
- నమ్మించేందుకు ఆర్బీఐ ఏటీఎం కార్డు
- మాయలో పడి ఖాతాలో 22 లక్షలు జమ
- ముగ్గురు నైజీరియన్లు సహా నలుగురి అరెస్టు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): మీ సెల్ నంబరుకు లాటరీ తగిలిందని ఫోన్లు, మెసేజ్‌లు వస్తుంటాయి. నమ్మించేందుకు మోసగాళ్లు ఎన్ని ఎత్తులైనా వేస్తారు. మరి.. వారి మాటల ఉచ్చులో పడితే? ఆ నష్ట తీవ్రత ఏస్థాయిలో ఉంటుందనేందుకు ఈ ఘటనే ఓ ఉదాహరణ. ఆయనో వైద్యుడు. “మీరు రూ. 4.5 కోట్ల విలువైన సామ్‌సంగ్ లాటరీ గెల్చుకున్నారు. కొంతమొత్తం చెల్లిస్తే..ఆ సొత్తంతా మీ సొంతం” అంటూ ఓ వ్యక్తి ఫోన్‌చేసి చెబితే ఆ వైద్యుడు గుడ్డిగా నమ్మాడు. వారు అడిగినంత దఫదఫాలుగా మొత్తంగా రూ.22 లక్షలు చెల్లించాడు. గడువు ముగిసినా లాటరీ డబ్బు రాకపోవడం.. ఫోన్ చేసినా ఎవరూ స్పందించకపోవడంతో మోసపోయానని తెలుసుకుని పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు ముగ్గురు నైజీరియన్లు గౌజ్ అరిస్టిడే, ఒమికే ఎరిక్, ఒకిరేకు టొచికువు సహా ఢిల్లీకి చెందిన ఆనంద్ నగేషియా అలియాస్ అశిష్ పటేల్‌ను సైబర్ క్రైం అధికారులు సోమవారం అరెస్టు చేశారు. నిందితులు నలుగురి నుంచి నాలుగు ల్యాప్‌టాప్‌లు, పది మొబైల్ ఫోన్లు, పెన్ డ్రైవ్‌లు, వారి పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకున్నారు.

ఏసీపీ జయరాం తెలిపిన వివరాల ప్రకారం.. సైబరాబాద్‌కు చెందిన ఓ డాక్టర్‌కు రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్స్ ఆఫీసర్‌నంటూ ఆశిష్ పటేల్ అనే వ్యక్తి ఫోన్ చేసి పరిచయం చేసుకున్నాడు. మీరు సామ్‌సంగ్ లాటరీ గెలుచుకున్నారని మాయమాటలు చెప్పాడు. ఆ డాక్టర్‌ను నమ్మించడానికి అతడి పేరుతో ఉన్న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎం కార్డును పంపించాడు. అందులోంచి రూ. 500ను విత్‌డ్రా చేసుకోవాలని చెప్పాడు. చెప్పినట్టే డబ్బులు రావడంతో డాక్టర్ అతడి మాటలు నమ్మాడు. లాటరీ డబ్బు వస్తుందని పలు ధఫాలుగా మొత్తం రూ. 21.95 లక్షలను వారు చెప్పిన ఖాతాలో జమజేశాడు.

బాధితుడు నగదు జమచేసిన బ్యాంకు ఖాతాలు, కాల్ డేటా రికార్డ్స్, మొబైల్ నంబర్ల ఆధారంగా మోసం ఢిల్లీ కేంద్రంగా జరిగినట్లు పోలీసులు గుర్తించారు. ప్రధాన నిందితుడు గౌజ్ అరిస్టిడే.. కొందరితో ముఠాగా ఏర్పడి ఇలా ఎన్నో మోసాలకు పాల్పడ్డాడని, దర్యాప్తులో మరికొందరి బాధితుల పేర్లు తెలిసే అవకాశం ఉందని ఏసీపీ జయరాం అన్నారు.

డెయిలీ డైరీ
daily dairy

ఆప్కో చేనేత వస్త్ర ప్రదర్శన

హుడా కమ్యూనిటీ హాల్ వనస్థలిపురంలో... చేనేత వస్త్ర ప్రదర్శన (ఈ నెల 31 వరకు)

త్యాగోపనిషత్ - సప్తాహ యజ్ఞం

త్యాగరాజస్వామి 250వ జయంతి సందర్భంగా... కళాజ్యోతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మంగళగిరి ఆదిత్యప్రసాద్‌తో పంచరత్న కీర్తనల వివరణము(మొదటి భాగం)పై సప్తాహ యజ్ఞం - గుండు హనుమంతరావు కళావేదిక, త్యాగరాయ గానసభ (చిక్కడపల్లి) సా. 6 నుంచి రాత్రి 8. అతిథి: డాక్టర్ రాధాసారంగపాణి (ప్రొ.తెలుగు విశ్వవిద్యాలయం) (2వ తేదీ వరకు)

సినీ గీతాలు



'కళావేంకట దీక్షితులు కళావేదిక' ఆడిటోరియం ప్రారంభోత్సవం సందర్భంగా త్యాగరాయ గానసభ(చిక్కడపల్లి) సా. 6 'సినీగీతాలు'... (రేపటి వరకు)

జానపద కవి - గాయక సమ్మేళనం

త్యాగరాయ గానసభ, జీయస్ రామకృష్ణ మిత్ర మండలి సంగీత సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో... అంతర్జాతీయ జానపద దినోత్సవం సందర్భంగా 'జానపద కవి - గాయక సమ్మేళనం' - కళాసుబ్బారావు కళావేదిక(చిక్కడపల్లి) సా.5

ఉద్యాన మహోత్సవం

నగరవాసులు ఇంటి పైకప్పులో కూరగాయలు, పండ్లు, పూలు పండించే పద్ధతులపై అవగాహన, ఇళ్ల ముందు ఉద్యానవనాలను ఏర్పాటుచేసే విధానంపై ప్రదర్శన - నెక్లెస్ రోడ్(పీపుల్స్‌ప్లాజా)లో ఉ. 11 నుంచి.. (ఈ ప్రదర్శన 31 వరకు)

తెలుగు భాషా సాహిత్య సేవలో ఆకాశవాణి

సాహిత్య అకాడమీ, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో 'తెలుగు భాషా సాహిత్య సేవలో ఆకాశవాణి' అంశంపై సదస్సు - కాన్ఫరెన్స్ హాల్, రవీంద్రభారతిలో ఉ. 10 నుంచి సా. 5 వరకు. అతిథిగా కేవీ రమణాచారి పాల్గొంటారు.

ట్రెండ్జ్ ఎగ్జిబిషన్

శారీస్, జువెలరీ, హోమ్ డెకర్స్, కిడ్స్ వేర్ - ఎన్.కన్వెన్షన్, శిల్పారామం ఎదురుగా ఉ. 9.30 నుంచి రా. 9 వరకు

ఆర్ట్ ఫెస్ట్

'టెంపెరా' ది ఆర్ట్ ఫెస్ట్.. చారిటీ ఆర్ట్ షో - వివంతా (బేగంపేట్) ఉ.11 నుంచి సా. 7. (రేపటి వరకు)

గిడుగు రామమూర్తి పంతులు జయంతి

గిడుగు రామమూర్తి పంతులు జయంతి ఉత్సవం సా.6గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో. జస్టిస్ చల్లా కోదండరాం ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ప్రభాకర్ జైని, జి.లక్ష్మీ నరసయ్య, శిఖామణి తదితరులు పురస్కారాలు అందుకుంటారు. బి.చంద్రకుమార్, నాళేశ్వరం శంకరం, వై.ఎస్.ఆర్. శర్మ, బైస దేవదాస్ పాల్గొంటారు.

పెయింటింగ్స్

గణేషా పెయింట్స్: స్టేట్ గ్యాలరీ ఆఫ్ ఆర్ట్, రోడ్ నెం.1 (మాదాపూర్) ఉ. 11 నుంచి సా. 7. (ప్రదర్శన... రేపటి వరకు)

ఐలమ్మ ఆర్ట్ గ్యాలరీ: సుందరయ్య విజ్ఞానకేంద్రంలో.. ఆర్టిస్ట్ ఎల్.నరేందర్ చిత్రించిన ఆర్ట్స్ ప్రదర్శన - మ. 12 నుంచి రా. 8 వరకు.

30, 31 తేదీల్లో

సినారె సాహిత్యంపై జాతీయ సదస్సు

శతాబ్ది ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఈ నెల 30, 31 తేదీల్లో ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల రూమ్ నెం.57లో సి.నారాయణరెడ్డి సాహిత్యంపై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నది. రేపు ఉ.10గం.ల నుంచి సదస్సు ప్రారంభమవుతుంది. ప్రారంభ సమావేశంలో అతిథులుగా రామచంద్రం, ఎన్.గోపి, టి.పాపిరెడ్డి, ఎస్వీ సత్యనారాయణ, ముగింపు సభలో నందిని సిధారెడ్డి పాల్గొంటారు. ఎండ్లూరి సుధాకర్, రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి, బన్న అయిలయ్య, జి.బాల శ్రీనివాసమూర్తి, సి.కాసీం, ఎస్.రఘు తదితరులు పత్ర సమర్పణ చేస్తారు.

మీ సభలు, సమావేశాలకు సంబంధించిన సమాచారం, ఆహ్వాన పత్రికలు పంపవలసిన చిరునామా:
వాట్సప్ నెం. 9985411079, citybureau@andhrajyothy.com

ఇన్ఫర్మేషన్ పాయింట్స్

విద్యుత్‌శాఖలో కార్మికులకు అందని జీతాలు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌శాఖలో కార్మికులకు జూలై నెల జీతాలు ఇంకా అందలేదు. జీఎస్టీపై విద్యుత్ అధికారుల్లో పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. డిస్కం ఉన్నతాధికారులు జీతాలివ్వాలని అదేశించినా క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారులు ఆలస్యం చేస్తున్నారని యూనియన్ల నాయకులు అంటున్నారు. గ్రేటర్‌జోన్ పరిధిలో సుమారు 2వేల మందికి పైగా జీతాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్‌అధికారుల్లో సమన్వయ లోపం కారణంగానే జీతాలు సరిగా అందడం లేదని తెలంగాణ విద్యుత్‌కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి కార్మికుల జీతాలు వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

యూజీ కోర్సుల్లో కౌన్సెలింగ్ ప్రారంభం

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయంలో అగ్రికల్చర్, వెటర్నరీ, ఉద్యాన డిగ్రీ కోర్సుల ప్రవేశాల కౌన్సెలింగ్ సోమవారం ప్రారంభమైందని వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.సుధీర్‌కుమార్ తెలిపారు. ప్రొఫెసర్‌జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో బీఎస్సీ అగ్రికల్చర్, బీవీఎస్సీ, బీఎస్సీ హార్టికల్చర్ కోర్సులకు సంయుక్తంగా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కౌన్సెలింగ్‌ను రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.సుధీర్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ పరీక్షలు నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీధర్, ఉద్యాన విశ్వవిద్యాలయం అధికారి డాక్టర్ రావే చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'ఉద్యోగుల పాత పెన్షన్ స్కీంను పునరుద్ధరించాలి'

నాంపల్లి: ప్రపంచ బ్యాంక్ షరతులకు తలొగ్గి.. ఏకపక్షంగా ఉద్యోగులకు పెన్షన్ హక్కును కేంద్రం రద్దుచేసిందని నగర టీఎన్జీవో శాఖ అధ్యక్షుడు రాయకంటి ప్రతాప్ పేర్కొన్నారు. సోమవారం నాంపల్లిలోని నగర టీఎన్జీవో కార్యాయలంలో ఆయన విలేకరులతో సమావేశంలో మాట్లాడుతూ తమిళనాడు, పశ్చిమ బెంగాల్, త్రిపుర, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో సీపీఎస్‌ను రద్దు చేసి అక్కడ ప్రభుత్వాలే ఉద్యోగులకు పెన్షన్ వెసులబాటును కల్పించాయని తెలిపారు. సీపీఎస్‌కు వ్యతిరేకంగా ఉద్యోగులు దశలవారీగా ఉద్యమాలకు సమాయత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఓయూలో పోలీసుల జోక్యంపై విద్యార్థుల ఆందోళన

ఉప్పల్: ఇటీవల కాలంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల స్వేచ్ఛ విషయంలో పోలీసులు మితిమీరిన జోక్యం చేసుకుంటున్నారని ఆరోపిస్తూ ఓయూలోని దళిత బహుజన ఆదివాసీ, వామపక్ష, మైనారిటీ విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. పోలీసుల జోక్యాన్ని తగ్గించాలని ఆయా విద్యార్థి సంఘాల నాయకులు సోమవారం వీసీ లాడ్జిని ముట్టడించారు. ఉదయం నుంచి రాత్రి వరకు వీసీ కార్యాలయంలోనే బైఠాయించారు. రాత్రి 9 గంటల ప్రాంతంలో వైస్ ఛాన్సలర్‌తో విద్యార్థులు చర్చలు జరిపారు. యూనివర్సిటీలో పోలీసుల జోక్యాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటానని వీసీ హామీ ఇవ్వడంతో విద్యార్థులు శాంతించారు.

'5న డీఎస్సీ కోసం రామకృష్ణ ఇంటి నుంచే పాదయాత్ర'

ఉప్పల్: డీఎస్సీ నోటిఫికేషన్ జాప్యంపై మనస్థాపంతో మృతి చెందిన నారాయణ్‌ఖేడ్‌కు చెందిన మన్నెపు రామకృష్ణ ఇంటి నుంచి పాదయాత్ర చేపడుతామని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మానవతారాయ్ తెలిపారు. రామకృష్ణ మృతికి నిరసనగా ఓయూలో విద్యార్థులు సోమవారం నిరసనకు దిగారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద మానవతారాయ్ మాట్లాడుతూ రామకృష్ణ లాంటి వారు ఇంకా ఎంతో మంది డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు. మెగా డీఎస్సీ కోసం సెప్టెంబర్ 5న కేయూ నుంచి ఓయూకు చేపట్టిన పాదయాత్రను మృతుడు రామకృష్ణ ఇంటి నుంచి చేపడుతామన్నారు. కార్యక్రమంలో ఓయూ ఎన్ఎస్‌యూఐ నాయకులు, నరేష్, ఓయూ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి, భాస్కర్, మోహన్, రమేష్, మధు, జగన్నాథ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రామకృష్ణకు ఓయూలో విద్యార్థుల నివాళి

ఓయూ ఆర్ట్స్‌కళాశాల వద్ద వందలాది మంది విద్యార్థులు మౌనం పాటించి నారాయణ్‌ఖేడ్‌కు చెందిన నిరుద్యోగి రామకృష్ణకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీవీయూవీ రాష్ట్ర అధ్యక్షుడు నిజ్జన రమేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి సలీంపాషాలు మాట్లాడుతూ డీఎస్సీ నోటిపికేషన్ విషయంలో రమకృష్ణ మరణాన్ని రాష్ట్ర హైకోర్టు సుమోటోగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీవీయూవీ రాష్ట్ర కోఆర్డినేటర్ బాబుమహజన్, విద్యార్థినాయకులు వీరన్న, వెంకట్, గిరిబాబు, రాహుల్, అశోక్ పురుశోత్తం, తిరుమల్, సందీప్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

'రైతు సమన్వయ సమితులపై ప్రభుత్వ కుట్ర'

రాంనగర్: గ్రామీణ వ్యవస్థలోని సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీల అధికారాలను దొడ్డిదారిన కైవసం చేసుకునేందుకు రైతు సమన్వయ సమితుల పేరిట ప్రభుత్వం కుట్ర చేస్తోందని బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ఆరోపించారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో సోమవారం జరిగిన బీసీ సంఘాల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. నామినెటేడ్ పద్ధతిలో రైతు సమన్వయ కమిటీలు ఏర్పాటుతో భూమి, వ్యవసాయంపై రైతులు పట్టు కోల్పోతారని విమర్శించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎంపీపీల వ్యవస్థ నిర్వీర్యమవుతుందని అన్నారు. రైతు సమన్వయ సమితుల ఏర్పాటును బీసీ సంఘాల పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ సమన్వయకర్త ర్యాగ రుషిఅరుణ్, జాతీయ కార్యదర్శి గుజ్జ రమేష్, బీసీ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు శారదాగౌడ్ పాల్గొన్నారు.

● వినతి

బీసీ కార్పొరేషన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి తక్షణమే రుణాలను విడుదల చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాటం నర్సింహ యాదవ్, గ్రేటర్ అధ్యక్షుడు సి.వినోద్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ యోగితారాణాకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా నాయకులు సదానంద్, మల్లేష్, పాండు, మెట్టు వైకుంఠం, దశరథి లక్ష్మి, వెంకటేష్‌గౌడ్, పి.లక్ష్మణ్, కుమారస్వామి, ఎన్.బాబు, పత్తి అనిల్ కుమార్, పవన్, శ్రీనివాస్ ఉన్నారు.

- బర్కత్‌పుర

కానాజీగూడలో భారీ అగ్ని ప్రమాదం

నాలుగు కార్లు పూర్తిగా దగ్ధం, షెడ్ సైతం అగ్నికి ఆహుతి

మంటలను ఆర్పుతున్న అగ్ని మాపక సిబ్బంది

అల్వాల్: అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధి కానాజీగూడలోని ఓ కార్ల షెడ్‌లో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో భారీ ఆస్తి నష్టం జరిగింది. పెద్ద ఎత్తున చెలరేగిన మంటలు పొగతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఫైరింజన్లు మంటలను అదుపులోకి తెచ్చాయి. సమీపంలో ఉన్న పెట్రోల్ బంక్ వరకూ మంటలు వ్యాపిస్తే భారీ అగ్ని ప్రమాదం జరిగేది. మరకత లక్ష్మీ గణపతి దేవస్థానానికి సమీపంలో సాయిరెడ్డి అనే వ్యక్తి కార్ల షెడ్‌ను నిర్వహిస్తున్నాడు. ప్రమాదవశాత్తు షెడ్‌లో అగ్ని ప్రమాదం జరగడంతో మరమ్మతుల కోసం వచ్చిన నాలుగు కార్లు పూర్తిగా దగ్ధం కాగా మరో కారు సగం వరకు కాలిపోయింది. షెడ్‌కూడా పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. వెంటనే షెడ్ నిర్వాహకులు, స్థానికులు ఫైరింజన్ సిబ్బందికి సమాచారం అందించడంతో ఫైరింజన్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు.

మధ్యాహ్నం రెండు గంటల సమయంలో మంటలతో పాటు దట్టమైన పొగలు, చెలరేగడంతో స్థానికులు ఒక్కసారిగా ఉక్కిరిబిక్కిరికి గురయ్యారు. సమీపంలో ఇండ్లల్లో నివసించేవారు, అపార్టుమెంట్ వాసులు ఒక్కసారిగా ఏమైందో అని భయాందోళనకు గురయ్యారు. సుమారుగా 60 నుంచి 70 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు షెడ్ నిర్వాహకుడు సాయిరెడ్డి అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదవశాత్తు జరిగిందా లేదా ఎవరైనా కావాలనే షెడ్‌కు నిప్పంటించారా? అనే కోణంలో కూడా పోలీసులు ఆరాతీస్తున్నారు.

కిలో మీటర్ల మేర వ్యాపించిన పొగ

మధ్యాహ్నం రోడ్ల మీదుగా కొద్దిపాటి రద్దీ ఉంది. కార్ల షెడ్‌లో ఆకస్మాత్తుగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో ప్రజలు భయాందోళనకు గురై అక్కడి నుంచి దూరంగా పరిగెత్తారు. సమీప ఇళ్లలో నివసించే ప్రజలు సైతం దట్టమైన పొగలకు భయాందోళనకు గురయ్యారు. సమీపంలోని పెట్రోల్ బంక్‌ను సైతం కొద్దిసేపు మూసివేశారు.

కలెక్టర్ కన్నెర్ర

- పరిపాలనాధికారిపై వేటు
- 8 మంది తహసీల్దార్ల బదిలీ
- ప్రక్షాళన దిశగా అడుగులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లో ప్రకంపనలు మొదలయ్యాయి. ఇటీవల కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన యోగితారాణా తన మార్క్‌ను చూపిస్తున్నారు. కలెక్టరేట్ పరిపాలనాధికారి జహరుద్దీన్‌పై వేటు వేశారు. అతడిని యూఎల్‌సీకి కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. కొన్నేళ్లుగా జహరుద్దీన్ ఏఓగా విధులు నిర్వహిస్తున్నారు. తన వేగాన్ని అందుకోని అధికారులను బాధ్యతల నుంచి తప్పించి మరో చోటుకు బదిలీ చేస్తున్నారు. అందులో భాగంగా మరో ఎనిమిది మందిని బదిలీ చేశారు. కలెక్టరేట్‌లో సీసీగా విధులు నిర్వహిస్తున్న ఇద్దరిలో ఒకరిని గోల్కొండకు, మరొకరిని యూఎల్‌సీకి కేటాయించారు. అనూహ్య పరిణామాలతో ఉద్యోగులు నోళ్లు తెరుస్తున్నారు. కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టకముందు ఇక్కడి పరిస్థితిని ఆరా తీసిన యోగితా స్వయంగా ఓ నివేదికను తయారు చేసుకున్నట్టు సమాచారం. దాని ఫలితమే బదిలీలని తెలుస్తోంది. ల్యాండ్ ప్రొటెక్షన్, ఏసీఎల్‌ఎస్ ఇన్‌చార్జి, డిప్యూటీ కలెక్టర్ ఎన్.రాధికారమణికి ఏఓగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ యోగితారాణా ఆదేశాలిచ్చారు.

బదిలీలు ఇలా

- ఏఓగా విధులు నిర్వహిస్తున్న జహరుద్దీన్‌ను యూఎల్‌సీకి బదిలీ చేశారు. అక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఎంవీవీ.ప్రసాద్‌రావుకు కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా పోస్టు ఇచ్చారు.
- కలెక్టర్ పేషీలో సీసీగా విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ కేవీవీ.సీతారామ్‌ను యూఎల్‌సీ విభాగానికి బదిలీ చేశారు. ఆ స్థానంలో పనిచేస్తున్న తహసీల్దార్ బాల శంకర్‌కు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ సూపరింటెండెంట్‌గా పోస్టింగ్ ఇచ్చారు.
- కలెక్టరేట్‌లో తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఎన్.అనురాధా బాయ్‌కు కలెక్టర్ పేషీ సీసీగా పోస్టింగ్ లభించింది. రెండో సీసీగా జూనియర్ అసిస్టెంట్ రాజుకు పోస్టింగ్ ఇచ్చారు.
- మరో నలుగురు జూనియర్ అసిస్టెంట్లను బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

త్వరలో ఇద్దరు కీలక అధికారులపై వేటు

మరో పది రోజుల్లో ఇద్దరు కీలక అధికారులపై వేటు పడనుంది. ఆ ఇద్దరిపై కలెక్టర్ ఆగ్రహంగా ఉన్నారు. బాధ్యతగా ఉండాల్సిన ఆ అధికారులు.. స్వీయ నిర్ణయాలు తీసుకోవడం, నిధులు దుర్వినియోగమయ్యే కార్యక్రమాలు చేపట్టడం, ఉన్నతాధికారులను తప్పుదారి పట్టించడంలో అత్యుత్సాహం చూపేవారు. వారిపై ఎన్నో ఆరోపణలున్నాయి. వారికి చెక్ పెట్టడానికి కలెక్టర్ యోచిస్తున్నట్టు సమాచారం. నిబద్ధతతో పనిచేయని అధికారులను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించడం లేదు.

బస్‌స్టేషన్‌లో శిశువును వదిలివెళ్లిన ఆగంతుకులు

బెంచిపై టవల్‌లో చుట్టి ఉన్న శిశువు

అఫ్జల్‌గంజ్ : ఆ బిడ్డ భారమనుకున్నారేమో.. గుర్తుతెలియని వ్యక్తులు ఎంజీబీఎస్‌లోని ప్లాట్‌ఫాం బెంచిపై వదిలివెళ్లారు. సోమవారం ఉదయం ఏడు గంటల ప్రాంతంలో పారిశుధ్య కార్మికురాలు జయలక్ష్మి ప్లాట్‌ఫాం 50 వద్ద శుభ్రం చేస్తుండగా బెంచిపైన గుడ్డలో చుట్టిన ఆడశిశువు కనిపించింది. శిశువును అక్కున చేర్చుకుని బస్‌స్టేషన్‌లోని అన్ని ప్లాట్‌ఫాంల వద్దకు వెళ్లి తల్లిదండ్రుల గురించి వాకబు చేసింది. ఫలితం లేకపోవడంతో ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారం అందించింది. బస్ స్టేషన్ కంట్రోలర్ వి.చంద్రశేఖర్ రెడ్డి ఫిర్యాదుతో అఫ్జల్‌గంజ్ ఎస్‌ఐ ఆర్.నాగరాజు శిశువును తీసుకెళ్లి చైల్డ్ హెల్ప్‌లైన్ సభ్యులకు అందించారు. ప్లాట్‌ఫాం 50 వద్ద ఉన్న సీసీ కెమెరాను పరిశీలించగా 60 సంవత్సరాల వృద్ధుడు టవల్‌లో శిశువును తీసుకొచ్చి బెంచిపై పడుకోబెట్టినట్టు కనిపించింది. వృద్ధుడి ఆచూకీ కోసం వెతుకుతున్నట్టు పోలీసులు తెలిపారు.

ACUPUNCTURE

★ అరుణ్స్ ఆక్యూపంక్చర్ 25 సం॥ అనుభవం గల ఆక్యూపంక్చరిస్ట్, అరుణ్ కుమార్ అన్ని నొప్పులకు మెడ, మడమ, భుజం, వెన్ను, మోకాళ్ళు & మైగ్రెయిన్, థైరాయిడ్ సయాటికా, సైనస్, PCOD, వంటి వ్యాధులకు 100% చికిత్స. ఎటువంటి మెడిసిన్, ఆపరేషన్ సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. నయం కాకుంటే సొమ్ము వాపసు. ఉచిత కన్సల్టేషన్ సెల్: 9949699469 సికింద్రాబాద్ AJH-385016

ASTROLOGY

★ "బాబాబషీర్‌ఖాన్": వ్యాపారంలో నష్టం, ప్రేమ వివాహం, విద్య విదేశీయానం, సంతానం, ఆర్థిక సమస్యలు మొ. సమస్యలకై సంప్ర:9989689194 AJH-11935

గోల్డ్ ఫైనాన్స్

★ మీ బంగారం బ్యాంకుల్లోగాని, మార్వాడీ షాప్ ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి: 9100329739 AJH-11519

★ మీ బంగారం బ్యాంకుల్లో గాని మార్వాడి షాప్స్ ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బుతో విడిపించి ఆరోజు మార్కెట్ ధరకు కొనబడును. 100% గ్యారంటీ స్పాట్ క్యాష్. ఫోన్:8106775655 AJH-376298

★ మీ గోల్డ్ & సిల్వర్ పెరిగిన ధరకు కొనబడును. బ్యాంక్‌ల నుండి తాకట్టు షాపుల నుండి మా డబ్బుతో విడిపించి కొనబడును. సంప్ర.ఫోన్:8688972609 AJH-11856

LOANS

★ హోమ్, మార్టిగేజ్, బీటీ+టాపప్, స్థలం కొని+కన్‌స్ట్రక్షన్ లోన్ (9L-1.5Cr.) బ్యాంకుల నుండి HYD-Around60km లలోని-MC/GP ప్రాపర్టీలపై కావాలనుకొనే ఉద్యోగ, వ్యాపారస్తులకు సిబిల్ & మరేదైనా ఇబ్బంది వున్నా ఇప్పిస్తాను. 9948942000 AJH-11936

SPOKEN ENGLISH

★ 30 DAYS FREE SPOKEN ENGLISH COURSE BY FACULTY FACTORY: BALARAM CONSULTANCY SERVICES mail: facultypoint@gmail.com Contact: 9885526890 AJH-11517

EDUCATION

★ LECTURERS TRAINING for NEET JEE-MAINS & IIT FOUNDATION TEACHERS. BALARAM-9885526890. facultypoint@gmail.com AJH-385208

చెదలు బొద్దింకలు నివారణ

★ OM KSR PEST CONTROL చెదలు, బొద్దింకలు కబోర్డ్స్, విండోస్ డోర్ల నుండి పౌడర్ రాలుట, కిచెన్ బొద్దింకలు స్ప్రేజెల్ క్విక్ రిజల్ట్. పూర్తి గ్యారంటీతో 9550446581 / 9666566081 AJH-11873

సినిమా చాన్స్

★ ఈ జన్మ నీదేలే మా 3వ చిత్రంలో ప్రముఖ హీరో, కమెడియన్స్ నటిస్తున్న చిత్రంలో చైల్డ్ విలన్స్ క్యారెక్టర్ ఆర్టిస్టులు, సంగీత దర్శకులు కావలెను. 9030933995 AJH-11875

నూతన నటీనటులకు సువర్ణావకాశం

★ షూటింగ్ జరుగుతున్న చిత్రానికి మరి కొంత మంది క్రొత్త వారికి అవకాశం. హీరో ఫ్రెండ్స్, హీరోయిన్ ఫ్రెండ్స్, క్యారెక్టర్ ఆర్టిస్టు, అసిస్టెంట్ డైరెక్టర్స్ కావలెను.సంప్ర.NCC, జూబ్లీహిల్స్ "X" రోడ్స్, హైద్రాబాద్. ఫోన్: 9397812331, 9949512696 AJH-027

PLOT FOR SALE

★ ఆదిబట్ల @ బొంగ్లూరు HMDA గేటెడ్ కమ్యూనిటీ (LP.NO)తో "Richmeadows" ప్లాట్లు & ఇండ్లు అన్ని Devpతో విశ్వేశ్వరయ్య కాలేజ్ ఎదురుగా Ph:7306432555 / 8885937555 AJH-11821

★ 99,000/-లకే 100 చ.గ.ల ఇంటి స్థలం. శంషాబాద్‌కు అతి దగ్గరలో రంగారెడ్డి జిల్లా నందు డైరెక్ట్ కంపెనీ ఆఫర్. స్పాట్ రిజి॥ సైట్ విజిట్ ఫ్రీ. సంప్ర: 9949695027 AJH-6854

★ "ముద్ర రిసార్ట్స్" రామోజీ ఫిల్మ్ సిటీ చౌటుప్పల్ టోల్ ప్లాజా దగ్గర 100 ఎ॥లో శ్రీగంధం ప్లాంటేషన్స్‌తో ఫాంల్యాండ్ ప్లాట్స్ & రిసార్ట్స్‌లో మెంబర్‌షిప్ లైఫ్ టైమ్ ఫ్రీ. సెల్ : 8885675511 AJG-223

★ గండి మైసమ్మ X రోడ్ వద్ద : ORR లోపల న్యూ HMDA అప్రూవ్డ్ వెంచర్‌లో ప్లాట్స్ LP NO: 46/HMDA/2017, చ.గ.రూ.13,700/-లకే, బ్యాంక్ లోన్స్ & స్పాట్ రి.9951381533. AJH-936

★ విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు. చ.గ. 4,900/-, 8,200/- మీ సొంతం సంప్ర. సెల్ : 99897 89749 AJB-363

SEX POWERFUL

★ ఆదివాసి ఆయుర్వేద వనమూలికలు, నవయవ్వన అద్భుత దివ్య ఔషధం. రతి సంభోగంలో అతిశక్తి కల్గించును. అంగం దృఢంగా ఉండును. వీర్యం గట్టిపడి స్తంభించును. వయస్సు పైబడిన వారు సైతం వాడవచ్చును. సెల్: 989274075 / 9030102200 AJH-11700

FOR SALE

★ దిల్‌సుఖ్‌నగర్ మెయిన్ రోడ్ లో మంచి రన్నింగ్‌లో ఉన్న బార్ & రెస్టారెంట్ A/c, Non A/c లాడ్జి విత్ బాంకెట్ హాల్స్ సెంట్రల్ A/c లీజ్‌డ్ బిల్డింగ్, శివాని కాంప్లెక్స్ ☎ 9390032555 / 9949922259 AJH-11824

పొలం అమ్మకం

★ నూతన రాజధాని ముఖద్వారం అయిన తాడికొండ క్రాస్ రోడ్డు నుండి 6 కి.మీ. సమీపములో గరికిపాడు వద్ద 2 య॥ 60 సెంట్లు మరియు కోటప్పకొండ - మన్నెకల్లు దగ్గర 5 య॥లు పొలం అమ్మబడును. ఫోన్ : 8341183101 AJG-76

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు. - మేనేజర్

స్పష్టత లేకుండా పనిచేయొద్దు

- ప్రాధాన్యమైన వాటిని వెంటనే పరిష్కరించాలి
- ప్రతి అధికారి పనితీరు పరిశీలిస్తా
- ప్రజలను ఇబ్బందులు పెడితే కఠినచర్యలు
- ప్రజావాణిని పర్యవేక్షించిన కలెక్టర్

ప్రజావాణిలో సమస్యలు వింటున్న కలెక్టర్ యోగితారాణా

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): "మనం ఐదేళ్లలో మరో చోటుకు వెళ్లిపోతాం. కానీ ఫైళ్లు ఇక్కడే ఉంటాయి. వాటి విషయంలో నిర్లక్ష్యం చేయొద్దు. స్పష్టత లేకుండా వాటిని రూపొందించొద్దు." అని హైదరాబాద్ కలెక్టర్ యోగితారాణా అన్నారు. తాను సూచించిన అత్యంత ప్రాధాన్య పనులను 48 గంటల్లో పూర్తి చేసి తన టేబుల్‌పై పెట్టాలని అధికారులను దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యలు చెప్పుకోవడానికి కలెక్టర్ వద్దకు వస్తారని.. ఇక్కడికి వచ్చినా సమస్య పరిష్కారం కాకపోతే.. ఇంకెవరి దగ్గరికి వెళ్లాలని అధికారులను మందలించారు. పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరై మండలాల్లో జరిగే ప్రజావాణిని స్క్రీనింగ్ ద్వారా పర్యవేక్షించారు. ప్రజావాణి అర్జీలను గరిష్ఠంగా ఏడు రోజుల్లో పరిష్కరించాలని చెప్పారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు శ్రద్ధగా పరిశీలించి ఆ నివేదికను వచ్చే ప్రజావాణిలో తనకు అందించాలని సూచించారు. సాకులు చూపి ప్రజలను తిప్పుకోవద్దని అధికారులను హెచ్చరించారు. వారు దరఖాస్తు దేనికోసం చేసుకున్నారో పరిశీలించి అందుకు సంబంధించిన డాక్యుమెంట్లను దగ్గరుండి తయారు చేయించాలని సూచించారు. అవసరమైతే పిటిషన్లను సుమోటోగా స్వీకరించాలని చెప్పారు.

నిబంధనలకు విరుద్ధంగా ఉంటే చర్యలు

ఫైళ్ల స్పష్టంగా ఉండటం లేదని కొంతమంది అధికారులపై కలెక్టర్ యోగితా ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలిసిన వారికి ఉద్యోగాలు కావాలంటూ అధికారులే నోట్ రాసి తన వద్దకు పంపిస్తున్నారని, వాటిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించనని చురకలు అంటించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించొద్దని సూచించారు. వచ్చే ప్రజావాణి కార్యక్రమంలో పెండింగ్ సమస్యతో ఎవరైనా వస్తే స్క్రీనింగ్‌లోనే సంబంధిత తహసీల్దార్‌తో మాట్లాడతానని హెచ్చరించారు. మండలాల్లో వచ్చే అర్జీలను అధికారులు సీరియస్‌గా తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ సతీష్‌చంద్ర, సీపీఓ బలరాం, ప్రజావాణి ఇన్‌చార్జి శ్రీవత్సకోట, డిప్యూటీ కలెక్టర్ రాధికారమణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బ్రిడ్జి పనులు గడువులోగా పూర్తిచేయాలి

- జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్ రెడ్డి

శేరిలింగంపల్లి: మాదాపూర్‌లోని దుర్గంచెరువు వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు గడువులోగా పూర్తిచేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్‌ఎంసీ, ఇరిగేషన్ అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట జోనల్ కమిషనర్ హరిచందన, ఉపకమిషనర్ మమత, ఇరిగేషన్ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ శేఖర్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు. అనంతరం దుర్గంచెరువులో వినాయక నిమజ్జనం ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఈఈ సుదర్శన్, డీఈ కిష్టప్ప ఉన్నారు.

దుర్గంచెరువు వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న కమిషనర్ జనార్దన్ రెడ్డి

పొదుపైన మరియు ఫలితాన్నిచ్చే మార్గం...
ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం.
ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతిరోజూ 4 లైన్లకు రూ. 690/- ప్రతి అదనపు లైన్ రూ. 140/- మాత్రమే
*01.07.2017 నుండి ప్రతి ప్రకటనపై GST (Goods and Service Tax) అదనం
పూర్తి వివరాలకు: ఆంధ్రజ్యోతి ప్రధాన కార్యాలయం, ప్లాట్ నెం. 76, హుడా హైట్స్, అన్నపూర్ణ ఎన్‌క్లేవ్, జూబ్లీహిల్స్, హైదరాబాద్.
Cell: 9985921380

అమీర్‌పేట్ : 9703618806, సికింద్రాబాద్: 9985921363, కూకట్‌పల్లి: 9703618806
చిక్కడపల్లి: 9985423492, 9985921356, తార్నాక: 9985921363
మెహిదీపట్నం: 9985921386, చార్మినార్: 9985909122, దిల్‌సుఖ్‌నగర్: 9985921352, 9985401470

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదరయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగా వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నగరంలో రెండు భారీ వంతెనలు

- పీవీఎక్స్‌ప్రెస్ వేను మించేలా...
- జేబీఎస్-తూంకుంట 20 కి.మీ...
- ప్యారడైజ్-కొంపల్లి మార్గంలో మరో 14 కి.మీ
- రెండింటికీ రూ.2300 కోట్ల అంచనా
- అందుబాటులో రూ.700 కోట్ల జైకా నిధులు
- మరిన్ని నిధులకు బ్యాంకు నుంచి రుణాలు
- ప్రణాళికలు సిద్ధం చేస్తున్న హెచ్ఎండీఏ

భారీ ప్రాజెక్టులు చేపట్టడంలో హెచ్ఎండీఏది అందెవేసిన చెయ్యి. ఇప్పటికే మహానగరానికి మణిహారంలా ఔటర్ రింగురోడ్డును రూ.6696 కోట్లతో చేపట్టింది. అంతకు ముందే నగరంలో 11 కి.మీ పొడవు ఉండే అతి పెద్ద ఫ్లైఓవర్ పీవీ.ఎక్స్‌ప్రెస్ వేను రూ.600 కోట్లతో చేపట్టి విజయవంతంగా పూర్తి చేసింది. భారీ ప్రాజెక్టులు చేపట్టడంలో హెచ్ఎండీఏకు అపారమైన అనుభవం ఉంది. అదే అనుభవంతో ఇప్పుడు మరో రెండు భారీ ఫ్లైఓవర్లను నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రభుత్వం అనుమతిస్తే రెండు ప్రాజెక్టులను పూర్తి చేస్తామనే ధీమాను హెచ్ఎండీఏ అధికారులు వ్యక్తం చేస్తున్నారు.

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): విశ్వనగర నిర్మాణంలో హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) తనదైన పాత్ర పోషిస్తోంది. ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో నగరానికి అంతర్జాతీయస్థాయి హంగులను సమకూరుస్తోంది. ఔటర్ రింగురోడ్డు, పీవీ ఎక్స్‌ప్రెస్ వే, హైటెక్ సిటీ-కూకట్‌పల్లి ఫ్లైఓవర్ వంటి భారీ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసింది. ఇటీవలే రూ.387 కోట్లతో బాలానగర్‌లో ఫ్లైఓవర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. సీఎం కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న జేబీఎస్-తూంకుంట (20 కి.మీ), ప్యారడైజ్-కొంపల్లి (14 కి.మీ) మార్గాల్లో నిర్మించాలని ప్రతిపాదించిన మరో రెండు భారీ ఫ్లైఓవర్లను సైతం హెచ్ఎండీఏ చేపట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇందులో ఓ ఫ్లైఓవర్ నిర్మాణానికి అవసరమైన సుమారు రూ.1300 కోట్లు ఖర్చు చేసేందుకు సంసిద్ధంగా ఉంది. ప్రభుత్వం అనుమతిస్తే రెండు భారీ ఫ్లైఓవర్లను ఏకకాలంలో చేపట్టడానికి ఎలాంటి అడ్డంకులు లేవనే అభిప్రాయాన్ని అధికారులు వ్యక్తం చేస్తున్నారు. ఏడాదిన్నర కాలంలో హెచ్ఎండీఏ ఆర్థికపరిస్థితి బాగా మెరుగుపడింది. మహానగరంలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నిధులను సమకూర్చుకోవడంతో వాటిని ఖర్చు చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. ఎల్ఆర్ఎస్ పథకం ద్వారా, డీపీఎంఎస్ ద్వారా హెచ్ఎండీఏకు గణనీయమైన ఆదాయం వస్తోంది. ఈ నిధులను అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చించాలనే యోచనలో ఉంది. నగరంలో రవాణా వ్యవస్థపై సమగ్ర అధ్యయనం చేయించిన హెచ్ఎండీఏ దానికి అనుగుణంగా అవసరమైన మౌలిక వసతులను కల్పించనుంది. ఇందులో ప్రధానంగా రహదారుల అభివృద్ధికి అధికంగా నిధులను కేటాయించడంతో పాటు పూర్తి చేసే బాధ్యత తీసుకోనుంది.

ప్రతిష్ఠాత్మకంగా రెండు భారీ ఫ్లైఓవర్లు

జేబీఎస్-తూంకుంట (20 కి.మీ), ప్యారడైజ్-కొంపల్లి (14 కి.మీ) మార్గాల్లో రెండు భారీ ఫ్లైఓవర్ల నిర్మాణం ఎంతో ప్రతిష్ఠాత్మకం. ఇప్పటికే మెహిదీపట్నం నుంచి ఆరాంఘర్ వరకు ఉన్న 11 కి.మీ పీవీ.ఎక్స్‌ప్రెస్ వేనే నగరంలో అతి పెద్ద ఫ్లైఓవర్‌గా చెప్పవచ్చు. ప్రస్తుతం దాన్ని మించేలా వీటిని నిర్మించనున్నారు. మొదటి బ్రిడ్జిని జూబ్లీ బస్‌స్టేషన్ నుంచి తిరుమలగిరి, అల్వాల్ మీదుగా ఓఆర్ఆర్ సమీపంలో ఉన్న తూంకుంట వరకు సుమారు 20 కి.మీ దూరం నిర్మించనున్నారు. దీనికి సుమారు రూ.1300 కోట్ల అంచనా వ్యయం అవుతుందని ప్రతిపాదించారు. ఈ మార్గంలో అవసరమయ్యే భూసేకరణలో రక్షణశాఖకు చెందిన స్థలాలను సేకరించేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. త్వరలోనే దీనికి సంబంధించిన అనుమతులు వచ్చే అవకాశం ఉంది. మిగిలిన ప్రాంతాల్లో భూసేకరణ పెద్ద సమస్య కాదని, ఫ్లైఓవర్ నిర్మించేందుకు ఎలాంటి అడ్డంకులుండవనే అభిప్రాయాన్ని అధికారులు వ్యక్తం చేస్తున్నారు. ప్యారడైజ్ నుంచి కొంపల్లి వరకు ఫ్లైఓవర్ నిర్మాణానికి సైతం రక్షణ శాఖ స్థలాలు తీసుకునేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. దీని నిర్మాణానికి సుమారు రూ.1000 కోట్ల ఖర్చవుతుందని అంచనా వేశారు. భారీ ఫ్లైఓవర్లు, రోడ్డు ప్రాజెక్టుల్లో అపారమైన అనుభవం ఉండడంతో ప్రభుత్వం సైతం త్వరలోనే హెచ్ఎండీఏకు పనులు అప్పగించే యోచన చేస్తుంది.

అందుబాటులో నిధులు

ఫ్లైఓవర్ల నిర్మాణానికి అవసరమైన నిధులకు పెద్దగా ఇబ్బందులు ఏర్పడే అవకాశం లేదు. ఇప్పటికే హెచ్ఎండీఏ వద్ద జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ (జైకా) ఆర్థిక సహకారంతో చేపట్టిన పథకాల నుంచి సుమారు రూ.700 కోట్లు అందుబాటులో ఉన్నాయి. వీటికి తోడు హెచ్ఎండీఏ భూముల వేలం, ఇతర ఆదాయ మార్గాల ద్వారా ఓ ఫ్లైఓవర్ నిర్మాణానికి సరిపడా నిధులు ఉన్నట్టేనని అధికారులు పే ర్కొంటున్నారు. మరో ఫ్లైఓవర్‌కు ప్రభుత్వం నిధులు కేటాయించే అవకాశం ఉంది. వీటికి తోడు బ్యాంకుల నుంచి రుణాలు తెచ్చుకునేందుకు వీలుండడంతో ఒకేసారి రెండు ప్రాజెక్టులను చేపట్టేందుకు నిధుల సమస్య ఉండబోదన్నది అధికారుల అంచనా. భూసేకరణే కీలకమైన అంశంగా భావిస్తున్నారు. ఈ రెండు మార్గాల్లో రక్షణ శాఖకు చెందిన స్థలాలు ఇచ్చేందుకు కేంద్రం సంసిద్ధత వ్యక్తం చేసింది. ప్రైవేటు ఆస్తులను సేకరిస్తే నిర్ణీత గడువులోగా ఫ్లైఓవర్ల నిర్మాణాన్ని ప్రారంభించి పూర్తి చేసేందుకు హెచ్ఎండీఏ సిద్ధంగా ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ప్రతి నీటి చుక్కకూ లెక్క

- మల్కాజిగిరిలో ఆటోమేటిక్.. ఆర్ఎఫ్ మీటర్లు
- 69 వేల మీటర్ల ఏర్పాటుకు కసరత్తు
- రూ.78 కోట్ల అంచనా వ్యయం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో ఆటోమేటిక్ నీటి బిల్లుల విధానం అమలులోకి రానుంది. సరఫరా అవుతోన్న ప్రతి నీటి చుక్క లెక్కలోకి వచ్చేలా... ఎక్కువ బిల్లులు వస్తున్నాయని వినియోగదారులు ఫిర్యాదు చేయకుండా అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన మీటర్లు ఏర్పాటు చేయాలని వాటర్‌బోర్డు నిర్ణయించింది. రూ.340 కోట్ల ప్రపంచబ్యాంకు రుణంతో మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో తాగునీటి సరఫరా ప్రాజెక్టు చేపట్టారు. ఇందులో భాగంగా రిజర్వాయర్లు, పైపులైన్ల నిర్మాణం పూర్తయింది. ఇప్పటికే ఉన్న, కొత్తగా తీసుకుంటున్న కనెక్షన్లకు నీటి సరఫరా కూడా జరుగుతోంది. ప్రాజెక్టు ఒప్పందం ప్రకారం సరఫరా అయ్యే నీటి లెక్కల కోసం మీటర్ల ఏర్పాటు తప్పనిసరి. గ్రేటర్‌లో 9.7 లక్షల నల్లా కనెక్షన్లు ఉండగా... 30 శాతానికి పైగా కనెక్షన్లకు మీటర్లు ఉన్నాయి. ఈ మీటర్లలో తరచూ ఇబ్బందులు తలెత్తడంతో పాటు రీడింగ్‌లో వ్యత్యాసం వస్తోంది. ఈ నేపథ్యంలో మల్కాజిగిరిలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన రేడియో ఫ్రీక్వెన్సీ మీటర్లు ఏర్పాటుచేయాలని బోర్డు నిర్ణయించింది. మల్కాజిగిరి, కాప్రా సర్కిళ్ల పరిధిలో 69 వేల మీటర్లు అమర్చనున్నారు. ఇందుకు రూ.78 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేశారు. టెండర్ నోటిఫికేషన్ ప్రకటించగా.. ఎస్‌పీఎంఎల్, జేవీవీ, సీఆర్ఎస్ఐఎన్ సంస్థలు తక్కువ కోట్ చేశాయని బోర్డు వర్గాలు చెబుతున్నాయి. ప్రపంచ బ్యాంకు ఆమోదం తీసుకున్న అనంతరం ఆయా సంస్థల్లో ఒకరితో కాంట్రాక్టు ఒప్పందం కుదుర్చుకోనున్నారు.

ఇంటింటికి రాకుండానే...

ప్రస్తుతం ప్రతి నెలా బిల్ కలెక్టర్లు ఇంటింటికి వచ్చి మీటర్ రీడింగ్ చూసి బిల్లులు ఇస్తున్నారు. అయితే మీటర్లు పాడవడంతో పాటు.. బిల్లు ఎక్కువగా వస్తుందన్న ఫిర్యాదులు అధికమవుతున్నాయి. ప్రతి నెలా వాటర్‌బోర్డు నిర్వహించే మీట్/డయల్ యువర్ ఎండీలో 40 శాతం ఫిర్యాదులు బిల్లులకు సంబంధించినవే. ఇది అధికారులకు తలనొప్పిగా మారుతోంది. మీటర్లు కొన్ని కనెక్షన్లకు ఉన్నా... బోర్డు సరఫరా చేస్తోన్న నీటిలో దాదాపు 45 శాతం నీరు లెక్కలోకి రావడం లేదు. సరఫరా నష్టాలు సాధారణంగా 10 నుంచి 15 శాతం ఉంటాయి. నగరంలో మాత్రం ఆదాయం రాని నీరు దాదాపు సగం ఉండడం గమనార్హం. మీటర్లు ఏర్పాటుచేసినా.. అవి సక్రమంగా పని చేయకపోవడం.. అక్రమ నల్లా కనెక్షన్లు దీనికి ప్రధానకారణం. ఈ ఇబ్బందులకు చెక్ పెట్టేందుకు అక్రమ నల్లా కనెక్షన్లపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు సరఫరా అవుతోన్న ప్రతి నీటి చుక్క లెక్కలోకి వచ్చేలా రేడియో ఫ్రీక్వెన్సీ మీటర్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ మీటర్లను రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిటీ డివైస్‌తో అనుసంధానం చేస్తారు. దీంతో ఖచ్చితమైన మీటర్ రీడింగ్ వస్తుందని అధికారులు చెబుతున్నారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో తయారైన ఈ మీటర్లు అమర్చితే గతంలోలా బిల్ కలెక్టర్ ఇంటింటికీ తిరిగి మీటర్ రీడింగ్ పరిశీలించాల్సిన అవసరం ఉండదు. ఏదైనా ప్రాంతానికి వెళితే.. రేడియో ఫ్రీక్వెన్సీ పరికరం సామర్థ్యాన్ని బట్టి నిర్ణీత ప్రాంతం పరిధిలోని అన్ని మీటర్ల రీడింగ్ ఆటోమేటిక్‌గా నమోదవుతుంది. ఎంత బిల్లు అన్న సమాచారం కూడా వెంటనే వినియోగదారుల మొబైల్ నెంబర్లకు సంక్షిప్త సందేశం రూపంలో వెళ్తుంది. ఆన్‌లైన్‌లో, బిల్ కలెక్టర్లకు బిల్లు చెల్లించే అవకాశం ఉంటుంది.

సక్సెస్ అయితే.. అంతటా...

మల్కాజిగిరిలో పైలట్ ప్రాజెక్టుగా చేపడుతోన్న ఆర్ఎఫ్ మీటర్ల ఏర్పాటు ఫలవంతమైతే అన్ని ప్రాంతాలకు విస్తరించాలని బోర్డు భావిస్తోంది. అయితే ఇది ఖర్చుతో కూడుకున్నది కావడంతో ఆ వ్యయం బోర్డు భరించాలా..? ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలా..? అన్నది పరిశీలిస్తున్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో మీటర్లు ఏర్పాటు చేస్తే.. బిల్లుల వసూలు కూడా ఆయా సంస్థలకే అప్పగించి.. ప్రతి నెలా నిర్ణీత మొత్తాన్ని వారికి చెల్లిస్తారు. ప్రభుత్వ అనుమతి తీసుకున్న అనంతరం అన్ని ప్రాంతాల్లో ఆర్ఎఫ్ మీటర్ల ఏర్పాటుపై స్పష్టత వస్తుందని ఓ ఉన్నతాధికారి తెలిపారు.

ఆ పోస్టింగ్‌లపై చర్యలు తీసుకోండి

హోం మంత్రికి అజర్ ఫిర్యాదు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి): తన గౌరవాన్ని దిగజార్చేలా, ప్రతిష్ఠను మసక బార్చేలా సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు పెడుతున్నారని, ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ మాజీ క్రికెటర్ అజరుద్దీన్ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డికి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు సోమవారం సచివాలయానికి వచ్చిన అజర్.. మంత్రికి ఫిర్యాదు చేసిన తర్వాత, ఆయనతో ఏకాంతంగా భేటీ అయ్యాడు. సోషల్ మీడియాలో తనపై వచ్చిన పోస్టింగ్‌లపై టాస్క్‌ఫోర్స్ పోలీసులకు కూడా ఫిర్యాదు చేసిన విషయాన్ని మంత్రి దృష్టికి తెచ్చాడు. హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ)పై దృష్టి సారించిన నేపథ్యంలోనే తనకు వ్యతిరేకంగా ఈ ప్రచారం జరుగుతున్నదని అజర్ భావిస్తున్నాడని సమాచారం.

క్రీడల్లోనూ ఓ లక్ష్యం ఉండాలి

విద్యార్థులతో మాజీ వాలీబాల్ క్రీడాకారుడు కిరణ్‌రెడ్డి

విద్యార్థికి టార్చ్ అందిస్తున్న కిరణ్‌రెడ్డి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): విద్యార్థులకు చదవుతో పాటు క్రీడల్లోనూ తమ ప్రత్యేకతను చాటుకోవడానికి ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని జాతీయ మాజీ వాలీబాల్ క్రీడాకారుడు, టీఎస్‌ఆర్‌టీసీ సీనియర్ పబ్లిక్ రిలేషన్ మేనేజర్ జి.కిరణ్‌రెడ్డి తెలిపారు. కోకాపేటలోని ఫొయెనిక్స్ గ్రీన్స్ పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభమైన అంతర్ పాఠశాలల టోర్నీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ టోర్నీలో నగరం నుంచి 20 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. తొలి రోజు ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, ఖో-ఖో, క్రికెట్ పోటీలు నిర్వహించారు.

సెయింట్ జోసెఫ్‌కు టైటిల్

ప్రాంతీయ పాఠశాలల క్రీడలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఏపీ, తెలంగాణ ఐసీఎస్‌ఈ ఐఎస్‌సీ పాఠశాలల ప్రాంతీయ క్రీడా పోటీల్లో భాగంగా జరిగిన వాలీబాల్ విభాగంలో సెయింట్ జోసెఫ్ స్కూల్ (మలక్‌పేట్) చాంపియన్‌గా నిలిచింది. గుంటూరులోని లయోలా పబ్లిక్ స్కూల్‌లో సోమవారం జరిగిన జూనియర్ బాలుర ఫైనల్లో సెయింట్ జోసెఫ్ 23-25, 25-23, 15-13తో సెయింట్ ఆన్స్ (పేట్‌బషీర్‌బాగ్)పై విజయం సాధించింది. మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో సెయింట్ జోసెఫ్ (హబ్సిగూడ) 25-21, 25-20తో లయోలా స్కూల్‌పై గెలిచింది. కాగా, సీనియర్ బాలుర విభాగంలో నూజివీడు స్కూల్ 25-20, 25-18తో ఫ్యూచర్ కిడ్స్ (రాజమండ్రి)పై గెలిచింది. మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో హెరిటేజ్ స్కూల్ 25-20, 25-18తో అభ్యాస స్కూల్‌పై నెగ్గింది.

ఓవరాల్ చాంపియన్ రవినాథ్

చిల్డ్రన్ చెస్ ర్యాపిడ్ చాంపియన్‌షిప్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): బేగంపేట్ చెస్ స్కూల్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన 12వ బేగంపేట్ చిల్డ్రన్ చెస్ ర్యాపిడ్ చాంపియన్‌షిప్ టోర్నీ అండర్-15 విభాగంలో మల్లెల రవినాథ్ ఓవరాల్ చాంపియన్‌గా నిలిచాడు. అండర్-9 విభాగంలో విశ్వక్ సేన్ టైటిల్ గెలిచాడు. అండర్-15 బాలికల విభాగంలో అశ్రియా ట్రోఫీ దక్కించుకుంది. అలాగే అండర్-5లో మహ్మద్ నుబేద్ అహ్మద్, శ్రీనిధి, అండర్-7లో రోహిత్ కార్తికేశ్వర్, హాసిని, అండర్-9లో శ్రీనాగమ్మ, అండర్-11లో రచిత, అండర్-13లో హేమ సూర్య, సుప్రియ, అండర్-15లో ఐశ్వర్య అగ్రస్థానంలో నిలిచారు.

సెమీస్‌లో హెచ్‌సీఏ లెవెన్

మొయినుద్దౌలా గోల్డ్ కప్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): మొయినుద్దౌలా గోల్డ్ కప్‌లో హైదరాబాద్ క్రికెట్ సంఘం జట్టు హెచ్‌సీఏ లెవన్ సెమీస్‌లో ప్రవేశించింది. గ్రూప్-ఎలో హెచ్‌సీఏ 14 పాయింట్లతో టాపర్‌గా నిలిచి నాకౌట్‌కు చేరింది. ఈ విభాగం నుంచి 12 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచిన ఆంధ్రాకోల్ట్స్ మరో సెమీస్ బెర్త్ దక్కించుకుంది. ఇక గ్రూప్-బిలో 12 పాయింట్లతో టాప్-2లో నిలిచిన ఎయిర్ ఇండియా, బరోడా క్రికెట్ అసోసియేషన్ జట్లు సెమీస్‌కు చేరాయి. ఎన్‌ఎఫ్‌సీ మైదానంలో మంగళవారం జరగనున్న సెమీస్‌లో బరోడాతో హెచ్‌సీఏ లెవెన్ పోటీపడనుంది. ఆర్‌జీఐసీఎస్‌లో జరగనున్న మరో సెమీస్‌లో ఎయిర్ ఇండియాతో ఆంధ్రాకోల్ట్స్ తలపడనుంది.

3న అథ్లెటిక్స్ సెలెక్షన్ ట్రయల్స్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3న గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో జాతీయ ఓపెన్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ కోసం సెలెక్షన్ ట్రయల్స్ నిర్వహించనున్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఉదయం 8 గంటలకు కోచ్ శ్రీనివాస్‌కు రిపోర్ట్ చేయాలి.

స్టేడియానికి ఎకరం స్థలం

శాట్స్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి వితరణ

మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌కు భూమి పత్రాలు అందజేస్తున్న శాట్స్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి

వైఎంసీఏ: తెలంగాణ క్రీడాప్రాధికార సంస్థ (శాట్స్) చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా అల్లీపురం గ్రామంలో తన తల్లి పేరుపై స్టేడియం నిర్మాణం కోసం ఎకరం స్థలాన్ని వితరణగా ఇచ్చారు. ఈ మేరకు ఈ భూమికి సంబంధించిన పత్రాలను మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌కు ఆయన అందజేశారు.

బోయగూడ రైల్వే కోర్టుకు హాజరైన మంత్రులు

రైల్వే కోర్టుకు మంత్రుల హాజరు

పద్మారావునగర్ : బోయగూడలోని రైల్వే కోర్టుకు రాష్ట్ర మంత్రులు సోమవారం హాజరయ్యారు. తెలంగాణ ఉద్యమం సందర్భంగా 2011లో మౌలాలి రైల్వేస్టేషన్ వద్ద రైల్‌రోకో చేపట్టిన పలువురు నాయకులు, కార్యకర్తలపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణలో భాగంగా సోమవారం రాష్ట్ర మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, టి.పద్మారావు, కేటీఆర్ రైల్వే కోర్టుకు హాజరయ్యారు. తదుపరి విచారణను ఈ నెల 30కి వాయిదా వేసినట్టు న్యాయవాది జి.విద్యాకర్‌రావు తెలిపారు.

విద్యుత్ సంస్థల్లో

ఉద్యోగుల విభజన పూర్తిచేయాలి

● విద్యుత్‌సౌధలో ఇంజనీర్ల మహాధర్నా

విద్యుత్‌సౌధలో ధర్నా చేస్తున్న ఉద్యోగులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ సంస్థల్లో ఉద్యోగుల విభజన ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలని, 2015 జూన్‌లో రిలీవైన 1253 మంది ఉద్యోగులకు రెండున్నరేళ్లుగా జీతాలు చెల్లిస్తుండటంతో విద్యుత్ సంస్థలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సంపత్‌కుమార్ అన్నారు. విద్యుత్‌శాఖలో ఉద్యోగుల విభజన ప్రక్రియను పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ విద్యుత్‌సౌధలో సోమవారం ఇంజనీర్లు మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల విభజన అంశంపై రెండు ప్రభుత్వాలు, రెండు రాష్ట్రాల విద్యుత్ సంస్థలు స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి రత్నాకర్‌రావు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలను బలోపేతం చేసుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకునేందుకు కొంతమంది ఇంజనీర్లు కోర్టులో కేసులు వేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుడు మేడి రమేష్ మాట్లాడుతూ ఉద్యోగుల విభజన పూర్తయితే రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయన్నారు. అనంతరం ఉద్యోగుల విభజన త్వరగా పూర్తిచేయాలని కోరుతూ సీఎండీ ప్రభాకర్‌రావుకు వినతిపత్రం సమర్పించారు. ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ పలు అసోసియేషన్ల నాయకులు మహాధర్నాకు మద్దతు పలికాయి. మహాధర్నాలో అసోసియేషన్ల నేతలు మంగీలాల్, కిరణ్‌కుమార్, వెంకటనారాయణ, సామ్యానాయక్, తిరుమలరావు పాల్గొన్నారు.

తిరుమల ఇన్‌ఫ్రా బిల్డర్‌పై కేసు నమోదు

● అనుమతి లేకుండా నాలా దారి మళ్లింపు

● నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ తవ్వకం

● బాధ్యులైన అధికారులపై

కేసు నమోదుకు సీపీ ఆదేశం

హైదరాబాద్ సిటీ/మియాపూర్: ప్రభుత్వం అనుమతి తీసుకోకుండా నాలా దారి మళ్లించడం, నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్‌ను తవ్వి ఓ అపార్ట్‌మెంట్ వాసులకు ఇబ్బంది కలిగించిన బిల్డర్‌పై కేసు నమోదైంది. సైబరాబాద్ సీపీ సందీప్ శాండిల్య ఆదేశంతో తిరుమల ఇన్‌ఫ్రా సంస్థ బిల్డర్ ప్రకాశ్ చౌదరిపై కేసు నమోదు చేసినట్టు మియాపూర్ ఇన్‌స్పెక్టర్ హరిశ్చంద్రారెడ్డి తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులిచ్చిన నీటిపారుదల, జీహెచ్‌ఎంసీ అధికారులపై కేసులు నమోదు చేయాలని నిర్ధేరించినట్టు విశ్వసనీయంగా తెలిసింది.

మియాపూర్ ఇన్‌స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమల ఇన్‌ఫ్రా సంస్థ మదీనగూడ, దీప్తిశ్రీనగర్‌లో జాతీయ రహదారి పక్కన ఓ భవనాన్ని నిర్మించింది. ఆ సమయంలో నాలా ను దారి మళ్లించింది. జీహెచ్‌ఎంసీ నిబంధనలకు విరు ద్ధంగా సెల్లార్‌ను తవ్వింది. నిర్మాణ సమయంలో సెట్ బ్యాక్‌ను వదలలేదు. దీంతో మూడు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి ఆ భవనం పక్కనే ఉన్న సత్యనారాయణ ఎన్‌క్లేవ్ పూర్తిగా జలమయమైంది. అందులో నివసిస్తున్న 60 కుటుంబాలు ప్లాట్లు ఖాళీ చేశారు. ఈ పరిస్థితికి ఆ భవనాన్ని నిర్మించిన సంస్థ కారణంగా జీహెచ్‌ఎంసీ అధికారులు గుర్తించారు. మియాపూర్ ఠాణాలో ఆ సంస్థపై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పరిశీలించిన పోలీసులు తిరుమల ఇన్‌ఫ్రా సంస్థ బిల్డర్ ప్రకాశ్ చౌదరిపై సీపీ ఆదేశంతో కేసు నమోదు చేశారు. త్వరలోనే అతడిని అరెస్ట్ చేస్తామని పోలీసులు చెప్పారు. సోమవారం సీపీ సందీప్ శాండిల్యా సిబ్బందితో కలిసి మదీనగూడలోని సెల్లార్ తవ్వకాన్ని, అపార్ట్‌మెంట్‌ను పరిశీలించారు.

భవనం అనుమతులు రద్దు

● సెల్లార్ తవ్వకాల్లో నిబంధనల ఉల్లంఘన

● మదీనాగూడ ఘటనపై స్పందించిన జీహెచ్‌ఎంసీ

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ అధికారులు ఆలస్యంగా మేల్కొన్నారు. తిరుమల ఇన్‌ఫ్రా సంస్థకు చెందిన బహుళ అంతస్తుల భవన నిర్మాణ అనుమతిని రద్దుచేయాలని నిర్ణయించారు. ఈ నెల 25న కురిసిన భారీ వర్షానికి మదీనాగూడలోని పలు అపార్ట్‌మెంట్ల సెల్లార్లు నీటమునిగాయి. సత్యనారాయణ ఎన్‌క్లేవ్ పక్కన మూడు లెవల్స్ సెల్లార్ తవ్వడంతో వర్షపు నీరు అందులో భారీగా చేరింది. పక్కనే ఉన్న ఎన్‌క్లేవ్ స్టిల్ట్‌లోకి నీరు చేరి వాహనాలు మునిగాయి. అపార్ట్‌మెంట్‌వాసులు ప్రహరీని కూల్చి వేయడంతో సెల్లార్‌లోకి నీరు చేరింది. వరద ఉధృతి పెరగడంతో సెల్లార్ లోపలి భాగంలోని లూజ్ సాయిల్ (మట్టి) నీటిలోకి చేరడంతో పక్కనే ఉన్న ఎన్‌క్లేవ్ ప్రహరీ కూలింది. భవనానికి ముప్పు ఉందని భావించిన అపార్ట్‌మెంట్‌వాసులు ఆందోళనకు దిగారు. దీంతో రంగంలోకి దిగిన ప్రజాప్రతినిధులు, అధికారులు స్థానికులతో చర్చించి.. దిద్దుబాటు చర్యలకు శ్రీకారం చుట్టారు. నిబంధనల ప్రకారం సెల్లార్లు తవ్వితే... చుట్టుపక్కల సెట్‌బ్యాక్స్ వదలాలి. మూడు లెవల్స్ సెల్లార్‌కు నలువైపులా నాలుగు మీటర్ల సెట్‌బ్యాక్ వదలాలి. కానీ అందులో సగం కూడా సెట్‌బ్యాక్ వదలకుండా సెల్లార్ తవ్వారు. వాస్తవంగా అనుమతుల జారీ అనంతరం నిర్మాణ పనులు జరుగుతోన్న సమయంలో అధికారులు పర్యవేక్షించాలి. నిబంధనల ప్రకారం సెట్‌బ్యాక్‌లు వదిలారా..? ఉల్లంఘనలు ఉన్నాయా..? ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్నారా..? అన్నది పరిశీలించాలి. కానీ జీహెచ్‌ఎంసీ అధికారులు ఎక్కడా నిర్మాణ పనులను పర్యవేక్షించడం లేదు. మదీనాగూడలో సెల్లార్ తవ్వకంలో నిబంధనల ఉల్లంఘన ప్రధాన కార్యాలయంలోని ఓ అధికారి దృష్టికి వచ్చినా పట్టించుకోలేదని సమాచారం.

ప్రమాదాల నేపథ్యంలో ప్రస్తుతం సెల్లార్ల తవ్వకంపై జీహెచ్‌ఎంసీ నిషేధం విధించింది. ఇప్పటికే తవ్విన సెల్లార్ల వద్ద ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అయినా మదీనాగూడలోని సెల్లార్ వద్ద అలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

కొండంత దేవుడికి భారీ పూల దండ

● ఖైరతాబాద్ గణేశ్ దండకు 50 కిలోల పూలు ● కండువా కోసం మూడు జతల డబుల్ ధోవతులు

అలంకరణ విషయంలోనూ ఖైరతాబాద్ మహా గణపతి పేరుగాంచాడు. ఈయనను పూలమాలతో అలంకరించాలంటే కనీసం 50 కిలోల పూలు కావాల్సిందే. కొండంత దేవుడి అలంకరణ సామాన్యులకు మాత్రం గగనంగానే మారుతోంది.

ఖైరతాబాద్: మార్కెట్లలో ఎక్కడా ఖైరతాబాద్ గణపతికి సరిపడే పూలదండలు దొరకవు. దీంతో ఉత్సవ కమిటీ వారే ప్రత్యేకంగా పూల వ్యాపారులను ఇక్కడే ఉంచి భక్తులు కోరిన విధంగా పూలమాలలు తయారు చేసేలా ఏర్పాట్లు చేశారు. ఈ గణపతికి ఒక పూల దండను తయారు చేయించే ఖర్చుతో రెండు క్వింటాళ్ల పులిహోరను భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేయవచ్చు. పూల ధరలకు రెక్కలొచ్చిన నేపథ్యంలో ఖైరతాబాద్ భారీ కాయుడికి పూలదండ వేస్తామనే మొక్కును తీర్చుకోవాలంటే సాహసించాల్సిందే. 60 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పు ఉన్న ఈ పార్వతీ తనయుడికి ఒక పూలమాలను సమర్పించాలంటే ఒక వైపు 30 అడుగులు, మరో వైపు 30 అడుగులు, కింద 5 అడుగుల పొడవు గల మాలను తయారు చేయాల్సి వస్తోంది.

ఖర్చు ఇలా..

- లిల్లీ పూల దండకు 25 కిలోల పూలు, 15 కిలోల గులాబీ, 12 కిలోల పత్రి కలుపుకొని తయారు చేస్తే దాదాపు 30 వేల రూపాయల ఖర్చవుతుంది.
- గులాబీ పూల దండకు 30 కిలోల గులాబీలు, 20 కిలోల పత్రి, ఇతర సామాగ్రి అవసరం అవుతుంది. దాదాపు 35వేల రూపాయల ఖర్చు అవుతుంది.
- చామంతి పూల దండకు రూ.30 వేలు అవుతుంది.
- బంతిపూల దండకు దాదాపు 20 వేల రూపాయల ఖర్చవుతుంది.

ప్రతి రోజు 10 క్వింటాళ్ల ప్రసాదం...

భారీ గణపతిని దర్శించుకునేందుకు వచ్చే భక్త జనం కోసం గణేష్ ఉత్సవ కమిటీ రోజూ 10 క్వింటాళ్ల పులిహోరను తయారుచేస్తోంది. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రసాదం పంపిణీ చేస్తోంది. భక్తుల రద్దీ అధికంగా ఉన్న సమయంలో క్వింటాల్ ప్రసాదం ఓ గంటలో పూర్తవుతుంది. దాతలు, మొక్కుబడి ఉన్న భక్తులు ఈ ప్రసాదాన్ని పంపిణీ చేస్తారు. మిగిలిన సమయాల్లో ఉత్సవ కమిటీ వారే ప్రసాదాన్ని తయారు చేయిస్తారు. ప్రసాద పంపిణీ చేయాలనుకునే భక్తులు తమ ప్రాంగణంలో తయారు చేయించుకోవచ్చునని కమిటీ నిర్వాహకులు తెలిపారు. బందోబస్తు నిమిత్తం ఖైరతాబాద్‌కు వచ్చే వివిధ శాఖల సిబ్బంది, వలంటీర్ల కోసం భోజన వసతిని ఇక్కడ కల్పిస్తారు. పూటకు దాదాపు 500 మందికి భోజనం వడ్డిస్తారు.

కండువా కోసం 3 జోళ్ల ధోవతులు...

మహాగణపతికి ఓ కండువ వేయాలన్నా దాదాపు రూ. 1000 ఖర్చు అవుతుంది. 3 జోళ్ల ధోవతులు కలిపి కుట్టిస్తే బొజ్జ వరకు కండువాగా తయారవుతుంది. చవితి రోజున పద్మశాలీ సంఘం వారు సమర్పించిన 75 అడుగుల నూలు చేనేత కండువాకు రూ. 10 వేలు ఖర్చు అయ్యింది.

ప్రముఖుల పూజలు

ఖైరతాబాద్: ఖైరతాబాద్ గణపతి దర్శనానికి భక్తులు సోమవారం పెద్ద ఎత్తున వచ్చారు. వారితో పాటు ప్రముఖులు గణనాథుడికి పూజలు నిర్వహించారు. తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి దానం నాగేందర్, తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి కొండ్లె మల్లికార్జున్, పీసీసీ కార్యదర్శి మహేందర్‌బాబు, నాయకులు మధుకర్ యాదవ్, మురళీ, అశోక్, రాజు, రవికాంత్‌రెడ్డి, తెలంగాణ టీడీపీ అధ్యక్షులు ఎల్.రమణ, పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, టీడీపీ గ్రేటర్ నాయకులు ఎం.ఎన్.శ్రీనివాస్, వనం రమేశ్, ఆవుల అనిల్‌కుమార్, వంశీకృష్ణ, శ్రీనివాస్ నాయుడు, అయూబ్, అలంపూర్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, త్రిపుర ఎమ్మెల్యే సుధన్‌దాస్, టీఆర్ఎస్ నేత సి.కృష్ణయాదవ్, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ నేత విక్రమ్‌గౌడ్ గణపతికి పూజలు నిర్వహించారు.

మహాగణపతి వద్ద మాట్లాడుతున్న రోశయ్య

ఏపీ ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమనాయుడు

త్రిపుర ఎమ్మెల్యే సుధన్ దాస్

సాంస్కృతిక సందడి

భారీ గణపతి ఆవరణలో బాలల నృత్యాలు

మొదలైన నిమజ్జన హోరు...

ట్యాంక్ బండ్, సరూర్‌నగర్‌లోని మినీ ట్యాంక్‌బండ్‌లో నిమజ్జన దృశ్యాలు

మత సామరస్యాన్ని చాటిన సయ్యద్ హాజీ

అతడు వంటలు చేసే సామాన్యుడు. పైగా ముస్లిం. అయితేనేమీ విఘ్నేశ్వరుడికి 40 కిలోల లడ్డూను సమర్పించి పూజలు చేశాడు. హిందూ, ముస్లిం భాయిభాయి అని చాటాడు. అతడే ముషీరాబాద్‌కు చెందిన సయ్యద్ హాజీ.

● 40 కిలోల లడ్డూను సమర్పించి పూజలు చేసిన ముస్లిం సోదరుడు

(ముషీరాబాద్)

ముషీరాబాద్‌లోని బాపూజీనగర్‌లో పది సంవత్సరాలుగా అద్దె ఇంట్లో భార్య, ముగ్గురు పిల్లలతో నివాసం ఉంటున్నాడు సయ్యద్ హాజీ. వృత్తి రీత్యా వంటలు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అతని ఇంటికి సమీపంలో గణేశ్ ఉత్సవాలలో భాగంగా ఓం శివ గంగా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక మండపం ఏర్పాటు చేశారు. శుక్రవారం సాయంత్రం స్థానికులు, మండప నిర్వాహకులు భక్తితో విఘ్నేశ్వరుడికి పూజలు చేస్తూ హారతుల ఇస్తున్నారు. అదే సమయంలో స్థానికుడైన సయ్యద్ హాజీ 40 కిలోల లడ్డూను తలపై పెట్టుకుని మండపానికి వచ్చారు. మండప నిర్వాహకులను కలిసి స్వామి వారికి సమర్పించారు. అనంతరం పూజలు చేశారు. ముస్లిం సోదరుడు వినాయకుడికి లడ్డూ సమర్పించినందుకు అతడ్ని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

అన్నదానాలకు వంటలు

స్థానికంగా నివసించే సయ్యద్ హాజీ తాము మండపం వద్ద నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి గత అయిదు సంవత్సరాలుగా వంటలు చేస్తున్నారు. డబ్బులు మాత్రం అడగరు. తాము ఎంత ఇస్తే అంతే తీసుకుంటాడు. ఈ సంవత్సరం వినాయకుడికి 40 కిలోల లడ్డూను సమర్పించాడు. ఆయనకు ఉన్న భక్తిని చూసి ఆశ్చర్యపోయాం. మా అసోసియేషన్ సభ్యులు చాలా ఆనందించారు.

- కె.బాబురావు, ఓం శివగంగ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు

చేతి నిండా పని ఉండాలని మొక్కుకున్నా..

ఏటా వినాయక ఉత్సవాలలో నిర్వహించే అన్నదాన కార్యక్రమాలకు వంటలు చేయాలని నిర్వాహకులు కోరతారు. ఇందు నిమిత్తం వారు ఎంత ఇస్తే అంతే తీసుకుంటా. డిమాండ్ చేయను. నాకు చేతినిండా పని కల్పిస్తే లడ్డూను సమర్పిస్తానని గతేడాది వినాయకుడిని మొక్కుకున్నా. ఈ ఏడాది మొక్కు తీర్చా. స్థానికంగా అందరం సోదరభావంతో సోదరభావంతో నివసిస్తున్నాం.

- సయ్యద్ హాజీ

గణపతికి లడ్డూ సమర్పిస్తున్న సయ్యద్ హాజీ

తండ్రీకొడుకుల భక్తికి చిహ్నమే బక్రీద్

చార్మినార్

హజ్రత్ ఇబ్రహీం అల్లాకు ప్రీతిపాత్రుడు. ఆయనకు అల్లా పెట్టిన కఠినమైన పరీక్షలన్నింటిలోనూ నెగ్గాడు. దీంతో అల్లా ఇబ్రహీం అలెసలాంకు ఖలీలుల్లా అనే బిరుదు ఇచ్చాడు. ఖలీలుల్లా అంటే స్నేహితుడు అని అర్థం. ఇబ్రహీం అలెసలాం తన దగ్గరకు వచ్చిన వారికి అల్లా పేరుతో ఏది అడిగినా ఇచ్చేవాడు. దీనికి అల్లా ప్రసన్నుడై ఖురాన్‌లో 114 సూరాహ్‌లు ఉండగా 25 సూరాహ్‌ల్లో 69 సార్లు అలెసలాం పేరు ప్రస్తావించారు. సూరె ఇబ్రహీం అనే సూరాహ్ కూడా ఉంది.

హజ్రత్ ఇబ్రహీం అలైసలాం తన ముద్దుల కుమారుడు హజ్రత్ ఇస్మాయిల్ అలైసలాంను అల్లా కోసం బలిదానం ఇవ్వడాన్ని ఈదుల్ జొహ (బక్రీద్)గా చెబుతారు.

తోటగా మారిన అగ్నిగుండం!

ఇబ్రహీం అలెసలాంకు ముగ్గురు భార్యలు. బీబీ సారా, బీబీ హాజిరా, బీబీ ఖతర్. ఇబ్రహీం అలెసలాంకు 90 సంవత్సరాల వయసులో బీబీ హాజిరా ద్వారా హజ్రత్ ఇస్మాయిల్ అలెసలాం జన్మించారు. ఆ కాలంలో ఇబ్రహీం అలెసలాం ఇస్లాం మతం ప్రచారం చేస్తుండగా అప్పటి రాజు సమృద్ తన రాజ భవనానికి పిలిచి ప్రచారం చేయవద్దని ఆజ్ఞాపించాడు. అయినా ఇబ్రహీం ఇస్లాం మత ప్రచారం సాగించాడు. కోపోద్రిక్తుడైన రాజు అతడ్ని బంధించి తీసుకురావాలని సైన్యాన్ని ఆదేశించారు. ఇబ్రహీంను ఓ ఎత్తైన ప్రాంతం నుంచి అగ్ని గుండంలో పడేశారు. అల్లా ఆదేశంతో ఆ అగ్ని చల్లబడింది. తోటగా మారిపోయింది.

జోరుగా జంతువుల విక్రయాలు

సెప్టెంబర్ 2న బక్రీద్. పండగ సమీపిస్తుండడంతో పాతబస్తీ, శివారు ప్రాంతాలలో పొట్టేలు, మేకల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. వ్యాపారులు తెలంగాణ జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి జంతువులను తీసుకొచ్చి శివారు గ్రామాలలో ఉంచారు. బరువును బట్టి రూ.5వేల నుంచి రూ.30 వేల ధరలు పలు కుతున్నాయి. తెలంగాణ మేకపోతులు, పొట్టేలు రూ.10 వేల నుంచి రూ.60వేల వరకు ఉన్నాయి.

విక్రయానికి సిద్ధంగా ఉన్న పొట్టేళ్ళు

సర్వం దానం

ఇబ్రహీం వద్దకు ఓ మనిషి వచ్చి 'నువ్వు అల్లా కోసం ఏమైనా చేస్తావా' అని ప్రశ్నించాడు. అతను ఖురాన్ పఠనం చేస్తూ అల్లా గురించి వివరించాడు. మంత్రముగ్ధుడైన ఇబ్రహీం అలెసలాం తన వద్ద ఉన్న 5 వేల గొర్రెలు, మేకలను అతనికి ఇచ్చేశాడు. సర్వం దానం చేశాడు. కొన్నాళ్లకు బీబీ హాజిరా ముద్దుల కుమారుడు నెలల వయసు గల హజ్రత్ ఇస్మాయిల్‌ను ఆటవిక ప్రాంతం (నేటి కాబా)లో విడిచి పెట్టాలని అల్లా ఇబ్రహీంను ఆదేశించడంతో అక్కడ వదిలేస్తాడు. అటవీ ప్రాంతంలో చిన్నా ఇస్మాయిల్ అలెసలాంకు దాహం వేయడంతో తల్లి బీబీ హాజిరా నీటి కోసం దూర దూరంగా ఉన్న సఫా, మర్వా పర్వతాల మధ్య ఏడుసార్లు పరుగెడుతుంది. నీరు లభించదు. నిరాశతో తిరిగి కుమారుడి వద్దకు రాగా ఇస్మాయిల్ అలెసలాం నీటి కోసం కాళ్ళు భూమిపై కొడుతుండగా కాళ్ళ కింద నీరు వరదగా ప్రవహిస్తుంది. కొడుకు దాహం తీరిన అనంతరం బీబీ హాజిరా అల్లాను ప్రార్థిస్తూ నీటి ప్రవాహం నిలిపివేయాలని కోరగా నీరు నిలిచిపోయింది. అందుకే ఇప్పటికీ హాజ్‌కు వెళ్ళినవారు ఆ పర్వతాల మధ్య ఏడుసార్లు పరుగెత్తుతారు. అక్కడి నీటిని పవిత్రంగా భావిస్తారు. ఆ నీటిని తెచ్చి బంధువులకు, స్నేహితులకు అందిస్తారు. ఆటవిక ప్రాంతంలో నీరు లభించడంతో నివాసానికి అనువుగా మారింది. ఇక్కడ ఓ నిర్మాణం చేపట్టాలని అల్లా ఆ దేశించడంతో అక్కడ కుమారుడితో కలిసి కాబాను నిర్మించారు.

కలలో అల్లా వచ్చి..

ఓ రోజు ఇబ్రహీంకు అల్లా కలలో వచ్చి తన కుమారుడ్ని బలివ్వాలన్నాడు. మరుసటి రోజు ఇబ్రహీం అలెసలాం కొడుకు హజ్రత్ ఇస్మాయిల్ (13)ను పిలిచి విషయం చెప్పాడు. తమ ఆదేశాలను శిరసావహిస్తానని హజ్రత్ అన్నాడు. వెంటనే హజ్రత్ ఇస్మాయిల్‌కు స్నానం చేయించి కొత్త దుస్తులు వేయించి నేటి మీనా మైదానం వైపు తీసుకెళుతుండగా దయ్యం వచ్చి మూడుసార్లు మాయమాటలతో మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తుంది. ఇబ్రహీం అలెసలాం రాళ్ళతో దయ్యాన్ని తరిమి కొడతాడు. అందుకే హజ్ యాత్రకు వెళ్ళినవారు దయ్యాలను మూడు రాళ్లతో కొట్టినట్లుగా చేస్తారు. ఆ తర్వాత మీనా మైదానానికి తీసుకెళ్ళి కొడుకు కళ్ళకు గంతలు కట్టి పడుకోబెడతారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ తండ్రితో మాట్లాడుతూ 'నా మెడను ఓ పక్కకు వంచండి. నా ముఖం కనిపిస్తే మీరు నాపై ప్రేమతో బలివ్వలేరు' అని అంటాడు. ఇబ్రహీం కొడుకు మెడను పక్కకు వంచి కత్తితో మూడుసార్లు కోస్తాడు. ఆ మరుక్షణం ఆకాశం నుంచి ఓ ధ్వని వస్తుంది. 'ఇబ్రహీం... బలికి నేను ప్రసన్నమయ్యాను. నీ కొడుకు జీవించే ఉన్నాడు. నువ్వు ఎప్పుడైతే కొడుకు మెడపై కత్తి పెట్టావో మరుక్షణమే స్వర్గం నుంచి ఓ పొట్టేలును అక్కడ పెట్టాం. ఇస్మాయిల్‌కు బదులు పొట్టేలు బలైంది. నేటి నుంచి ప్రతి సంవత్సరం జిల్‌హజా మాసంలో 10, 11, 12 తేదీలలో ఆర్థికంగా బాగున్న ముస్లింలు జంతువులను బలివ్వాలి' అని ఆదేశిస్తుంది. వెంటనే ఇస్మాయిల్ అలెసలాం చిరునవ్వుతో నిలబడి తండ్రి ముందు ఉంటాడు. ఆ రోజు నుంచి బక్రీదు పండుగ ప్రారంభమైంది. తండ్రీకొడుకుల భక్తికి చిహ్నం బక్రీదు.

ఖుర్బానీకి ఏఏ జంతువులు ఇవ్వాలి

బక్రీదు సందర్భంగా ఆర్థికంగా బాగున్నవారు ఖుర్బానీ ఇస్తారు. ఖుర్బానీ ఇచ్చే పొట్టేలు, గొర్రె, మేక, మేకపోతు కనీసం సంవత్సరం వయస్సు ఉండాలి. ఆవు, ఎద్దు, బర్రె, దున్నపోతు కనీసం రెండు సంవత్సరాల వయసు ఉండాలి. ఏడుగురు కలిసి ఖుర్బానీ ఇవ్వచ్చు. ఒంటె ఐదు సంవత్సరాలు. ఇది కూడా ఏడుగురు కలిసి ఇవ్వచ్చు. జంతువుల కొమ్ములు విరిగి ఉన్నా, చెవులు, తోక కత్తిరించి ఉన్నా ఖుర్బానీకి పనికిరావు. ఖుర్బానీ మాంసాన్ని మూడు భాగాలుగా విభజించి ఓ భాగం కుటుంబం కోసం, మరో భాగం బంధువుల కోసం, మూడవ భాగం పేదల కోసం తీసి అందరికీ సమానంగా ఇవ్వాలి.

ఖుర్బానీ సంకల్పం అల్లాకు నచ్చాలి

ఖుర్బానీ ఇచ్చినంత మాత్రాన పుణ్యం రాదు. ఇబ్రహీం అలెసలాం కొడుకును బలి కోరి అల్లా ఆయన సంకల్పాన్ని పరిశీలించారు. ఆనాటి నుంచి ఖుర్బానీ అమలవుతోంది. ఖుర్బానీ ఇచ్చేవారు సంపాదనలోని డబ్బుతో మాత్రమే జంతువులను కొనుగోలు చేసి బలివ్వాలి. ఇచ్చేవారి సంకల్పం అల్లాకు నచ్చితేనే ఖుర్బానీ అవుతుంది.

- మౌలానా మహ్మద్ ఇస్మాయిల్ హాష్మి, జామియా నిజామియా

బక్రీదు పొట్టేలు విక్రయిస్తున్నాం

తెలంగాణ జిల్లాలు, ఆంధ్ర, మహారాష్ట్ర, ఒడిశాలో మేకపోతులు, గొర్రెపోతులను కొనుగోలు చేసి నాదర్‌గుల్‌లోని వ్యవసాయ క్షేత్రంలో పెంచుతాం. బక్రీదు పండుగ సందర్భంగా విక్రయిస్తాం. పదేళ్లుగా వ్యాపారం చేస్తున్నా. తనతో పాటు మరో పది మందికి ఉపాధి కల్పిస్తున్నా.

- కె.సతీష్

దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

1. LBIL ▶ ....
2. DEIS ▶ ....
3. WLLA ▶ ....
4. DERI ▶ ....

జంతర్ మంతర్

1. బంనుఅధం ▶ ....
2. తరంనిరం ▶ ....
3. లపాపాడి ▶ ....
4. చపందార ▶ ....

ఆకాశమే హద్దుగా..

నిండైన ఆత్మవిశ్వాసంతో.. ఏదైనా చేయగలను.. ఎప్పటికైనా సాధించగలను అని అడుగు ముందుకు వేస్తే... విధి వెక్కిరించినా.. సంకల్పంతో అనుకున్నది సాధిస్తే.. ఈ ప్రపంచమే నీకు సలామ్ చేస్తుంది. సమాజం కీర్తిస్తుంది. ప్రతి ఒక్కరూ నిన్ను చూసి స్ఫూర్తి పొందుతారు. పుట్టుకతోనే రెండు చేతులు లేకపోయినా ఏనాడూ అధైర్యపడలేదా చిన్నారి. వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఐదేళ్లకే సైకిల్ నేర్చుకుని ఔరా అనిపించుకుంది రూత్ ఎవ్లిన్ ప్రాంకే.

ఆమె పేరు రూత్ ఎవ్లిన్ ప్రాంకే. పుట్టుకతోనే చేతులు లేవు. కానీ ఆ చిన్నారిలో పట్టుదల మాత్రం కొండంత ఉంది. ఏదైనా చేయగలను అనే ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. అందరిలానే తాను అన్ని పనులు చేసుకోగలదు. బ్రష్ చేసుకుంటుంది, బొమ్మలకు రంగులేస్తుంది, హోంవర్క్ అయితే సరేసరి! అన్నం కూడా తింటుంది. ఇటీవలే తాను సైకిల్ రైడ్ చేయడం కూడా నేర్చుకుంది. వైద్యులు ప్రత్యేకంగా రూపొందించిన 'బ్రేసెస్' ఆధారంగా రూత్ సైకిల్ హ్యాండిల్ చేస్తుంది. అమెరికాలోని మిన్నసోటాలో రూత్ కుటుంబం ఉంటుంది.

రూత్ సంకల్పానికి ఆమే కారణం

జెస్సికా కాక్స్‌కు కూడా పుట్టుకతోనే రెండు చేతులు లేవు. జీవితంలో ఎన్నో అవరోధాలు దాటి తనకంటూ ఓ స్థానం సంపాదించుకున్న ధీర వనిత ఆమె. ప్రపంచంలోనే తొలి 'ఆర్మ్‌లెస్ ఎయిరోప్లేన్ పైలట్'గా చరిత్ర సృష్టించింది. గ్రాడ్యుయేట్ డిగ్రీతో పాటు, తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ సాధించింది. మోటివేషన్ స్పీకర్‌గా ఎంతోమందిలో స్ఫూర్తినింపుతోంది. 'దివ్యాంగుల'కు మెంటర్‌గా వ్యవహరిస్తోంది. పియానో అద్భుతంగా ప్లే చేస్తుంది. జెస్సికా జీవితకథ 'రైట్ ఫుటెడ్' పేరుతో డాక్యుమెంటరీగా వచ్చింది. రూత్ తల్లి కర్లీన్ 'జెస్సికా' గురించి చెప్పడంతో రూత్ ఆలోచనల్లో ఎంతో మార్పు వచ్చింది. ఆ చిన్నారి ఆ రోజు నుంచి జెస్సికాను కలవాలని ఉవ్విళ్లూరింది.

కల ఫలించింది.

కర్లీన్ తన కూతురు కోరిక తీర్చడానికి జెస్సికా గురించి గూగుల్‌లో ఎంతో శోధించింది. జెస్సికా ఫేస్‌బుక్ అకౌంట్ తెలుసుకుని తనతో మాట కలిపింది. తన కూతురు పరిస్థితి గురించి జెస్సికాకు వివరించింది. ఆ చిన్నారి కోరికనూ తెలియజేసింది. రూత్‌ను కలవడానికి జెస్సికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతే కూతురిని తీసుకుని కర్లీన్ అరిజోనాకు బయలుదేరింది. రూత్ కల ఫలించే సమయం రానే వచ్చింది. రూత్‌కు వంద అడుగుల దూరంలో జెస్సికా నిలుచుంది. ఒకరినొకరు చూసుకున్న ఆ ఇద్దరూ కొన్ని సెకన్ల పాటు నిశ్శబ్దంగా ఉండిపోయారు. రూత్, జెస్సికా దగ్గరికి ఆప్యాయంగా పరుగెత్తింది. చేతులు లేకపోతేనేం.. ప్రేమతో ఇద్దరూ ఆలింగనం చేసుకున్నారు. ఈ ఫొటో నెట్‌లో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

'రూత్‌ను చూడగానే నా చిన్నతనం గుర్తుకు వచ్చింది. నన్ను నేను మరోసారి తనలో చూసుకున్నాను. ఎంతో దూరం ప్రయాణించి నన్ను కలవడానికి వచ్చారు. ఆ ప్రేమను మాటల్లో చెప్పలేను. రూత్‌ను నాతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడింది. "నువ్వు నడిపే ఎయిర్‌ప్లేన్ ఏదీ" అని అడిగింది. వెంటనే తనను అక్కడికి తీసుకువెళ్లాను. అది చూసి రూత్ ఎంతో ఆనందించింది.'

- జెస్సికా కాక్స్

మీకు తెలుసా?

ఇంగ్లాండ్‌కు 600 ఏళ్లపాటు 'ఫ్రెంచ్' అధికార భాషగా కొనసాగింది.

టంగ్ ట్విస్టర్స్

1. A big black bug bit a big black bear and made the big black bear bleed blood.
2. Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.
3. The king would sing, about a ring that would go ding.
4. National Sheepshire Sheep Association

ఔనా!

కవలలకు కూడా వేలిముద్రలు ఒకేలా ఉండవు.

సూక్తి

ఏ పనిలోనైనా అత్యుత్తమ ప్రదర్శన చూపించు. అప్పుడు ఒక విజయం మరో విజయానికి పునాదిగా నిలుస్తుంది.

నవ్వుల్ నవ్వుల్

శ్రీధర్ : అలా వర్షంలో తడిసి వచ్చేకంటే ఓ గొడుగు కొనుక్కొని రావచ్చు కదా!

మిస్టర్ మేధావి : కొన్నాను. కొత్తది కదా.. తీస్తే తడిసిపోతుందని... వాడలేదు.

శ్రీధర్ : !!!!!!!!

చెప్పగలరా?

చీరలో ఉన్నా కానీ
మూరలో లేను
కరువులో ఉన్నా కానీ
ఎరువులో లేను
తాటిలో ఉన్నా కానీ
తారులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : చీకటి

జంతర్‌మంతర్:
1. అనుబంధం 2. నిరంతరం
3. పాలపొడి 4. పంచదార

జంబ్లింగ్ వర్డ్స్:
1. BILL 2. SIDE
3. WALL 4. RIDE

చుక్కలు కలపండి



లక్ష్మణ్ ఏ/సి - వరంగల్	జయశ్రీ - నర్సంపేట్	వెంకటేశ్వర - జోగిపేట్
నర్తకి ఏ/సి - ఖమ్మం	సుజన ఏ/సి - చిట్యాల	సాయిరాం - రామయంపేట్
కళాంజలి - ఇల్లందు	శ్రీనివాస - పెద్దపల్లి	శ్రీనివాస - హుజూర్‌నగర్
మమత - కరీంనగర్	అంజిరెడ్డి - చౌటుప్పల్	వెంకట్రామ - నేరేడుచర్ల
బాలాజీ - మహబూబ్‌నగర్	లక్ష్మి ఏ/సి - మెట్‌పల్లి	శ్రీనివాస - కడ్తాల్
వెంకటేశ్వర - కోదాడ	లక్ష్మి ఏ/సి - కోరుట్ల	కమల ఏ/సి - భైంసా
SVC దేవి - జనగాం	అచ్చిరెడ్డి - హాలియా	బాలాజీ ఏ/సి - చేర్యాల

విజయవంతమైన 6వ వారం

సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 5.00PM	Cine Planet - కొంపల్లి 4.00PM	ASIAN RADHIKA - కాప్రా 1.10
PVR - మాదాపూర్ 5.10PM	ASIAN ఏ/సి - ఉప్పల్ 1.40	MULTIPLEX - ఎల్బినగర్ 1.30
PVR - పంజాగుట్ట 10.40PM	ఇసివిఎల్ - 9.15PM	Cinetown - మియాపూర్ 2.45PM
PVR - కూకట్‌పల్లి 12.45,10.30	INOX - బంజారాహిల్స్ 1.50PM	ASIAN శ్రీదేవి - హన్మకొండ
Cinepolis - కూకట్‌పల్లి 2.00PM	ASIAN - కూకట్‌పల్లి 1.10PM	GEETHA ASIAN గీతా - నిజామాబాద్
Cinepolis - మల్కాజ్‌గిరి 2.05PM	ASIAN - అత్తాపూర్ 10.30	ఎస్2 సినిమాస్ - వరంగల్
Cinepolis - అత్తాపూర్ 4.00PM		

లక్ష్మీకళ సినీప్రైడ్ మల్టీప్లెక్స్ ఏ/సి - మూసాపేట్ 2.30
మెగా 70 ఎంఎం ఏ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
జ్యోతి 70 ఎంఎం ఏ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ 70 ఎంఎం ఏ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
శ్రీసాయిరాం 70 ఎంఎం ఏ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
శశ్రీ:ఖరసాజ 70 ఎంఎం ఏ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
SVC ప్రతిమ 70 ఏ/సి - కరీంనగర్ SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్	కరీంనగర్		
రామ్ ఏ/సి - వరంగల్	తిరందాజ్ - కరీంనగర్	శ్రీనివాస ఏ/సి - వనపర్తి	మల్లేశ్వరి ఏ/సి - తిరుమలగిరి
అమృత - హన్మకొండ	మ్యాతిశోక - గోదావరిఖని	బాబా - నారాయణ్‌పేట్	ఆదిలాబాద్
భారతియ - వర్ధన్నపేట్	రాజశ్రీ ఏ/సి - రాయికల్	పరమేశ్వరి - కొత్తకోట	మహేశ్వరి - ఆదిలాబాద్
ఖమ్మం	నిజామాబాద్	నల్గొండ	శ్రీనివాస - మంచిర్యాల
వినోద ఏ/సి - ఖమ్మం	విజయ ఏ/సి - నిజామాబాద్	తిరుమల ఏ/సి - నల్గొండ	నారాయణ ఏ/సి - నిర్మల్
దుర్గా ఏ/సి - కొత్తగూడెం	ప్రియా ఏ/సి - కామారెడ్డి	శ్రీనివాస - మిర్యాలగూడ	మెదక్
ఉదయభాస్కర్ - భద్రాచలం	మహబూబ్‌నగర్	VRDRతిరుమల - సూర్యాపేట్	సీతారామ ఏ/సి - సిద్దిపేట
లక్ష్మీశ్రీనివాస ఏ/సి - మధిర	తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్	పద్మావతి - భువనగిరి	రంగారెడ్డి
వెంకటలక్ష్మి ఏ/సి - చర్ల		రంగ ఏ/సి - కోదాడ	లక్ష్మీ ఏ/సి - తాండూర్

RAGHUVARAN IS BACK
నేడే చూడండి



సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
కుమార్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.00
సంతోష్ - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
SVC మహాలక్ష్మి - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎంఎం ఏ/సి - కాప్రా 6.00,9.00
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ ఏ/సి - ఖైరతాబాద్ 6.00PM
సెన్సేషన్ ఇన్‌సోమ్నియ ఏ/సి - ఖైరతాబాద్ 2.15 PM
నర్తకి 70 ఏ/సి - అల్వాల్ 11.15,2.15,6.15,9.15
ఆరాధన 70 ఎంఎం ఏ/సి - తార్నాక 6.00,9.00

CINEPRIDE మూసాపేట్ 11.15,2.30,6.15,9.30	Cinemax SHAMEERPET ఏ/సి - శామీర్‌పేట్ 11.00,7.20
ASIAN ఉప్పల్ 10.30,7.30,10.30	Cinépolis ఏ/సి - కూకట్‌పల్లి 12.00,5.00
ASIAN కూకట్‌పల్లి 10.00,7.40PM	Cinépolis - మల్కాజ్‌గిరి 11.00,5.05PM
ASIAN ఏ/సి - అత్తాపూర్ 10.30,7.40	Cinépolis అత్తాపూర్ 11.00,5.05PM
ASIAN RADHIKA రాధిక ఏ/సి - కాప్రా 7.35PM	TIVOLI ఏ/సి - సికింద్రాబాద్ 2.00PM
ASIAN ఏ/సి - దిల్‌సుఖ్‌నగర్ 6.00PM	Cine Planet కొంపల్లి 10.30,7.30,10.40
ASIAN Shah ఏ/సి - చింతల్ 2.30 PM	ఏ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.35 PM
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.30,8.15	కాటేదాన్ 11.00,2.00,6.00,9.00
PVR ఏ/సి - మాదాపూర్ 11.00,7.45	ఏ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 2.15 PM
PVR ఏ/సి - బంజారాహిల్స్ 1.00,11.00	Cinetown ఏ/సి - మియాపూర్ 2.30,6.00
PVR ఏ/సి - పంజాగుట్ట 12.00,7.45PM	MULTIPLEX ఏ/సి - ఎల్.బి.నగర్ 1.30,10.30
PVR కూకట్‌పల్లి 10.45,3.50,10.40	ASIAN హన్మకొండ 10.25,7.40PM
INOX బంజారాహిల్స్ 11.00,7.40PM	GEETHA ASIAN నిజామాబాద్ 1030,7.35,10.40
INOX ఏ/సి - కాచిగూడ 11.20,7.15PM	SVC ప్రతిమ ఏ/సి - కరీంనగర్
Cinemax AMEERPET ఏ/సి - అమీర్‌పేట్ 11.00,7.30	ఎస్2 సినిమాస్ - వరంగల్

తిరుమల - కరీంనగర్	సాగర్ డీలక్స్ - మెదక్	సాయిరాం - పోచంపల్లి
ప్రతిమ - కరీంనగర్	సంతోష్ - రామాయంపేట	వెంకటలక్ష్మి ఏ/సి - చర్ల
దుర్గ ఏ/సి - జగిత్యాల	అశోక ఏ/సి - కల్వకుర్తి	వెంకటేశ్వర - తిరుమలగిరి
శ్రీనివాస - గోదావరిఖని	అలంకార్ - సూర్యాపేట్	వెంకటేశ్వర - మర్రిపెడ
ఆదిత్య ఏ/సి - ఖమ్మం	వెంకట్రామ - వరంగల్	SSVగణేష్ - షాద్‌నగర్
పరమేశ్వరి - కొత్తగూడెం	సాంబవి ఏ/సి - కాజీపేట్	GLOBAL CINEMAS
వేణుగోపాల్ - పాల్వంచ	సంతోష్ - రామాయంపేట్	

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఏ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ ఏ/సి - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఏ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ ఏ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఏ/సి - అత్తాపూర్
Cinépolis మంజీరా మాల్ ఏ/సి - కూకట్‌పల్లి	ASIAN RADHIKA రాధిక ఏ/సి - కాప్రా
Cinépolis CCPL ఏ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	Cinetown సినీటౌన్ - మియాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX ఎం.పి మాల్ ఏ/సి - కాచిగూడ	ASIAN Shah షా షహెన్‌షా - చింతల్
Cinemax బిగ్‌సినిమాస్ ఏ/సి - అమీర్‌పేట్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinemax లియోనియో ఏ/సి - శామీర్‌పేట్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఏ/సి - సికింద్రాబాద్	INDRA స్వప్నమాల్ ఏ/సి - బీదర్
Cine Planet మల్టీప్లెక్స్ ఏ/సి - కొంపల్లి	

మరియు మీ అభిమాన థియేటర్లలో INDRA FILMS RELEASE

కన్నడ కంఠీరవ డా॥ రాజ్‌కుమార్ మేనల్లుడు నటించిన భారీ చిత్రం
సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల

అంజలి 70 ఎంఎం ఏ/సి - సికింద్రాబాద్

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	ASIAN RADHIKA రాధిక ఏ/సి - కాప్రా
PVR ఏ/సి - మాదాపూర్	Cinépolis ఏ/సి - అత్తాపూర్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	Cinetown సినీటౌన్ - మియాపూర్
PVR ఏ/సి - పంజాగుట్ట	Cine Planet ఏ/సి - కొంపల్లి	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఏ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	ASIAN Shah షా షహెన్‌షా - చింతల్
INOX - బంజారాహిల్స్	ఏ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX ఏ/సి - కాచిగూడ	ASIAN సినీస్క్వేర్ ఏ/సి - ఉప్పల్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
Cinemax ఏ/సి - అమీర్‌పేట్	CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్	SVC ప్రతిమ - కరీంనగర్
Cinemax ఏ/సి - శామీర్‌పేట్	ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 సినిమాస్ - వరంగల్
Cinépolis ఏ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్	

కిన్నెరసాని ఏ/సి - ఖమ్మం	మహేశ్వరి - నారాయణపేట్	వెంకటేశ్వర ఏ/సి - మర్రిపెడ
మహేశ్వరి - మహబూబ్‌నగర్	మయూరి - మంచిర్యాల	మరియు మీ అభిమాన థియేటర్లలో

శ్రీ రాజేశ్వరి ఫిల్మ్స్ - 9030161717, 9912233279

The new Chairman of Railway Board?

Current Affairs & GK

A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Who is the winner of World Food Prize for 2017?
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. Find the correct statement?
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

4. International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26

5. Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?
బోరబండ: గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు డివిజన్ పరిధిలోని రహదారులు గుంతలమయంగా మారాయి. జీహెచ్‌ఎంసీ అధికారులతో డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్ మాట్లాడి గుంతలు పడిన రోడ్లుకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. దీంతో సోమవారం బోరబండ ప్రధాన రహదారిని పరిశీలించిన వెంటనే మరమ్మతులు చేపట్టాడానికి సిబ్బందిని ఏర్పాటు చేసి పనులు చేపట్టారు. వర్షానికి రోడ్లపై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేయడంతో వాహనదారులు ఊపిరిపీల్చుకున్నారు.

'బీసీ'లకు రోస్టర్ విధానాన్ని అమలు చేయాలి

ఎమ్మార్వో సైదులుకు వినతిపత్రం అందజేస్తున్న ఎంబీసీ ప్రతినిధులు

బోరబండ: బీసీ ఉప కులాల్లో రోస్టర్ విధానాన్ని అమలు చేయాలని, ఉద్యోగ నియమాకాల్లో ఎస్సీ, ఎస్టీల మాదిరిగా బ్యాక్‌లాగ్ పోస్టులు కేటాయించాలని ఎంబీసీ నగర కారదర్శి గుమ్మడి రాజు, నరేష్‌లు కోరారు. ఖైరతాబాద్ తహసీల్దార్ సైదులుకు ఎంబీసీ ప్రతినిధుల బృందం సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన 119 గురుకులాల్లో ఎంబీసీ విద్యార్థులకు ప్రత్యేక కోటానుకేటాయించాలని డిమాండ్ చేశారు. ఎంబీసీ జాబిత వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు. ఎంబీసీల ఆర్థిక స్థితిగతులపై నియమించిన బీసీ కమిషన్ ఆధ్యయనం చేసి అందుకు అనుగుణంగా వారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. యాభై సంవత్సరాలు నిండిన ఎంబీసీ ఉప కుల వృత్తుల కళాకారులకు 2,500 రూపాయాల పింఛన్‌ను అందజేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలోఎంబీసీ ప్రతినిధులు టీ.సాయిశేషగిరిరావు, రాపర్తి అశోక్, నాయీ పటేల్, యాదగిరి, దేవేందర్, శేఖర్ ఉన్నారు.

ప్రమాదావశాత్తు నాలాలో పడి వ్యక్తి మృతి

జగద్గిరిగుట్ట:ప్రమాదావశాత్తు నాలాలో పడి ఓవ్యక్తి మృతి చెందాడు. జగద్గిరిగుట్ట పీఎస్ పరిధిలోని వెస్ట్ సాయి నగర్ లో నివాసం ఉంటున్న ప్రకాశం జిల్లా కందుకూరుకు చెందిన మధు కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్నాడు. సోమవారం ఉదయం అల్వీన్ కాలనీ సమీపంలోని నాలాలో చేపలు పట్టడానికి వెళ్లిన మధుకు ఫిట్స్ రావడంతో నాలాలో పడిపోయాడు. అప్పుడప్పుడు ఫిట్స్ ఇతనికి వస్తుంటాయని, కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగద్గిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టు మార్ట నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

సంప్రదాయబద్ధంగా నవరాత్రి వేడుకలు

గణపతి మాల ధరించి మండప నిర్వాహణ

యూసుఫ్‌గూడ: గణపతి నవరాత్రులను నగరంలో తెలియనివారు ఉండరు. వీధివీదిలో గణేష్ మండపాలను ఏర్పాటు చేస్తారు. అయితే శ్రీకృష్ణనగర్ సీ బ్లాక్‌లో గణపతి నవరాత్రులు ఎంతో ప్రత్యేకంగా నిర్వహిస్తారు. భక్తిభావంతో నియమ నిష్ఠలతో గణపతి మాల ధరించిన యువకులు నవరాత్రులను నిర్వహిస్తారు. ఇక్కడ కేవలం మట్టి గణపతిని మాత్రమే ఏర్పాటు చేసి గణపతి మాల ధరించి నవరాత్రులు మొత్తం ఈ మాలదారులు మండపం వద్ద ఉంటూ పూజలు నిర్వహిస్తారు. అన్నదానం కార్యక్రమంలో మహిళలకు గంధం రాసి, బొట్టుపెట్టి జాకెట్ ముక్కతో ఆహ్వానించి వారికి భోజనాన్ని వడ్డిస్తారు. ఈ ప్రాంతంలో వాసవీ యువజన సంఘం, శ్రీబాల వినాయక యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే గణేష్ మండపం ఆధ్యాత్మికతకు, సంస్కృతికి పెట్టింది పేరు. ఎక్కెడెక్కడి నుంచో ఈ గణేష్ మండంలో పూజలు నిర్వహించేందుకు భక్తులు వస్తుంటారు. పలువురు సినీ ప్రముఖులు కూడా ఇక్కడకు రావటం విశేషం.

ఎనిమిదేళ్ల నుంచి నిర్వాహన

కృష్ణనగర్ 'సీ' బ్లాక్‌లో స్థానికంగా ఉండే వాసవి యువజన సంఘం సభ్యులు గణేష్ ఉత్సవాలు నిర్వహించేందుకు బాల వినాయక యువజన సంఘంగా ఏర్పడి మట్టి గణపతులపై అవగాహన కల్పించేందుకు సిద్ధమయ్యారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాలకు మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేయటం మొదలు పెట్టారు. స్థానికులకు ఇబ్బంది లేకుండా ఓ షెట్టర్‌లో గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశామని సభ్యులు తెలిపారు.

మండప నిర్వాహకులు పుట్టా రామకృష్ణ, పి.వెంకట్‌రావు, కె.శివాగ్ని, కె.రమేష్, ఎస్.యతిరాజ్, పి.అనిల్, పి.శ్రవణ్, పి.మహేష్, పి.సాయి, ఎస్.రాజు, పి.కొండారావు, పి.నవీన్, ఏ.రాజశేఖర్ గణేష్ మండపం వద్ద ఉంటూ పూజలు నిర్వహిస్తారు. ఈ మండపానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తూ ఉంటారు.

గణపతి మాలతో నిష్ఠగా..

మండపం వద్ద ఆధ్యాత్మిక వాతావరణం ఉండాలనే ఉద్దేశంతో నిర్వాహకులు గణపతి మాల ధరించారు. పది మంది యువకులు గణపతి మాల ధరించి నియమాలు పాటిస్తూ నవరాత్రులు నిర్వహిస్తారు. వీరు ఉదయం తెల్లవారుజామున నిద్రలేచి కాలకృత్యాలు తీర్చుకుని స్నానాలు చేసి, మండపాన్ని శుభ్రం చేసి భక్తితో మినాయకుడికి పూజలు చేస్తారు. సాయంత్రం కూడా ఇదే విధంగా పూజలు నిర్వహిస్తారు. ఈ మండపంలో ఉదయం, సాయంత్రం పూజారి ఉండి పూజలు చేస్తారు. పూజారి లేని సమయంలో భక్తులకు హారతి తదితరాలు ఈ గణపతి మాల దారులు నిర్వహిస్తారు.

సాయిధరమ్‌తేజ, రెజీనా కసండ్ర (ఫైల్ ఫొటో)

గంధం పూసి బొట్టు పెట్టి...

గణేష్ మండపంలో పూజలు ప్రత్యేకంగా నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం లక్ష కుంకుమార్చన నిర్వహిస్తారు. ఈ పూజల కోసం కుంకుమ దుంపలు తీసుకువచ్చి వాటిని పొడి కొట్టి ఆ కుంకుమతో లక్ష కుంకుమార్చన చేయిస్తారు. ఈ పూజలకు స్థానికంగా మహిళలు పెద్దఎత్తున పాల్గొని పూజలు నిర్వహిస్తారు. వచ్చే శుక్రవారం ఈ కుంకుమార్చన నిర్వహించనున్నారు. అంతేకాకుండా ఆ మరుసటి రోజు అంటే శనివారం అన్నదానం నిర్వహిస్తారు. ఇక్కడ అన్నదానం అంటే అదో సందడిగా ఉంటుంది. అన్నదానంకు వచ్చే భక్తులకు మగవాళ్లకు నమస్కారం చేసి ఆహ్వానిస్తారు. ఆడవాళ్లకు గంధం పూసి బొట్టు పెట్టి, జాకెట్ ముక్కతో పాటుగా ఇస్తరాకు అందిస్తారు. ఇక అన్నదానంలో 16 రకాల వంటకాలతో చక్కటి సంప్రదాయ పెళ్లి భోజనాన్ని తలపిస్తుంది. సంప్రదాయ వంటకాలైన పులిహోర, పూర్ణం, బూరెలు, స్వీటు, అన్నం, పప్పు, రోటీ పచ్చడి, నిల్వ పచ్చడి, సాంబారు, కూరలు ఇలా ఎంతో సంతృప్తికరమైన ఆహారంతో అన్నదానం నిర్వహిస్తారు.

మండపానికి ప్రముఖుల తాకిడి

ఎంతో నిష్ఠగా నిర్వహించే ఈ గణపతి మండపానికి ఎక్కడెక్కడి నుంచో భక్తులు వస్తుంటారు. అంతేకాక ఎంతో మంది సినీ ప్రముఖులు ఈ మండపంకు వచ్చి పూజలు నిర్వహిస్తారు. దర్శకులు బోయిపాటి శ్రీను, తమ్మారెడ్డి భరద్వాజ, హీరోయిన్లు రకుల్ ప్రీత్‌సింగ్, రెజీనా కసండ్ర, సుహాసినీ, హీరోలు సాయిధరమ్‌తేజ, సుధాకర్, ఫైట్ మాస్టర్లు రామ్‌లక్ష్మణ్ ఇక్కడ పూజలు నిర్వహిస్తారు.

ఆసక్తికరంగా నిమజ్జన ఊరేగింపు

నవరాత్రులు పూజలు ముగిశాక ఇక్కడ లడ్డూ వేలం నిర్వహిస్తారు. గత సంవత్సరం 10కిలోల లడ్డూ ఒక లక్ష రూపాయలకు వేలంలో సొంతం చేసుకున్నారు. ఈ సంవత్సరం 15కిలోల లడ్డూ ఏర్పాటు చేశారు. 3వతేదీ సాయంత్రం లడ్డూ వేలం నిర్వహించి నిమజ్జనం ఊరేగింపు మొదలు పెడతారు. ఊరేగింపు కూడా ఎంతో కనుల పండువగా ఉంటుంది. దీపాలతో ఉన్న హారతి పళ్లెలు పట్టుకుని మహిళలు ఇరువైపుల వరుసగా ఉండి గణపతి విగ్రహం కృష్ణానగర్ ప్రదాన రహదారి వరకు వస్తారు. అక్కడ నుంచి హుస్సేన్ సాగర్‌కు తీసుకు వెళ్లి నిమజ్జనం నిర్వహిస్తారు.

పూజలు నిర్వహిస్తున్న సినీ నటి రకుల్ ప్రీత్‌సింగ్ (ఫైల్ ఫొటో)

దర్శకుడు బోయపాటి శ్రీను (ఫైల్ ఫొటో)

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను సన్మానిస్తున్న ఉత్సవ కమిటీ నిర్వాహకులు

దళితుల మధ్య చిచ్చు పెడితే ఊరుకోం

మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య

పంజాగుట్ట: తెలంగాణలో మాదిగల కంటే మాలలు వెనుకబడి ఉన్నారని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య పేర్కొన్నారు. దళితులను ఏ,బీ,సీ,డీలుగా కాదు...ఏ టూ జెడ్‌గా వర్గీకరించాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం పంజాగుట్ట అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బీసీలను వర్గీకరించినట్లే ఎస్సీలను కూడా వర్గీకరించాలని ఎమ్మార్పీఎస్ కోరడాన్ని ఆయన తప్పుపట్టారు. దళితులు ఐక్యంగా ఉన్నపుడే రాజ్యాధికారం సాధ్యమవుతుందని, రాజకీయ ఓటు బ్యాంకు కోసమే పార్టీలు చిచ్చు పెట్టాలని చూస్తున్నాయన్నారు. ఎస్సీ వర్గీకరణను దేశంలోని దళితులు వ్యతిరేకిస్తున్నారని, తెలుగు రాష్ట్రాల్లో రాజకీయపార్టీలు, నాయకులు దళితుల మధ్య విభేదాలు సృష్టించి పబ్బంగడుపుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. కాలం చెల్లిన వర్గీకరణ డిమాండ్‌ను పక్కన పెట్టి దళితులపైన జరుగుతున్న దాడులపై పోరాడాలని అన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జీ. రమేష్, ప్రధాన కార్యదర్శి భగవాన్‌దాస్, రావుల విజయ్‌కుమార్, రాజు, జగదీష్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాల మహానాడు అధ్యక్షుడు చెన్నయ్య

నేటి నుంచి హెచ్‌సీయూలో జాతీయ సదస్సు

సెంట్రల్‌యూనివర్సిటీ: హెచ్‌సీయూ స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ ఆడిటోరియంలో 29, 30 తేదీల్లో సెంటర్ ఫర్ ఇన్నోవేషన్స్ ఇన్ పబ్లిక్ సిస్టమ్స్ (సీఐపీఎస్) (హైదరాబాద్), హెచ్‌సీయూ, ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. రీవిజిటింగ్ ట్రైబల్ పోలిసిస్, రిసర్చ్ అండ్ ఇన్నోవేషన్స్ అనే అంశంపై జరిగే జాతీయ సదస్సు ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ సోషల్ వెల్ఫేర్ అండ్ ట్రైబల్ వెల్ఫేర్ మంత్రి నక్కా ఆనంద్‌బాబు హాజరవుతారని సదస్సు కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ బీవీ శర్మ సోమవారం తెలిపారు.

50 లక్షలతో ప్లేగ్రౌండ్, పార్కు నిర్మాణం

● ఓవైసీ పార్కులో మౌలిక వసతుల కల్పన.. ● మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు.. ● చిన్నారులకు ఆట వస్తువులు

డివిజన్‌లోని క్రీడాకారులు ఆటలు ఆడడానికి, ప్రాక్టీస్ చేసుకోవడానికి ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారు. యువకుల సమస్యలను పరిష్కరించేందుకు జనప్రియ అపార్ట్‌మెంట్స్ పక్కన జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఓవైసీ ప్లేగ్రౌండ్ అండ్ పార్కు నిర్మించడంతో క్రీడాకారులకు వెసులుబాటు కలిగింది. క్రికెట్ ప్రాక్టీస్, ఫుట్‌బాల్, వాలీబాల్ తదితర రంగాల్లో యువకులు ప్రాక్టీస్ చేస్తున్నారు.

ఎర్రగడ్డ: ఎర్రగడ్డ డివిజన్‌లో క్రీడాకారులకు గ్రౌండ్, పార్కు లేకపోవడంతో అనేక సమస్యలు ఏర్పడుతున్నాయి. యువత క్రీడలవైపు ఆసక్తి చూపడం లేదు. ఈ విషయాన్ని కొందరు క్రీడాకారులు మాజీ కార్పొరేటర్‌కు అప్పట్లో మొరపెట్టుకున్నారు. దీంతో మాజీ కార్పొరేటర్ సదాశివయాదవ్ తన నిధుల నుంచి 50 లక్షల రూపాయల నిధులను కేటాయించి జనప్రియ అపార్ట్‌మెంట్స్ పక్కన ప్లేగ్రౌండ్, పార్కును నిర్మించారు. నవంబర్ 2014లో అప్పటి మేయర్ మాజిద్‌హుస్సేన్ ప్రారంభించి ఉపయోగంలోకి తెచ్చారు. గ్రౌండ్‌లో అదనంగా మరుగుదొడ్లు, డ్రెస్సింగ్ రూంలు ఏర్పాటు చేసి మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ప్లే గ్రౌండ్‌లో నేటికీ మౌలిక వసతులు కల్పించలేదు. దీంతో క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డివిజన్‌లోని పలు బస్తీలలో ఉన్న క్రీడాకారులు ఈ గ్రౌండ్‌కు తెల్లవారు జామునే వచ్చి ఆటలు ఆడడంతో పాటు కసరత్తులు చేస్తున్నారు.

అభివృద్ధి పనులు జరుగుతున్న చిల్డ్రన్ పార్కు

క్రీడాకారులకు ఉపయోగం

ఓవైసీ ప్లేగ్రౌండ్ నిర్మించాక క్రీడాకారులకు ఎంతో ఉపయోగంగా మారింది. రంజీ, డిస్ట్రిక్, స్టేట్ లెవెల్ పోటీలలో పాల్గొనే క్రికెట్ క్రీడాకారులు ఇక్కడ గంటల తరబడి ప్రాక్టీస్ చేస్తూ ప్రావీణ్యం సాధిస్తున్నారు. డివిజన్‌లోని శంకర్‌లాల్‌నగర్, ఆనంద్‌నగర్, హేమావతినగర్, సుల్తాన్‌నగర్, ప్రేమ్‌నగర్ బస్తీలకు చెందిన యువకులు ఆటల్లో ప్రాక్టీస్ చేస్తూ పలు రకాల పోటీలలో పాల్గొంటున్నారు. కేవలం క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాలే కాకుండా ఇతర క్రీడాకారులూ ఇక్కడ సాధన చేస్తున్నారు. ఇతర క్రీడలతో పాటు కరాటేలో శిక్షణ కూడా ఇస్తున్నారు. గ్రౌండ్‌లో క్రికెట్ నెట్ ప్రాక్టీస్ గ్రౌండ్ నిర్మాణానికే సుమారు 20 లక్షల రూపాయల నిధులను వెచ్చించారు. దీంతో క్రికెట్ ప్రాక్టీస్ కోసం ఈ గ్రౌండ్ అనుకూలంగా ఉండడంతో ఇతర ప్రాంతాల నుంచి కూడా క్రీడాకారులు ఇక్కడికి వస్తున్నారు. పార్కు, గ్రౌండ్‌లలో, పార్కు బయట ఎమ్మెల్యే గోపీనాథ్, కార్పొరేటర్ షాహీన్‌బేగం పలు అభివృద్ధి పనులు చేస్తున్నారు. ఓవైసీ గ్రౌండ్ పక్కన సుమారు 10 లక్షల రూపాయల నిధులతో రోడ్డును అభివృద్ధి పరిచారు.

చిల్డ్రన్స్ పార్కు, వాటర్ ఫౌంటేయిన్ పనులు

పార్కును అభివృద్ధి పరిచే నేపథ్యంలో పార్కులో చిల్డ్రన్స్ పార్కును ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. చిన్న పిల్లల ఆట వస్తువుల ఊయ్యాల, జారుడుబల్ల, తదితర వస్తువులతో పాటు వాటర్ ఫౌంటెయిన్‌ను కూడా ఏర్పాటు చేయడానికి పనులు నిర్వహిస్తున్నారు. గ్రౌండ్‌లో ప్రాక్టీస్ చేసే క్రీడాకారులకు వెసులుబాటుగా ఉండేందుకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసం టెండర్లను కూడా ఆహ్వానించారు. గ్రౌండ్‌లో మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణం కూడా త్వరలో జరుగనుంది.

జీహెచ్ఎంసీ ఓవైసీ ప్లేగ్రౌండ్, పార్కు

సౌకర్యాలను పెంచాలి

ఎర్రగడ్డలో క్రీడాకారులకు గ్రౌండ్‌ను నిర్మించడం వల్ల వారికి ఎంతో ఉపయోగకరంగా మారింది. సుదూర ప్రాంతాలకు వెళ్లే క్రీడాకారులు ప్రస్తుతం ఇంటికి దగ్గరలోనే క్రీడలను నిర్వహించుకోవడానికి వెసులుబాటు ఉంది. కానీ గ్రౌండ్‌లో మరిన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తే క్రీడాకారులకు ఇంకా సౌకర్యవంతంగా ఉంటుంది. గ్రౌండ్‌ను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుతూ పరిసరాలను కూడా ప్రతిరోజూ శుభ్రం చేయడం అవసరం. గ్రౌండ్ పక్కన ఉన్న పార్కులో గ్రీనరీని ఏర్పాటు చేస్తే క్రీడాకారులకు ఆహ్లాదంగా ఉంటుంది.

- మహ్మద్ ఆమీర్, ఎర్రగడ్డ

క్రీడాకారులకు ఎంతో మేలు

జనప్రియ అపార్ట్‌మెంట్స్ పక్కన నిర్మించిన ఓవైసీ పార్కు, గ్రౌండ్ క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. పార్కు నిర్మించిన అనంతరం సౌకర్యాలను కల్పించడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు చేస్తున్న కృషి అభినందనీయం. పార్కును మరింత అభివృద్ధి పరిచే దిశలో చిల్డ్రన్స్ పార్కు, వాటర్ ఫౌంటెయిన్, మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటుచేస్తుండడం వల్ల పార్కుకు వచ్చే చిన్నపిల్లలకు, గ్రౌండ్ ను ఉపయోగించే క్రీడాకారులకు ఎంతో సౌలభ్యంగా ఉంటుంది.

- రామ్మోహన్, బీ శంకర్‌లాల్‌నగర్

టీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం: ఎమ్మెల్యే

టీఆర్ఎస్‌లో చేరుతున్న ఆటో యూనియన్ సభ్యులు

ఎర్రగడ్డ: టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాలకు సమన్యాయం చేయడానికి పూర్తి స్థాయిలో కృషిచేస్తున్నారని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లో సెవెన్‌సీటర్స్ ఆటో యూనియన్ కార్మికులు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు టీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరుతున్న వారికి సముచిత స్థానం కల్పించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. సెవెన్ సీటర్స్ ఆటో యూనియన్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. సెవెన్ సీటర్స్ ఆటో యూనియన్ అధ్యక్షుడు చలపతిరావు మాట్లాడుతూ బంగారు తెలంగాణ నిర్మాణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో మంత్రి వర్గ సభ్యులంతా అలుపెరుగని కృషిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు డి సంజీవతో పాటు టీఆర్ఎస్, యూనియన్ నాయకులు దినేష్ చౌదరి, మహ్మద్‌సర్థార్, ఘంటా మల్లేష్, సెబాస్టియన్, విజయ్ కుమార్, సత్యనారాయణ, శివ ప్రకాష్, శ్రీనివాస్, రాజు, నర్సింగ్ పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జనానికి తగిన చర్యలు

ఎర్రగడ్డలో పర్యటిస్తున్న మున్సిపల్ డిప్యూటీ కమిషనర్

ఎర్రగడ్డలో పర్యటిస్తున్న డీసీ రమేష్, ట్రాఫిక్ సీఐలు రాజు, వెంకట్

ఎర్రగడ్డ: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేశ్ నిమజ్జనంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ సర్కిల్- 10 డిప్యూటీ కమిషనర్ రమేష్ తెలిపారు. ఎర్రగడ్డ డివిజన్‌లో ట్రాఫిక్ బాలానగర్ సీఐ రాజు, సనత్‌నగర్ సీఐ వెంకట్, ఇతర అధికారులతో కలిసి ఆయన సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ గణేశ్ నిమజ్జనం సందర్భంగా ప్రయాణం సాఫీగా సాగేందుకు రోడ్లకు మరమ్మతులు, ప్యాచ్ వర్క్ పనులు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వెంటనే ఎర్రగడ్డ మూసాపేట బ్రిడ్జి నుంచి మీటర్ ఫ్యాక్టరీ మీదుగా హేమావతినగర్, డాన్‌బాస్కో స్కూల్ ప్రాంతాలలోని రోడ్లకు మరమ్మతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పనులను తాత్కాలికంగా నిర్వహిస్తున్నప్పటికీ వినాయక నవరాత్రి ఉత్సవాలు ముగిసిన అనంతరం ఈ ప్రాంతంలో శాశ్వత రోడ్డును నిర్మించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి ఇప్పటికే రూ.10 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. దీంతో పాటు మరికొన్ని రోడ్ల నిర్మాణాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే పరిస్థితులను చక్కబెడుతున్నట్లు ట్రాఫిక్ అధికారులు పేర్కొన్నారు. వినాయక మండపాలు అధికంగా ఉన్న ప్రాంతాల నుంచి నిమజ్జనానికి ఇతర ప్రాంతాల నుంచి ఊరేగింపులను వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ కృష్ణ, డీఈ మహ్మద్ రవూఫ్, ఏఈ సునీల్, స్థానిక, ఎంఐఎం నాయకులు సాయిలు, మహ్మద్ ఆమీర్, రామ్మోహన్, అన్వర్‌ఖాన్, సయ్యద్ నయీం, షరీఫ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

● ఎంఆర్ వాక్సినేషన్

మధురానగర్‌లోని శ్రీ చైతన్య హైస్కూల్‌లో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ ఇస్తున్న వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది. పాల్గొన్న కార్పొరేటర్ మనోహర్, ప్రిన్సిపాల్, సిబ్బంది. - వెంగళరావునగర్

గణేశ్ నిమజ్జనానికి ఇబ్బందులు లేకుండా చూడండి

యూసుఫ్‌గూడ: కార్మికనగర్‌లో రోడ్లు పరిస్థితిని కార్పొరేటర్ ఎం.ఏ.షఫి పరిశీలించారు. గణపతి నవరాత్రులు, బక్రీద్ పండుగల నేపథ్యం లో ప్రజలకు ఇబ్బందులు లేకుం డా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కార్మికనగర్‌లో రోడ్డు పరిస్థితిని పరిశీలించి పనులు వేగంగా చేయాలని కాం ట్రాక్టర్‌కు సూచించారు. వినాయ క నిమజ్జనానికి రోడ్లు సిద్ధం చే యాలని సూచించారు.

కార్మికనగర్‌లో రోడ్డును పరిశీలిస్తున్న షఫి

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
రాజా : 9985408944

ఎల్లమ్మ ఆలయం హుండీల లెక్కింపు

అమీర్‌పేట: బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో హుండీలను సోమవారం లెక్కించారు. 34 రోజులకు సంబంధించి 17 హుండీలలో 16 లక్షల 96 వేల నలభై రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వాహణ అధికారి ఎం.వి.శర్మ వెల్లడించారు. సికింద్రాబాద్ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్ పర్యవేక్షణలో లెక్కింపు ప్రారంభించారు. ఆదాయంలో లక్షా 21 వేలు 699 అన్నదానానికి సంబంధించింది కాగా, మిగతా గర్భగుడిలోని హుండీల ద్వారా వచ్చిందని ఈవో తెలిపారు. 44 యూఎస్ డాలర్లు కాగా, సింగపూర్‌కు చెందిన మరో 10 డాలర్లు శ్రీలంకకు చెందిన కరెన్సీ వచ్చింది.

పోలీస్‌లైన్‌లో గణేశ్‌ను సందర్శించిన రాజీవ్‌త్రివేది

గణేశుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న రాజీవ్‌త్రివేది, శ్రీనివాసరావు

యూసుఫ్‌గూడ: పోలీస్‌లైన్ 1వ బెటాలియన్‌లో ఏర్పాటు చేసిన గణేశుడిని తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజీవ్‌త్రివేది ప్రత్యేక పూజలు సోమవారం నిర్వహించారు. పోలీస్‌లైన్‌కు వచ్చిన ఆయన సుబ్రమణ్యస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన గణేశుడి వద్ద పూజలు నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ వై.శ్రీనివాసరావు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కమాండెంట్ కుటుంబసభ్యులు వై.రజిని, షాలిని, సందీప్, బెటాలియన్ అధికారులు ఏసీలు జయరాజ్, గంగారామ్, నరసింహారాజు, ఆర్‌ఐలు రాంబాబు, ఏడుకొండలు పాల్గొన్నారు.

పోలీస్‌లైన్‌లో ఎల్‌ఈడీ వెలుగులు

పోలీస్‌లైన్‌లో ఎల్‌ఈడీలైట్లను ప్రారంభిస్తున్న శ్రీనివాసరావు

పోలీస్‌లైన్ 1వబెటాలియన్‌లో ఎల్‌ఈడీలైట్లు ఏర్పాటు చేసే ప్రక్రియను కమాండెంట్ వై.శ్రీనివాసరావు, యూసుఫ్‌గూడ కార్పొరేటర్ సంజయ్‌గౌడ్ సోమవారం ప్రారంభించారు. పోలీస్‌లైన్‌లో మొత్తం 420 లైట్లు స్థానంలో కొత్త ఎల్‌ఈడీ బల్బులు ఏర్పాటు చేయనున్నామని, అంతేకాకుండా కొత్తగా మరో 20 పోల్‌లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏసీలు జయరాజ్, గంగారామ్, నరసింహారాజు, ఆర్ ఐలు రాంబాబు, ఏడుకొండలు, రాండరెడ్డి, జవహర్‌లాల్, నాయకులు సత్యనారాయణ, కనకయ్య, హరిమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అందరి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

షాదీముబారక్, కల్యాణలక్ష్మీ చెక్కులను అందచేస్తున్న ఎమ్మెల్యే

వెంగళరావునగర్: తెలంగాణలో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ అన్నారు. వెంగళరావునగర్ డివిజన్‌లో తెలంగాణ ప్రభుత్వం ద్వారా మంజూరైన షాదీ ముబారక్, కల్యాణలక్ష్మీ పథకం చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సోమవారం అందచేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్యాంముదిరాజ్, టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి విజయ్, నరసింహ, రామ్‌చందర్, దినేష్, నరసింగరావు, పూజారి బాలు, చంద్రశేఖర్, వీర నారాయణ, బంటి, మోహన్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

నూతన కమిటీ సభ్యులకు ఘన సన్మానం

సనత్‌నగర్: ఎస్ఆర్‌నగర్ సీనియర్స్ సిటిజన్స్ ఆధ్వర్యంలో బీకేగూడ సీనియర్ సిటిజన్ కార్యాలయంలో నిర్వహించిన గాయత్రి హోమానికి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పాల్గొని పూజలు సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగాహాజరైన మంత్రి తలసాని, కార్పొరేటర్‌లు లక్ష్మీబాల్‌రెడ్డి, శేషకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నూతనంగా ఎంపికైన సీనియర్ సిటిజన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు సహదేవ్‌గౌడ్, కార్యదర్శి పార్థసారథి, రమేష్, అనంతరెడ్డి, బాల్‌రెడ్డి, సీనియర్ సిటిజన్ దంపతులు, తదితరులు పూజల్లో పాల్గొన్నారు.

అంబేద్కర్ బస్తీవాసులకు న్యాయం జరిగే వరకు పోరాడుతా

మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి

బేగంపేట: అంబేద్కర్‌నగర్ వాసులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాడుతూనే ఉంటానని సనత్‌నగర్ మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి అన్నారు. రాంగోపాలపేట డివిజన్‌లోని ఆబేద్కర్‌నగర్‌లో ఆయన సోమవారం పర్యటించారు. అనంతరం ఇక్కడ వరుసగా చోటు చేసుకుంటున్న సంఘటనలపై విలేకరులతో మాట్లాడారు. గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను పక్కనబెట్టి ఎలాంటి నిర్మాణం పనులు చేపట్టలేమని ప్రభుత్వం, ఇటు మంత్రి తలసాని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ మాటలకు కట్టుబడి ఉండకుండా ఎలాంటి కోర్టు అనుమతులు లేకుండా అంబేద్కర్‌నగర్‌లో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌తో హడావుడీగా శంకుస్థాపన చేయించడం ఎంత వరకు సమంజసమన్నారు. ఈ విషయమై మొదటి నుంచీ ప్రశ్నిస్తూనే ఉన్నానని, ఇందుకు తనపై రెండు పేజీల ప్రెస్‌నోట్‌ను విడుదల చేసి ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా వ్యవహరించారన్నారు. నాలుగు నెలల క్రితం ఇక్కడ భూమి పూజ చేసి నమ్మకం కలిగించారని, ఈ నెల 21న మంత్రి తలసాని ఈ బస్తీని సందర్శించి మూడు

అంబేద్కర్‌నగర్‌వాసులతో మాట్లాడుతున్న మర్రి శశిధర్‌రెడ్డి

రోజుల్లో కచ్చితంగా ఇళ్లను కూల్చివేస్తామని హెచ్చరించడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇందులో భాగంగా జీహెచ్ఎంసీ అధికారులు కుట్రపూరితంగా 636 సెక్షన్ కింద నోటీసులు తయారు చేసి ఈ నెల 24న సంతకం చేయించి, 25న సాయంత్రం రాత్రి 7.30కు వచ్చి ఇక్కడి ప్రజలకు ఇవ్వడానికి ప్రయత్నిస్తే అడ్డుకున్నట్లు వివరించారు. తిరిగి 26న వచ్చి ఇంటి తలుపులకు నోటీసులు అతికించి వెళ్లడం ఏమిటని ప్రశ్నించారు. వరుసగా మూడు రోజులు కోర్టుకు సెలవులు రావడాన్ని దృష్టిలో పెట్టుకొని కుట్రపన్నారని శశిధర్‌రెడ్డి ఆరోపించారు. అనంతరం బస్తీవాసులు వచ్చి తనకు సమస్య విన్నవించారని, ఈ నోటీసుల్లో 3 రోజుల్లో ఇక్కడి ఇళ్లు కూల్చడానికి అయిన ఖర్చు బస్తీవాసులతో వసూలు చేస్తామంటూ నోటీసులో ఉన్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ పురపాలక కార్యదర్శి నవీన్‌మిట్టల్‌తో పాటు సీపీ మహేందర్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకపోయినట్లు తెలిపారు. 26న ఇచ్చిన నోటీసులకు 30 వరకు గడువు ఉంటుందని వెల్లడించారు. ఈ విషయమై తాను కోర్టును ఆశ్రయించగా ఇరువాదనలు విన్న న్యాయమూర్తి సోమవారం ముందుగా షోకాజ్ నోటీసులు ఇచ్చారా? స్థానికులతో ఇయరింగ్ చేశారా? అంటూ ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించినట్లు వెల్లడించారు. ఈ విషయాలు ఏమీ చేయకుండా ప్రజలకు నోటీసులు బలవంతంగా ఎలా ఇస్తారని కోర్టు ప్రశ్నించినట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ జారీ చేసిన 636 నోటీసు చెల్లదంటూ కోర్టు తీర్పు ఇస్తూ ప్రజల వాదనలు వింటూ నోటీసులు జారీ చేసి జీహెచ్ఎంసీ సెక్షన్ ప్రకారం నడుచుకోవాలని సూచించిందని శశిధర్‌రెడ్డి పేర్కొన్నారు.

అన్నదానం మహాదానం : కార్పొరేటర్

అమీర్‌పేట: అన్ని దానాలలోకెల్లా అన్నదానం గొప్పదని అమీర్‌పేట కార్పొరేటర్ శేషుకుమారి అన్నారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బల్కంపేట డివిజన్ దళిత సంఘం నాయకుడు, టీఆర్ఎస్ నేత వనం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం సోమవారం చేశారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ శేషుకుమారి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పండుగ రోజుల్లో ప్రజలకు అన్నదానం చేస్తే పుణ్యం లభిస్తుందన్నారు.

ఉత్సాహంగా బతుకమ్మ పాటల పోటీలు

వెంగళరావునగర్: తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మను పురస్కరించుకుని జూబ్లీహిల్స్ నియోజకవర్గం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో వెంగళరావునగర్‌లోని నలంద విద్యా సంస్థల ఆవరణలో బతుకమ్మ పాటల పోటీ సోమవారం నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ పాటలతో అలరించారు. పోటీలో గెలుపొందిన వారికి బతుకమ్మ పండుగ సందర్భంగా కృష్ణకాంత్ పార్క్‌లో ఏర్పాటుచేసే బతుకమ్మ వేడుకల్లో బహుమతులను అందచేయనున్నారు. వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన సుమారు 200 మందికిపైగా విద్యార్థిను లు పోటీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కిలారి మనోహర్, తెలంగాణ జాగృతి నగర కన్వీనర్ లతారావు, కో కన్వీనర్ నరేందర్‌యాదవ్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం కన్వీనర్ మల్లారెడ్డి, వెంగళరావునగర్ డివిజన్ కన్వీనర్ భారతి, నాయకులు రాజేశ్వరి, సాయి యాదవ్, శంకర్‌ముదిరాజ్, కుటుంబరావు, తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

● నృత్య రూపకం

ఇన్ఫోసిస్ ఫౌండేషన్-భారతీయ విద్యాభవన్స్ ఆత్మకూరి రామారావు పాఠశాల సంయుక్త ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన 'అన్నమయ్య శ్రీకృష్ణ తత్వం' నృత్య రూపకంలో ఓ దృశ్యమిది. శ్రీకృష్ణుని జననం నుంచి భగవద్గీత వరకూ వివిధ అంశాలను ఈ రూపకంలో పొందుపరిచారు

దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం

సనత్‌నగర్: సంజయ్‌గాంధీ చౌరస్తాలో 25 ఏళ్లనుంచి పరిష్కారం కాని వరదనీటి సమస్యకు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ శాశ్వత పరిష్కారం చూపారని సంజయ్‌గాంధీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు షాబాదు శ్రీనివాస్ అన్నారు. సనత్‌నగర్ డివిజన్‌లోని సంజయ్ గాంధీ చౌరస్తాలో ఆదివారం అర్ధరాత్రి వరకు కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు దగ్గరుండి రహదారి పనులను చేశారు. దీంతో సోమవారం స్థానిక కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి చౌరస్తాలో జరిగిన రహదారి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వరదనీరు వెళ్లకపోవడంతో సమస్య తీవ్రంగా మారిందన్నారు.

టీఆర్ఎస్ సెక్రటరీ జనరల్, రాజ్యసభ సభ్యుడు కే కేశవరావు వెంగళరావునగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పూజలు సోమవారం నిర్వహించారు. ఉత్సవ కమిటీ చైర్మన్ నరసింగరావు కేశవరావును సన్మానించారు.

ఏజీ కాలనీలోని జై గణేశ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన వినాయకుడికి కార్పొరేటర్ కిలారీ మనోహర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతీ, పృథ్వీరాజ్‌గౌడ్, శివ, శంకర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరిలోని ఉమెన్ కో ఆపరేటివ్ సొసైటీలో ఏర్పాటు చేసిన గణేశుడికి కార్పొరేటర్ సంజయ్ గౌడ్ పూజలు చేశారు. అనూరాధ, భక్తప్రియ, పద్మ, పార్వతి, సూర్యకుమారి, లక్ష్మి, రత్నమాల, శ్రీదేవి, రత్రజ పాల్గొన్నారు. - వెంగళరావునగర్

ఎర్రగడ్డ రైతు బజార్‌లో కూరగాయల ధరలు

టమాట 45, నల్లవంకాయ 35, పొడుగు వంకాయ 31, బెండకాయ 23, పచ్చిమిర్చి 25, బజ్జి మిర్చి 38, క్యాప్సికం 31, పచ్చ కాకరకాయ 25, తెల్ల కాకర 15, పందిరి బీర 13, బీర 19, క్యాబేజి 13, క్యారెట్ 55, దొండకాయ 20...29, బీన్స్ 44, గింజ చిక్కుడు 50, చిక్కుడు 31, గోకరకాయ 19, కీర 10..18, దోసకాయ 13, బీట్‌రూట్ 23, ఉల్లిగడ్డ 26, ఆలుగడ్డ 15, చామగడ్డ 31, కందగడ్డ 20, కాలీఫ్లవర్ 13, సొరకాయ 15, పొట్లకాయ 19, అల్లం కోహిర్ (పావు కిలో) 15, తెల్ల అల్లం (పావుకిలో) 15, వెల్లుల్లి (పావుకిలో) 20.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

సోమాజిగూడ: సోమాజిగూడ డివిజన్ పరిధిలోని రాజ్‌భవన్ రోడ్డు ప్రాంతంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి స్థానిక కార్పొరేటర్ అత్తలూరి విజయలక్ష్మితో కలసి సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. రూ.5.50 లక్షల వ్యయంతో పనులను ప్రారభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పనులను వెంటనే ప్రాంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మాజీ కార్పొరేటర్ లక్ష్మీనారాయణమ్మ, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు తలారి శ్రీనివాసరావు, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అజ్మద్, అనురాధ, సత్యనారాయణ, నర్సింహగౌడ్, జగన్, వివేక్, గోపి, కుమార్ సాయినాథ్ పాల్గొన్నారు.

ఆధునిక టెక్నాలజీతో ఓ వ్యక్తికి పంటి వరస చికిత్స విజయవంతం

పళ్లను అమర్చిన యువకుడికి ఆపిల్ తినిపిస్తున్న డాక్టర్ దిలీప్ కుమార్

సోమాజిగూడ: ఆధునిక పరిజ్ఞానంతో ఓ వ్యక్తికి 72 గంటల వ్యవధిలో 16 పళ్లను విజయవంతంగా అమర్చింది హైదరాబాద్ స్మైల్ డెంటల్ ఆసుపత్రి. పంజాగుట్టలోని డెంటల్ ఆసుపత్రిలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దిలీప్‌కుమార్ వివరాలను వెల్లడించారు. 27 ఏళ్ల యువకుడు జనరలైజ్ పిరియోడాంటిస్ట్ అనే వ్యాధితో కొంత కాలంగా బాధపడుతున్నాడు. దీంతో కిందివరస పళ్లను ఒక్కొక్కటిగా మొత్తం కోల్పోయాడు. నగరంలోని పలు ఆసుపత్రులకు తిరిగినా ఎక్కువ మొత్తంలో డబ్బులు ఖర్చు అవుతుందని, చాలా రోజులు సమయం వెచ్చించాల్సి వస్తుందని వైద్యులు చెప్పారన్నారు. ఇంటర్నెట్ ద్వారా ఈ ఆసుపత్రి విషయాన్ని తెలుసుకొని ఆసుపత్రిని సంప్రదించాడు. అతి తక్కువ ఖర్చుతో కేవలం మూడు రోజుల్లో పళ్లను శాశ్వతంగా అమర్చుతామని అతనికి డాక్టర్ హామీ ఇచ్చారు. చికిత్స ఒప్పుకొన్న అతనికి జర్మన్ టెక్నాలజీకి చెందిన సాంకేతిక పరిజ్ఞానంలో 'స్ట్రాజజిక్ ఇంప్లాంటాలజీ' పద్ధతి ద్వారా కింద భాగం పళ్లను విజయవంతంగా అమర్చారు. చికిత్స పూర్తి అయినప్పటి నుంచి అన్ని రకాల ఆహారాన్ని తీసుకోవచ్చని డాక్టర్ దిలీప్‌కుమార్ తెలిపారు. ఇందులో డాక్టర్ రామస్వామి పాల్గొన్నారు.

ఉదయ్‌నగర్ హనుమాన్ ఆలయంలో నవగ్రహ శతకాన్ని ప్రారంభిస్తున్న బంజారాహిల్స్ కార్పొరేటర్ గద్వాల్ విజయలక్ష్మి (బంజారాహిల్స్)

వృథాగా ఇంకుడుగుంతలు

ఖైరతాబాద్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఇంకుడు గుంతల పరిస్థితి

ఆనంద్ నగర్ కాలనీ రహదారిలో ఇంకుడు గుంతలో పేరుకుపోయిన వ్యర్థాలు

- ఇంకుడుగుంతల్లో పేరుకుపోతున్న వ్యర్థాలు
- పట్టించుకోని అధికారులు..

పంజాగుట్ట: కాంక్రీటుమయం అవుతున్న నగరంలో భూగర్భ జలాలు పెంపొందించడానికి వేలాది రూపాయలు ఖర్చు పెట్టి ఇంకుడు గుంతలను నిర్మించారు. నిర్వహణాలోపంతో అవి పనికిరాకుండా పోతున్నాయి. నీరు ఇంకేది ఏమో కానీ... అందులో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. దీంతో వేలాది రూపాయల ప్రజా ధనం వృథా అవుతోంది. గతంలో వ్యక్తిగత ఇళ్లు ఉండగా, ప్రస్తుతం వాటి స్థానంలో బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తున్నాయి. ఆయా భవనాల్లో నివశిస్తున్న వారికి కనీస అవసరాల కోసం నీరు అవసరం. జల మండలి సరఫరా చేసే నీరు తాగడానికే సరిపోవడం లేదు. కనీస అవసరాల కోసం భవన యజమానులు బోర్లను వేసి నీటిని తోడుతున్నారు. భూగర్భంలో నీరు ఇంకకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో బోర్లు ఎండిపోతున్నాయి. దీంతో స్థానికులు మంచినీటి ట్యాంకర్లపైన ఆధారపడాల్సి వస్తోంది. నీటి ఎద్దడి నివారణకు ఇంకుడు గుంతలు తప్పనిసరి అని ఒకవైపు పర్యావరణ వేత్తలు, నిపుణులు చెబుతున్నా మరోవైపు అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రోజు రోజుకూ జనాభా పెరుగుతున్న వారి అవసరాలకు తగ్గట్లుగా నీరు లభించక ఇబ్బందులు తప్పడం లేదు.

నీరు ఇంకేది ఎలా....?

ఒకప్పుడు ఇంటి చుట్టూ, మైదానాలు, ప్రధాన రహదారుల్లో కొంత స్థలం అయినా ఉండేది. వర్షంపడితే నీరు అక్కడే ఇంకిపోయేది. ప్రస్తుతం బహుళ అంతస్తుల భవనాలు, వ్యాపార వాణిజ్య సముదాయాలు వెలుస్తుండడంతో పాటు రహదారులు, ఇళ్ల చుట్టూ కాంక్రీటు మయం కావడంతో వర్షపునీరు వృథాగా రహదారులపై పారుతోంది. నీరు అంతా నాలాలో కలుస్తోంది. నీటిని ఎక్కడికక్కడ ఒడిసి పట్టుకోవడానికి ఏర్పాట్లు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని నిపుణులు పలుమార్లు చెప్తున్నా అవగాహనా లోపంతో ప్రజలు పట్టించుకోవడం లేదు. దీంతో ప్రతి సంవత్సరం నీటి ఎద్దడి తప్పడం లేదు. ఇంకుడు గుంతల ఏర్పాటు విషయంలో ఎవరికి వారే యమునా తీరే... అనే రీతిలో వ్యవహరిస్తుండడంతో ఇబ్బందులు తప్పడం లేదు. వ్యక్తిగత గృహాలు, అపార్ట్‌మెంట్‌లు నిర్మించేటప్పుడు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ఒకవైపు అధికారులు చెప్తున్నా, మరోవైపు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారు. వర్షాకాలంలో కురిసిన వర్షపునీటిని వృథా చేయకుండా ఇంకుడు గుంతల్లోకి మళ్లిస్తే భూగర్భ జలాలు పెరిగి నీటి ఎద్దడి తలెత్తకుండా ఉంటుందని పలువురు నిపుణులు సూచిస్తున్నారు.

నిబంధనలకు నీళ్లు......

కాలనీలు, బస్తీల్లో నూతనంగా నిర్మిస్తున్న భవనాలు, ఇళ్ల ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటుచేయాలనే నిబంధన ఉన్నా కూడా సరిగ్గా అమలు కావడం లేదు. ఆయా విభాగాల అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో ఇష్టం వచ్చినట్లుగా నిర్మాణాలను చేపడుతున్నారు. ఇళ్లలోని నీరు కూడా అక్కడే ఇంకకుండా రహదారులపైకి పారుతోంది. దీంతో వర్షాకాలంలో ఏ రహదారి చూసినా వర్షపునీరు నిలవడమే కాకుండా ప్రవాహాలు కనిపిస్తున్నాయి.

అవగాహన కల్పించాలి...

ఇంకుడు గుంతల ఏర్పాటు విషయంలో జల మండలి అధికారులు, ప్రజల్లో అవగాహన కల్పించాలి. నీటి ఎద్దడి నివారణకు, వర్షపు నీటి నిల్వ కోసం ఇంకుడు గుంతలు ఎంతగానో తోడ్పడుతాయి. ప్రస్తుతం ఏర్పాటుచేసిన ఇంకుడు గుంతల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలి.

-ఎంవీఎల్ఎన్ శాస్త్రి,
ఆనంద్‌నగర్ కాలనీ.

అధికారులు చర్యలు తీసుకోవాలి...

ఆనంద్‌నగర్ కాలనీలో తహసీల్దార్ కార్యాలయం ముందు, ప్రధాన రహదారిలో రెండు ఇంకుడు గుంతలను నిర్మించారు. వాటిలో వ్యర్థాలు పేరుకుపోయాయి. నిబంధనల ప్రకారం వాటిని నిర్మించకపోవడంతో అవి వృథాగా ఉన్నాయి. దీంతో వర్షపునీరు ఇంకుడుగుంతల్లోకి చేరకుండా రహదారిపై ప్రవహిస్తోంది. ఇంకుడు గుంతల్లో పేరుకుపోయిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి నీరు ఇంకేలా చూడాల్సిన సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నాలాలను పరిశీలించిన కార్పొరేటర్లు..

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నాలాను పరిశీలిస్తున్న కవితారెడ్డి, జీహెచ్ఎంసీ ఈఈ చెన్నారెడ్డి

తుమ్మలబస్తీలో నాలాను పరిశీలిస్తున్న విజయారెడ్డి, ఈఈ నాగేందర్

పంజాగుట్ట: మారని నాలాల దుస్థితి... లక్షల నిధులు వెచ్చించి చేసినా పూడిక తీత పనులు వృథా... వరద నీటి ప్రవాహానికి అడ్డుగా చెత్త అనే కథనం ఆంధ్రజ్యోతి ఖైరతాబాద్ జోన్‌లో ప్రచురితమైంది. ఈ కథనానికి వెంకటేశ్వర నగర్, ఖైరతాబాద్ కార్పొరేటర్‌లు మన్నె కవితా గోవర్ధన్ రెడ్డి, పి.విజయారెడ్డి సందర్శించారు. సోమవారం ఆయా ప్రాంతాల్లోని నాలాలను కార్పొరేటర్‌లు, అధికారులు సందర్శించి, పరిస్థితిని సమీక్షించారు. తుమ్మల బస్తీ నాలా పక్కనే నాసర్ స్కూల్ ఉంది. ఇందులో వందలాది మంది విద్యార్థులు చదువుతున్నారు. ఆ మార్గంలోనే నాలా కంపౌండ్ వాల్ లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. కంపౌండ్ వాల్‌ను వెంటనే నిర్మిస్తామని కార్పొరేటర్ విజయారెడ్డి తెలిపారు. ఆమె వెంట ఈఈ నాగేందర్, డీఈ మార్కండేయ, ఏఈ చరణ్, స్థానిక నాయకులు ఉన్నారు. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి వెనుకాల ఉన్న నాలాను కార్పొరేటర్ కవితా గోవర్ధన్‌రెడ్డి, డీఎంసీ సత్యనారాయణ, ఈఈ చెన్నారెడ్డితో కలసి పరిశీలించారు. సమస్య పరిష్కరిస్తామన్నారు.

కార్యాలయం ముందు పార్క్ చేసిన ద్విచక్రవాహనం మాయం

బర్కత్‌పుర: కార్యాలయం ముందు పార్క్ చేసిన ద్విచక్రవాహనం చోరీకి గురైంది. ఈ సంఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. లాల్‌దర్వాజలో నివాసం ఉండే ప్రశాంత్ ఓ ఏజెన్సీలో సేల్స్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 17న కాచిగూడలోని సంస్థ కార్యాలయానికి వచ్చిన ప్రశాంత్ తన ద్విచక్రవాహనం ఏపీ11ఏటీ4494ను పార్కుచేసివెళ్లాడు. మధ్యాహ్నం కార్యాలయం నుంచి కిందికి వచ్చి చూడగా ద్విచక్రవాహనం కనిపించలేదు. సోమవారం కాచిగూడ పీఎస్‌లో ప్రశాంత్ ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దళితులందరూ ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి: చెన్నయ్య

సమావేశంలో మాల మహానాడు అధ్యక్షుడు చెన్నయ్య

పంజాగుట్ట: తెలంగాణలో మాదిగల కంటే మాలలు వెనుకబడి ఉన్నారని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య అన్నారు. దళితులను ఏ,బీ,సీ,డీలుగా కాదు... ఏ టూ జెడ్‌గా వర్గీకరించాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం పంజాగుట్ట అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలను వర్గీకరించినట్లే ఎస్సీలను కూడా వర్గీకరించాలని ఎమ్మార్పీఎస్ కోరడాన్ని ఆయన తప్పు పట్టారు. మాలలను రాజ్యాధికారానికి దూరం చేయడమే అవుతుందన్నారు. దళితులు ఐక్యంగా ఉన్నపుడే రాజ్యాధికారం సాధ్యం అవుతుందని రాజకీయ ఓటు బ్యాంకు కోసమే ఆయా పార్టీలు చిచ్చు పెట్టాలని చూస్తున్నాయన్నారు. ఎస్సీ వర్గీకరణను దేశంలోని దళితులు వ్యతిరేకిస్తున్నారని, తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ పార్టీలు, నాయకులు దళితుల మధ్య విభేదాలు సృష్టించి తమ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాయన్నారు. ఇటీవలి కాలంలో తెలుగు రాష్ట్రాల్లో దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాలం చెల్లిన వర్గీకరణ డిమాండ్‌ను పక్కన పెట్టి రాజ్యాధికార సాధన, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు, రిజర్వేషన్ల పెంపుపై, దళితులపైన జరుగుతున్న దాడులపై పోరాడుదామన్నారు. దళితులందరూ ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో మాల మహానాడు తెలంగాణ అధ్యక్షుడు జి.రమేష్, ప్రధాన కార్యదర్శి భగవాన్‌దాస్, రావుల విజయ్‌కుమార్, రాజు, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమాచారం

పంజాగుట్ట: వర్షాకాలంలో విద్యుత్ ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొంటోంది. ఈదురుగాలులు వీచినపుడు, విద్యుత్ మరమ్మతు పనులు ఉన్నపుడు విద్యుత్ కోతలు ఉంటాయి. అలాంటి సందర్భాల్లో ప్రజలు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని అధికారులు అంటున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సమాచారం లేకుండా విద్యుత్ పోతే అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు. ఫ్యూజ్ ఆఫ్ కాల్ కార్యాలయాల్లో 24 గంటలపాటు సిబ్బంది అందుబాటులో ఉంటారు. బంజారాహిల్స్ సీబీడీ పరిధిలోని ఎఫ్‌వోసీ, సిబ్బంది ఫోన్ నెంబర్లు....

విద్యుత్ సబ్‌స్టేషన్ల ఎఫ్‌వోసీ....	ఫోన్ నెంబర్లు....
బంజారాహిల్స్ సీబీడీ	94408 13926
బంజారాహిల్స్ ఎఫ్‌వోసీ	94906 19700
ఫీల్డ్‌వర్కర్	94906 19701
జూబ్లీహిల్స్ ఎఫ్‌వోసీ	94906 19702
ఫీల్డ్‌వర్కర్	94906 19703
ఫిల్మ్‌నగర్ ఎఫ్‌వోసీ	94906 19704
ఫీల్డ్‌వర్కర్	94906 19705
మాదాపూర్ ఎఫ్‌వోసీ	94906 19706
ఫీల్డ్‌వర్కర్	94906 19707
యూసుఫ్‌గూడ ఎఫ్‌వోసీ	94906 19708
ఫీల్డ్‌వర్కర్	94906 19709
అమీర్‌పేట ఎఫ్‌వోసీ	83339 23728
ఫీల్డ్‌వర్కర్	83339 23729
కల్యాణ్‌నగర్ ఎఫ్‌వోసీ	94906 19710
ఫీల్డ్‌వర్కర్	94906 19711
మినిస్టర్ క్వార్టర్స్	83339 23731

చుట్టూ బారికేడ్లు.. స్థానికులకు దారేది?

- భద్రతా ఏర్పాట్లతో స్థానికులకు తప్పని ఇక్కట్లు
- ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పక్క నుంచి దారి ఇప్పించాలని వినతులు

బారికేడ్లను ఏర్పాటు చేసి లోనికి రాకుండా అడ్డుకుంటున్న పోలీసులు

ఖైరతాబాద్: భారీ గణపతిని దర్శించుకునేందుకు ప్రతి రోజు వేలాది మంది భక్తులు ఖైరతాబాద్‌కు వస్తున్నారు. వారందరికీ భద్రతా ఏర్పాట్లతో పాటు క్యూలైన్ల కోసం బారికేడ్లను ఏర్పాటు చేసి వాటి ద్వారానే దర్శనానికి అనుమతిస్తున్నారు. అయితే స్థానికులకు మాత్రం అన్ని రహదారులను మూసివేయడంతో కనీసం ద్విచక్ర వాహనాలతో కూడా లోనికి వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో ఉదయం వేళల్లో రద్దీ తక్కువగా ఉండడం వల్ల గ్రంథాలయం వెనక భాగంతో పాటు పాత మల్లయ్య హోటల్ వద్ద బారికేడ్లను తెరిచి ద్విచక్ర వాహనాలు వెళ్లేందుకు అనుమతించేవారు. ప్రస్తుతం బారికేడ్లను ఇంకా ముందు వరకు పొడిగించడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాల హెచ్చరికల నేపథ్యంలో గత సంవత్సరం కంటే బందోబస్తును పెంచడంతో ఖైరతాబాద్ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం వేళల్లో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పోలీసులు విధులు నిర్వహిస్తుండడంతో వారు అధికారుల సూచన మేరకు బారికేడ్లను తొలగించలేక పోతున్నారు. స్థానికుల ఇబ్బందులను పరిగణలోకి తీసుకోకుండా పోలీసులు భద్రతను ఏర్పాటుచేయడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం అత్యవసర పరిస్థితుల్లోనైనా బయటకు వెళ్లలేని పరిస్థితులు ఉండడంపై చాలా మంది అయోమయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పోలీసులను సంప్రదించినా వారు పట్టించుకోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు.

పాఠశాల విద్యార్థులను తీసుకెళ్లలేని పరిస్థితి...

ఉదయం పూట పాఠశాలల్లో దించేందుకు కూడా ద్విచక్ర వాహనాలతో వెళ్లలేని పరిస్థితి ఉంది.. గ్రంథాలయం వెనకభాగంలో ఉదయం బారికేడ్లతో రోడ్డును మూసివేయగా వాహనాలు వెళ్లలేకపోతున్నారు. మొదటి రెండు రోజులు బారికేడ్లను తెరవక పోవడంతో కిలోమీటర్ దూరం వెనక్కి వెళ్లి గమ్యస్థానాలకు చేరుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో కొందరు స్థానికులు బారికేడ్లను బలవంతంగా తొలగించి ముందుకు వెళ్లారు. ప్రస్తుతం గ్రంథాలయం వెనక భాగంలో ఉదయం పూట వాహనాలు వెళ్లేందుకు అనుమతిస్తున్నా పాత మల్లయ్య హోటల్ చౌరస్తా వద్ద బారికేడ్లను తొలగించక పోవడంతో తిరిగి మార్కెట్ రోడ్డు గుండా స్థానికులు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. కొద్ది సంవత్సరాల క్రితం గ్రంథాలయం వెనకభాగంలోని సైఫాబాద్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పక్కనుంచి స్థానికులు రాకపోకలు సాగించేందుకు కొంత స్థలాన్ని తాత్కాలికంగా కేటాయించేవారు. ప్రస్తుతం అనుమతించకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటు రాజ్‌దూత్ నుంచి వచ్చే వారు పాత మల్లయ్యహోటల్ వద్ద రహదారిని మూసివేయంతో వాహనాలను ఓల్డ్ సీఐబీ క్వార్టర్స్‌లో నిలపాల్సి వస్తోంది. మరోవైపు మింట్ కాంపౌండ్ నుంచి వచ్చే వాహనాలను పార్క్ చేసేవిషయమై భక్తులు అయోమయానికి గురవుతున్నారు. ప్రస్తుతానికి ఐమాక్స్ ఎదురుగా ఉన్న పార్కింగ్ స్థలం నుంచి ఖైరతాబాద్ లోనికి వెళ్లేందుకు రహదారి ఉన్నా ఇందిరానగర్ కాలనీలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ ఏర్పాట్లలో భాగంగా ప్రహరీ కంచె రోడ్డును ఆక్రమించుకోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. ఖైరతాబాద్ వాసులు ఇళ్లకు చేరుకోవాలంటే లక్డికాపూల్ మీదుగా పాత రీగల్ థియేటర్ నుంచి మార్కెట్ గుండా లోపలికి రావాలి. వెనకవైపు నుంచి వచ్చేవారు రాజ్‌భవన్ రైల్వేగేటు నుంచి ఎంఎస్ మక్తా, మారుతీనగర్‌ల మీదుగా ఖైరతాబాద్‌కు రావాల్సిన పరిస్థితులు ఉన్నాయి.

బారికేడ్లతో తగ్గిన వ్యాపారాలు...

భక్తుల కోసం బారికేడ్లను ఏర్పాటు చేసి లైన్లలో పంపుతుండడంతో స్థానికంగా వ్యాపారాలు చాలా వరకు తగ్గిపోయాయని ఖైరతాబాద్ వ్యాపారులు పేర్కొంటున్నారు. స్థానికులు సరుకుల కోసం రావాలన్నా.. భక్తులను దాటుకుంటూ వెళ్లాల్సి ఉండడంతో చాలా మంది ఆసక్తి చూపడం లేదని పేర్కొంటున్నారు. మరోవైపు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం చిరు వ్యాపారులు తమ ఉత్పత్తులను తమ దుకాణాల ముందే అమ్ముతుండడంతో దుకాణాల్లోకి ఇతరులు రాలేని పరిస్థితులు నెలకొన్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. కొన్ని దుకాణాలు భక్తుల రద్దీతో కనిపించకుండా పోయాయని వాటి యజమానులు మొరపెట్టుకుంటున్నారు. ఖైరతాబాద్‌కు భారీ గణపతితో ప్రపంచ వ్యాప్త గుర్తింపు వస్తోందని, 11 రోజుల పాటు కొన్ని ఇబ్బందులను ఎదుర్కొనేందుకు సిద్ధంగానే ఉన్నామని మరికొందరు స్థానికులు తెలుపుతున్నారు.స్థానికుల కోసం సైఫాబాద్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పక్క నుంచి రాకపోకలు సాగించే విధంగా పోలీసు అధికారులు చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు.

వాహనాలను దారి మళ్లిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

పెండింగ్ పనులపై నిర్లక్ష్యం తగదు: చింతల

బంజారాహిల్స్: పెండింగ్ పనుల విషయంలో నిర్లక్ష్యం తగదని, అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. జీహెచ్ఎంసీ సర్కిల్ 10 బి అధికారులతో ఆయన సోమవారం అభివృద్ధి పనులపై సాగర్ సొసైటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. డివిజన్ల వారీగా నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.

జూబ్లీహిల్స్ డివిజన్‌లో సమస్యలు...

- బాల్‌రెడ్డినగర్‌లో నాలాపై స్లాబ్ నిర్మాణం, బాట కోసం మెట్ల నిర్మాణం
- దుర్గాభవానీనగర్‌లో కమ్యూనిటీహాల్ నిర్మాణం
- ఫిలింనగర్‌లో వైట్ టాపింగ్ రోడ్డు
- అన్నపూర్ణ నుంచి ఎల్వీ ప్రసాద్‌కు వెళ్లే రోడ్డుకు మరమ్మతులు

అధికారుల సమాధానం...

దుర్గాభవానీనగర్ కమ్యూనిటీహాల్ కోసం స్థలం సేకరణ పూర్తి చేశాం. దీనికి సంబంధించిన ఎన్ఓసీ రావాల్సి ఉంది. ఇది రాగానే నిర్మాణం చేస్తాం. నాలాను సందర్శించి ప్రతిపాదనలు చేస్తాం. ఫిలింనగర్‌లో వైట్ టాపింగ్ రోడ్డును త్వరలోనే ప్రారంభిస్తాం.

వెంకటేశ్వరకాలనీ డివిజన్...

- దేవరకొండబస్తీలో కమ్యూనిటీ హాల్
- ప్రతాప్‌నగర్‌లో సీసీ రోడ్డు, అంగన్‌వాడీ నిర్మాణం
- గౌరీశంకర్‌కాలనీలో కమ్యూనిటీ హాల్ పనులు

అధికారుల సమాధానం...

దేవరకొండ బస్తీలో కమ్యూనిటీ హాల్ పనులకు త్వరలోనే శంకుస్థాపనకు ఏర్పాట్లు చేస్తాం. ప్రతాప్‌నగర్ సీసీ రోడ్డు, అంగన్‌వాడీ కోసం ప్రతిపాదనలు చేసి నిధులు సమీకరిస్తాం. ఇదే విధంగా బంజారాహిల్స్ డివిజన్‌లో సాయిబాబా ఆలయంలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం టెండర్‌ను పిలిచినట్టు అధికారులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఈఈ చిన్నారెడ్డి, డిప్యూటీ ఈఈ హరేరాం, రమేష్, ఏఈ మోహన్‌రావు, వీవీల్ గౌడ్, ప్రేరణ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
డి.వి.అశోక్ : 99859 21365

బైక్ ఢీకొని ప్రైవేటు ఉద్యోగి దుర్మరణం

బోయినపల్లి: రోడ్డుదాటుతున్న వ్యక్తిని వేగంగా వచ్చిన బైక్ ఢీకొనడంతో పాదచారి అక్కడికక్కడే మృతిచెందాడు. బోయినపల్లి తవాయిపురంలో నివాసముంటున్న ఆర్.వి.అశోక్(45) ప్రైవేటు ఉద్యోగి. విధులు ముగించుకుని సోమవారం రాత్రి ఇంటికి వెళ్తున్నాడు. సత్యం వైన్స్ సమీపంలో రోడ్డు దాటేందుకు ప్రయత్నిస్తుండగా అతివేగంగా వచ్చిన బైక్ అశోక్‌ను ఢీకొట్టింది. తలకు బలమైన గాయాలై ఘటనాస్థలంలోనే మృతిచెందాడు. బైక్ నడుపుతున్న గంగాధర్‌ను స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్‌రెడ్డి తెలిపారు.

పూజలందుకుంటున్న గణనాథులు

ఎన్‌బీటీ నగర్‌లో ఏర్పాటు చేసిన మండపంలో పూజలు నిర్వహిస్తున్న ఎంపీ కె.కేశవరావు, కార్పొరేటర్ గద్వాల్ విజయలక్ష్మి (బంజారాహిల్స్)

భారీ గణపతి వద్ద మాజీ మంత్రి, టీఆర్ఎస్ నేత సి.కృష్ణయాదవ్, గ్రేటర్ తెలంగాణ ఉద్యోగ సంఘం గ్రేటర్ కన్వీనర్ చంద్రశేఖర్ (ఖైరతాబాద్)

ఖైరతాబాద్ గణపతి వద్ద అలంపూర్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌తో కాంగ్రెస్ నేత లవేష్‌కుమార్, తదితరులు (ఖైరతాబాద్)

త్రిపుర రాష్ట్ర ఎమ్మెల్యే సుధన్‌దాస్ ఖైరతాబాద్ గణపతి వద్ద పూజలు

ఫిలింనగర్, దైవసన్నిధానంలో తాపేశ్వరం లడ్డూను సందర్శించిన ప్రముఖ సినీ నటుడు కృష్ణంరాజు కుటుంబ సభ్యులు (ఖైరతాబాద్)

భారీ గణపతి వద్ద విధులు నిర్వహిస్తున్న డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ నరహరి కుటుంబ సమేతంగా గణపతి వద్ద పూజలు (ఖైరతాబాద్)

దేవరకొండ బస్తీలో ఎకో ఫ్రెండ్లీ వినాయకుడిని దర్శించుకున్న టీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నెగోవర్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్)

వెంకటేశ్వర నగర్‌లో వినాయక మండపంలో హోమం నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ బి.భారతీ నాయక్

ఉద్యానవన ప్రదర్శనను తిలకిస్తున్న ఈటల

పీపుల్స్‌ప్లాజాలో ఏర్పాటుచేసిన ఉద్యానవన ప్రదర్శనను తిలకిస్తున్న మంత్రి ఈటల రాజేందర్, తదితరులు

నంద్యాల విజయంపై సంబరాలు

సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నాయకులు

బంజారాహిల్స్: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జూబ్లీహిల్స్ డివిజన్ తెలుగు తమ్ముళ్లు ఫిలింనగర్ శంకర్ విల్లాస్ చౌరస్తాలో సోమవారం సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు నర్సింహ మాట్లాడుతూ ఏపీలో 2019 ఎన్నికల్లో టీడీపీ గెలుస్తుందనడానికి నంద్యాల ఎన్నికలే ఉదాహరణ అని అన్నారు. డివిజన్‌లో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేయనున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ సలీం, ఎం.శ్రీనివాస్, బెంజిమెన్, వెంకటేష్ గౌడ్, మాల్యావతి, సబియా, జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలలో టీడీపీ ఘన విజయం సాధించడంతో జూబ్లీహిల్స్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ వద్ద జరిగిన సంబరాల్లో పాల్గొన్న టీఎన్‌టీయూసీ అధ్యక్షులు బీఎన్ రెడ్డి తదితరులు... (బేగంపేట)

పంజాగుట్ట ఆఫీసర్స్ కాలనీలో సఫైర్ అపార్ట్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మన్నె గోవర్ధన్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు రవీందర్ రెడ్డి, పి.నాగరాజు తదితరులు. (సోమాజిగూడ)

ఇన్ఫోసిస్ ఫౌండేషన్-భారతీయ విద్యాభవన్స్ ఆత్మకూరి రామారావు పాఠశాల సంయుక్త ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ‘అన్నమయ్య శ్రీకృష్ణ తత్వం’ నృత్య రూపకంలో ఓ దృశ్యమిది. శ్రీకృష్ణుని జననం నుంచి భగవద్గీత వరకూ వివిధ అంశాలను ఈ రూపకంలో పొందుపరిచారు

ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నం

స్థానికుల ఫిర్యాదుతో స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు

బంజారాహిల్స్: యాభై లక్షల రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు మాస్టర్ ప్లాన్ వేశాడో వ్యక్తి. బయటకు కనిపించకుండా చుట్టు పరదాలు కట్టి భూమి చదును చేయడం మొదలు పెట్టాడు. విషయం గ్రహించిన స్థానికులు రెవెన్యు అధికారులకు సమాచారం ఇవ్వడంతో స్థలం ప్రభుత్వ పరం అయింది. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు-11 ఉదయ్‌నగర్‌లో వంద గజాల ప్రభుత్వ స్థలం ఉంది. దీని పక్కనే ఓ వ్యక్తి చాలా కాలంగా నివాసముంటున్నాడు. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయాలని మాస్టర్ ప్లాన్ వేసిన వ్యక్తి ముందుగా తన పేరిట ఉన్న 100 గజాల స్థలంలో 80 గజాల స్థలం అమ్మేశాడు. మిగిలిన 20 గజాలను ప్రభుత్వ స్థలానికి దారి తీసేలే బాట ఏర్పర్చుకున్నాడు. ఎవరికి కనిపించకుండా పరదాలు కట్టి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు చదును చేయడం మొదలు పెట్టాడు. స్థానికులకు అనుమానం వచ్చి ఆరా తీశారు. కబ్జా కుతంత్రం బయట పడింది. షేక్‌పేట తహసీల్దార్ రాములుకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన రెవెన్యూ సిబ్బందిని పంపించడంతో వారు అందులో ప్రభుత్వ సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు.

ఉదయ్‌నగర్‌లో రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్న స్థలం

బాలుడి అదృశ్యం

చాంద్రాయణగుట్ట: ఉప్పుగూడ హనుమాన్ నగర్‌కు చెందిన ఎం.శివ(10) ఈనెల 26న గణేశ్ మండపం వద్ద ఆడుకోవడానికని వెళ్లి తిరిగిరాలేదు. ఆందోళన చెందిన బాలుడి తల్లిదండ్రులు చుట్టుపక్కన వెతికినా కనిపించకపోవడంతో తల్లి లావణ్య ఛత్రినాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై వినయ్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసినవారు 9490616500, 9491743480లకు సమాచారం అందించాలని కోరారు.

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి
కూకట్‌పల్లి నియోజకవర్గంలోని సమస్యలను
ఈ వాట్సప్ నెంబర్లకు ఫోన్ చేసి తెలపవచ్చు
బాలానగర్ : 9391361712, ఫతేనగర్ : 9391361712

జేఎన్‌టీయూ	:	9700637537
కూకట్‌పల్లి	:	9390881116
కేపీహెచ్‌బీకాలనీ	:	9700637537
హైదర్‌నగర్	:	90309 14499
వివేకానందనగర్	:	8074804695
ఆల్విన్ కాలనీ	:	8074804695
మూసాపేట్	:	9642840016
మోతీనగర్	:	9959472949

గుండెల్లో గుబులు

- ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో స్థలాలు కోల్పోతున్న వారు ఏకం
- లాండ్ ఓనర్స్, మర్చంట్స్ అసోసియేషన్‌గా నామకరణం
- నేడు మినర్వా ఫంక్షన్ హాలులో సమావేశం

బాలానగర్: బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా వద్ద నిర్మించనున్న ఆరులేన్ల భారీ ఫ్లైవోర్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాప జరిగిన నాటి నుంచి రహదారికి ఇరువైపుల ఉన్న ల్యాండ్ ఓనర్స్, మర్చంట్స్ గుండెల్లో రైళ్ల పరుగెడుతున్నాయి. ఎన్ఆర్‌ఎస్ఏ, హెచ్ఏఎల్ సంస్థల ఏర్పాటు కారణంగా భూములను కోల్పోయి బతుకు జీవుడా అంటూ వచ్చిన దాంట్లో

బాలానగర్ ప్రధాన రహదారి

సరి పెట్టుకుంటుంటే ఇపుడు ఫ్లైఓవర్‌తో ఉన్న స్థలం కూడా కోల్పోతున్నామని ల్యాండ్ ఓనర్స్ ఆవేదనకు గురవుతున్నారు. స్థలాలు కోల్పోతున్న వారిలో సుమారు 200 మంది ఉండగా ఆ స్థలాల్లో ఎలక్ట్రానిక్స్, బట్టల షాపులు తదితర వాటిని అద్దె ప్రాదిపది

సోమవారం ఉదయం ఆరోగ్యరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సుమారు 200 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్‌కు బాలానగర్ మెయిర్ రోడ్డు లాండ్ ఓనర్స్, మర్చంట్స్ అసోసియేషన్‌గా నామకరణం చేశారు. అనంతరం పలువురు సమావేశంలో తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రస్తుతం మార్కెట్ రేటుకు పదింతలు

ప్రస్తుతం మార్కెట్ రేటుకు పదింతలు చెల్లించాలి

చెల్లించేలా అధికారులను ఒప్పించేందుకు కార్యాచరణ చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. 200 ఫీట్ల వెడల్పుతో బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రతిపాదన సిద్ధమైనట్టు తెలిసిందని, దానిని 130 ఫీట్లకు తగ్గించే విధంగా అధికారులకు విజ్ఞప్తి చేసి ఒప్పించాలని నిర్ణయించుకున్నట్టు వారు తెలిపారు.



బాలానగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం ప్లాన్

కన ఏర్పాటు చేసుకున్నారు. బ్రిడ్జి నిర్మిస్తే రోడ్డున పడాల్సి వస్తుందని వీరు సోమవారం బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో ఉన్న ఓ ప్రైవేట్ హోటల్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేసి కొత్త అసోసియేషన్‌కు శ్రీకారం చుట్టారు.

నేడు మినర్వా ఫంక్షన్ హాలులో సమావేశం

స్థలాలు కోల్పోతున్న వారి గోడును వినిపించేందుకు మంగళవారం ఉదయం 10 గంటలకు బాలానగర్ మినర్వా ఫంక్షన్ హాలులో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు ఆరోగ్యరెడ్డి చెప్పారు. సమావేశానికి ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, హెచ్ఎండీ కమిషనర్ చిరంజీవులు, కార్పొరేటర్లు నరేంద్రాచార్య, సతీష్‌గౌడ్ హాజరవుతారని ఆయన తెలియజేశారు.

నేడు బంద్‌కు పిలుపు..

సమావేశం సందర్భంగా బాలానగర్‌లో ఉన్న షాపులన్నింటికి బంద్ పిలుపునిచ్చినట్టు ఆరోగ్యరెడ్డి తెలిపారు. షాపునిర్వాహకులు బంద్‌కు సహకరించి ఐక్యతను చాటాలని ఆయన షాపు నిర్వాహకులను కోరారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

కేపీహెచ్‌బీకాలనీ: రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై చేసిన ఆరోపణలను నిరసిస్తూ సోమవారం రమ్యాగ్రౌండ్ సర్కిల్‌లో టీఆర్ఎస్ డివిజన్ ఇన్‌చార్జి అడుసుమల్లి వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి టీడీపీ నాయకులకు కనిపించడం లేదా అని వారు ప్రశ్నించారు. రూ.200 కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నా ఎమ్మెల్యే పనులు చేయడం లేదని ఆరోపించడం సిగ్గుచేటన్నారు. నిరసనలో డివిజన్ అధ్యక్షుడు సాయిబాబు చౌదరి, జనగాం సురేష్‌రెడ్డి, కేశవ్‌కుమార్, ప్రతాప్‌కుమార్, సుంకర సునీల్, వెంకటరమణ, హరినారాయణ, రాచకొండ భాస్కర్, మాతంగి మల్లేష్, రాజేష్, రవిచంద్రశేఖర్, భవాని, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి వాఖ్యలపై మండిపడ్డ కార్పొరేటర్

శోభనా కాలనీలో దిష్టి బొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ఫతేనగర్: టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే కృష్ణారావుపై చేసిన వాఖ్యలపై గులాబీ శ్రేణులు మండిపడ్డాయి. ఈ సందర్భంగా ఫతేనగర్ డివిజన్ శోభనా కాలనీ టీఆర్ఎస్ కార్యాలయం వద్ద కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దహనం చేసి రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సతీష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే ఎన్నో పథకాలను ప్రజలకు అందిస్తూ దేశంలోనే నెంబర్-1 సీఎంగా పేరు తెచ్చుకున్న సీఎం కేసీఆర్‌ను విమర్శించే అర్హత రేవంత్‌రెడ్డికి లేదని విమర్శించారు. నిరసనలో టీఆర్ఎస్ నాయకులు రాములు, నసీర్, ఇమ్రాన్, సురేందర్‌నాయుడు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులంతా ఐకమత్యంగా ఉండాలి

● మాజీ సీఎం రోశయ్య

మాట్లాడుతున్న చంద్రశేఖర్‌గుప్తా, చిత్రంలో మాజీ సీఎం రోశయ్య తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ: ఆర్యవైశ్యులు అంతా ఐకమత్యంగా ఉంటూ రాజకీయాల్లో రాణించాలని మాజీ సీఎం కొణిజేటి రోశయ్య సూచించారు. ఈ మేరకు కూకట్‌పల్లి మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ఆదివారం రాత్రి కేపీహెచ్‌బీలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యులను ఆదుకుంటూ సమాజ శ్రేయస్సుకు పాటుపడాలన్నారు. నూతన కమిటీ అధ్యక్షుడు ఉప్పలపాటి చంద్రశేఖర్‌గుప్తా, ప్రధానకార్యదర్శి పి.రాజశేఖర్‌శెట్టి, కోశాధికారి సునీల్‌గుప్తా, మహిళా విభాగం అధ్యక్షురాలు మంజుల, కోశాధికారి ఉప్పల శ్వేత, యూత్ విభాగం అధ్యక్షుడు నాగేందర్‌గుప్త, కార్యదర్శి రమేష్ ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ ఎమ్మెల్యే బిగ్గల గణేష్‌గుప్తా, రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కె.దామోదర్‌గుప్తా, మహాసభల అధ్యక్షుడు ఎ.లక్ష్మీనారాయణ, కోశాధికారి మల్లికార్జున్, సినీనటుడు లక్ష్మీనారాయణ, వాసవీకన్యకాపరమేశ్వరీ ఆలయ కమిటీ ఛైర్మన్ కుమారస్వామి, బచ్చు పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

'బసవేశ్వర స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి'

మూసాపేట్: డివిజన్‌లోని జనతానగర్‌లోని వీరశైవ లింగాయత్ వారు నిర్మిస్తున్న బసవేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవానికి కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్, నారాయణఖేడ్ మార్కెటింగ్ ఛైర్మన్ హన్మంతప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయాన్ని నిర్మిస్తున్న లింగాయత్ వారికి అన్నీ విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. బసవేశ్వర స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఉన్నారు. కార్యక్రమంలో బాబురావు, శంకరప్ప, మారుతి, సిద్ధప్ప, రాచయ్య స్వామి, ఉమాకాంత్, నర్సింగ్, మంగమ్మ పాల్గొన్నారు.

బసవేశ్వర ఆలయాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్

మరో కార్యక్రమంలో..

పంచశీల హైస్కూల్‌లో రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు రూబెల్లా టీకాలను తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ టీకాలు అంగన్‌వాడీ సెంటర్లలో, ప్రభుత్వ వైద్యశాలల్లో లభిస్తాయన్నారు. కార్యక్రమంలో పంచశీల స్కూల్ అధినేత డి. శ్రీనివాస్, నర్సింగ్, శ్రీను, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం అభివృద్ధికి సూచిక'

కేపీహెచ్‌బీకాలనీ: ఏపీలోని నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలవడం అక్కడ జరుగుతున్న అభివృద్ధికి సూచిక అని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. ఏపీలో సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని చూసి భారీ మెజార్టీతో తెలిపించారన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కూడా విజయం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఫలితాల అనంతరం కేపీహెచ్‌బీలో బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని నాయకులు, కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు.

ప్రమాదకరంగా ఇనుపరాడ్ల తరలింపు

కూకట్‌పల్లి: ఆటో ట్రాలీ నిర్వాహకులు నిబంధనలను పాటించకుండా ద్విచక్ర వాహనదారులను, పాదచారులను భయాందోళనకు గురి చేస్తున్నారు. కూకట్‌పల్లి జాతీయ రహదారిపై ప్రమాదకరమైన వస్తువులను జాగ్రత్తచర్యలు పాటించకుండానే తరలిస్తున్నారు. దీంతో రహదారిపై ప్రయాణించే వారు ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో నన్న ఆందోళన చెందుతున్నారు. రహదారులపై యథేచ్ఛగా లారీలు, ఆటోలు ఇనుపరాడ్లు, బండరాళ్లను తరలిస్తున్నప్పటికీ ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ప్రమాదకరస్థాయిలో ఇనుపరాడ్లను తీసుకెళ్తున్న ఓ ఆటో

నేడు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

ఓల్డ్‌బోయిన్‌పల్లి: ఓల్డ్‌బోయిన్‌పల్లిలో మంగళవారం ఉదయం అర్హులకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేయనున్నట్టు స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కృష్ణారావు హాజరగుతున్నట్టు ఆయన తెలిపారు.

ప్రజావాణిలో పాల్గొన్న వివిధ విభాగాల అధికారులు

ప్రజావాణికి స్పందన

కూకట్‌పల్లి: కొన్ని నెలల తర్వాత ప్రజావాణి కార్యక్రమం పూర్తి స్థాయిలో జరిగింది. సోమవారం మూసాపేటలోని సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. జంట సర్కిళ్ల పరిధిలోని ఆయా కాలనీలకు చెందిన వారు ఫిర్యాదులు అందజేశారు. సర్కిల్ ఉపకమిషనర్ నరేందర్‌గౌడ్‌తో పాటు ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్, యూసీడీ, ఎలక్ట్రికల్, ఆస్తిపన్ను విభాగాలకు చెందిన అధికారులు ప్రజావాణిలో పాల్గొన్నారు.

సహాయక చర్యలు ముమ్మరం చేయాలి

● కార్పొరేటర్ కావ్యారెడ్డి

చిత్తడిగా మారిన రోడ్డును పరిశీలిస్తున్న కార్పొరేటర్

బాలాజీనగర్: వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను ముమ్మరం చేయాలని కార్పొరేటర్ పన్నాల కావ్యారెడ్డి జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. డివిజన్ పరిధిలోని ప్రగతినగర్‌లో సోమవారం పర్యటించిన ఆమె మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు అస్తవ్యస్తంగా మారిన రోడ్లను పరిశీలించారు. పారిశుధ్య, ఇంజనీరింగ్ విభాగం సిబ్బందిని పిలిపించి తాత్కాలిక మరమ్మతులు చేయించారు. ఆమె వెంట వార్డు కమిటీ సభ్యులు ప్రభాకర్ గౌడ్, అరుణ, నాయకులు అశోక్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

టీకాలపై అశ్రద్ధ తగదు..

ప్రభుత్వం చిన్నపిల్లల కోసం చేపడుతున్న టీకాల పంపిణీ కార్యక్రమంపై తల్లిదండ్రులు ఆశ్రద్ధ చూపవద్దని కార్పొరేటర్ కావ్యరెడ్డి అన్నారు. మూసాపేటలోని సాయి విద్యానికేతన్ పాఠశాలలో సోమవారం మీజిల్స్, రుబెల్లా వ్యాధులకు సంబంధించిన టీకాల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా.చందర్, సిబ్బంది పాల్గొన్నారు.

‘భారీ వర్షాలకు ఇళ్లు నీట మునుగుతున్నాయి’

మోతీనగర్: భారీ వర్షాలు వచ్చినప్పుడల్లా ఇళ్లు నీట మునిగిపోతున్నాయని, పక్కా నాలాను నిర్మించాలని కోరుతూ అల్లాపూర్ బస్తీకి చెందిన స్థానికులు కార్పొరేటర్ సబీహాబేగంకు వినతిపత్రం అందించారు. సున్నం చెరువు నుంచి అల్లాపూర్, సెంట్రల్ అల్లాపూర్ మీదుగా పక్కా నాలా నిర్మాణం లేకపోవడంతో సమస్య తలెత్తుతుందని స్థానికులు పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించాలంటే పక్కా నాలా నిర్మాణం ఒక్కటే మార్గమని వారు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సబీహాబేగం మాట్లాడుతూ నాలా నిర్మాణానికి త్వరలో పనులను ప్రారంభించడానికి జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్టు ఆమె తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో టీఆర్ఎస్ నాయకులు షేక్ ఇస్మాయిల్, కే. సంపత్‌రెడ్డి, మహ్మద్ జహంగీర్, అన్వర్, సాదత్ తదితరులున్నారు.

నిమజ్జనానికి తరలిన గణనాథులు

నిమజ్జన ఏర్పాట్లపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న భక్తులు

ఓల్డ్‌బోయిన్‌పల్లి: ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ పరిధి హస్మత్‌పేట్ చెరువులో గణేశ్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. రూ 15 లక్షలు నిధులు మంజూరైనట్టు అధికారులు తెలిపారు. చెరువు కట్ట వద్ద నిమజ్జనానికి తరలి వచ్చే గణనాథులకు, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చెరువు చివరి వరకు హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశారు. చెరువు నిమజ్జన పనుల కోసం మూడు షిఫ్టులుగా పారిశుధ్య, వాటర్‌వర్క్ తదితర సిబ్బంది పని చేస్తున్నారని అధికారులు తెలిపారు. మూడవ రోజు పూజలను పూర్తి చేసుకున్న గణనాథులు ఇప్పటికే తరలి వస్తుండడంతో సాయంత్రం 4 గంటల నుంచి చెరువు వద్ద సందడి వాతావరణం నెలకొంది.

పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్..

తిరుపతి టూర్ నుంచి తిరిగి వచ్చిన స్టాండింగ్ కమిటీ సభ్యుడు, కార్పొరేటర్ నర్సింహయాదవ్ సోమవారం హస్మత్‌పేట్ చెరువు వద్ద చేపట్టిన నిమజ్జనపు పనులను పర్యవేక్షించారు. ఆయన వెంట సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, వార్డు సభ్యులు కృష్ణారెడ్డి, నర్సింగ్‌రావు, చందుయాదవ్, వర్క్ఇన్స్‌పెక్టర్ అశోక్‌రెడ్డి ఉన్నారు.

పూడికతీత లేకుండానే..

చెరువు రెయిల్ కొన్ని చోట్ల విరిగిపోయి ప్రమాదకరంగా ఉందని, విరిగిన రెయిలింగ్‌ను పట్టుకోబోయి చెరువులో పడి ప్రమాదానికి గురైయ్యే అవకాశం ఉందని భక్తులంటున్నారు. నిమజ్జనం కోసం చెరువులో దిగుతుంటే చెరువు నుంచి దుర్వాసన వస్తోందని భక్తులు ఆరోపిస్తున్నారు. లక్షల నిధులు కేటాయించారని అధికారులు చెబుతున్నప్పటికీ సరైనా ఏర్పాట్లు చేయలేదని వారు విమర్శిస్తున్నారు.

చెరువు వద్ద భక్తుల సందడి

భక్తబృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ రామచందర్‌రావు, బీజేపీ మేడ్చల్ అధ్యక్షుడు కాంతారావు

బాలానగర్ కోమటి బస్తీలో విఘ్నేశ్వరా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో స్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్షుడు అంబటి సునిల్‌కుమార్ గణనాథునికి పూజలు నిర్వహించారు

ఫతేనగర్ డివిజన్ గౌతమీనగర్‌లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో ప్రత్యేక పూజలు

బాలాజీనగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథుని ఊరేగింపులో యువకుల సందడి

ఏవీబీపురంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకొన్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

ప్రశాంతినగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథునికి పూజలు చేస్తున్న ఎండీ.మోయిజ్

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
పవన్‌కుమార్ : 9985400015

కూకట్‌పల్లి రైతు బజార్ ధరలు

కేపీ హెచ్‌బీకాలనీ: కూకట్‌పల్లి రైతుబజార్‌లో లభించే కూరగాయలు కేజీలు.. టమోట-43, వంకాయ-28, బెండ-20, పచ్చిమిర్చి-21, బజ్జిమిర్చి-28, కాకర-21, బీర-18, క్యాబేజి-15, ఫ్రెంచి బీన్స్-33, క్యారెట్-43, కాలీఫ్లవర్-19, దొండ-28, చిక్కుడు-43, గోరు చిక్కుడు-18, బీట్‌రూట్-23, క్యాప్సికమ్-28, ఆలుగడ్డ-16, కీర-13, దోస-15, సొర-15, కంద-19, ఉల్లి పొరక-33, ఉల్లిగడ్డ-24, చామగడ్డ-28, చిలగడ దుంపలు-15, గుమ్మడి కాయ-11, నిమ్మ కాయలు డజను రూ.16-20, పొట్ల కాయ ఒకటి రూ.13, పచ్చడి మామిడి కాయ ఒకటి రూ.08-10, అరటి కాయ ఒకటి రూ.07-08, ముల్లంగి ఒకటి రూ.03-04.

మరమ్మతుల్లో నాణ్యత నగుబాటు

నిర్మించిన కొద్ది రోజులకే కొట్టుకుపోతున్న రోడ్లు

కూకట్‌పల్లి: నాసిరకం పనులతో కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని రోడ్లు అధ్వానంగా తయారవుతున్నాయి. రోడ్ల మరమ్మతుల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఫలితంగా రహదారులు, అంతర్గత రోడ్లు వేసిన కొన్ని నెలలకే కంకరతేలి గుంతలమయంగా మారుతున్నాయి. గుత్తేదారులు కూడా అధికారుల పర్యవేక్షణాలోపాన్ని ఆసరాగా చేసుకొని పనులు ఇష్టానుసారంగా చేపడుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని కూకట్‌పల్లి, వివేకానందనగర్‌కాలనీ, ఆల్విన్‌కాలనీ డివిజన్ల పరిధిలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది. కూకట్‌పల్లి రామాలయం రోడ్డు, వివేకానందనగర్‌కాలనీ ప్రధానరహదారి, పాపారాయుడునగర్ రోడ్డు, ఉషాముళ్లపూడి రోడ్లలో గుంతలు ఏర్పడి ప్రయాణం నరకప్రాయంగా మారుతోంది.

ఇవిగో నిదర్శనాలు..

● కూకట్‌పల్లి సర్కిల్ పరిధి వివేకానందనగర్ కాలనీలోని ప్రధాన రహదారి రిలయన్స్ ఫ్రెష్ వద్ద భారీగుంతలు ఏర్పాడడంతో కొద్దిరోజుల క్రితమే మరమ్మతులు చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షానికి గుంతలు ఏర్పాడ్డాయి.

● ఏడాది క్రితం రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన ఉషాముళ్లపూడి రోడ్డు ప్రస్తుతం అధ్వానంగా తయారైంది. రోడ్డులో ఎక్కడ చూసినా భారీ గుంతలే కనిపిస్తున్నాయి. తూతూమంత్రంగా మరమ్మతు పనులు చేపట్టడంతో చిన్నపాటి వర్షానికే రోడ్డు కొట్టుకుపోతోంది.

● కూకట్‌పల్లిలోని రామాలయం రోడ్డు నిర్మించిన ఆరు నెలలకే గుంతలమయంగా మారింది. రోడ్డులో అడుగడుగునా గుంతలు ఏర్పడ్డాయి. రోడ్డు నిర్మాణ సమయంలో మ్యాన్‌హోల్స్ మూతల వద్ద సక్రమంగా సీసీ వేయకపోవడంతో వర్షపు నీరు నిల్వ ఉండి మ్యాన్‌హోల్స్ ధ్వంసమవుతున్నాయి.

● కూకట్‌పల్లిలోని ప్రకాశ్‌నగర్ నుంచి పాపారాయుడునగర్‌కు వెళ్లే రోడ్డులో వర్షం కురిస్తే మోకాళ్లలోతు నీళ్లు నిల్వ ఉంటున్నాయి. పాపారాయుడునగర్‌లో నిర్మాణ పనులు సక్రమంగా చేపట్టకపోవడంతో రోడ్డు కంకరతేలి ప్రమాదకరంగా మారింది.

వివేకానందనగర్‌కాలనీలో ఇటీవల మరమ్మతు పనులు చేపట్టిన చోట ఏర్పడ్డ గుంతలు

మరమ్మతుల్లో నాణ్యత పాటించాలి

వివేకానందనగర్ కాలనీలోని ప్రధాన రోడ్డుకు పలుమార్లు మరమ్మతులు చేపట్టినా భారీ గుంతలు ఏర్పాడుతూనే ఉన్నాయి. రోడ్డులోని రిలయన్స్ ఫ్రెష్ వద్ద 15 రోజుల క్రితమే మరమ్మతులు చేపట్టారు. కానీ ప్రస్తుతం యథావిధిగా గుంతలు ఏర్పడ్డాయి. ఇప్పటికైనా అధికారులు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి.

- వీరేంద్ర, వివేకానందనగర్‌కాలనీ

తాగి వాహనాలు నడుపుతున్న వారికి జైలుశిక్ష

మియాపూర్: కూకట్‌పల్లి 9వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్‌కోర్టు పరిధిలో ఉన్న వివిధ ప్రాంతాల్లో తాగి వాహనాలు నడుపుతున్న వ్యక్తులకు కూకట్‌పల్లి 9వ మెట్రోపాలిటన్ కోర్టు న్యాయమూర్తి దుర్గాప్రసాద్ జైలుశిక్ష ఖరారు చేశారు. 34 మందికి రెండురోజులు, 16 మందికి మూడు రోజులు, 8 మందికి నాలుగు రోజులు, నలుగురికి ఆరు రోజులు, ఇద్దరికి ఏడు రోజులు, ఒకరికి 8 రోజులు, మరో ఇద్దరికి 10 రోజులు జైలు శిక్షలను ఖరారు విధించారు.

లోకల్ గైడ్
localguide

అమరావతి ఏసీ సర్వీసులు

తెల్లవారు జామున 4.30, 4.45, ఉదయం 7.30, 9.15, 11.00 (గుంటూరు), మధ్యాహ్నం 1.15, 3.15, 4.15, 4.30 (విశాఖపట్నం), సాయంత్రం 7.45 (కాకినాడ), రాత్రి 8.25 (అమలాపురం), 10.30, 11.00, 11.15, 11.30.

గరుడ ప్లస్ ఏసీ సర్వీసులు..

ఉదయం 5.15, 5.45, 8.15, మధ్యాహ్నం 2.15, రాత్రి 7.15 (విశాఖపట్నం), 10.40 (గుంటూరు).

గరుడ ఏసీ సర్వీసులు..

ఉదయం 6.50, 11.30, మధ్యాహ్నం 12.15, 1.45, సాయంత్రం 5.20 (విశాఖపట్నం), రాత్రి 8.30 (కాకినాడ), 10.00 (ఎస్వీఎన్ కాలనీ, గుంటూరు)

ఇంద్రా ఏసీ..

సాయంత్రం 7.50 (రాజమండ్రి), రాత్రి 8.10 (నర్సాపురం), 9.00 (ఎస్వీఎన్ కాలనీ, గుంటూరు), 9.00 (మచిలీపట్నం), 9.00 (నాగాయలంక), 9.10 (తణుకు), 9.40 (ఏలూరు), 10.00 (గుంటూరు), 10.00 (తెనాలి), 10.30 (ఏలూరు), 11.00 (తెనాలి).

సూపర్ లగ్జరీ బస్సులు..

కేపీహెచ్‌బీ నుంచి విజయవాడకు మధ్యాహ్నం 2.55 గంటల వరకు ప్రతి అరగంటకు ఒక సర్వీసు అందుబాటులో ఉంది. వీటితో పాటు విజయ వాడ మీదుగా వెళ్లే సర్వీసుల సమయ వేళలు ఇవే.. మధ్యాహ్నం 3.30 (విజయవాడ), 4.15 (నర్సీపట్నం), 4.45 (మామిడి కుదురు), 5.10 (మధురవాడ), 5.10 (విజయనగరం), 5.30 (తుని), సాయంత్రం 6.30 (రాజోలు), 7.15 (వయా ద్రాక్షారం, కాకినాడ), 7.20 (నర్సాపురం), 7.30 (ఏలేశ్వరం), 7.35 (రేపల్లె), 7.45 (వయా కైకలూరు, భీమవరం), రాత్రి 8.00 (తణుకు), 8.00 (కాకినాడ), 8.20 (ఏలేశ్వరం), 8.30 (ద్వారకా తిరుమల), 8.40 (మధురవాడ), 8.40 (నర్సాపురం), 8.45 (రేపల్లె), 9.00 (తెనాలి), 9.00 (ఉయ్యూరు), 9.00 (అవనిగడ్డ), 9.10 (తాడేపల్లిగూడెం), 9.20 (తాడేపల్లిగూడెం), 9.20 (భీమవరం), 9.30 (అవనిగడ్డ), 9.30 (తెనాలి), 9.30 (మచిలీపట్నం), 9.30 (గుడివాడ), 9.35 (విజయవాడ), 9.45 (ఆటోనగర్, విజయవాడ), 10.00 (మంగళగిరి), 10.00 (గన్నవరం), 10.00 (అవనిగడ్డ), 10.00 (ఆటోనగర్, విజయవాడ), 10.00 (మచిలీపట్నం), 10.00 (ఏలూరు), 10.10 (తెనాలి), 10.10 (తణుకు), 10.15 (ఆటోనగర్, విజయవాడ), 10.20 (గుడివాడ), 10.30 (మంగళగిరి), 10.30 (ఉయ్యూరు), 10.30 (ఆటోనగర్, విజయవాడ), 10.35 (వయా జగ్గయ్యపేట, విజయవాడ), 10.40 (ఆటోనగర్, విజయవాడ), 10.45 (గుడివాడ), 10.45 (ఆటోనగర్, విజయవాడ), 10.50 (విజయవాడ), 11.00 (ఉయ్యూరు), 11.00 (విజయవాడ), 11.00 (వయా జగ్గయ్యపేట, విజయవాడ), 11.15 (విజయవాడ), 11.20 (ఆటోనగర్, విజయవాడ), 11.45 విజయవాడ).

(**నోట్:** పైన పేర్కొన్న ఏసీ, నాన్ ఏసీ బస్సులు అన్నీ కూడా విజయవాడ మీదుగా వెళ్లే సర్వీసులు)

హైటెక్‌సిటీ ఎంఎంటీఎస్ రైళ్ల సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ: సౌత్ సెంట్రల్ రైల్వే హైటెక్‌సిటీ రైల్వే స్టేషన్ నుంచి సికింద్రాబాద్, కాచిగూడ, హైదరాబాద్ (నాంపల్లి) ప్రధాన రైల్వే స్టేషన్లకు ఎంఎంటీఎస్ సర్వీసులను నడుపుతోంది.

హైటెక్‌సిటీ టూ సికింద్రావైపు..

4.38, 6.08, 6.43, 7.18, 7.56, 9.13, 9.38, 10.15, 10.57, 11.43, 12.13, 12.53, 13.23, 13.33, 14.43, 15.02, 15.43, 15.57, 16.34, 17.17, 17.47, 18.22, 18.48, 19.27, 19.50, 20.32, 20.57, 21.23, 21.58, 22.38. (**నోట్:** సికింద్రాబాద్, కాచిగూడ, ఫలక్‌నుమా వరకు సర్వీసులు ఉంటాయి)

పోలీసులకు వినతిపత్రం అందజేస్తున్న శ్రీధర్ తదితరులు

'దిమ్మెను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి'

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాపులో టీడీపీ జెండా దిమ్మెను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం టీడీపీ కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్ ఆధ్వర్యంలో పోలీసులకు వినతిపత్రం అందజేశారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్కే సత్తార్, అట్లూరి దీపక్, లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన కార్పొరేటర్

ఓల్డ్‌బోయిన్‌పల్లి: మూడురోజుల నుంచి కురిసిన భారీ వర్షం కారణంగా ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో జలమయమైన లోతట్టు ప్రాంతాల్లో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ సోమవారం పర్యటించారు. డివిజన్ పరిధికి ఎంఎంఆర్ గార్డెన్ నుంచి ఆర్ఆర్‌నగర్‌కు వచ్చే దారిలో నిలిచి ఉన్న నీటిని దారి మళ్లించేందుకు సర్కిల్ సిబ్బందితో పనులు చేయించారు.

పనులు చేయిస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

అభివృద్ధికి సహకరించాలి: కార్పొరేటర్ నరేంద్రాచార్య

బాలానగర్: బాలానగర్ డివిజన్‌లో చేపట్టిన ఇంటింటికి నల్లా కనెక్షన్ పనులను త్వరగా పూర్తి చేయిస్తానని కార్పొరేటర్ నరేంద్రాచార్య అన్నారు. సోమవారం ఉదయం సాయినగర్, నవజీవన్‌నగర్, ఫిరోజ్‌గూడలో చేపడుతున్న పనులను పరిశీలించి పనుల్లో నాణ్యత పాటించాలని ఆయన సూపర్‌వైజర్‌కు సూచించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు మందడి సుధాకర్‌రెడ్డి, శంకర్‌గౌడ్, బాలేష్‌గౌడ్, సయ్యద్ అహ్మద్, నాగరాజు పాల్గొన్నారు.

మరో కార్యక్రమలో భాగంగా డివిజన్ పరిధి రాజీవ్‌గాంధీనగర్‌లో కార్పొరేటర్ నరేంద్రాచార్య వార్డు కమిటీ సభ్యులు గౌస్ నాగేశ్‌గౌడ్, బస్తీ అధ్యక్షుడు మోయిజ్‌లతో కలిసి బస్తీలో పర్యటించి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

నల్లా కనెక్షన్ పనులను పరిశీలిస్తున్న నరేంద్రాచార్య

మృతుని కుటుంబానికి నష్ట పరిహారం

కూకట్‌పల్లి: ప్రమాదవశాత్తు నాలాలో పడి మృతి చెందిన ఓ ట్రావెల్స్ వాచ్‌మెన్ కుటుంబానికి రూ.2లక్షల నష్టపరిహారం అందజేశారు. జగద్గిరిగుట్ట శ్రీనివాసనగర్‌లో నివాసముండే షేక్ భషీర్ అనే వ్యక్తి కూకట్‌పల్లిలోని సింధూ ట్రావెల్స్ షెడ్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నారు. ఆదివారం రాత్రి పనిచేసే షెడ్ పక్కనే ఉన్న నాలాలో ప్రమాదవశాత్తు పడి మృతిచెందాడు. సోమవారం ఉదయం ఈ ఘటన వెలుగుచూడడంతో కాంగ్రెస్ నాయకుడు ఎండీ.మోయిజ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘటనాస్థలానికి చేరుకొని భషీర్ కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో సింధూ ట్రావెల్స్ నిర్వాహకులు రూ.2 లక్షలు నష్ట పరిహారంగా అందజేశారు.

చెక్కును అందజేస్తున్న ట్రావెల్స్ ప్రతినిధి, కాంగ్రెస్ నాయకుడు మోయిజ్

31న శ్రద్ధాబాద్ గణేశ్ ఉత్సవ సమితి సమావేశం

సైదాబాద్: శ్రద్ధాబాద్ ప్రాంత గణేష్ ఉత్సవ సమితి సర్వసభ్య సమావేశం గురువారం సాయంత్రం 6.30 గంటలకు సైదబాద్ ప్రధాన రహదారిపై ఉన్న సమితి కార్యాలయంలో జరుగుతుందని సమితి చైర్మన్ గౌరిశంకర్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు దాసరి బాలప్ప తెలిపారు. ఈ సభకు వీహెచ్‌పీ నాయకులు జి.రాఘవరెడ్డి, డాక్టర్ భగవంత్‌రావు, బద్దం బాల్‌రెడ్డి, డాక్టర్ కృష్ణారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరవుతారని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సామూహిక గణేస్ నిమజ్జన కార్యక్రమాల ఏర్పాటుపై చర్చించనున్నారని వారు తెలలిపారు.

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలతోపాటు మీరుఎదుర్కొంటున్న సమస్యలను ఇతరత్రా సమాచారం ఆంధ్రజ్యోతికి ఇవ్వాలనుకుంటే ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి

ఎల్బీనగర్, ఆర్కేపురం	: 9985411064
హయత్‌నగర్	: 9440058480
అబ్దుల్లాపూర్‌మెట్, పెద్దఅంబర్‌పేట	: 9030090760
కొత్తపేట	: 9848632021
మన్సూరాబాద్, నాగోల్	: 9490747807
వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్, హస్తినాపురం	: 9985410133 9391912999

అండర్-14, 17 హాకీ జట్ల ఎంపిక

విద్యార్థులను పరిచయం చేసుకుంటున్న ఫిజికల్ డైరెక్టర్లు

హయత్‌నగర్: రంగారెడ్డి స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో అండర్-14, 17 బాల, బాలికల హాకీ జట్ల ఎంపికను సోమవారం హయత్‌నగర్ మండల పరిషత్ మైదానంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఫిజికల్ డైరెక్టర్ సంధ్యశ్రీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా వివిధ పాఠశాల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్లగొండ, వనపర్తి జిల్లాల్లో త్వరలో రాష్ట్రస్థాయి హాకీ పోటీలు జరుగనున్నాయని తెలిపారు. ఇక్కడ ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవుతారని అన్నారు. బాల, బాలికలు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. బాలికలు-6 జట్లు, బాలురు-8 జట్లు హాజరైనట్లు పీఈటీ భాస్కర్‌రెడ్డి తెలిపారు. శంషాబాద్, గచ్చిబౌలి, శేర్‌లింగంపల్లి, నార్సింగ్, హయత్‌నగర్, గౌలిదొడ్డి, రాజేంద్రనగర్ మండలాల నుంచి క్రీడాకారులు హాజరైనట్లు తెలిపారు.

విద్యార్థులకు నోట్ బుక్‌ల పంపిణీ

విద్యార్థులకు నోట్‌బుక్‌లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సంగీతప్రశాంత్‌గౌడ్, కబడ్డీ కోచ్ వెంకటేశ్‌గౌడ్

మన్సూరాబాద్: అమ్మ ఫౌండేషన్, నాగోలు పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం(నోసా) ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఫత్తుల్లాగూడ, బండ్లగూడ, నాగోలు పాఠశాలల్లో చేపట్టిన ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ చెర్కు సంగీత ప్రశాంత్‌గౌడ్, తెలంగాణ రాష్ట్ర ప్రో కబడ్డీ చీఫ్ కోచ్ సుర్వి వెంకటేశ్‌గౌడ్ హాజరై విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చేయూతనందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కార్పొరేటర్ కోరారు. విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకొని సాధన చేయాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయన్నారు. కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు అనిల్‌కుమార్, నోసా అధ్యక్షుడు కందికంటి కన్నాగౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ, ప్రతినిధులు అనంతుల వేణుగౌడ్, మెండు వెంకటల్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రాజు, ప్రదీప్, శ్రీనివాస్, రావుల రాజుగౌడ్, ప్రధానోపాధ్యాయురాలు నవనీత, వార్డు సభ్యులు శ్రీనివాస్, నాయకులు రాఘవేందర్ పాల్గొన్నారు.

మూడు రోజులుగా పూజలందుకున్న వనస్థలిపురం పోలీస్ స్టేషన్ గణనాథుడు సోమవారం నిమజ్జనానికి తరలివెళ్లారు. పోలీసులు మేళతాళాలతో మన్సూరాబాద్ చెరువులో నిమజ్జనం చేశారు. -ఎల్‌బీనగర్

ఎన్జీవోస్ కాలనీ రాజీవ్‌గాంధీ పార్కు వద్ద ఏర్పాటు చేసిన గణేశుడికి స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు సంజయ్‌కుమార్ పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. వెంకటేష్, శ్రీను, వినయ్, కిరణ్, చంద్రకళ పాల్గొన్నారు.

పూజలందుకుంటున్న గణనాథుడు

వనస్థలిపురం, ఎన్జీవోస్ కాలనీలో రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడు సమాఖ్య సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమాఖ్య అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, కాలనీ అధ్యక్షుడు చంద్రారావు, సుబ్బారావు, డాక్టర్ సులాపాణి పాల్గొన్నారు

రెడ్‌వాటర్ ట్యాంక్ చౌరస్తాలో అభిమన్యు యూత్ అధ్యక్షుడు శ్రీధర్ ఏర్పాటు చేసిన వినాయకుడి మండపాన్ని బీఎన్‌రెడ్డి నగర్ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న, వార్డు కమిటీ సభ్యురాలు నాగమణిరెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు

రెడ్‌వాటర్ ట్యాంక్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రాంరెడ్డిలు సందర్శించి పూజలు నిర్వహించారు. మండప నిర్వాహకులు వీరిని ఘనంగా సన్మానించారు. -వనస్థలిపురం

బండ్లగూడ రామాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద భక్తుల పూజలు.
- మన్సూరాబాద్

హస్తినాపురం డివిజన్‌లోని భాగ్యనగర్ కాలనీ ఫేస్-2లో నెలకొల్పిన వినాయకుడికి సోమవారం పూజలు నిర్వహిస్తున్న కాలనీ మహిళలు

న్యూనాగోల్‌లో వెంకటరమణ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద వివిధ దేవతల వేషధారణలతో చిన్నారులు

3 నుంచి వెంకటేశ్వరస్వామి ఆలయంలో 'ప్రతీ నోట అన్నమయ్య పాట'

వనస్థలిపురం: వనస్థలిపురం, కమలానగర్‌లోని భూసమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో 'ప్రతీ నోట అన్నమయ్య పాట' నిర్వహిస్తున్నట్లు శ్రీసాయిశృతి మ్యూజిక్ అకాడమీ నిర్వాహకులు తెలిపారు. సెప్టెంబర్ 3 నుంచి 24వరకు ప్రతీ ఆదివారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ, ప్రదర్శన, అన్నమయ్య పాటల శీర్షికను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వయస్సుతో సంబంధం లేకుండా అందరూ పాల్గొనవచ్చన్నారు. పూర్తి వివరాలకు 8374927736లో సంప్రదించవచ్చు.

బైరాన్‌ఖాన్ చెరువు వద్ద ముమ్మరంగా నిమజ్జన ఏర్పాట్లు

- 1500 విగ్రహాలు వస్తాయని అంచనా వేస్తున్న అధికారులు
- కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు
- పనులను పరిశీలించిన రాచకొండ జాయింట్ సీపీ తరుణ్‌జోషి

బైరాన్‌ఖాన్ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాచకొండ జాయింట్ సీపీ తరుణ్‌జోషి (ఫైల్)

అబ్దుల్లాపూర్‌మెట్: నగర శివారు ప్రాంతాల్లోని గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి ఇనాంగూడలోని బైరాన్‌ఖాన్ చెరువు, తుర్కయాంజాల్‌లోని మాసబ్ చెరువు వద్ద వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఆయా చెరువుల వద్ద నిమజ్జన ఘాట్‌లను ఆధునీకరించారు. ఘాట్ వద్దకు గణేశ్ విగ్రహాలను తీసుకువచ్చే వాహనాలతో ట్రాఫిక్‌జాం కాకుండా ఘాట్‌లను విశాలంగా తీర్చిదిద్దారు. రెండు చెరువుల వద్ద విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు నాలుగు క్రేన్‌లను ఏర్పాటు చేస్తున్నారు. 5, 7, 9వ రోజులలో పెద్ద ఎత్తున్న విగ్రహాలు నిమజ్జనం కోసం తరలివచ్చే అవకాశం ఉండడంతో ఘాట్ వద్ద భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వనస్థలిపురం ఏసీపీ రవీందర్‌రెడ్డి, హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ నరేందర్‌గౌడ్, విద్యుత్, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో నిమజ్జన ఏర్పాట్లు పూర్తి చేశారు. రాచకొండ జాయింట్ సీపీ తరుణ్‌జోషీ, ఎల్‌బీనగర్ డీసీపీ వెంకటేశ్వరరావు, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఇప్పటికే ఏర్పాట్లను పరిశీలించారు.

ఘాట్ వద్ద లైట్లు బిగిస్తున్న ఆర్ అండ్ బీ సిబ్బంది

ఘాట్ల వద్ద విద్యుత్ దీపాల ఏర్పాటు...

బైరాన్‌ఖాన్ చెరువు నిమజ్జన ఘాట్‌లో రెండు రోజుల క్రితమే ఆర్ అండ్ బీ అధికారులు విద్యుత్ లైట్లను ఏర్పాటు చేశారు. చెరువు విజయవాడ జాతీయ రహదారి పక్కనే ఉండడంతో ప్రధాన రహదారి నుంచి ఘాట్ వరకు రోడ్డుకు ఇరువైపుల సీరియల్ లైట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఘాట్ చుట్టూ ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు. నిమజ్జనోత్సవానికి వచ్చే భక్తులకు వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు చుట్టుపక్కన గ్రామాల ప్రజాప్రతినిధులతో కలిసి చర్చలు జరుపుతున్నారు. మూడు సంవత్సరాలుగా మినీ ట్యాంక్‌బండ్‌ను తలపించేలా ఇక్కడ అధికారులు ఏర్పాట్లు చేస్తుండడంతో శివారు గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భక్తులకు తాగునీరు, పులిహోర పంపిణీని పలు స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేస్తుండడం విశేషం.

గత ఏడాది 1300 విగ్రహాల నిమజ్జనం

గత ఏడాది బైరాన్‌ఖాన్ చెరువులో దాదాపు 1300 గణేశ్ విగ్రహాలు నిమజ్జనం చేసినట్లు అధికారులు తెలిపారు. వనస్థలిపురం, హయత్‌నగర్ కాలనీలు, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, చౌటుప్పల్, ఇబ్రహీంపట్నం మండలంలోని పలు గ్రామాల నుంచి నిమజ్జనం కోసం విగ్రహాలు ఇక్కడికి వచ్చే అవకాశం ఉంది. గత ఏడాది కంటే ఈ సంవత్సరం పెద్ద ఎత్తున విగ్రహాలు తరలివచ్చే అవకాశం ఉండడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జనం పూర్తయ్యేవరకు పికెటింగ్‌లు ఏర్పాటు చేస్తున్నామని అబ్దుల్లాపూర్‌మెట్ ఎస్‌హెచ్‌వో బాలునాయక్ తెలిపారు.

వన్‌వే ఏర్పాటు...

ట్రాఫిక్‌జామ్ కాకుండా నిమజ్జనానికి తరలివచ్చే వాహనాలను వన్‌వే రూట్‌లో రాకపోకలు సాగించేలా స్థానిక పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. విగ్రహాలను తీసుకువచ్చే వాహనాలు విజయవాడ జాతీయ రహదారి మీదుగా ఇనాంగూడ చౌరస్తా నుంచి యూ టర్న్ తీసుకుని యశోదయ కాలనీ నుంచి చెరువు వద్దకు చేరుకునేలా ఏర్పాట్లు చేశారు. నిమజ్జన అనంతరం వాహనాలు నేరుగా జాతీయ రహదారికి వెళ్లేలా ఏర్పాట్లు చేశారు.

లోకల్ గైడ్

localguide

సరూర్‌నగర్ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

టమాట (లోకల్) 45-00, టమాట (618) 45-00, వంకాయ 35-00, బెండకాయ 23-00, పచ్చిమిర్చి 25-00, కాకరకాయ 25-00, బీరకాయ 19-00, క్యాలీఫ్లవర్ 13-00, క్యాబేజీ 13-00, క్యారెట్ 55-00, దొండకాయ 29-00, ఆలుగడ్డ 15-00, ఉల్లిగడ్డ 28-00, గోకరకాయ 19-00, దోసకాయ 13-00, సొరకాయ(1) 15-00, పొట్లకాయ(1) 19-00, అరటికాయ(1) 9-00, చిక్కుడుకాయ 50-00, చామగడ్డ 31-00, ములగకాడ 44(కేజీ), కందగడ్డ 20-00, బీట్‌రూట్ 23-00, కీర 11-00, ఫ్రెంచ్‌బీన్స్ 44-00, క్యాప్సికమ్ 29-00.

గమనిక: ఈ రోజు ఉదయం 9గంటల వరకే ఈ ధరలు అమలులో ఉంటాయి. - ఎల్‌బీనగర్

• విద్యార్థులకు టీకాలు...

లష్కర్‌గూడలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు తట్టు-రుబెల్లా టీకాలను సోమవారం సర్పంచ్ సంధ్యారాణిసదానందగౌడ్ వేశారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. -అబ్దుల్లాపూర్‌మెట్

గణేశ్ నిమజ్జన ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా గణేశ్

గణేశ్ నిమజ్జన ఉత్సవ కమిటీ నూతన కార్యవర్గం

ఎల్‌బీనగర్: కొత్తపేటలోని గణేష్ నిమజ్జన ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా పున్న గణేష్ ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారుడిగా కేవీ రంగారెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షుడిగా కాసారపు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా శివ, ఆకిట్ల దేవేందర్ ముదిరాజ్, లింగస్వామిగౌడ్, పెండ్యాల నగేష్, సైదులు, గోదాల వెంకట్‌రెడ్డి, సిలివేరు వెంకట్‌గౌడ్, చెరుకు వెంకటేష్‌గౌడ్, గాంధీనాయక్, ప్రేంకుమార్‌గుప్తా, పుట్టం విజయేందర్, ప్రధాన కార్యదర్శులుగా బండి మధుసూదన్‌రావు, కొండ గిరిగౌడ్, కోశాధికారిగా కొత్త జగన్ నేత, న్యాయసలహాదారులుగా దుర్గాప్రసాద్, అశోక్‌కుమార్, సంయుక్త కార్యదర్శులుగా బాల్‌రాజ్, దొంతుల మాణిక్‌రెడ్డి, కామినేని శ్రీకాంత్, సాజీద్, అహ్మద్, పున్న రమేష్, ఆకారపు విజయేందర్, రాహుల్, శివకుమార్, రావుల పరమేష్, వెంకటేష్, ఎల్లన్న, కట్టం ప్రేం, శ్యాంసుందర్ గౌడ్, రాంప్రసాద్‌తో పాటు మరో 8 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

వృద్ధుల పట్ల వివక్ష చూపితే శిక్షార్హులు

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మదార్‌సాహెబ్

ఎల్‌బీనగర్: విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి షేక్ మదార్‌సాహెబ్ అన్నారు. ఎల్‌బీనగర్‌లోని బహదుర్‌గూడ జడ్‌పీహెచ్‌ఎస్‌లో న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధుల పట్ల వివక్ష చూపితే సంతానం శిక్షార్హులవుతారన్నారు. వివక్ష చూపుతున్నట్లు ఉంటే ఆర్డీఓ వద్ద ఏర్పాటు చేసిన ట్రిబ్యూనల్‌కు వెళ్లి న్యాయం పొందవచ్చని ఆయన తెలిపారు. లోక్‌అదాలత్ ద్వారా కేసుల పరిష్కారానికి మహిళలు, విద్యార్థులు, వృద్ధులతో పాటు ఎస్సీ, ఎస్టీలకు, రూ. లక్ష లోపు ఆదాయమున్న ప్రతి ఒక్కరికి న్యాయసేవాధికార సంస్థ న్యాయవాదులను నియమించి కేసులను పరిష్కరించుకునే విధంగా సహాయసహకారాలు అందించడం జరుగుతుందన్నారు. యాసిడ్ బాధితులకు, వరకట్న వేధింపులో మృతుల పిల్లలకు రూ. 3.50 లక్షలు న్యాయసేవాధికార సంసంస్థ ప్రభుత్వం ద్వారా ఇప్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుని సమాజానికి తోడ్పడాలని సూచించారు. విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉంటే తప్పటడుగులు వేయరన్నారు. తెలిసి తప్పు చేసినా తెలియక చేసినా శిక్షార్హులేనని ఆయన చెప్పారు. ఒకసారి శిక్షకు గురైనచో భవిష్యత్తు అందకారమవుతుందన్నారు. 9, 10 తరగతుల విద్యార్థులకు ప్రాథమిక హక్కులపై నిర్వహించిన క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నలబోలు సత్యనారాయణరెడ్డి, పీఎస్‌ఆర్‌శర్మ, పాఠశాల ఇన్‌చార్జి హెడ్ మాస్టర్ బాలరాజుగౌడ్, శ్యామల, కృష్ణ, అజయ్‌సింగ్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వివాహ పరిచయ వేదికల ద్వారా ఒక్కటవుతున్న జంటలు

వరల్డ్ పద్మశాలీ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ లక్ష్మీనారాయణ

వధూవరుల పరిచయ వేదికలో పాల్గొన్న ప్రతినిధులు

ఎల్‌బీనగర్: వరల్డ్ పద్మశాలి ఫౌండేషన్ ద్వారా వివాహ పరిచయ వేదికలను నిర్వహిస్తూ వేలాది జంటలను ఒక్కటి చేస్తున్నామని వరల్డ్ పద్మశాలీ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ కడియాల లక్ష్మీనారాయణ తెలిపారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తపేటలోని బీజేఆర్‌భవన్‌లో ఉచిత వివాహ పరిచయ వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది నిరుపేద పద్మశాలీలకు చేయూతనందిస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో హ్యాండ్లూమ్ బోర్డు మాజీ డైరెక్టర్ పాము యాదగిరి, సభ్యులు గజం నర్సింగ్‌రావు, మధునాల పద్మనాభం, జర్నలిస్టు ఎర్రం నర్సింగ్‌రావు, విజయసుధ, సుధాకర్ పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి 'స్లోకా' విద్యార్థుల వితరణ

సుధీర్ ఫౌండేషన్‌కు బియ్యం అందజేస్తున్న విద్యార్థులు, చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

హయత్‌నగర్: హయత్‌నగర్‌లోని స్లోకా పాఠశాల విద్యార్థులు సేకరించిన 4 క్వింటాళ్ల బియ్యం, 50 కిలోల కందిపప్పును సోమవారం పాఠశాల చైర్మన్ బిట్ల శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా సుధీర్ ఫౌండేషన్ (అనాథాశ్రమం)కు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సేవాగుణాన్ని అభినందించారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ సంగమేశ్వరగుప్తా, సైలజారెడ్డి, వీణ, ప్రిన్సిపాల్ సంతోషిరాణి, సంచాలకుడు చిరంజీవి, ఇన్‌చార్జులు విద్యావాణి, శైలజ, పల్లవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The general public hereby informed that **TEEGALA RANI S/O. TEEGALA BIKSHAPATHI** aged about 42 years, Occupation: House Wife, R/o. H. No. 1- 115, Shanthinagar, PAN No. BBWPT5006K, Aadhaar No. 2857 7542 8524 has approached for obtaining loan from the Shriram city Union Finance Ltd., Ameerpet Branch, Hyderabad., by put her documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **TEEGALA RANI S/o. TEEGALA BIKSHAPATHI**, and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Piece and Parcel of the Newly constructed house consisting of Ground and First Floor, having a Plinth area of 2200 SFT, (i.c Ground Floor: 1100 SFT and First Floor: 1100 SFT), with RCC Roofing, admeasuring 182 Sq. Yds, Constructed on Plot bearing No. 8 (Eastern Part), in Survey Nos. 160, 161 and 165, Situated at Bagh Hayathnagar Village, under Ward No. 4, Block No. 9 of GHMC, Hayathnagar Circle and Revenue Mandal, R. R. Dist., and bounded as follows:- **NORTH:** Neighbours Land, **SOUTH:** 30'Ft. Wide Road, **EAST:** Plot No. 7, **WEST:** Plot No. 8 (Western Part)

Sd/- **R. VENKATESHWAR RAO,** Advocate
H.No. 5-3-29, Near Ramalayam Telmple, Kukatpally, Hyd-72
Cell: 9391093566, 8519985749

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
జగన్ : 9985435777

31న సాయిబాబా ఆలయంలో ఉచిత వైద్య శిబిరం

అబ్దుల్లాపూర్‌మెట్: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనాజ్‌పూర్ గ్రామంలోని గాయత్రీనగర్‌లో గల శ్రీ సాయి మందిరంలో 31వ తేదీన సీఎన్ఆర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు రామారావు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలోని ప్రజలు, భక్తులు వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

అభివృద్ధికి ఓటు వేసిన నంద్యాల ప్రజలు

టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్: ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి పట్టంకట్టారని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చిలుక మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘన విజయం సాధించడంతో పెద్దఅంబర్‌పేట్‌లోని టీఎన్ఎస్ఎఫ్ కార్యాలయంలో సంబురాలు జరుపుకున్నారు. అంనంతరం ఔటర్ రింగ్ రోడ్డు వద్ద బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ అబ్దుల్లాపూర్‌మెట్ మండల అధ్యక్షుడు బింద రంగారెడ్డి, జిల్లా నాయకుడు చేగూరి వెంకటేష్, నగర పంచాయతీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, నారం శంకర్‌గౌడ్, టీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు నాతి ప్రదీప్‌గౌడ్, సాయి, విజయభాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, భారవ్, శ్రీకాంత్, ఉదయమాధవ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

మిఠాయిలు తినిపించుకుంటున్న టీడీపీ నేతలు

● ఓఆర్ఆర్ వద్ద...

నంద్యాల ఉప ఎన్నికలలో టీడీపీ అభ్యర్థి ఘన విజయం సాధించడంతో అబ్దుల్లాపూర్‌మెట్ మండల టీడీపీ నేతలు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బిందురంగారెడ్డి, ప్రవీణ్‌గౌడ్, దాసుగౌడ్, శంకర్‌గౌడ్, రంగయ్య, సతీష్, నాగరాజు, వెంకటేష్, ఎల్లమయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

● మన్సూరాబాద్‌లో...

మన్సూరాబాద్: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఘన విజయం సాధించటంపై హర్షం వ్యక్తం చేస్తూ తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మన్సూరాబాద్‌లో సంబురాలు నిర్వహించారు. టపాసులు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు శంకరయ్య, నూతి శ్రీనివాస్‌రావు, సురేశ్, భీమిడి రామకృష్ణారెడ్డి, రాము పాల్గొన్నారు.

● నిమజ్జన కొలను పరిశీలన...

మన్సూరాబాద్ పెద్దచెరువులోని నిమజ్జన కొలనును జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు విఠల్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. -మన్సూరాబాద్

వీఎంహోం భూమిని రాచకొండ కమిషనరేట్‌కు ఇవ్వడం దుర్మార్గం : వక్తలు

ఎల్‌బీనగర్: విక్టోరియా మెమోరియల్ హోం భూములను రాచకొండ పోలీస్ కమిషనరేట్‌కు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. విక్టోరియా మెమోరియల్ హోం భూముల రక్షణపై సీపీఎం రంగారెడ్డి జిల్లాకమిటీ ఆధ్వర్యంలో కొత్తపేటలోని బాబుజగ్జీవన్‌రామ్ భవన్‌లో సోమవారం రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహోన్నతమైన ఆశయంతో నిజాంనవాబు విక్టోరియా మెమోరియల్ హోంకు భూములు కేటాయిస్తే పాలకులు తమ స్వార్థం కోసం వాటిని దారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. వీఎంహోం భూములను ఇతరులకు కట్టబెట్టకుండా అనాథల కోసం వసతిగృహాలు, కళాశాలలు, సాంకేతిక శిక్షణ సంస్థలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. వీఎంహోం భూములపై ప్రభుత్వానికి ఎలాంటి అధికారమూ లేదన్నారు. ఆ భూములకు కేవలం కేర్‌టేకర్‌గా వ్యవహరించాలే తప్ప వాటిని ఇష్టానుసారం ఇతరులకు కట్టబెట్టడం తగదన్నారు. రాచకొండ కమిషనరేట్‌కు కేటాయిస్తూ జారీ చేసిన జీఓ నంబర్ 48ను వెనక్కి తీసుకోవాలని సమావేశం డిమాండ్ చేసింది. రైతుబజార్ లీజు బకాయిలు రూ.35కోట్లను వెంటనే విడుదల చేయాలని, అనాథ విద్యార్థులకు ఉపయోగపడుతున్న వీఎంహోమ్‌ను అభివృద్ధి చేయాలని సమావేశం కోరింది. వీఎంహోం భూములపై ఎవరికీ ఎలాంటి హక్కులూ లేవని

రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి, సీపీఎం నేతలు నర్సింహ, భూపాల్ తదితరులు

వీఎంహోం పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎంఆర్‌సీ సంఘం జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టీడీపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డీజీ నర్సింహ, జిల్లా కార్యదర్శి భూపాల్, వైఎస్ఆర్‌సీపీ ఎల్‌బీనగర్ కోఆర్డినేటర్ బీవీరమణ, కాంగ్రెస్‌పార్టీ ఎస్సీసెల్ ఛైర్మన్ చిరంజీవి, కేవీపీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎల్లయ్య, టీడీపీ సరూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడుఅరవింద్‌కుమార్, వెంకటగాంధీ, కృష్ణంరాజు, సుందర్ నారాయణ, అశ్విన్‌సింగ్, దళిత సంఘాల జేఏసీ ఛైర్మన్ పరశురాం, పొన్నాల నర్సింహారావు, కుమార్, సారంగి సంజీవ, సీపీఐ, టీపీఎఫ్, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, టీవీవీ నేతలు, వీఎంహోం పూర్వ విద్యార్థులు ఎంఆర్‌పీఎస్ మహిళా నేతలు, తెలంగాణ జనశక్తి, తెలంగాణ జన జాగృతి ప్రతినిధులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో...

విక్టోరియా మెమోరియల్ హోం భూములను రాచకొండ కమిషనరేట్‌కు కేటాయిస్తూ జారీ చేసిన జీఓ నంబర్ 48ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. కొత్తపేటలోని శివానీ మహిళా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో పీడీఎస్‌యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల అధ్యక్షుడు రియాజ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రేటర్ హైదరాబాద్ నాయకురాలు అనురాధ, టీవీవీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్రం సైదులు, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు రాము తదితరులు మాట్లాడారు. అన్ని విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలను కలుపుకుని వీఎంహోం భూముల పరిరక్షణ కోసం ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. సమావేశంలో పీడీఎస్‌యూ ప్రధాన కార్యదర్శి పరుశురాం, టీవీవీ కార్యదర్శి రమణ, ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు మహేష్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి రమాకాంత్, టీవీఎవీ కన్వీనర్ నవీన్, బీసీ విద్యార్థి సంఘం కార్యదర్శి చందు, రంజిత్, నాగరాజు, మౌనిక, రాహుల్, ప్రశాంత్, శ్రీనాథ్, శ్రీను పాల్గొన్నారు.

శ్రీపురం కాలనీలో వివాదాస్పద స్థలాన్ని సందర్శించిన ఆర్డీవో

ఇంటికి కరెంట్, తాగు నీటిని పునరుద్ధరించాలని అధికారులకు ఆదేశం

వనస్థలిపురం: జిల్లా కలెక్టర్ ఆదేశాలతో బీఎన్‌రెడ్డినగర్ డివిజన్, శ్రీపురం కాలనీలో కొంత కాలంగా వివాదంలో ఉన్న ఇంటి స్థలాన్ని సోమవారం కందుకూరు ఆర్డీవో, బాలాపూర్ తహసీల్దార్ సందర్శించారు. బాధితుల నుంచి వివరాలను సేకరించి తొలగించిన విద్యుత్, తాగు నీటి కనెక్షన్లను తక్షణమే పునరుద్ధరించాలని అధికారులకు ఆదేశించారు. బాధితుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సర్వేనంబర్ 200లోని శ్రీపురం కాలనీ ప్లాట్ నంబర్ 140లో చిక్కడపల్లికి చెందిన రాజారాణి, అరుణ్‌కుమార్ దంపతులు 1997లో పాండు రంగారావు అనే వ్యక్తి వద్ద 500 గజాల ఇంటి స్థలాన్ని కొనుగోలు చేశారు. అరుణ్ కుమార్ దంపతులు ఇదే స్థలంలో సిమెంట్ రేకులతో ఇంటిని నిర్మించి టీఎస్ ఆన్‌లైన్ పేరుతో ఏర్పాటు చేసిన మీ సేవా సెంటర్‌కు అద్దెకు ఇచ్చాడు. అయితే ఇటీవల మలక్‌పేటకు చెందిన వెంకటప్రసాద్ అనే వ్యక్తి రాజారాణి, అరుణ్‌కుమార్ కొనుగోలు చేసిన ఇట్టి స్థలం తమదంటూ 2007లో స్థలం కొనుగోలు చేసి పత్రాలతో వచ్చాడు. అరుణ్‌కుమార్‌ను ఇంటి నుంచి బయటికి వెళ్లాలని వెంకటప్రసాద్ ఒత్తిడి చేస్తున్నాడు. పాండు రంగారావు మృతి చెందిన తరువాత అతడి కుమారుడు శ్రీనివాసప్రసాద్, కోడలు లావణ్య, కూతురు పద్మలు పేరుమీద జీపీఏ చేసిన

బాధితుల నుంచి వివరాలు సేకరిస్తున్న ఆర్‌డీవో, తహసీల్దార్

పత్రాల్ని వెంకటప్రసాద్ బయటపెట్టాడు. విద్యుత్ శాఖ అధికారులు, వాటర్ వర్క్స్ అధికారులను కలిసి కరెంట్, నల్లా కనెక్షన్ను తొలగించారు. దీంతో అరుణ్ కుమార్ జిల్లా కలెక్టర్‌ను ఫిర్యాదు చేశాడు. చివరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కందుకూరు ఆర్డీవో రవిందర్, బాలాపూర్ తహసీల్దార్ చంద్రశేఖర్ సంఘటనా స్థలానికి సోమవారం వచ్చారు. బాధితుల నుంచి వివరాలు సేకరించి, పత్రాలను పరిశీలించిన విద్యుత్ శాఖ అధికారులు, వాటర్ వర్క్స్ అధికారులకు తొలగించిన విద్యుత్ కనెక్షన్లన్, నల్లా నెక్షన్లను తక్షణమే పునరుద్ధరించాలని ఆదేశాలు జారీ చేశారు. బాధితులు అవసరమైతే కోర్టుకు వెళతారని, అధికారులు నల్లా కనెక్షన్, తాగు నీటి కనెక్షన్ను తొలగించటం ఏంమిటని ప్రశించారు. పూర్తి వివరాలతో నివేదికను తయారు చేసి ఇవ్వాలని కింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

దొంగ అరెస్టు

50 వేల విలువ చేసే సొత్తు, సెల్‌ఫోన్ స్వాధీనం

కొత్తపేట: ఎల్‌బీనగర్‌లో దొంగను క్రైమ్ పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఎల్‌బీనగర్ డీఎస్ఐ టీ.అవినాష్‌బాబు కథనం ప్రకారం కర్నూలు జిల్లా కోడుమూరుకు చెందిన ఎస్.కే.దండు ఇదురు బాషా(28)ఆంధ్ర రాష్ట్రంలో దొంగతనాలు చేస్తుంటాడు. ఇటీవలే నగరానికి వచ్చిన బాషా నాగోల్ తదితర ప్రాంతాల్లో తలుపులు తీసి ఉన్న ఇళ్లలోకి చొరబడి, విలువైన వస్తువులు, ఆభరణాలు ఎత్తుకెళ్లాడు. సోమవారం ఎల్‌బీనగర్ రింగ్‌రోడ్డు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న అతడిని క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. అతడు నేరాలను అంగీకరించడంతో, అతడి వద్ద నుంచి 50వేల విలువ చేసే 7 బంగారు ముక్కు రింగులు, 4 వెండి మెట్టెలు, 2 వెండి కాళ్ల కడియాలు, 2 వెండి బ్రేస్‌లెట్లు, సెల్‌ఫోన్, 15 వేల నగదు స్వాధీనం చేసుకుని రిమాండుకు తరలించారు.

మన్సూరాబాద్‌లో జోరుగా నిమజ్జనాలు

మన్సూరాబాద్: పెద్దచెరువు వద్ద వినాయక నిమజ్జనాలు జోరుగా జరుగుతున్నాయి. ఇక్కడ చెరువు వద్ద జీహెచ్ఎంసీ నిమజ్జన కొలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆదివారం నుంచి నిమజ్జనాలు ప్రారంభమయ్యాయి. నిమజ్జన కొలనులో 20 అడుగల మేర నీటిని నిం పారు. అయితే 15 అడుగుల ఎత్తు లోపు ఉండే వినాయకులను మాత్రమే నిమజ్జనం చేసేందుకు వీలుందని అధికారులు చెబుతున్నారు. కాగా జీహెచ్ఎంసీ సిబ్బంది, పోలీసులు ఇక్కడి కొలను వద్ద నిత్యం పర్యవేక్షణ చేపడుతున్నారు. గజ ఈత గాళ్లను కూడా అందుబాటులో ఉంచారు. ఈ నెల 31 నుంచి కొలను వద్ద క్రేన్‌లను అందుబాటులో ఉంచనున్నట్లు అధికారులు చెబుతున్నారు. రాత్రి వేళ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు.

తెలంగాణ జాగృతి ఎల్‌బీనగర్ నియోజకవర్గ కన్వీనర్‌గా సురేందర్

హయత్‌నగర్: తెలంగాణ జాగృతి ఎల్‌బీనగర్ నియోజకవర్గ కన్వీనర్‌గా ఆకుల సురేందర్‌ను నియమిస్తునట్లు జాగృతి రంగారెడ్డి జిల్లా కన్వీనర్ అర్చన సేనాపతి తెలిపారు. సోమవారం హయత్‌నగర్‌లోని స్వామిశంకర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన జాగృతి కార్యకర్తల సమావేశంలో జిల్లా కన్వీనర్ అర్చన సేనాపతి నియామకపత్రాన్ని సురేందర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ గ్రామాన తెలంగాణ జాగృతిని పటిష్ఠం చేయాలని కోరారు. సురేందర్ మాట్లాడుతూ జాగృతి అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఎల్‌బీనగర్ కన్వీనర్ రాజశ్రీ, సందీప్, జిల్లా పీఆర్, సుధారాణి, ఇబ్రహీంపట్నం కన్వీనర్ శోభారాణి, రంగేశ్వర్, దేవేందర్‌రెడ్డి, వెంకన్న, సురేష్, శ్రీదేవి, సాదిక్ పాల్గొన్నారు.

సురేందర్‌కు నియామకపత్రం అందజేస్తున్న అర్చనాసేనాపతి

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ కింది నెంబర్లలో సంప్రదించండి.

రాజేంద్రనగర్, షేక్‌పేట్ డివిజన్- 9985411067, మెహిదీపట్నం, లంగర్‌హౌజ్, టోలిచౌకి, నానల్‌నగర్, మురాద్‌నగర్- 9848310521, 9989889979, కార్వాన్, గుడి మల్కాపూర్, విజయనగర్ కాలనీ, అహ్మద్‌నగర్, ఆసిఫ్‌నగర్ - 9985404743, 88011 41414

సిల్ట్ చాంబర్ నిర్మించుకోవాల్సిందే!

- లేదంటే జలమండలి యాక్టు ప్రకారం చర్యలు
- జలమండలి డివిజన్ 3 జీఎం స్వామి

మెహిదీపట్నం: నిత్యం డ్రైనేజీలు పొంగడానికి.. అపరిశుభ్రత వాతావరణం ఏర్పడడానికి కారకంగా నిలుస్తున్న హోటళ్లు, రెస్టారెంట్లు, బార్లు తదితర నిర్వాహకులు విధిగా డ్రైనేజీల కోసం సిల్ట్‌చాంబర్లను నిర్మించుకోవాలని నోటీసులు జారీ చేస్తోంది. నోటీసులు అందుకున్న పక్షం రోజుల్లో నిర్మాణాలు పూర్తి చేయకుంటే జలమండలి యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. మెహిదీపట్నం శారదానగర్ డివిజన్ 3పరిధిలో విస్తరించివున్న ఏడు సెక్షన్ రిజర్వాయర్ల ద్వారా ఏరియాల వారిగా ఉన్న హోటళ్లకు ఇతర వాటికి నోటీసులు ఇచ్చే పనిలో ఇప్పటికే నిమగ్నమయ్యారు. హోటళ్లు, రెస్టారెంట్లు, బార్లు తదితర వాటి ద్వారా ఏర్పడే చెత్త, ఇతర వ్యర్థాలను నేరుగా డ్రైనేజీల్లోకే వదులుతున్నారు. తద్వారా ఆ సిల్ట్ అంతా పేరుకుపోవడం, లేదంటే ఎక్కడో ప్రవాహానికి అడ్డంగా పైపులైన్లలో నిలిచి పోతుండడం వల్ల మ్యాన్‌హోళ్ల ద్వారా డ్రైనేజీ పొంగి మురుగునీరు రోడ్లమీద పారుతోంది. ఇలాంటి హోటళ్లు ఉన్న ప్రాంతాల్లోనే ఘటనలు వరుసగా జరకుగుతుండడంతో వాటిని నిరోధించేందుకు జలమండలి సమాయత్తమైంది. స్వచ్ఛ హైదరాబాద్‌లో అంతా శుభ్రంగా ఉండాలని అన్ని విభాగాలు పనిచేస్తుండగా జలమండలి ఆధీనంలో ఉన్న మురుగునీటి వ్యవస్థ పరిశుభ్రం పరుస్తోంది.

ప్రత్యేక నిర్మాణాలే సిల్ట్ చాంబర్లు

ప్రతి హోటల్, రెస్టారెంట్, బార్లు వంటి వాటికి ఉన్న డ్రైనేజీ పైపులైన్ల కింద ప్రత్యేకంగా ఈ సిల్ట్ చాంబర్లను నిర్మించుకోవాల్సి ఉంటుంది. పోగయ్యే చెత్త, వ్యర్థాల మేరకు మూడు నుంచి ఐదు అడుగులలోతు, అంతే పరిమాణ వెడల్పులో నిర్మించే చాంబర్లు ఆ హోటల్‌లో పోగయ్యే వ్యర్థాలను అందులోకి వదలాలి. సిల్ట్ అంతా అడుగున ఉండిపోయి మురుగు మాత్రమే డ్రైనేజీ పైపులైన్‌లోకి వెళ్తుంది. ఆ ఛాంబర్‌లో పోగయ్యే సిల్ట్‌ను రోజువారీగా తీసేసి ప్రత్యేక డబ్బాలో వేసి జీహెచ్‌ఎంసీ చెత్త సేకరణకు పంపించే ట్రాలీలో వేయాలి. ఇలా చేయడం వల్ల డ్రైనేజీ పైపులైన్లలో ప్రవాహం సాఫీగా సాగడమే కాకుండా పొంగిపొర్లే అవకాశాలు సన్నగిల్లుతాయి. ఈ రకంగా సిల్ట్ చాంబర్లను నిర్మించుకోవాలంటూ నోటీసులు జారీచేస్తున్నారు. జలమండలి డివిజన్ 3 పరిధిలో సుమారు ఐదువందల వరకు హోటళ్లు, రెస్టారెంట్లు, బార్లు, టిఫిన్ సెంటర్లు ఉన్నాయి. వారందరూ వీటిని విధిగా నిర్మించుకోవాల్సిందేనంటూ యంత్రాంగం హెచ్చరిస్తోంది. ఈ ప్రక్రియ పక్కాగా జరగాలంటే గతంలో మంచినీటి బిల్లుల బకాయిల ను రాబట్టేందుకు పన్నినవ్యూహాన్నే ఇప్పుడు ప్రయోగించాలని యోచిస్తున్నారు. అప్పుడు బకాయిలు కట్టలేని వారికి సంబంధించి ముందుగా నీటి సరఫరాను నిలిపివేయడంతో పాటు తర్వాత కొంత సమయమిచ్చి డ్రైనేజీ కనెక్షన్లను కట్‌చేస్తామని బకాయిదారులకు నోటీసులు అందజేశారు. దీంతో చాలా మంది బకాయిదారులు ముందుకొచ్చి చెల్లించారు. తాజాగా సిల్ట్ చాంబర్ల విషయంలోనూ నిర్మాణాలు చేపట్టకుంటే అలాగే చేస్తే ఎలా ఉంటుందనే దిశగా జలమండలి యంత్రాంగం యోచిస్తోంది. రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలంటే డ్రైనేజీలు పొంగకుండా సిల్ట్ చాంబర్ల నిర్మాణాలు తప్పనిసరి అని నిర్వహకులకు అవగాహన కల్పించాలని, వినకుంటే అప్పుడు నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నారు.

జలమండలి డివిజన్ 3 కార్యాలయం

సిల్ట్ చాంబర్ నిర్మించకుంటే చర్యలు

పరిశుభ్రత కోసం హోటళ్ల తరహా నిర్వహకులంతా తప్పనిసరి సిల్ట్ చాంబర్లను నిర్మించుకోవాలి. అందుకు ముందగానే వారిపట్ల చర్యలు తీసుకుంటాం. జలమండలి ఆదేశాల మేరకు ప్రతి హోటళ్ల తరహా నిర్వహకులు అధికారులకు సహకరించి వారివారి డ్రైనేజీ మ్యాన్‌హోల్ వద్ద సిల్ట్ చాంబర్‌ను ఏర్పాటు చేసుకోవాలి. సిల్ట్ ఛాంబర్ సకాలంలో నిర్మించకుంటే జలమండలి యాక్టు ప్రకారం చర్యలు తీసుకుంటాం.

\- జీఎం స్వామి, జలమండలి డివిజన్ - 3

నంద్యాలలో టీడీపీ విజయంతో సంబరాలు

మిఠాయిలు పంచిపెడుతున్న కార్వాన్ టీడీపీ నాయకులు

కార్వాన్: ఏపీలోని నంద్యాలలో తెలుగుదేశం పార్టీ భారీ విజయం సాధించడంతో కార్వాన్ నియోజకవర్గ టీడీపీ నాయకులు కార్వాన్‌లో సంబరాలు జరుపుకున్నారు. గుడిమల్కాపూర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సురేందర్‌సింగ్ ఆధ్వర్యంలో కార్వాన్ బాంజావాడీలో మిఠాయిలు పంచిపెట్టి టపాసులు కాల్చారు. రానున్న తెలంగాణ ఎన్నికల్లో కూడా టీడీపీ విజయం సాధిస్తుందని సురేందర్‌సింగ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాజేష్, వెంకటేష్, నవీన్, శ్రీను, కేశవులు, వికాష్ తదితరులు పాల్గొన్నారు.

గోల్కొండలో..

లంగర్‌హౌజ్: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమ బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడంతో కార్వాన్ నియోజకవర్గంలోని గోల్కొండ, లంగర్‌హౌజ్ పలు ప్రాంతాల్లో టీడీపీ నాయకులు మిఠాయిలు పంచిపెట్టారు. గోల్కొండ రిసాలాబజార్‌లో జరిగిన కార్యక్రమంలో జాంగీర్, ఒమర్, ఆస్మిన్, హీమామ్, అమ్జద్‌ఖాన్ పాల్గొన్నారు.

మార్కండేయ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న పాండయ్య, హరిదాస్

కార్వాన్: కార్వాన్‌లోని మార్గండేయ భవన్‌లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో ప్రత్యేక పూజలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు న్విహించారు. పద్మశాలి ఉత్సవ సమితి అధ్యక్షుడు జల్దా జితేందర్, ఉపాధ్యక్షుడు జల్దా మహేశ్, ప్రధాన కార్యదర్శి సూరం హనుమంతు, కోశాధికారి కౌకుంట్ల రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పద్మశాలి ప్రతినిధి కాడిగె పాండయ్య, సుప్పల హరిదాస్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దొర్నాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

15న సుధీ-17 పోస్టర్ ఆవిష్కరణ

నార్సింగ్: గండిపేట సీబీఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో సుధీ-17 పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. సెప్టెంబర్ 15,16 తేదీలో జరిగే సుధీ-17 టెక్నికల్ ఈవెంట్‌లో పలు కళాశాలల నుంచి వెయి మంది విద్యార్థులు పాల్గొంటారని కళాశాల యాజమాన్యం పేర్కొంది. ఈ ఆవిష్కరణలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రవిందర్‌రెడ్డి, సుధీ-17 ఈవెంట్ చైర్మన్ జగన్నాధరావు, ప్రతినిధులు పాల్గొన్నారు.

బాలుడి అదృశ్యం

ఎం.శివ (ఫైల్)

చాంద్రాయణగుట్ట: ఉప్పుగూడ హనుమాన్‌నగర్‌కు చెందిన ఎం.శివ(10) ఈనెల 26వ తేదీన గణేశ్ మండపం వద్ద ఆడుకోవడానికని వెళ్లి తిరిగి రాలేదు. ఆందోళన చెందిన బాలుడి తల్లిదండ్రులు చుట్టుపక్కన వెతికినా కనిపించకపోవడంతో తల్లి ఎం.లావణ్య ఛత్రినాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై వినయ్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. బాలుడి ఆచూకీ తెలిసినవారు 9490616500, 9491743480లకు సమాచారం అందించాలని కోరారు.

'ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి'

విరాట్‌నగర్‌లో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ ప్రకాష్

కార్వాన్: ప్రతి ఒక్కరూ తమ ఇంటివద్ద మొక్కలు నాటాలని, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, గుడిమల్కాపూర్ కార్పొరేటర్ బంగారి ప్రకాష్ సూచించారు. సోమవారం గుడిమల్కాపూర్ డివిజన్‌లోని విరాట్‌నగర్, మల్లిఖార్జున్‌నగర్ తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్, వార్డు కమిటీ సభ్యులు స్థానికులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున్‌నగర్‌లో డ్రైనేజీ సమస్యలను ఆయన పరిశీలించి స్థానిక జలమండలి మేనేజర్ వాహబ్‌కు సమస్యపై వివరించారు. విరాట్‌నగర్‌లో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు, టీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు అరుణ్‌కుమార్, రాములు, భాస్కర్, ఆధిత్యాయాదవ్, మున్నాసింగ్, అంబటి శ్రీనివాస్, మహేశ్, సురేందర్, సందీప్, నరహరి తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లోనే ప్రసవం

అంబులెన్స్‌లో క్షేమంగా తల్లీకూతురు

మెహిదీపట్నం: గర్భిణిని ఆస్పత్రికి తరలిస్తుండగా అంబులెన్స్‌లో ప్రసవించింది. ఓ ఆడ శిశువుకి జన్మనిచ్చింది. అంబులెన్స్ నిర్వాహకులు ఈఎమ్‌టీ రఘుపతి, ఫైలెట్ అజర్ హుస్సేన్ తల్లి, శిశువుని గోల్కొండ ఏరియా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. హైదర్షాకోట్‌కు చెందిన ధనలక్ష్మి (31)కి పురుటునొప్పులు వచ్చాయి. దీంతో లంగర్‌హౌజ్‌కు చెందిన 108కు సమాచారం అందించారు. హుటాహుటీన రఘుపతి, అజర్ హుస్సేన్ ఆమెను అంబులెన్స్‌లోకి ఎక్కించి ప్రథమ చికిత్స చేయిస్తూ గోల్కొండ ఏరియా ఆస్పత్రికి తరలిస్తున్నారు. మార్గం మధ్యలో ఆమె ప్రసవించింది.

శ్మశాన వాటిక ప్రహరీ నిర్మాణానికి 12లక్షలు

నార్సింగ్: కోకాపేటలో శ్మశాన వాటిక పనులకు సోమవారం సర్పంచ్ రామేశ్వరం మంజులాయాదగిరి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్మశాన వాటికకు ప్రహరీ కావాలని గ్రామస్థుల ఆకాంక్ష అని, వారి కోరిక మేరకు 12లక్షల రూపాయలు నిధులు మం జూరు చేశామన్నారు. ఈ కార్యాక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ నాయకులు విజయ్‌బాబు, యాదగిరి, హరిశంకర్, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక ప్రహరీ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ మంజూలా యాదగిరి

మెహిదీపట్నం రైతు బజారులో కూరగాయల వివరాలు

టమాటా 43, వంకాయ 28, బెండకాయ 18, పచ్చిమిర్చి 21, కాకరకాయ 21, బీరకాయ 18, ఫ్రెంచ్‌బీన్స్ 33, క్యారెట్ 43, క్యాబేజీ 15, క్యాలీఫ్లవర్ 19, దొండకాయ 15, బీట్‌రూట్ 21, గోరు చిక్కుడు 43, బంగాళాదుంప 16, క్యాప్సికమ్ 28, ఉల్లిగడ్డ 24, కీర 13, సొరకాయ 15, పొట్ల కాయ 13, ముల్లంగి -1 8, నిమ్మకాయ (డజన్) 15-20, మునక్కాయ 5

పూజలందుకొంటున్న గణనాథుడు

న్యూ సత్యనారాయణనగర్‌లో అర్జున్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న నగర మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారు రాధిక శ్రీధర్, కార్వాన్ కుమ్మరిగూడ వీరభద్రస్వామి ఆలయం వద్ద వీరభద్రయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

కార్వాన్: గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. దీంతో బస్తీలు, కాలనీలలో ఆధ్యాత్మికత నెల కొంది. ఎక్కడ చూసినా గణనాథుడి నామస్మరణలతో మారు మోగుతుంది. గుడిమల్కాపూర్ డివిజన్‌లోని న్యూ సత్యనారాయణనగర్ కాలనీలో అర్జున్‌యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనా థుడి వద్ద బీజేపీ నగర మహిళా మోర్చా అధ్యక్షురా లు బండారు రాధిక శ్రీధర్ ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధ లతో నిర్వహించుకోవాలన్నారు.

మతసామరస్యానికి ప్రతీక గణేశ్ ఉత్సవాలు
గోల్కొండ ఇన్‌స్పెక్టర్ సయ్యద్ ఫయాజొద్దీన్

లంగర్‌హౌజ్: గణేశ్ ఉత్సవాలను మతసామర స్యానికి ప్రతీకగా జరుపుకోవాలని గోల్కొండ ఇన్‌స్పె క్టర్ సయ్యద్ ఫయాజొద్దీన్ అన్నారు. గోల్కొండ రిసా లాబజార్‌లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ఎలాంటి ద్వేషాలు లేకుండా భక్తి మార్గంలో మతసామరస్యా న్ని చాటాలన్నారు.

భాగ్యనగరంలో ఎక్కడ చూసినా భక్తి పారవ శ్యంలో ఉంటారని ఆయన తెలిపారు. ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు క లుగకుండా అవసరమైన బందోబస్తును ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించి శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్‌జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యులు రాజు వస్తాద్, సాయిబాబాచారి, శ్రీకాంత్ చారీ తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడికి పూజలు చేస్తున్న గుడిమల్కాపూర్ కార్పొరేటర్ బంగారి ప్రకాష్ తదితరులు,
రిసాలాబజార్‌లోని గణేశుడికి పూజలు చేస్తున్న గోల్కొండ ఇన్‌స్పెక్టర్ సయ్యద్ ఫయాజొద్దీన్, రాజు వస్తాద్

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం: విద్యుత్ మరమ్మతుల కారణంగా 11 కేవీ ఎన్ ఎస్‌ఎఫ్ కాలనీ, 11 కేవీ టోలిచౌకి, 11 కేవీ రెడ్‌హిల్స్ ఫీడర్, 11 కేవీ నిలోఫర్ ఆస్పత్రి ఫీడర్ పరిధిలో మంగళవారం ఉదయం 7 గంట ల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని సీబీడీ అధికారులు తెలిపారు.

11 కేవీ ఎన్ఎస్ఎఫ్ కాలనీ ఫీడర్ పరిధిలో..

ఎన్ఎస్ఎఫ్ కాలనీ, సూర్యనగర్, బాల్‌రెడ్డినగర్, విరాసాత్‌నగర్, ఒవైసీ కాల,ఈ అక్బర్‌పుర, మీనార్ కాలనీ, ఆల్‌కరీమ్ కాలనీ.

11 కేవీ టోలిచౌకి కాలనీ ఫీడర్ పరిధిలో..

అల్ - హస్‌నాత్ కాలనీ, యూసుఫ్‌టెక్డి, నిజామ్ కాలనీ, టోలిచౌకి డీలక్స్ కాలనీ.

11 కేవీ నీలోఫర్ ఆస్పత్రి ఫీడర్ పరిధిలో..

నీలోఫర్ ఆస్పత్రి, లక్డికాపూల్, ఏసీ.గార్డ్స్, సలీమ్ ఫంక్షన్‌హాల్, నాంపల్లి పోలీస్‌స్టేషన్, టౌన్‌ప్లానింగ్, ఎలక్ట్రికల్ కమిషనర్ ఆఫీస్, మున్సిపల్ కమిషనర్ ఆఫీస్, గంగ జమున హోటల్.

11 కేవీ రెడ్‌హిల్స్ ఫీడర్ పరిధిలో..

బజార్‌ఘాట్, హనుమాన్‌టెంపుల్, హిమాలయ హోటల్, నీలోఫ ర్ హోటల్, రెడ్‌హిల్స్ వాటర్ వర్క్స్ లైన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని సీబీడీ అధికారులు తెలిపారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

బక్రీద్‌ను శాంతియుత వాతావరణంలో
జరుపుకోవాలి: ఇన్‌స్పెక్టర్ అంజయ్య

సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ అంజయ్య

లంగర్‌హౌజ్: ఎక్కడ పడితే అక్కడ మలిన పదార్థాలను, కలేబరా లను పడేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బీఫ్‌షాప్ నిర్వాహకులకు లంగర్‌హౌజ్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య సూచించారు. పరిసరాలను దుర్గం ధం చేయకుండా మలినాలను పాలిథీన్ కవర్లలో వేసి దూర ప్రదేశాలకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా శాంతియుత వాతావరణంలో బక్రీద్‌ను జరుపుకోవాలని అంజ య్య సూ చించారు. ముఖ్యంగా ఆయా ప్రాంతాల్లో ఉన్న బీఫ్‌షాప్ నిర్వాహకులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా ఎవరైనా అపరిశుభ్రత వాతావరణం కలిగించే వారికి అవగాహన కలిపించాల న్నారు. బక్రీద్ పండగకు మాత్రమే కలేబరాలను ఎక్కడికక్కడ వేస్తుం డడం, పరిసరాలు దుర్గంధంగా మారడం, దుర్వాసన వెదజల్లడం, దీంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉందని ఆయన తెలిపారు. బక్రీద్ పండగకు జీహెచ్ఎంసీ పారిశుధ్య విభాగం, ఆరోగ్యశాఖ సూచ నలు పాటిస్తూ వారు ఇస్తున్న పాలిథీన్ కవర్లలో వ్యర్థాలను వేసి జీహె చ్ఎంసీ వాహనంలో వేయాలని నిర్వాహకులకు తెలిపారు.

శాంతియుత వాతావరణంలో పండగను జరుపుకోవాలి

బోనాలు పండుగ నుంచి మొదలు కొని గణేశ్ ఉత్సవాలు, బక్రీద్ రావడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా బందోబస్తు చేపడుతున్నామని లంగర్‌హౌజ్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య తెలిపారు. బక్రీద్ కు ప్రత్యేకంగా బయట నుంచి వచ్చే గోవుల పరిరక్షణకు చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సబ్‌ఇన్‌స్పెక్ట ర్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

మదీన: పేకాట ఆడుతున్న ఐదుగురిని కాలాపత్థర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాం డ్‌కు తరలించారు. సోమవారం వారిని 9వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా కేసు విచారించిన మెజిస్ట్రేట్ అల్తాఫ్ హుసేన్ వారికి రెండు రోజుల జైలు శిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చా రు. ఖాజా పహాడి ప్రాంతంలో ఓ స్థావరంలో పేకాడుతున్నారని విశ్వసనీయ సమాచార మందుకున్న కాలాపత్థర్ ఇన్‌స్పెక్టర్ రుద్రభా స్కర్ ఆదేశాల మేరకు ఎస్సై సందీప్‌కుమార్ సిబ్బందితో కలిసి వెళ్లి స్థావరంపై దాడిచే శారు. పేకాడుతున్న మహ్మద్ హుసేన్ (40), మహ్మద్ మోసిన్‌ఖాన్ (38), మహ్మద్ ఇస్మాయిల్ (47), బారశెట్టి జగన్నాథ్ (37), సయ్యద్ మతీన్(26)లను అరెస్ట్ చేశారు. కేసును ఎస్సై దర్యాప్తు చేస్తున్నారు.

బాలింత ఆత్మహత్య

సుమలత (ఫైల్), కుమారుడు

చాంద్రాయణగుట్ట: రెండు నెలల బాలింత ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలానికి చెందిన సుమలత (22) రామస్వామి భార్యాభర్తలు. వీరికి ఓ కుమారుడు. రామ స్వామి, సుమలతది ప్రేమ వివాహం. సుమలత కుటుంబసభ్యులకు రామస్వా మితో వివాహం చేయడం ఇష్టంలేదు. అయినా వీరిద్దరు వివాహం చేసుకొని 2017లో పాతబస్తీ ఉప్పుగూడ సాయి బాబానగర్‌లో నివాసముంటూ రామస్వామి కారుడ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు.

మనోవేదనకు గురైందా?

సుమలత, రామస్వామి పెద్దలు అంగీకరించకపోవ డంతో వీరిద్దరు ప్రేమ వివాహం చేసుకోవడంతో సుమలత తల్లిదండ్రుల ప్రేమనురాగాలకు దూరమైంది. తనకు కొడుకు పుట్టినా తల్లిదండ్రులు పట్టించుకోకపోవడం, వారు నిర్వహించాల్సిన శుభకార్యాలు నిర్వహించకపోవడంతో సుమలత కొద్దిరోజులుగా తీవ్ర మనో వేదకు గురైందని స్థానికులు, రామ స్వామి కుటుంబసభ్యులు తెలిపారు.

ఏం జరిగింది?

సోమవారం ఉదయం 8 గంట ల సమయంలో రామస్వామి పని కోసం బయటికి వెళ్లాక ఇంటి తలుపులు పెట్టుకొని చీరతో ఫ్యాన్‌కు ఉరేసు కుంది. సుమారు 9 గంటల సమయంలో స్థానికంగా నివ సించే రామస్వామి సోదరి పిల్లవాడికి స్నానం చేయించడా నికి రామస్వామి ఇంటికి వెళ్లేసరికి తలుపు గడియ వేసి ఉంది. ఎంత కొట్టినా తీయకపోవడంతో తలుపును గట్టిగా నెట్టి చూసేసరికి సుమలత ఉరేసుకొని కనిపించింది. తల్లి పక్కన పడుకున్న రెండు నెలల బాలుడు గుక్కపట్టి ఏడ వడం అందరినీ కంట తడి పెట్టించింది. సమాచారమందు కున్న ఛత్రినాక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సుమలత మృతదేహన్ని ఉస్మానియా మార్చురీకి తరలిం చారు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తఖియుద్దీన్ తెలిపారు.

'నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి'

రాజేంద్రనగర్: గణేశ్ నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుం డా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్ర కాశ్‌గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ విజయ లక్ష్మి, అధికారులతో కలిసి ఆయన పత్తికుంట చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనం రోజు పత్తికుంట వద్ద తగినన్ని క్రేన్‌లను ఏర్పాటు చేయాలన్నారు. అర్ధరాత్రి వరకు నిమజ్జ నాలు జరిగే అవకాశమున్నందున లైట్లు ఏర్పాటు చేయాలన్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
గోవిందరావు : 97036 18721
శ్రీనివాస రావు : 9985921368

● **వసంతపురిలో గణపయ్య**

ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లోని వసంతపురి కాలనీలో యాదాద్రి వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడి వద్ద పూజలు నిర్వహిస్తున్న సంఘం ప్రతినిధులు. - మల్కాజిగిరి

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి
మల్కాజిగిరి 7801004123 అల్వాల్ 9391147510
నేరేడ్‌మెట్ 9989548837 మౌలాలి 9177377393
గౌతంనగర్ 8885550588 యాప్రాల్ 9391175116

మౌలాలి డివిజన్ ఓల్డ్‌సఫిల్‌గూడ నుంచి సాయినాథపురం వెళ్లే దారిలో బోధివృక్ష స్కూలు సమీపంలో రోడ్డుపై నీరునిలిచి గుంతగా మారింది. దీంతో కాలనీవాసులు, ప్రయాణికులు, స్కూలు విద్యార్థులు ప్రమాదాలబారిన పడుతున్నారు. ఇప్పటికే ఇంజనీరింగ్ సిబ్బందికి ఫిర్యాదు చేసిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.
- కాలనీవాసులు మురళీ, కృష్ణ, చంద్రశేఖర్ తదితరులు

50 లక్షలతో యూజీడీ ఆర్‌సీసీ పైపులైన్లు ప్రారంభం

మారుతీనగర్‌లో భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కనకారెడ్డి, కార్పొరేటర్ జగదీష్‌గౌడ్

మల్కాజిగిరి: జీహెచ్‌ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని మల్కాజిగిరి డివిజన్ మారుతీనగర్‌లో రూ 50 లక్షల వ్యయంతో ఏర్పాటుచేయనున్న ఆర్‌సీసీ పైపులైన్ భూగర్భ డ్రైనేజీ లైను పనులకు సోమవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి కార్పొరేటర్ ఎన్. జగదీష్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు రాజకీయాలకు అతీతంగా ముందుకు సాగుతున్నట్లు కార్పొరేటర్ జగదీష్‌గౌడ్ అన్నారు. డివిజన్ మొత్తంలో భూగర్భ డ్రైనేజీ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు.

డ్రైనేజీ పైప్‌లైన్ కొత్తగా వేస్తేనే మేలు: సబితాకిషోర్

రాజీవ్‌నగర్‌కాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ సబితాకిషోర్

వెంకటాపురం: వర్షకాలం వచ్చిన ప్రతిసారీ రాజీవ్‌నగర్‌కాలనీలో వరదనీరు కాలనీలోని ఇళ్లలోకి రావడం జరుగుతుందని, డ్రైనేజీ పైప్‌లైన్ కొత్తగా వేయడం ద్వారానే శాశ్వత పరిష్కారం లభిస్తుందని వెంకటాపురం కార్పొరేటర్ సబితాకిషోర్ అన్నారు. సోమవారం వెంకటాపురం డివిజన్ పరిధిలోని రాజీవ్‌నగర్‌లో స్థానిక కాలనీవాసులతో కలిసి పర్యటించారు. అక్కడ వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. కాలనీపైనుంచి వస్తున్న మురుగునీరు కాలనీలోని ఇళ్ల మధ్య ఆగిపోవడంతోనే సమస్య అని స్థానికులు తెలిపారు. మురుగునీరు బయటకు వెళ్లకుండా రోడ్డు మధ్యలో అడ్డుగోడ ఉండటం దానివల్ల వర్షపునీరు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని కాలనీవాసులు కార్పొరేటర్‌కు వివరించారు. వరదనీరు ఇక్కడ ఆగకుండా ఉండేలా తగిన చర్యలు తీసుకుంటానని, అడ్డుగోడ కట్టిన బిల్డర్‌తో మాట్లాడి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. డ్రైనేజీ పైప్‌లైన్ పూర్తయిన తరువాతనే రోడ్డు మరమ్మతులు కూడ పూర్తిచేస్తానని తెలిపారు. ఈ పర్యటనలో కాలనీవాసులు మొసిన్, అఫ్జల్, గఫార్, తయ్యుమ్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో గణేశ్ మండపాలు కిటకిట

గణనాథునికి ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నందికంటి శ్రీధర్, బాలాజీనగర్‌లో ప్రత్యేక పూజలు చేస్తున్న ఉపసర్పంచ్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, సఫిల్‌గూడ మినీట్యాంక్‌బండ్‌లో గణనాథులను నిమజ్జనం చేస్తున్న భక్తులు

అల్వాల్/యాప్రాల్: 'జై బోలో గణేశ్ మహరాజ్‌కి జై' నినాదాలతో గణపతి మండపాలు భక్తుల నినాదాలతో మారుమోగుతున్నాయి. కాలనీల్లో, బస్తీల్లో ఏర్పాటు చేసిన గణనాథులను భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు మండపాలను దర్శించుకుంటున్నారు. మండపాల నిర్వాహకులు సైతం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను అందిస్తున్నారు. కొంతమందికి నన్నానాలు కూడా చేస్తున్నారు. మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అల్వాల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన గణనాథులను మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నందికంటి శ్రీధర్ దర్శించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. యాప్రాల్ బాలాజీనగర్‌లో ఉపసర్పంచ్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

సఫిల్‌గూడ చెరువులో 14 వినాయకుల నిమజ్జనం

మల్కాజిగిరి: వినాయక నిమజ్జనం అంగరంగ వైభవంగా కొనసాగుతుంది. సఫిల్‌గూడ చెరువులో సోమవారం 14 విగ్రహాలను నిమజ్జనం చేశారు. అధికార యంత్రాంగం చెరువు కొలను వద్దే ఉండి ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే చింతల

ఇదిలా ఉండగా సఫిల్‌గూడ మినీట్యాంక్ బండ్‌పై వినాయక నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లను మల్కాజిగిరి ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి, కార్పొరేటర్లు పరిశీలించారు. భక్తులకు నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా డీసీ వేణుగోపాల్ ఇతర విభాగాల అధికారులను ఆదేశించారు. యుద్ధ ప్రాతిపాదికన ప్రధాన రహదారుల మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. మరో క్రేన్‌ను ఏర్పాటుచేయాలని ఆయన ఆదేశించారు.

సామరస్యంతో జరుపుకోవాలి: కార్పొరేటర్

నేరేడ్‌మెట్: నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలో గణేష్ ఉత్సవాలను ఐక్యంగా సామరస్యంతో శాంతియుతంగా జరుపుకోవాలని స్థానిక కార్పొరేటర్ కటికనేని శ్రీదేవి అన్నారు. నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని జీకే కాలనీలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం దగ్గర ఆమె ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణేశ్ మండపాల దగ్గర విద్యుత్తు అలంకరణలు కోసం వేసిన విద్యుత్తు సరఫరా తీగలలో షాక్ వచ్చే విధంగా లేకుండా చూసుకోవాలన్నారు. మండపాలలో పూజలుచేసే సమయంలో చిన్న పిల్లలు కరెంటు తీగలు లాకుండా జాగ్రత్తలు పడాలని ఆమె చెప్పారు. విగ్రహాల నిమజ్జన సమయంలో పెద్ద విగ్రహాలు తరలించేటపుడు ట్రాలీమీదకు ఎత్తే సమయంలో అనుభవజ్ఞుల చెప్పే జాగ్రత్తలను పాటించాలని ఆమె సూచించారు. మతాలకు అతీతంగా ఈ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మధుసూదనరెడ్డి, నాయకులు కె శ్రీనివాస్, శంకర్‌రావు, బాబురావు, కృష్ణారావు, వార్డు సభ్యులు, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే చింతల, కార్పొరేటర్లు, నేరేడ్‌మెట్ డివిజన్‌లోని జీకే కాలనీలో వినాయక విగ్రహం దగ్గర ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ శ్రీదేవి తదితరులు.

బోడుప్పల్‌లోని బృందావన్‌కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథునికి బీజేవైఎం మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామల పవన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బీజేపీ నేషనల్ ఎస్సీ మోర్చా కార్యదర్శి, త్రిపుర స్టేట్ ఇన్‌చార్జి బంగారు శృతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, కాలనీ అధ్యక్షుడు శ్యామ్‌సుందర్, కాలనీ వాసులు యాదగిరి, సత్యనారాయణ, రాములు, స్వామి, రాజేశ్వర్‌రెడ్డి, గంజి శ్రీనివాస్, నవీన్, కార్తీక్, పరశురాం, శ్రీకాంత్, కిషన్, సిల్వేరు శంకర్, బజారు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.
- బోడుప్పల్

మల్కాజిగిరి డివిజన్ నర్సింహ్మారెడ్డినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకునికి పూజలు నిర్వహిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు. - మల్కాజిగిరి

● **భారీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో..**

వినాయకనగర్‌లో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో గణేశ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం అసోసియేషన్ నాయకులు చారి, విజయకుమార్, శేఖర్, రవి, శివకుమార్, మల్లీ, ప్రవీణ్, సూర్య, రాజు, భాస్కర్ ఇతర నాయకులు, కాలనీవాసులు పూజలో పాల్గొన్నారు.
- నేరేడ్‌మెట్



నేరేడ్‌మెట్ డివిజన్‌లోని కల్యాణగార్డెన్ కాలనీలోని సైనిక్‌పురి శృంగేరి మఠం వారి శ్రీవిజయగణపతి దేవాలయంలో సోమవారం భస్మాలంకరణలో వినాయకస్వామి ప్రత్యేక పూజలు, పలురకాల హోమాలు చేశారు. ఆలయ ధర్మాధికారి పండరీనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా గణేశ్ నవరాత్రులు నిర్వహిస్తున్నారు.
- నేరేడ్‌మెట్

ఆంధ్రజ్యోతి 7 మల్కాజిగిరి నియోజకవర్గం
హైదరాబాద్ । మంగళవారం 29 ఆగస్టు 2017

రామకృష్ణాపురం రైతు బజార్‌లో కూరగాయల ధరలు

నేరేడ్‌మెట్: టమాట-45, వంకాయ-35, బెండకాయ-23, పచ్చిమిర్చి-25, కాకరకాయ- 25, బీరకాయ-19, క్యాబేజీ-13, బీన్స్-44, క్యారెట్-55, కాలీఫ్లవర్-18, దొండకాయ-29, చిక్కుడు-50, గోకరకాయ-19, బీట్‌రూట్-23, కాప్సికం-29, ఆలుగడ్డ-15, కీర-10, దోసకాయ-13, సొరకాయ-15, పొట్లకాయ-13, కందగడ్డ-21, అరటి-10, చామగడ్డ-31, ముల్లంగి-9.

మీజిల్స్ (తట్టు)

మీజిల్స్ ఇది ఒక ప్రాణాంతక వైరస్ ద్వారా వ్యాప్తిచెందే వ్యాధి. చిన్నపిల్లలకు వైకల్యం కలిగించి వారి మరణాలకు దారి తీస్తుంది. ఈ వ్యాధి అతివేగంగా వ్యాప్తి చెందుతుంది. వ్యాధి సోకిన వారు దగ్గినా, తుమ్మినా వెంటనే ఇతరులకు వ్యాప్తి స్తుంది. వ్యాధి సోకిన వారు గూలాబీ- ఎరుపు రంగు మచ్చలు శరీరంపై రావడం, జ్వరం, జలుబు, దగ్గు, కళ్లు ఎర్రబారడం తదితర లక్షణాలు కలిగి ఉంటారు.

రుబెల్లా

ఇది పిల్లలపై కొద్దిగా తక్కువ ప్రభావం చూపుతుంది. శరీరమంతటా దద్దుర్లు, తేలికపాటి జ్వరం, వికారం, కండ్ల కలకలు రుబెల్లావ్యాధి లక్షణాలు. అలాగే చెవి, మెడ వెనుక భాగంలో శోషరస గ్రంథులు ఉబ్బుతాయి. మహిళలలో ఆర్థరైటీస్, కీళ్లలో విపరీతమైన నొప్పులు వస్తాయి. ఈ వైరస్ బాలబాలికలకు ఇద్దరికీ సోకుతుంది. రుబెల్లా వ్యాధికి వ్యాక్సిన్ వేసుకోవడం తప్పా.. ఎలాంటి ప్రత్యేక చికిత్స లేదు.

ఒకే టీకా రెండు వ్యాధులకు చెక్

- ఉధృతంగా తట్టు, రుబెల్లా టీకా కార్యక్రమం
- 37,480 మంది విద్యార్థులకు టీకాలు
- 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు వారికి తప్పనిసరి

అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

వెంకటాపురం: ప్రాణాంతక వ్యాధులైన మీజిల్స్ (తట్టు) రుబెల్లా వ్యాధులకు ఒకే టీకా (ఎంఆర్)తో చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా తెలంగాణలో ఆగస్టు 17 నుంచి ఎంఆర్ టీకాలు వేసే ప్రక్రియను వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతోంది. జీహెచ్ఎంసీ అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంకటాపురం, అల్వాల్, మచ్చబొల్లారం, యాప్రాల్ ప్రాంతాలలోని ప్రీ స్కూళ్లు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులతో కలిపి 37,480 విద్యార్థులను గుర్తించారు. సూమారు నెల రోజుల ముందు నుంచే విద్యాశాఖ సహకారంతో సర్కిల్ పరిధిలోని అన్ని పాఠశాలలనుంచి విద్యార్థుల సంఖ్య సేకరించిన అధికారులు ఇప్పటికే 50 శాతానికిపైగా టీకాలు వేశారు. ఇందుకు గాను ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, డాక్టర్‌ల బృందం, సూపర్‌వైజర్‌లతో పాటు వైద్య సహాయక సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారు.

పాఠశాలలో అందుబాటులో లేనివారి కోసం ప్రతి ఆరోగ్య కేంద్రంతో పాటు ప్రధాన కూడళ్ల వద్ద టీకా సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. పల్స్ పోలియో మాదిరిగానే క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నారు.

వ్యాక్సిన్ ఎక్కడ లభిస్తుంది

మీజిల్స్- రుబెల్లా కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈ వ్యాక్సిన్‌ని అందరికీ ఉచితంగా అందిస్తోంది. ఈ వ్యాక్సిన్ ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఇవ్వనున్నారు. అలాగే ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూడా అందుబాటులో ఉంచారు.

మళ్లీ వేయించుకోవాలి

మీ పిల్లలకు ఇది వరకు ఈ టీకాలు వేయించినా.. ఇప్పుడు పాఠశాలలలో వేసే ఎంఆర్ వ్యాక్సిన్‌ను 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు వారందరూ తప్పక వేయించుకోవాలి. వ్యాక్సిన్ చాలా సురక్షితమైనది. దీనివల్ల చిన్నారుల్లో మీజిల్స్ -రుబెల్లా వైరస్‌ను ఎదుర్కోగలిగే శక్తి లభిస్తుంది. వ్యాక్సిన్ వేయడానికి అల్వాల్ సర్కిల్ పరిధిలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి.

-డాక్టర్ అరుణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

గణనాథుడికీ తప్పని వరద ముప్పు

ముంపు కారణంగా గణేశుడిని తరలించిన శ్రీనివాస్‌నగర్ ప్రజలు

అల్వాల్: రెండు రోజులుగా కురిసిన వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. దీంతో స్థానిక ప్రజలతో పాటు గణనాథునికి కూడా ఇబ్బందులు తప్ప లేదు. గణనాథునికి ఇబ్బందులు ఏమిటని అనుకుంటున్నారా? వరద ముప్పుతో అల్వాల్‌లోని లోతట్టు ప్రాంతాలలో మోకాళ్ల లోతు వరద నీరు చేరింది. గీతా స్కూల్ ప్రాంతంలోని శ్రీనివాసనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద పెద్ద ఎత్తున వరద నీరు నిలవడంతో నిర్వాహకులు హుటాహుటి నా గణనాథున్ని మరో ప్రాంతానికి తరలించారు.

చెత్త లారీలో గణేశులను తరలించడంపై డీసీని కలిసిన బీజేపీ నేతలు

డీసీని కలిసి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నేతలు

అల్వాల్: ఇటీవల జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన గణనాథులను అల్వాల్ సర్కిల్ సిబ్బంది చెత్త లారీలో తీసుకురావడంపై బీజేపీ నాయకులు డీసీని కలిసి వినతిపత్రం సోమవారం అందజేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా అధికారులు వ్యవహరించారని బీజేపీ సీనియర్ నాయకులు రాజసింహారెడ్డి ఆరోపించారు. ఇలాంటి చర్యలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ నళిని పద్మావతిని కోరారు. అయితే లారీని శుభ్రం చేసిన తరువాతనే గణాథులను లారీలో తరలించామని, ఆమె వారికి వివరించారు. అయినప్పటికీ ఇలాంటివి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామని బీజేపీ నేతలకు వివరించారు.

మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేసిన అధికారులు

కీసర: పంచాయతీ అధికారుల ఆదేశాల మేరకు మ్యాన్‌హోల్ పై మూతను ఏర్పాట్టు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టారు. సోమవారం ఆంధ్రజ్యోతి దినపత్రికల్లో వచ్చిన 'నోళ్లు తెరచిన మ్యాన్ హోల్స్' అనే కథనానికి కీసర పంచాయతీ అధికారులు స్పందించారు. ఈ మేరకు తెరిచిఉన్న మ్యాన్‌హోల్స్‌పై మూతలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు పంచాయతీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి తెలిపారు.

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం

మల్కాజిగిరి: ఓబీసీ కమిషన్‌ను ఏర్పాటు చేసినందుకు మల్కాజిగిరిలో బీజేపీ ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం సోమవారం నిర్వహించారు. ఓబీసీ సెల్ మోర్చా కన్వీనర్ రాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డి.వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నాయకులు ఆర్‌కే శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ ముదిరాజ్, రాజ్యలక్ష్మి, సదానంద్‌గౌడ్, మనోజ్, పాండు, పర్వతాజు, సునీల్‌యాదవ్, రాకేష్, రఘు పాల్గొన్నారు.

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న బీజేపీ నేతలు

● ఎక్స్‌లెన్సీ అవార్డు

తెలంగాణ ఎక్స్‌లెన్సీ అవార్డు-17ను అందుకున్న తెలంగాణ మైనార్టీ పాఠశాలల కార్యదర్శి షఫీయుల్లాను మైనార్టీ పాఠశాలల ప్రిన్సిపాల్స్, రాష్ట్ర ఉర్దూ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మౌలాలి డివిజన్‌లోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల సికింద్రాబాద్ శాఖ ప్రిన్సిపాల్ ఈ.శంకరయ్య ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువ కప్పి సన్మానించారు. **- మౌలాలి**

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
నరేష్ : 9985908909

మౌలాలి పరిధిలోని కేసీఆర్‌బస్తీ, పిల్లినర్సింగరావు కాలనీలలో పెండింగ్‌లో ఉన్న తాగునీటి పైపులైన్ పనులను వెంటనే చేపట్టాలని కోరుతూ బస్తీ ఆధ్యక్షుడు మహ్మద్ ఉస్మాన్ జలమండలి డీజీఎం జాన్ షరీఫ్‌ను సోమవారం కలిశాడు. తాగునీటి సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఆ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. - మౌలాలి

● వినతి

విజయ వినాయక ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

వాణీనగర్ విజయ వినాయక ఆలయంలో ఎమ్మెల్యే కనకారెడ్డి

గౌతంనగర్: వినాయక ఉత్సవ వేడుకల సందర్భంగా గౌతంనగర్ డివిజన్ వాణీనగర్ విజయ వినాయక ఆలయంలో ఎమ్మెల్యే కనకారెడ్డి ప్రత్యేక పూజలు సోమవారం నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ శిరీషాజితేందర్‌రెడ్డి మట్లాడుతూ.. వాణీనగర్ విజయ వినాయక ఆలయం పవిత్రమైనదన్నారు. నిత్యం ఎంతో మంది భక్తులకు ఈ ఆలయాన్ని సందర్శించుకుంటారని, ఆధ్యాత్మిక కేంద్రంగా పేరున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి కార్పొరేటర్ జగదీష్‌గౌడ్ నాయకులు జితేందర్‌రెడ్డి వికె మహేష్, ఈఈ అనిల్‌రాజ్, డీఈ నాగేంద్రకుమార్, ఏఈ శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, మోహన్‌రెడ్డి, ఆయూబ్‌అలీ, సంజయ్, నవీన్, వినయ్‌గౌడ్, సురేష్, యామినీకుమార్ పాల్గొన్నారు.

● పూజలు

మల్కాజిగిరి డివిజన్ కృష్ణానగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మహిళలు ప్రత్యేక పూజలు సోమవారం నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో అన్నపూర్ణ, విష్ణుకుమారి, లక్ష్మీ, నీరజ, విజయ చిన్నారులు శరణ్, తరుణ్, వంశీ, అభి తదితరులు పాల్గొన్నారు. - మౌలాలి

అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యం: ఎమ్మెల్యే

డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కనకారెడ్డి

అల్వాల్: అల్వాల్ సర్కిల్ పరిధిలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి పేర్కొన్నారు. రైల్వేస్టేషన్ రోడ్డులోని రాజీవ్ వీకర్ సెక్షన్‌లో డ్రైనేజీ పనులకు కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు.

● టీడీపీ సంబురాలు

నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపుతో మౌలాలి డివిజన్‌లోని ఓల్డ్ సఫీల్‌గూడ చౌరస్తాలో మౌలాలి డివిజన్ అధ్యక్షుడు బత్తిని నర్సింహగౌడ్ ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వగ్గు చంద్రశేఖర్, మొగులయ్య, వెంకటేష్‌గౌడ్, అశోక్, రాజు, కటికెల నరేష్, సుధాకర్, విజయలక్ష్మీ, నర్సమ్మ, మోహన్‌రావు, వెంకటేశ్వరరావు, జహంగీర్, రాజేష్, ఉస్మాన్, లక్ష్మణ్ పాల్గొన్నారు. - మౌలాలి

వరద, మురుగు నీటితో తీవ్ర ఇబ్బందులు

● కాలనీల్లోకి భారీగా చేరిన వరద, మురుగు నీరు ● తీవ్ర ఇక్కట్లకు గురవుతున్న స్థానికులు
● భూగర్భ డ్రైనేజీ మూసుకుపోయి సమస్య తీవ్రం ● చర్యలను చేపట్టాలంటున్న ప్రజలు

నాచారం: గత పాలకుల నిర్లక్ష్యం, అధికారుల ముందు చూపులేకపోవడంతో గత రెండు, మూడు రోజులుగా నాచారం డివిజన్ పరిధిలోని ఇందిరానగర్, రాఘవేంద్రనగర్ కాలనీవాసుల అవస్థలు అన్నీ, ఇన్నీ కావు. శనివారం కురిసిన భారీవర్షానికి ఇందిరానగర్‌లో సిల్ట్ చాంబర్ మ్యాన్‌హోల్ ఊడిపోవడంతో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ మూసుకుపోయి డ్రైనేజీ నీరు, వరదనీరు ముందుకు వెళ్లకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులను పడుతున్నారు. డ్రైనేజీ నీరు మాత్రమే కాకుండా వరదనీరు సైతం భారీగా చేరడంతో ఇందిరానగర్ కాలనీలోని పలుచోట్ల దారులన్నీ జలమయం కావడంతో స్థానిక ప్రజలు రాకపోకలకు తీవ్రమైన ఆటంకం నెలకొంది. దీంతో స్థానికులు బయటకు వెళ్లలేని పరిస్థితి. వరదనీరు, డ్రైనేజీనీటితో సవాసంచేస్తూ జీవనం గడుపుతున్నారు. ఇందిరానగర్, రాఘవేంద్రనగర్ ఫేస్-3లో డ్రైనేజీనీరు, వరద నీరు ఇళ్లలోకి రావడంతో వచ్చే దుర్వాసనను తట్టుకోలేక రాత్రివేళలో చిన్న పిల్లల్లతో అక్కడి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. రెం డురోజులుగా కాలనీల్లో భారీగా నిలిచిపోయిన మురుగునీరు, వరద నీటి కారణంగా జనజీవనం స్తంభించిపోయింది. ఎన్నో సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నేడు పెరిగిన జనాభా కారణంగా డ్రైనేజీ వ్యవస్థ సరిపోకపోవడం, ఏర్పాటు చేసిన భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్‌ల సైజు చిన్నదిగా ఉండటంతో అది సరిపోకపోవడంతో ఇందిరానగర్‌లోని సిల్ట్ చాంబర్ మ్యాన్‌హోల్ ఊడిపోవడం, పైప్ లో సిల్ట్ భారీగా చేరిపోవడంతో సమస్య జఠిలంగా మారింది. దీంతో స్థానికుల పరిస్థితి షరా మాములే అయింది. అధికారులు, ప్రజాప్రతినిధులు వర్షాకాలంలో సమస్య తలెత్తిన ప్రతిసారీ సందర్శించి వెళుతున్నారే తప్పా శాశ్వత పరిష్కారానికి ఎందుకు చొరవ చూపడం లేదంటూ పలువురు స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గత కొన్నిరోజులుగా ఇంట్లో నుంచి బయటకు కాలు పెట్టలేని పరిస్థితి నెలకొందని, అంతేకాకుండా దైనందిన జీవితానికి తీవ్రమైన ఆటంకంగా మారిందని, రోజువారీ కార్యక్రమాల్లో భాగంగా ఎలాంటి పనులు చేసుకోలేకపోతున్నామని పలువురు స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇందిరానగర్, రాఘవేంద్రనగర్‌లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని సమస్యను తాత్కాలికంగా పరిష్కరించి వదిలేయకుండా సమస్య పునరావృత్తం కాకుండా శాస్వత పరిష్కారం చేసే దిశగా కృషి చేయాలని అక్కడి స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఇందిరానగర్‌లో నీట మునిగిన ఇల్లు, కాలనీల్లో భారీగా చేరిన వరద నీరు, మురుగు నీరు

శాశ్వత పరిష్కారం దిశగా కృషి

ఇందిరానగర్, రాఘవేంద్రనగర్‌లో వరదనీరు, మురుగునీటి కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డికి విన్నపించిన నేపథ్యంలో ఆయన జోనల్ కమిషనర్ గంగాధర్‌రెడ్డి, కాప్రా సర్కిల్ డీసీ పంకజలతో కలిసి పరిస్థితిని సమీక్షించాం. డ్రైనేజీ సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చేసే దిశగా రూ. రెండు కోట్లు మంజూరు చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌కు విన్నవించాం. వీలైనంత త్వరగా నిధులను మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. నిధులు మంజూరు కాగానే పనులను ప్రారంభించి శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తాం.

- శాంతి, కార్పొరేటర్

డ్రైనేజీ నీటితో తీవ్ర ఇబ్బందులు

శనివారం కురిసిన భారీ వర్షానికి వరదనీరు కాలనీల్లో నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నాం. అంతేకాకుండా డ్రైనేజీ నీరు సైతం ముందుకు వెళ్లకపోవడంతో నిలిచిపోయిన మురుగునీరు, వరద నీటితో రోజువారీ కార్యక్రమాలకు ఆటంకంగా మా రింది. సంబంధిత అధికారులు ప్రత్యామ్నాయ దిశగా తగిన చర్యలను చేపట్టాలి.

- మాధురి, స్థానికురాలు

సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలి

అస్తవ్యస్తమైన డ్రైనేజీ, ఎన్నోఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నేడు సరిపోకపోవడం, సిల్ట్ చాంబర్‌లోని మ్యాన్‌హోల్ మూత ఊడిపోవడంతో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ మూసుకుపోవడంతో డ్రైనేజీ నీరు, వరదనీరు ముందుకు వెళ్లక నిలిచిపోవడంతో గత కొన్నిరోజులుగా మురుగునీటి, వరద నీటితో సావాసం చేస్తూ జీవనాన్ని గడుపుతూ తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నాం. సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలి.

- విజయలక్ష్మి,స్థానికురాలు

నేత్ర దానం చేద్దాం.. మరో ప్రపంచాన్ని చూపిద్దాం

గౌతంనగర్: నేత్రదానం మహాదానమని, నేత్రదానం చేద్దాం.. మరో ప్రపంచాన్ని చూపిద్దామని గ్లోబల్ ఏంజెల్స్ వ్యవస్థాపకురాలు యమునా పాఠక్ పేర్కొన్నారు. సంస్థ ఆధ్వర్యంలో గౌతంనగర్ డివిజన్ ఇందిరా నెహ్రూనగర్‌లో సోమవారం కం టి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి జబ్బులతో బాధపడున్న వారికి పరీక్షలు నిర్వహించారు. 36 మందికి ఆపరేషన్ అవసమున్నదని, మరి కొంత మందికి కంటి అద్దాలు అవసరమని తెలిపారు. ఆపరేషన్ కొరకు 34 మందిని పుష్పగిరి ఆస్పత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ప్రపం చ వ్యాప్తంగా కంటి జబ్బుల బారిన పడి చూపు కోల్పోతున్న వారిలో భారత్ అగ్రభాగాన ఉందని, ఈ దేశంలో ఏటా 2.5 లక్షల మందికి కంటి మార్పిడి అవసరపడుతుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో పుష్పగిరి ఆస్పత్రి డాక్టర్ లక్ష్మీనారాయణ, ప్రవీణ్, వైష్ణవి కాంబ కన్వీనర్ వారణాసీ రాంచందర్, కోటేశ్వరి, భవాణీ, విజయలక్ష్మీ, బసవలింగమ్మ, మల్లీశ్వరీ, సుమతి, ప్రభావతి తదితరులున్నారు.

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

మార్షల్ ఆర్ట్స్‌లో ప్రతిభ చూపిన విజయ్‌కుమార్‌కు అభినందనలు

విజయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే కనకారెడ్డి

అల్వాల్: అల్వాల్ సర్కిల్ పరిధిలోని కౌకూర్ ప్రాంతానికి చెందిన విజయ్‌కుమార్ రాష్ట్రస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పాల్గొని సర్టిఫికెట్లు, మెడల్స్‌ను సాధించడం అభినందనీయమని మల్కాజిగిరి ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా అల్వాల్‌లో విజయ్‌కుమార్‌ను సోమవారం అభినందించారు. ప్రభుత్వ పరంగా కూడా ఆర్థిక సహాయాన్ని అందించడానికి తమవంతు కృషి చేస్తామని ఎంపీ, ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌కు హామీ ఇచ్చారు.

ఆంధ్రజ్యోతి 6

ముషీరాబాద్

హైదరాబాద్ మంగళవారం 29 ఆగస్టు 2017

నియోజకవర్గం

చిక్కడపల్లి । రాంనగర్ । ముషీరాబాద్ । కవాడిగూడ । బాగ్‌లింగంపల్లి । దోమలగూడ । గాంధీనగర్ । అడిక్‌మెట్

'కాలం చెల్లిన వాహనాలపై చర్యలు తీసుకోవాలి'

కవాడిగూడ: సీఎన్‌జీ, ఎల్‌పీజీ గ్యాస్ వినియోగిస్తూ కాలం చెల్లిన వాహనాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినియోగదారుల హక్కుల సంస్థ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రామగిరి హరిబాబు సోమవారం ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. వి.రవియాదవ్, జి.శివకుమార్, సుగుణ్‌రాజ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. కాలంచెల్లిన సీఎన్‌జీ, ఎల్‌పీజీ గ్యాస్ వినియోగిస్తూ వాహనాలు నడుపుతున్నవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. ఎప్పటికప్పుడు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఫిట్‌నెస్‌లేని వాహనాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ కింది నెంబర్లలో సంప్రదించండి.

రాంనగర్, అడిక్‌మెట్ డివిజన్లు	: 99854 11018
ముషీరాబాద్, భోలక్‌పూర్ డివిజన్లు	: 9393004039
కవాడిగూడ డివిజన్	: 93933 80080
గాంధీనగర్ డివిజన్	: 93911 01017

బాపూజీనగర్‌లో అన్నదానంలో పాల్గొన్న టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కె.బాబురావు తదితరులు

బాపూజీనగర్‌లో అన్నదానం

ముషీరాబాద్: ముషీరాబాద్ డివిజన్ బాపూజీనగర్‌లో ఓం గంగాభవానీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుడి మండపం వద్ద డాక్టర్లు శైలజ, విక్రమ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కె.బాబురావు హాజరయ్యారు. ఈ సందర్భంగా గణనాథుడికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనను అసోసియేషన్ నిర్వాహకులు సన్మానించారు. ఉత్సవాలను ఐక్యంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ప్రభాకర్ యాదవ్, శ్రీనివాస్, శంకర్, హాజీ పాల్గొన్నారు.

సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో పాల్గొన్న సర్కిల్-15 డీఎంసీ కృష్ణశేఖర్, ఏఎంసీ భారతి ఇతర అధికారులు

'ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి'

రాంనగర్: జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు సర్కిల్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ముషీరాబాద్ నియోజకవర్గంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్కిల్-15 డీఎంసీ కృష్ణశేఖర్ సూచించారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జీహెచ్ఎంసీకి సంబంధించిన సమస్యలు, వివాదాలు ఉంటే ప్రజావాణిలో తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజావాణిలో టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్, శానిటేషన్, యూసీడీ వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లకు మరమ్మతులు

కవాడిగూడ: కవాడిగూడ రాజ్‌కమల్ టెంట్‌హౌస్ సమీపంలో వెలగని వీధి, హైమాస్ట్ లైట్లు, ప్రమాదభరితంగా ఫ్యూజ్ బాక్సులు అనే శీర్షికతో 'ఆంధ్రజ్యోతి'లో సోమవారం ప్రచురితమైన కథనానికి జీహెచ్ఎంసీ ఎలక్ట్రిసిటీ అధికారులు స్పందించారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

సోమవారం ఉదయం జీహెచ్ఎంసీ స్ట్రీట్ ఏఈ రమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది పనిచేయని హైమాస్ట్ లైట్లకు మరమ్మతులు చేయడంతోపాటు పురాతన ఫ్యూజ్‌బాక్సులు తొలగించి నూతన బాక్సులు ఏర్పాటుచేశారు. అధికారులు హైమాస్ట్ లైట్లకు మరమ్మతులు, నూతన ఫ్యూజ్ బాక్సులు ఏర్పాటుచేయడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

బడి ఒడిలోకి చెరువొచ్చింది..!

పాఠశాల ప్రాంగణంలో నిలిచిపోయిన వర్షం నీరు (ఫైల్)

- ముషీరాబాద్ పాఠశాలలో దుస్థితి
- వర్షం పడితే విద్యార్థులకు తప్పనితిప్పలు
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

ముషీరాబాద్: వర్షం పడిందంటే చాలు ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పాఠశాల ప్రాంగణంలో చిన్నపాటి వర్షానికే నీరు నిలిచి విద్యార్థుల రాకపోకలు సాగించలేకపోతున్నారు. రెండుమూడు రోజులపాటు అలాగే నీరు నిలిచిపోవడం వల్ల విద్యార్థులు నడవడానికి వీల్లేని పరిస్థితి నెలకొంది. స్థానికంగా పైపులు లేకపోవడం వల్ల వర్షం నీరు బయటకు పోలేక నిలిచిపోతోంది. దీనికితోడు వర్షం నీరు మట్టిలో ఉండడం వల్ల బురదగా మారి దోమలు, ఈగలు పెరిగిపోతున్నాయి. దీంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలలో 600 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు వర్షం నీటి వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల ప్రాంగణం పూర్తిగా కుంగిపోవడం వల్ల వర్షం నీరు నిలిచిపోతోంది. ఇటీవల ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాఠశాల దుస్థితిని చూసి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదు. విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి రెండు రోజుల క్రితం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వర్షం నీటిలో నిల్చోని నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వాతావరణ శాఖ సూచన మేరకు వర్షాలు భారీగా పడనుండడంతో పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఇబ్బందులు తప్పవని పలువురు పేర్కొంటున్నారు.

విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే..

వర్షం నీరు ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నిలవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. దశాబ్దకాలంగా స్కూల్‌లో ఇలాంటి పరిస్థితి నెలకొన్నప్పటికీ అధికారులు ముందస్తుగా చర్యలు తీసుకోకపోవడం వల్ల సమస్య పరిష్కారం కావడంలేదు. వెంటనే చర్యలు తీసుకోకపోతే విద్యార్థులతో కలిసి విద్యాశాఖ కార్యాలయం ముందు ధర్నా చేస్తాం.

జావేద్, ఎస్ఎఫ్ఐ నాయకులు

ఉన్నతాధికారులకు సూచించాం

పాఠశాల ఆవరణలో నిలుస్తున్న వర్షం నీటిపై విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. పాఠశాలను పూర్తిగా కూల్చివేసి కొత్త భవనం నిర్మించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అందువల్లే మరమ్మతు పనుల్లో జాప్యం జరుగుతోంది. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం.

- శ్రీనివాస్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు

నోట్ పుస్తకాలు పంచుతున్న వి.శ్రీనివాస్‌రెడ్డి, అప్పా డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

'పేద విద్యార్థులకు చేయూతనివ్వాలి'

రాంనగర్: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు కావాల్సిన పాఠ్య పుస్తకాలు, దుస్తులు, ఇతర వస్తువులు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని రాంనగర్ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలకు అప్పా స్వచ్ఛంద సంస్థ, ఎన్వీపీసీ సంస్థలు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. ఆజామాబాద్‌లోని వీఎస్టీ యూనియన్ కార్యాలయ ఆవరణలో కొనసాగుతున్న కార్మిక శాఖ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎన్వీపీసీ, అప్పా సంస్థ సంయుక్తాధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం నోట్ పుస్తకాలు ఇతర వస్తువులను అందజేశారు. కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో అప్పా సంస్థ కృషిని ఇతర సంస్థలు స్ఫూర్తిగా తీసుకుని పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో అప్పా సంస్థ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, వీఎస్టీ యూనియన్ ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణమూర్తి, రాజశేఖర్‌గౌడ్, బొట్టు రమేష్, పార్వతి, విజయ్, అనూష పాల్గొన్నారు.

'గణేశ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి'

ముషీరాబాద్: నగరంలో గణేశ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని భాగ్యనగర గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి భగవంతరావు అన్నారు. సోమవారం ముషీరాబాద్‌లో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుడి మండపాన్ని సందర్శించిన భగవంతరావు, విజయకుమార్ ప్రత్యేక పూజలు చేశారు. అసోసియేషన్ నిర్వాహకులు నవీన్‌గౌడ్, నాగు, విజయకుమార్ ఆయనను సన్మానించారు. అనంతరం భగవంతరావు మాట్లాడుతూ ప్రతిరోజు మండపాలలో పూజలు నిర్వహిస్తూ ఆధ్యాత్మికతను ప్రజల్లో పెంపొందించాలన్నారు. గణేశ్ ఉత్సవ నిర్వాహకులు కంచి కుమార్, కుషాల్, సాయి, అనిల్, శ్రీనివాస్, శివ పాల్గొన్నారు.

ఎల్ఈడీ లైట్లను ఏర్పాటుచేస్తున్న ముదిగొండ మురళి, తదితరులు

హరినగర్‌లో ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు

రాంనగర్: రాంనగర్ డివిజన్‌లోని హరినగర్ బస్తీలో పాడైపోయిన వీధి దీపాల స్థానంలో నూతన ఎల్ఈడీ లైట్లు ఏర్పాటుచేస్తున్నామని డివిజన్ వార్డు కమిటీ సభ్యులు ముదిగొండ మురళి తెలిపారు. హరినగర్‌లోని పలు ప్రాంతాలలో వెలగని వీధి దీపాల చోట నూతన ఎల్ఈడీ లైట్లు సోమవారం ఏర్పాటుచేయించారు. ఆయన మాట్లాడుతూ రాంనగర్ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్‌లో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటుచేయించేందుకు వార్డు కమిటీ తరపున కృషిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకురాలు నీలాదేవి, మంజుల, కె.రాజేష్, పాల్గొన్నారు.

రాంనగర్‌లోని బాప్టిస్ట్ చర్చి వద్ద ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద యూత్ అసోసియేషన్ సభ్యుల పూజలు

గాంధీనగర్ డివిజన్‌లోని రాజీవ్ విద్యామిషన్ పాఠశాలలో రూబెల్లా, తట్టు టీకాలువేసే కార్యక్రమాన్ని కార్పొరేటర్ ముఠా పద్మనరేశ్ సోమవారం ప్రారంభించారు. టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ముఠా నరేశ్, ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది, టీఆర్ఎస్ నేతలు ఎర్రం శ్రీనివాస్‌గుప్తా పాల్గొన్నారు. **(చిక్కడపల్లి)**

కవాడిగూడ గగన్‌మహల్ హనుమాన్ దేవాలయంలో పూజ నిర్వహిస్తున్న నర్సింహారెడ్డి, వి.శ్రీనివాస్‌రెడ్డి, దశరథ్‌రావు

బండమైసమ్మనగర్ కార్పొరేటర్ కార్యాలయంలో పూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జ్ఞాని సాయన్న, లాస్యనందిత, ముఠా పద్మానరేష్

మతసామరస్యానికి ప్రతీకగా నవరాత్రి ఉత్సవాలు

హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి

జోన్‌బృందం: ముషీరాబాద్ నియోజకవర్గంలో వాడవాడలా వినాయక మండపాల వద్ద నాలుగవ రోజు సోమవారం ఉదయం, సాయంత్రం నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలుచోట్ల మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణపతి మండపాలను భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి దర్శించుకున్నారు. కొన్నిచోట్ల ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈకో ఫ్రెండ్లీ గణేష్ మండపాలను చూసేందుకు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. నియోజకవర్గంలో జరిగిన గణనాథుల పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కె.లక్ష్మణ్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్ఎస్ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ముఠా గోపాల్, అడిక్‌మెట్ కార్పొరేటర్ బి.హేమలతజయరాంరెడ్డి, గాంధీనగర్ కార్పొరేటర్ ముఠా పద్మానరేష్, కవాడిగూడ కార్పొరేటర్ జి.లాస్యనందిత, కార్పొరేటర్ ఎడ్ల భాగ్యలక్ష్మిహరిబాబుయాదవ్, మాజీ కార్పొరేటర్లు పలుస బాల్‌రాజ్‌గౌడ్, బి.జయరాంరెడ్డి తదితరులు పూజలు నిర్వహించారు.

అన్నదానాన్ని ప్రారంభించిన నాయిని

జంటనగరాల్లో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి అన్నారు. కవాడిగూడ డివిజన్ గగన్‌మహల్ హనుమాన్ దేవాలయంలో ఏర్పాటుచేసిన మట్టి వినాయకుడికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీఆర్ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు కల్వగోపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని నాయిని నర్సింహారెడ్డి, రాంనగర్ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ చైర్మన్ దశరథ్‌రావు పాల్గొన్నారు. నాయిని మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. టీఆర్ఎస్ నాయకులు బండ జుగేందర్, బల్లెకారి రమేష్, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు బి.రాములు, రామసుభద్ర, మాజీ డివిజన్ అధ్యక్షుడు కాటారం దినేష్, లావణ్య, సీ.హెచ్.రాజశేఖర్‌ముదిరాజ్, మేకల శ్రీనివాస్, గణపతి, శివ, రాజశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కవాడిగూడ కార్పొరేటర్ కార్యాలయంలో..

కవాడిగూడ డివిజన్ బండమైసమ్మనగర్ కార్పొరేటర్ కార్యాలయంలో మట్టి వినాయకుడిని ఆదివారం రాత్రి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పూజా కార్యక్రమంలో టీఆర్ఎస్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే జ్ఞాని సాయన్న, కవాడిగూడ కార్పొరేటర్లు జి.లాస్యనందిత, ముఠా పద్మానరేష్, టీఆర్ఎస్ ముషీరాబాద్ ఇన్‌చార్జి ముఠా గోపాల్ నిర్వహించారు. వి.శ్యామ్‌యాదవ్, రాజశేఖర్, సానెం చంద్రశేఖర్‌గౌడ్, రాజశేఖర్‌గౌడ్, రాజుయాదవ్, రవియాదవ్, హరి, శివ పాల్గొన్నారు.

శ్రీవేంకటేశ్వరస్వామి వీధిలో పూజలు నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్, తదితరులు

అడిక్‌మెట్ డివిజన్‌లోని అచ్యుత్‌రెడ్డి మార్గ్‌లో వినాయక మండపం వద్ద పూజలు నిర్వహిస్తున్న కె.సురేందర్, సీ.హెచ్.శేఖర్, బబ్లు

భరత్‌నగర్‌లో పూజ నిర్వహిస్తున్న జీహెచ్ఎంసీ వార్డు కమిటీ సభ్యులు టి.సోమన్, జి.రాజ్‌కుమార్

శివాలయం చౌరస్తా వద్ద సౌజన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సంతోష్, హరికృష్ణ

డా.లక్ష్మణ్‌ను సన్మానిస్తున్న ఆలయ చైర్మన్ శ్రీనివాస్‌రావు

కనుల పండువగా బిల్వార్చన

చిక్కడపల్లి: ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని లక్ష్మీగణపతి దేవాలయంలో జరుగుతున్న స్వామివారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి బిల్వార్చన కనులపండువ నిర్వహించారు. బిల్వాలతో స్వామివారిని ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి సుప్రభాతం, బిందెతీర్థం అనంతరం మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, గణపతి హోమం తదితర ప్రత్యేకపూజలు నిర్వహించారు. మహిళల ఆధ్వర్యంలో సామూహిక లలిత, విష్ణుసహస్రనామ పారాయణోత్సవాలు నిర్వహించారు. భజన, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పల్లకిసేవ, బలిహరణ, నివేదన, హారతి, మంత్రపుష్పం వేదపండితులు జరిపించారు. సోమవారం ఆలయానికి విచ్చేసిన ముషీరాబాద్ బీజేపీ ఎమ్మెల్యే డా. కె.లక్ష్మణ్‌ను ఆలయ చైర్మన్ బీఎన్.శ్రీనివాస రావుయాదవ్, ఈవో దేవనాథం సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు కాశీనాథశర్మ, ధర్మకర్తలు చింగి శ్రీనివాసరావు, మురళీధర్, కిషోర్‌కుమార్, వై.చంద్రశేఖర్, ప్రభాకర్, భక్తబృందం సభ్యులు పాల్గొన్నారు. మంగళవారం స్వామివారికి భస్మార్చన జరుగుతుందని ఆలయ నిర్వాహకులు వివరించారు.

భోలక్‌పూర్‌లో స్వీట్లు పంపిణీ చేస్తున్న అక్లక్ హుస్సేన్

నంద్యాలలో టీడీపీ విజయంపై సంబరాలు

ముషీరాబాద్: నంద్యాలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడం పట్ల భోలక్‌పూర్‌కు చెందిన టీడీపీ నాయకులు సోమవారం సంబరాలు నిర్వహించారు. టీడీపీ మైనారిటీ సెల్ నగర కార్యనిర్వాహక కార్యదర్శి అక్లక్ హుస్సేన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వీట్లు పంపిణీచేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటూ టీడీపీని గెలిపించారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జాహెద్ ఆలీ, ఇర్ఫాన్, షఫీ, అక్తర్, జిలానీ పాల్గొన్నారు.

భూమా బ్రహ్మనందరెడ్డి గెలుపు పట్ల హర్షం

చిక్కడపల్లి: నంద్యాలలో తెలుగుదేశం అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు పట్ల గాంధీనగర్ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు మారిశెట్టి నర్సింగ్‌రావు హర్షం వ్యక్తంచేశారు. ఆయన మాట్లాడుతూ ఊహించినట్లుగానే భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీలో వైసీపీ అభ్యర్థిపై గెలుపొందారన్నారు. ఈ గెలుపుతో 2019 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ విజయం తథ్యమని తేలిపోయిందన్నారు.

రాంనగర్, అడిక్‌మెట్ టీడీపీ నేతల హర్షం

రాంనగర్: ఏపీలోని నంద్యాల నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి 27వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలుపొందడం పట్ల రాంనగర్ డివిజన్ టీడీపీ నేతలు హర్షం వ్యక్తంచేశారు. టి.శంకర్ ముదిరాజ్, అడిక్‌మెట్ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు సయ్యద్ అస్లాం, మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్, నగర నాయకులు ఎస్.గురుదీప్‌సింగ్, జి.శివానంద్‌గౌడ్, మహ్మద్‌మూసా, అతినగరం సుధేష్, సయ్యద్‌ముక్తార్ హుస్సేన్, ఇలాం హుస్సేన్ ఉన్నారు. ఏపీ అభివృద్ధి కోసం చంద్రబాబునాయుడు చేస్తున్న కార్యక్రమాలను చూసి నంద్యాల ప్రజలు ఓట్లువేశారని అన్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
గోవిందరావు : 97036 18721
అంజిరెడ్డి : 99859 21362

జవహర్‌నగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకమండపంలో గణేశునికి సోమవారం పూజలు నిర్వహిస్తున్న టీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ముఠా జయసింహ, అసోసియేషన్ అధ్యక్షుడు చందు, టీఆర్ఎస్ నాయకులు రాకేశ్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి, క్రాంతి, శ్రీనివాస్, బజ్జి, పి.నవీన్‌యాదవ్, దుర్గేష్ (చిక్కడపల్లి)

ఎంఆర్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డా.లక్ష్మణ్

పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి: ఎమ్మెల్యే

చిక్కడపల్లి: ఎంఆర్ వ్యాక్సిన్ 9 నెలల నుంచి 15 సంవత్సరాల వారికి తప్పనిసరిగా వేయించాలని ఎమ్మెల్యే డా. కె.లక్ష్మణ్ సూచించారు. పాఠశాలల యాజమాన్యాలు వ్యాక్సిన్‌ను పిల్లలకు ఇప్పించాలని సూచించారు. చిక్కడపల్లిలోని అభిజ్ఞా ప్లేస్కూల్‌లో తట్టు, రుబెల్లా టీకా కార్యక్రమం నిర్వహించారు. డా. లక్ష్మణ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలు చదివే ఆయా పాఠశాలల్లో టీకాలు ఇచ్చేరోజు తమ పిల్లలను తప్పకుండా తీసుకురావాలన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ కె.సుబ్బలక్ష్మి మాట్లాడుతూ దాదాపు 200కిపైగా విద్యార్థులకు టీకా కార్యక్రమాన్ని గురించి ముందుగానే తల్లిదండ్రులకు చెప్పామన్నారు. అందరూ తప్పకుండా హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో ఎంఆర్ టీకాపై అవగాహన నిర్వహించిన లయన్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధి లయన్ జీకే.రమణ, స్కూల్ కరస్పాండెంట్ విజయ్ సారధి, పద్మ, జ్యోతి, కళ్యాణి, రత్నసాయిచంద్, లావణ్య, కవిత పాల్గొన్నారు.

'తల్లిదండ్రులు వ్యాక్సిన్ వేయించాలి'

కవాడిగూడ: తట్టు, రుబెల్లా వ్యాధులబారి నుంచి చిన్నారులను కాపాడేందుకు తల్లిదండ్రులు తప్పకుండా వ్యాక్సిన్‌లు వేయించాలని డీబీఆర్ మిల్ హెల్త్ సెంటర్ డాక్టర్ బి.రవికుమార్ సూచించారు. తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌లను చిన్నారులకు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా సోమవారం కవాడిగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చిన్నారులకు వైద్యసిబ్బందితో కలిసి టీకాలు వేయించారు. ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలు తట్టు, రుబెల్లా వంటి వ్యాధుల బారిన పడకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు శ్రద్ధ వహించాలన్నారు. సెప్టెంబర్ 25వ తేదీ వరకు టీకాల పంపిణీ ఉంటుందని, తమ పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. ప్రిన్సిపాల్ మేడే దేవదాస్, రమాదేవి, ఎఎన్ఎం వేణి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

'రుబెల్లా వ్యాక్సిన్‌తో సంపూర్ణ ఆరోగ్యం'

ముషీరాబాద్: చిన్నారులకు తప్పనిసరి రుబెల్లా వ్యాక్సిన్ ఇప్పించాలని తద్వారా వారికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ అశోక్‌కుమార్ అన్నారు. సోమవారం ముషీరాబాద్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్యాధికారి డాక్టర్ కృష్ణమోహన్, స్కూల్ ప్రిన్సిపాల్ అశోక్‌కుమార్‌తో వ్యాక్సిన్ వల్ల ఉపయోగాలను వివరించారు. తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు వ్యాక్సిన్ ఇప్పించడం వల్ల చర్మ వ్యాధుల నివారణ చర్యలతోపాటు పిల్లల ఎదుగుదల, చురుకుదనం లభిస్తుందన్నారు. ఎఎన్ఎం లలిత, జాహ్నవి, ఎస్తేర్‌రాణి పాల్గొన్నారు.

కవాడిగూడ ప్రభుత్వ పాఠశాలలో టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ లోని శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో స్వామి వారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి బిల్వార్చన నిర్వహించిన దృశ్యం (చిక్కడపల్లి)

'గాత్ర సంగీతంలో సాయిసంతోషి ప్రతిభావంతురాలు'

సాయిసంతోషిని అభినందిస్తున్న ద్వానాశాస్త్రి, కళాజనార్దనమూర్తి, బింగి నరేందర్‌గౌడ్, స్వర్ణశ్రీ

చిక్కడపల్లి: గాత్రసంగీతంలో చదలవాడ సాయి సంతోషి ప్రతిభావంతురాలు అని ప్రముఖ సాహితీవేత్త డా.ద్వానాశాస్త్రి అన్నారు. విద్యారత్న బింగి మల్లేశ్వరి మెమోరియల్ ట్రస్ట్, త్యాగరాయగానసభల ఆధ్వర్యంలో సోమవారం గానసభలోని కళా సుబ్బారావు కళావేదికలో జరిగిన కార్యక్రమంలో సాయిసంతోషికి ప్రపంచ రికార్డులు వచ్చిన సందర్భంగా అభినందన సత్కారం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ద్వానాశాస్త్రి మాట్లాడుతూ పువ్వుపుట్టగానే పరిమళిస్తుంది అనే పదం సాయిసంతోషికి వర్తిస్తుందన్నారు. రెండో యేటనే సంగీత కచేరీ చేసిన సహజ ప్రజ్ఞ సాయిసంతోషికి రావడం విశేషం అన్నారు. గానసభలో నిర్విరామ గాత్ర కచేరీ చేసి సినారె మెప్పు పొందిన సాయి సంతోషి ప్రపంచరికార్డు సాధించడం విశేషం అన్నారు. విద్యారత్న బింగి మల్లేశ్వరి ట్రస్ట్ పక్షాన చిన్నారులను ప్రోత్సహించడం, నైపుణ్యతను వెలికితీయడం విశేషం అన్నారు. విశ్వం వరల్డ్‌రికార్డ్, కోహినూర్ వరల్డ్ రికార్డ్, డైమండ్ వరల్డ్ రికార్డ్ వంటివి సాధించిన సాయిసంతోషి మరిన్ని రికార్డులు సాధించాలని ఆశించారు. కార్యక్రమంలో కళా జనార్దనమూర్తి, ప్రపంచ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ భారతదేశ ప్రతినిధి లయన్ బింగి నరేందర్‌గౌడ్, బండ్లమూడి ధనలక్ష్మి, భాగిలి సత్యం, రామకృష్ణ చారి, డా.గుర్రం స్వర్ణశ్రీ పాల్గొన్నారు.

నృత్యాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు

వైభవంగా అంతర్జాతీయ నృత్యోత్సవ ముగింపు వేడుకలు

చిక్కడపల్లి: కల్పశ్రీ పర్ఫార్మింగ్ ఆర్ట్స్ సెంటర్ ట్రస్టు కర్నాటక ఆధ్వర్యంలో గురువు సురేంద్రబాబు సారథ్యంలో త్యాగరాయగానసభలో శోభాయమానంగా నాట్యప్రియులకు కనులపండుగ చేస్తున్న కల్పశ్రీ అంతర్జాతీయ నృత్యోత్సవ ముగింపు వేడుకలు వైభవంగా జరిగాయి. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా కూచిపూడి, ఒడిస్సీ, భరతనాట్యం వంటి నృత్యాలను ప్రదర్శించారు. సభాకార్యక్రమంలో ఆధ్యాత్మిక ప్రసంగికులు సత్యవాణి, గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి, నిర్వాహకులు సురేంద్రబాబు, కళాకృష్ణ, వైకె.నాగేశ్వరరావు, డా.సత్య, సతీష్ కళాకారులను అభినందించి ప్రశంసాపత్రాలు, సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రుషికేశ్‌ను పరామర్శిస్తున్న మాజీ కార్పొరేటర్లు వాజీద్ హుస్సేన్, రాజ్‌కుమార్

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రుషికేశ్‌కు పరామర్శ

ముషీరాబాద్: ముషీరాబాద్ నియోజకవర్గంకు చెందిన టీపీసీసీ కార్యదర్శి రుషికేశ్‌కు బైపాస్ సర్జరీ జరిగి అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సోమవారం ఆయనను పరామర్శించేందుకు నియోజకవర్గంకు చెందిన మాజీ కార్పొరేటర్లు వాజీద్‌హుస్సేన్, జి.రాజ్‌కుమార్, ముషీరాబాద్ యూత్ కాంగ్రెస్ నాయకులు అభిషేక్ కెనెడి వెళ్లారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యసేవలు అందించాలని వారు కోరారు.

గాయని అఖిలను సన్మానిస్తున్న శ్రీధర్, కళా జనార్దనమూర్తి, కేవీ.రావు, చక్రపాణి

బాలసరస్వతీదేవి పాటలు నిత్యనూతనం

రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు డా.అయాచితం శ్రీధర్

చిక్కడపల్లి: అలనాడు రావుబాలసరస్వతీదేవి పాడిన పాటలు ఇప్పటికీ నిత్యనూతనంగా ఉంటాయని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు డా.అయాచితం శ్రీధర్ అన్నారు. త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో సోమవారం గానసభలోని కళాలలిత కళావేదికలో రావు బాలసరస్వతీదేవి జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా గాయని అఖిల, గాయకుడు నూకల ప్రభాకర్‌లచే జావళి, లలిత సినీగీతాల ఆలాపన మధురంగా జరిగింది. సభాకార్యక్రమంలో అఖిలను సన్మానించిన శ్రీధర్ మాట్లాడుతూ రావు బాలసరస్వతీదేవి గురించి మాట్లాడాలంటే 90ఏళ్ళ జీవిత ప్రస్థానం గురించి 80 ఏళ్ళ సంగీత ప్రస్థానం గురించి మాట్లాడాల్సి వస్తుందని, ఆమె గురించి మాట్లాడాలంటే సాహసం చేయాల్సిందేనన్నారు. ఆమె పాటలు ఎన్నో విన్నానన్నారు. దేవదాసు సినిమాలో ఆమె పాడిన పాటలు ఎంతో ఆకట్టుకుంటాయని ఆ సినిమా పాటలతోనే హిట్ అయిందని చెప్పుకుంటారన్నారు. ఆ రోజులు దర్శకులు, నటీనటులు, పాటల రచయితలు పోటీలుపడి సినిమాను విజయవంతం చేసేందుకు కృషిచేసేవారన్నారు. ఆ రోజుల్లో మంచి సంగీతం ఉండేదని ప్రతి పాటలోని సాహిత్యం, పదం వినిపించేదన్నారు. కార్యక్రమంలో గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి, మంటపాల గానసభ అధ్యక్షుడు కేవీ.రావు, గానసభ ఉప కార్యదర్శి తాళ్లపల్లి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో శ్రీ సాయి గణేశ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన వినాయక మండపం వద్ద ఆదివారం అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ముషీరాబాద్ భాగ్యనగర్ గణేశ్‌ఉత్సవ సమితి కన్వీనర్ వినయ్‌కుమార్ (చిక్కడపల్లి)

త్యాగరాయగానసభలోని డా. కళావేంకటదీక్షితులు కళావేదికలో ఆదివారం సినీసంగీత విభావరిని నిర్వహించిన గాయకుడు వైఎస్.రామకృష్ణను సన్మానిస్తున్న ఆర్ట్ డైరెక్టర్ ఓంకార్ రాజు, కళా జనార్దనమూర్తి (చిక్కడపల్లి)

దుండిగల్:	9392480853
నిజాంపేట్:	8500820093
కుత్బుల్లాపూర్:	9440053793
జీడిమెట్ల:	9440053793
జగద్గిరిగుట్ట:	9652702514
షాపూర్‌నగర్:	9396508482
పేట్‌బషీరాబాద్:	9652702514
గాజుల రామారం:	9392480853

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సమస్యలను నెంబర్లకు ఫోన్ చేసి తెలపవచ్చు, ఫొటోలను ఈ వాట్సప్‌కు పంపొచ్చు

సీసీ రోడ్డు పనులకు సర్పంచ్ శంకుస్థాపన

పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ కావలి గణేష్

దుండిగల్: దుండిగల్ గ్రామంలోని మున్నూరు బస్తీలో 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు సోమవారం దుండిగల్ సర్పంచ్ కావలి గణేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దుండిగల్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు లక్ష్మిబాయి, పీఏసీఎస్‌సీ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ రాజూపటేల్, వార్డు సభ్యులు మారయ్య, దర్శన్, నాగార్జున, కవిత, నాయకులు రామరాజు, మల్లేష్, రాజు, అనిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించిన ఎంపీపీ

అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, సర్పంచ్

దుండిగల్: కొంపల్లి గ్రామంలోని పోచమ్మగడ్డలో మండల పరిషత్ నిధులతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ఎంపీపీ సన్న కవితశ్రీశైలంగౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచ్‌జెమ్మినాగమణిదేవేందర్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ లక్ష్యం

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులను అందజేస్తున్న లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి

జగద్గిరిగుట్ట: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ఆదుకోవడమే మా ధ్యేయమని లయన్స్ క్లబ్ ఆఫ్ గాంధీనగర్ అధ్యక్షుడు డా. చిల్ల రాజశేఖర్‌రెడ్డి అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని వెంకట్రాంరెడ్డినగర్ ఉర్దూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు స్కూల్‌లో వంట చేసే మహిళ సంఘం సభ్యులకు లయన్స్ క్లబ్ ఆర్యా గాంధీనగర్ ఆధ్వర్యంలో ప్లేట్లు, గ్లాసులు, గ్యాస్ సిలిండర్, స్టవ్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యులు మనోహర్ జన్మదినాన్ని పురస్కరించుకొని సామగ్రిని పంపిణీ చేశామని తెలిపారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతూ పేదప్రజలకు తమకు తోచినంత సహాయ సహకారాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే లయన్స్ క్లబ్ ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ కె.సుబ్బారెడ్డి, శాంతి దివ్యాంగుల సంఘం అధ్యక్షురాలు భ్రమరాంబిక, సభ్యులు ప్రభాకర్, రాంబాబు, షమీర్, పాఠశాల హెచ్‌ఎం. అజ్మీత్ ఉన్నీసా పాల్గొన్నారు.

పరిశ్రమల నిర్వాకం... స్థానికులకు ఇబ్బందులు

- పరిశ్రమల ముందే వ్యర్థాలకు నిప్పు
- శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న స్థానికులు
- పట్టించుకోని అధికారులు

జగద్గిరిగుట్ట: హెచ్‌ఎంటీ ఖాళీ స్థలంలో వ్యర్థాలను పడవేస్తూ, అక్కడే కొంతమంది వ్యర్థ పదార్థాలను తగులబెడుతుడంతో స్థానికులు అనారోగ్యాలకు గురవుతున్నామని ఆవేదన చెందుతున్నారు. గాంధీనగర్ పారిశ్రామికవాడలో కొన్ని పరిశ్రమల్లో సామాగ్రిని తగులబెడుతుండడంతో వ్యర్థాల నుంచి వస్తున్న పొగ కారణంగా శ్వాసకోస సంబంధిత వ్యాధులతో అల్లాడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. పరిశ్రమ యజమానులు వ్యర్థాలను హెచ్‌ఎంటీ డంపింగ్ యార్డులో పడవేసి నిప్పు పెడుతుండడం, మరో పక్క పరిశ్రమ యజమానులు గాంధీనగర్‌లో వ్యర్థాలకు నిప్పు పెడుతుండడంతో ఆ ప్రాంతంలో ఉండలేకపోతున్నామని ఆకాలనీవాసులు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. వ్యర్థ రసాయనాల పొగ చూరి పలు రోగాల భారిన పడుతున్నామని, తమ సమస్యలను పీసీబీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. తగుల బెట్టిన వ్యర్థాల నుంచి వచ్చే పొగతో చుట్టు పక్కల ప్రాంతాల వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పొగ వల్ల ఉపిరి ఆడడంలేదని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. కాలుష్యమైన పొగను పీల్చుతుండడంతో పలువురు శ్వాసకోస వ్యాధులతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఉదయం ఆరు గంటలకు, సాయంత్రం వేళల్లో గాంధీనగర్ ప్రధాన రహదారిలోని ఇండస్ట్రీయల్ కేఫ్‌కు ఎదురుగా ఉన్న వీధిలో ఈ ఫ్యాన్‌ల పరిశ్రమ యాజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని ఎన్నిసార్లు రహదారిపై వ్యర్థాలను కాల్చొద్దని చెప్పిన పట్టించుకోవడంలేదని గాంధీనగర్ వాసులు ఆరోపిస్తున్నారు. ఒక పక్క గాంధీనగర్‌లోని పరిశ్రమల నుంచి వెదజల్లే కాలుష్యంతో ఇబ్బంది పడుతుంటే, మరో పక్క ఈ పరిశ్రమల నిర్వాహకుల తగుల బెట్టే వ్యర్థాల నుంచి వచ్చే పొగతో ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు, ప్రజలు పేర్కొన్నారు. ఇలాంటి పరిశ్రమలపై పీసీబీ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు స్థానికంగా వెల్లువెత్తుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతోనే పరిశ్రమల యజమానులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అధికారుల తీరుపై మండిపడుతున్నారు. పారిశ్రామికవాడలో వ్యర్థాలను తగులబెడుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, చుట్టు పక్కల కాలనీవాసులు, కార్మికులు అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

రహదారి పక్కనే వ్యర్థాలను తగులబెడుతున్న పరిశ్రమ సిబ్బంది

వాయు కాలుష్యంతో ఇబ్బంది పడుతున్నాం

పరిశ్రమల నుంచి వెలువడే వాయు కాలుష్యంతోనే ఇబ్బంది పడుతున్నాం. హెచ్‌ఎంటీ ఖాళీ ప్రదేశంలోనే గుబురుగుట్ట, దేవమ్మబస్తీ, వెంకట్రాంరెడ్డినగర్ తదితర ప్రాంతాలలోని ఖాళీ స్థలంలో చెత్తను, వ్యర్థాలను డంపింగ్ చేసి అక్కడే ప్రాంతంలో కాలుస్తుండడంతో వాటి నుంచి వెలువడుతున్న పొగతో ఇళ్లల్లో ఉండలేకపోతున్నాం. వ్యర్థాలను బయటకు తీసుకెళ్లి పడవేయాలనే నిబంధనలు ఉన్నప్పటికీ కొన్ని పరిశ్రమల యాజమాన్యం ఎక్కడ పడితే అక్కడ పడవేసి తగులబెడుతుండడంతో పలు రోగాల బారిన పడి ఆస్పత్రుల పాలవుతున్నాం. చెతను, వ్యర్థాలను తగులబెడుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి.

- వాజీద్, గాంధీనగర్

పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

హెచ్‌ఎంటీ జంగల్‌లో పడవేస్తున్న చెత్తతో వస్తున్న దుర్వాసనతోనే కాలనీలో ఉండలేక పోతున్నాం. పరిశ్రమ యాజమాన్యం చేసే పనులతో రోగాల బారినపడాల్సి వస్తుంది. పీసీబీ అధికారులు ఈ ప్రాంతాన్ని సందర్శించిన దఖాలాలు కూడా తక్కువే. ఈ ప్రాంతంలో అనుమతులు లేని పరిశ్రమలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. పరిశ్రమల యాజమాన్యం వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ డంపింగ్ చేసి తగులబెడుతుండడంతో స్థానికంగా నివాసం ఉంటున్న ప్రజలం ఇబ్బంది పడుతున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి వ్యర్థాలను తగులబెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి.

- సాయి, స్థానికుడు

గణేశ్ నిమజ్జనం, బక్రీద్ పండుగ ఏర్పాట్లపై

అధికారులతో ఎమ్మెల్యే సమావేశం

కుత్బుల్లాపూర్: గణేశ్ నిమజ్జనం, బక్రీద్ పండుగ ఏర్పాట్లను ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను చేయాలని ఎమ్మెల్యే వివేకానంద్ అన్ని శాఖల అధికారులకు సూచించారు. సోమవారం గాజులరామారం, కుత్బుల్లాపూర్, సర్కిల్ పరిధిలోని అన్ని శాఖల అధికారులతో సమావేశాన్ని సర్కిల్ కార్యాలయంలో నిర్వహించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

అనంతరం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం వినాయక విగ్రహాల మండపాలు పెరిగాయని నిమజ్జనం జరిగే చెరువుల వద్ద అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత ఏడాది 1350 వరకు చెరువుల్లో నిమజ్జనం అయ్యాయని, ఈ చెరువుల్లో ఈ సంవత్సరం కూడా ఎక్కువగా జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. సర్కిల్ పరిధిలోని పరికి చెరువు, వెన్నెలగడ్డ చెరువు, సూరారం లింగాల చెరువుల వద్ద క్రేన్‌లను నిమజ్జనానికి అందుబాటులో ఉంచాలని సూచించారు. నిమజ్జనం జరిగే ప్రదేశాల వద్ద ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. చెరువుల వద్ద నిమజ్జనం జరిగే సమయంలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్‌లు సుధాంష్, విజయ్‌కుమార్, కార్పొరేటర్ సత్యనారాయణ, దుండిగల్ సీఐ శంకరయ్య, ట్రాఫిక్ సీఐ ఆశోక్‌కుమార్, ఎస్‌ఐ శ్రీనాథ్, డీఈ రవీందర్‌గౌడ్, విద్యుత్ శాఖ ఏడీ రాములు, ఇరిగేషన్ ఏఈ రామారావు పాల్గొన్నారు.

గణేశ్ మండపాలను పరిశీలించిన ఏసీపీ

మండపం వద్ద ఏసీపీ గోవర్ధన్, సీఐ శంకర్‌రెడ్డి

జగద్గిరిగుట్ట: గణేశ్ మండపాల ఏర్పాటుకు ముందు ఉత్సవ కమిటీ, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, యువకులకు పోలీసులు ఇచ్చిన సలహాలు, సూచనలు పాటిస్తున్నారా లేదా అనీ జీడిమెట్ల పోలీసులు మండపాల వద్ద బాలానగర్ ఏసీపీ తన్నీరు గోవర్ధన్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గాంధీనగర్, వెంకట్‌రాంరెడ్డి నగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద నిర్వాహకులు ఉంటున్నారా లేదా అని పరిశీలించారు. వెంకట్రాంరెడ్డి నగర్‌లోని ఓ మండపం వద్ద కమిటీ సభ్యులు లేకపోవడంతో ఏసీపీ గోవర్ధన్ ఆసోసియేషన్ అధ్యక్షుడు రషీద్‌ను పిలిపించి మడపం వద్ద నిత్యం కమిటీ సభ్యులు ఉండాలని సూచించారు. నియమ నిబంధనలు పాటించకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ శంకర్‌రెడ్డి, వార్డు కమిటీ సభ్యులు ఖాదర్, కాలనీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రమాదావశాత్తు నాలాలో పడి వ్యక్తి మృతి

జగద్గిరిగుట్ట: ప్రమాదావశాత్తు నాలాలో పడి ఓవ్యక్తి మృతి చెందాడు. జగద్గిరిగుట్ట పీఎస్ పరిధిలోని వెస్ట్ సాయి నగర్‌లో నివాసం ఉంటున్న ప్రకాశం జిల్లా కందుకూరుకు చెందిన మధు కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్నాడు. సోమవారం ఉదయం అల్విన్ కాలనీ సమీపంలోని నాలాలో చేపలు పట్టడానికి వెళ్లిన మధుకు ఫిట్స్ రావడంతో నాలాలో పడిపోయాడు. అప్పుడప్పుడు ఇతడికి ఫిట్స్ వస్తుంటాయని, కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగద్గిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

అనాథ వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తున్న

మాతా ఓల్డేజ్ హోం

మాతా ఓల్డేజీ హోంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులు

- 2013లో కొంపల్లిలో ప్రారంభం
- ఆశ్రయం పొందుతున్న 25 మంది

ఆశ్రమంలో భోజనం చేస్తున్న వృద్ధురాలు

షాపూర్‌నగర్: ఎటువంటి సంబంధం లేకుండానే, కనీసం డబ్బులు కూడా తీసుకోకుండానే, తనకు ఏమిలేకపోయినా పదిమందికి సేవచేయాలనే ధృఢ సంకల్పంతో వృద్ధాశ్రమాన్ని నెలకొల్పి సుమారు 25 మంది వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తున్నాడు ఓమానవతావాది. మానవతా విలువలు, సంబంధాలు, బాంధవ్యాలు సన్నగిల్లుతున్న ఈరోజుల్లో తమకు ఎటువంటి సంబంధం లేకుండానే వయస్సు మీద పడిన వృద్ధులు, ఆనాధలను అక్కున చేర్చుకొని అన్ని తానై వారికి ఆలనా, పాలనా చూస్తూ ఔదర్యాన్ని చాటుకున్నాడు.ఈసంస్థకు ప్రభుత్వం నుంచి ఎటువంటి నిధులు రాకపోయినా తాము సైతం అంటూ అనాథలను ఆదుకొంటుందీ మాతా ఓల్డేజ్ హోం. తూర్పు గోదావరి జిల్లా ఆత్రేయపురానికి చెందిన ఎం.సత్యనారాయణ రాజు బతుకుదెరువు కోసం 1995లో నగరానికి వలస వచ్చాడు. 2013లో కుత్బుల్లాపూర్ శివారు కొంపల్లిలో మాతా ఓల్డేజీ హోం పేరుతో స్వచ్ఛందంగా ఓ సంస్థను ప్రారంభించి తన వంతు బాధ్యతగా వృద్ధులను, అనాథలను అక్కున చేర్చుకుని పలువురికి ఉచితంగా సేవలు అందిస్తున్నాడు. నగరంలో ఎటువంటి ఆవాసం లేకపోయినా ఈ దేశంలో పుట్టిన నేను తనవంతు బాధ్యతగా ఏదో ఒక సేవ చేయాలనే సదుద్ధేశంతో చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకుంటూ వృద్ధులకు సేవ చేయాలనే దృక్పథంతో కొద్దిపాటి స్థలంలో ఆవాసం ఏర్పాటు చేసి అనాథలు, పిల్లలుండి కూడా తల్లిదండ్రులరె పట్టించుకోకపోవడంతో రోడ్డున పడ్డ వృద్ధులను చేరదీసీ వారిని అక్కున చేర్చుకొని, చిన్నపిల్లలకు పోషణ ఏవిధంగా చేస్తారో ఆవిధంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా, వారికి తమ పిల్లలు గుర్తుకు రాకుండా ఇంట్లోనే ఉంటున్నామనే విధంగా వారి ఆల నాపాలనను దగ్గరుండి మరీ చూసుకొంటూ పదిమందికి ఆదర్శంగా నిలుస్తున్నాడు ఈ మానవత వాదీ. వృద్ధాప్యంలో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న వారిని వృద్ధాశ్రమంలో చేర్చుకొని ఆశ్రయం కల్పిస్తున్నాడు. ఇటీవలే ఓ వృద్ధురాలు అన్ని ఉండికూడ ఇంటిలో ఒంటరి జీవితాన్ని అనుభవిస్తూ దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆమెను వృద్ధాశ్రమంలో చేర్పించి ఆశ్రయం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఆశ్రమంలో హరితహారం కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు

అంతిమ సమస్కారాలు కూడా...

సుమారు 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులను అక్కున చేర్చుకొని ఆశ్రయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యవంతులు లేవలేని వారికి సహాయపడడం, తుదిశ్వాస విడిచే వరకు అన్ని తామై వీరిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ ముందుకు పోతున్నామన్నారు. తుదిశ్వాస విడిచేవరకు అన్ని తామే చూసుకొంటూ.. చనిపోయిన తరువాత కూడా అంత్యక్రియలు దగ్గరుండి జరిపించడం విశేషం. వృద్ధాశ్రయం ఏర్పాటు చేసి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా తమకు ప్రభుత్వం నుంచి ఎటుంటి సహకారం అందలేని, ఏపీపీ సహకారంతో త్వరలో వృద్ధుల కోసం ఓ నిర్మాణం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో వృద్ధులకు మరింత మెరుగైన సేవలు అందిస్తానని పేర్కొంటున్నాడు.

చెత్తను తొలగించిన జీహెచ్ఎంసీ సిబ్బంది

జగద్గిరిగుట్ట: గాంధీనగర్‌లో చిన్న పాటి వర్షానికే ఇళ్లలోకి నీరు చేరుతుంది అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. నాలాలోని చెత్తాచెదారాన్ని, నాలాపై ఏర్పాటు చేసిన గోడను, స్లాబ్స్‌ను సిబ్బంది తొలగించారు. ప్రతిసంవత్సరం వర్షాకాలంలో ఈ నాలా కుదించుకుపోవడతో ఇళ్లలోకి నీరు చేరూతూ ఇబ్బందులు పడేవారమని, ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనంతో అధికారులు స్పందించినందుకు బస్తీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

నాలాను శుభ్రం చేస్తున్న సిబ్బంది

గణేశ్ మండప నిర్వాహకులకు అవగాహన

తడి, పొడి చెత్తపై నిర్వాహకులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

షాపూర్‌నగర్: గణేశ్ మండపాల వద్ద పేరుకుపోయిన చెత్తను వెల్ఫేర్ సంఘాలు అప్రమత్తంగా ఉండి నివారణకు సహకరించాలని హెల్త్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ మండపాల నిర్వాహకులను కోరారు. సోమవారం గాజులరామారం డివిజన్‌లోని మల్లారెడ్డినగర్‌లో కాలనీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద తడి, పొడి చెత్తకు వేర్వేరుగా రెండు డస్ట్ బిన్‌లను ఏర్పాటు చేసి నిర్వాహకులకు అవగాహన కల్పించారు. పారిశుధ్య సమస్య నివారణకు ప్రజలు సహకరించాలని, తద్వార స్వచ్ఛ హైదరాబాద్ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కస్తూరి బాల్‌రాజ్, హెల్త్ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

మరమ్మతులతో తాగునీటికి ఇబ్బందులు

షాపూర్‌నగర్: గాజులరామారం ప్రధాన రహదారిలో చేపడుతున్న డ్రైనేజీ మరమ్మతులతో దిగువను ఉన్న బస్తీలు, కాలనీలకు 10రోజుల నుంచి తాగునీరు రాక ఇబ్బందులు పడుతున్నారు. ఈరోడ్డులో ఎప్పటి నుంచో అపరిశుభ్రంగా ఉన్న డ్రైనేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో ఎట్టకేలకు స్పందించిన అధికారులు మరమ్మతులు చేపట్టారు. దీంతో కాలనీలు, బస్తీలకు తాగునీటిని సరఫరా చేస్తున్న ప్రధాన మంచినీటి వాల్ ఇక్కడే ఉండడంతో నీరు విడుదల చేయడానికి అవకాశం లేకపోవడంతో దిగువ ప్రాంతాల ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు నీటిసరఫరా చేయాలని కోరుతున్నారు.

మంచినీటి వాల్వ్ ఉన్న ప్రాంతంలో మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

మొక్కలు నాటిన ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్: దూలపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన హరితహారంలో భాగం గా మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్సీ రాజు, ఎమ్మెల్యే వివేకానంద్, హాజరై మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని హరితవనంగా మార్చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కోటి మొక్కలను నాటాలని సీఎం కేసీఆర్ లక్ష్యంగా పెట్టుకున్నార ని వారు తెలిపారు. పాఠశాలల్లోనే కాకుండా కాలనీలోని రోడ్డుకు ఇరువైపుల ప్రతి ఇంటి వద్ద మొక్కలను నాటుకోవాలని సూచించా రు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మి దేవేందర్‌యాదవ్, టీఆర్ఎస్ మండలద్యక్షుడు నాగరాజు యాదవ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మరో కార్యక్రమంలో

పేట్‌బషీరాబాద్: సుచిత్ర అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కా ర్యక్రమానికి ఎమ్మెల్యే వివేకానంద్, డీపీ సుధాంష్, ఉద్యానశాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్ హాజరై మొక్కలు నాటారు.మొక్కలు నాటుకోవడానికి స్కూల్స్ యాజమాన్యాలు ముందుకు రావాలని ఎమ్మెల్యే వివేకానంద్ సూచించారు. కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, నాయకులు, జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

బాలుడి అదృశ్యం

చాంద్రాయణగుట్ట: ఉప్పుగూడ హనుమాన్‌నగర్‌కు చెందిన ఎం.శివ(10) ఈనెల 26వ తేదీన గణేశ్ మండపం వద్ద ఆడుకోవడానికని వెళ్లి తిరిగిరాలేదు. ఆందోళన చెందిన బాలుడి తల్లిదండ్రులు చుట్టుపక్కన వెతికినా కనిపించక పోవడంతో తల్లి లావణ్య ఛత్రినాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై వినయ్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
పున్నారావు : 9985921366

కార్యాలయం ముందు పార్క్ చేసిన ద్విచక్రవాహనం మాయం

బర్కత్‌పుర: కార్యాలయం ముందు పార్క్ చేసిన ద్విచక్రవాహనం చోరీకి గురైంది. లాల్‌దర్వాజలో నివాసం ఉండే ప్రశాంత్ ఓ ఏజెన్సీలో సేల్స్‌మెన్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 17న కాచిగూడలోని సంస్థ కార్యాలయానికి వచ్చిన ప్రశాంత్ తన ద్విచక్రవాహనం ఏపీ11ఏటీ 4494ను పార్కు చేసి వెళ్లాడు. మధ్యాహ్నం కార్యాలయం నుంచి వచ్చి చూడగా ద్విచక్రవాహనం కనిపించలేదు. కాచిగూడ పీఎస్‌లో ప్రశాంత్ ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది: ఎమ్మెల్యే

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

జీడిమెట్ల: రాష్ట్రంలో నిరుపేదలకు ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తుందని, గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్దఎత్తున సీఎంరిలీఫ్ ఫండ్‌ను అర్హులైన పేద ప్రజలకు అందిస్తున్నారని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పేర్కొన్నారు. పలు వ్యాధులతో బాధపడుతున్న 9మందికి 8లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణాలో భాగంగా పేద, మధ్య తరగతి వారికి చేయూతనిస్తూ వారి కుటుంబాలలో వెలుగు నింపడమే ప్రభుత్వం ధ్వేయమన్నారు. ఆపదలో ఉన్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ సంజీవనిలా పని చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్ద పీటవేస్తుందని ఎమ్మెల్యే వివేకానంద్ వివరించారు.

ప్రజావాణికి 9 దరఖాస్తులు

ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

కుత్బుల్లాపూర్: సోమవారం ఉదయం కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 9 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో గాజులరామారం ఉప కమిషనర్ విజయ్‌కుమార్, ప్రజల నుంచి దరఖాస్తులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి సంధ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

టీ-మాస్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

సదస్సులో మాట్లాడుతున్న టీ-మాస్ మండల కన్వీనర్ లక్ష్మణ్

షాపూర్‌నగర్: దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులను ఖం డిస్తూ, సామాజిక న్యాయాన్ని అమలు చేయాలని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్‌లు కల్పించాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక (టీ-మాస్) రాష్ట్ర కమిటీ సభ్యులు సిద్ధేశ్వర్, యాదయ్య అన్నారు. సోమవారం సూరారం డివిజన్ రాజీవ్‌గాంధీనగర్ అంబేద్కర్ భవన్‌లో టీ-మాస్ సదస్సు జరిగింది. కీలుకాని లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సదుస్సులో వారు మాట్లాడుతూ గత నెల వనస్థలిపురంలో జరిగిన టీ-మాస్ రాష్ట్రస్థాయి సదస్సులో తమ్మినేని వీరభద్రం, గద్దర్, విమలక్క, జేబీ. రాజు, కంచె ఐలయ్యలు పాల్గొని నూతన టీ-మాస్ కార్యవర్గాన్ని ఎన్నుకొన్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులును ఖండిస్తూ, సామాజిక న్యాయం అమలు చేయాలన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం టీ-మాస్ కుత్బుల్లాపూర్ మండల కమిటీని ఎన్నుకొన్నారు. కమిటీ కన్వీనర్‌గా కీలుకాని లక్ష్మణ్, కో-కన్వీనర్‌లుగా తిరుపతి, దేవయ్య, లింగస్వామి, సత్యనారాయణ, సభ్యులుగా అంజయ్య, ఆర్. లక్ష్మి, జీ.అశోక్, దేవి, బురాన్, ముక్తార్, అంజన్న, అశోక్‌లను నియమించారు.

అంగరంగ వైభవంగా నవరాత్రి ఉత్సవాలు

వినాయక నవరాత్రి ఉత్సవాలు కుత్బుల్లాపూర్ పరిధిలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా మరి కొన్ని మండపాల వద్ద పూజలు నిర్వహించినారు. పారిశ్రామిక వాడల్లో సోమవారం కార్మికులకు సెలవుదినం కావడంతో సందడి నెలకొంది. చవితి ఉత్సవాలు ప్రారంభమై మూడో రోజులు కావడంతో బస్తీలలోని కమిటీ నిర్వాహకులు నిమజ్జానానికి గణపతి విగ్రహాలను సమీపంలోని గాజులరామారం, సూరారం, వెన్నెలగడ్డ చెరువులల్లో నిమజ్జనం చేస్తున్నారు. ఇప్పటికే నిమజ్జనం చేయనున్న చెరువుల వద్ద క్రేన్‌లను ఏర్పాటు చేశారు.

- కుత్బుల్లాపూర్ జోన్ బృందం

చంద్రానగర్‌లో వినాయక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్

వెన్నెల గడ్డ వినాయకుడి పూజలో పాల్గొన్న ఎస్ఐ శ్రీనాథ్

శ్రీనివాస్ నగర్‌లోఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ జగన్

కొంపల్లిలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ పూజల్లో పాల్గొని మాట్లాడుతున్న ఎంపీమల్లారెడ్డి, సర్పంచ్ జెమ్మి నాగమణిదేవేందర్, గణేష్ కమిటీ సభ్యులు

పంచశీలకాలనీలో పూజలో పాల్గొన్న కాలనీ సభ్యులు, వార్డు కమిటీ సభ్యుడు రహీం

భారీ వర్షాలతో గుంతలమయంగా రోడ్లు

జంట సర్కిళ్ల పరిధిలో పాడైపోయిన రోడ్డు

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలోని పాలు ప్రాంతాల్లో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో రోడ్లన్ని చిత్తడిగా మారిపోయాయి. వరద నీటి ప్రభావంతో రోడ్లు కంకర తేలడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా రోడ్డుకు ఇరువైపుల ఇటీవల కాలంలో వాటర్‌వర్క్స్ అధికారులు పైపులైన్ నిర్మాణంకోసం తీసిన గోతుల్లో మట్టికొట్టుకుపోయి ప్రమాదకరంగా మారాయి. వెంకటేశ్వనగర్ ప్రాంతంలో గతంలో ఎప్పుడు లేని విధంగా మురుగు నీరు ఇళ్లల్లోకి చేరడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. సోమవారం సర్కిల్ అధికారులు కాంట్రాక్టర్‌లతో నాలాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాలను తొలగించే కార్యక్రమానికి తిరిగి శ్రీకారం చుట్టారు. కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పాడైపోయిన రోడ్లకు మరమ్మతులు చేయడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

బస్సు సౌకర్యాలను కల్పించేందుకు కృషి

డిపో మేనేజర్ మాధవి

జీడిమెట్ల: జీడిమెట్ల డిపో మేనేజర్ మాధవి డయల్ యూవర్ పోగ్రాం నిర్వహించారు.స్థానిక ప్రజలు గాజులరామారం నుంచి వయా ఎల్లమ్మబండ కేపీహెచ్‌బీ కాలనీ, అపురూపకాలనీ నుంచి ఉప్పల్ వరకు, షాపూర్‌నగర్ నుంచి దుండిగల్ వరకు, శ్రీనివాస్‌నగర్ నుంచి దుండిగల్ వరకు, అపురూపకాలనీ నుంచి దూలపల్లి జిల్లా పరిషత్ స్కూల్ వరకు, జగద్గిరిగుట్టనుంచి కాచిగూడ వరకు దుండిగల్ నుంచి బాలానగర్ వరకు, అరుపూపకాలనీ వరకు బస్సులు వేయాలని, బస్సుల సంఖ్య పెంచాలని ఆయా పరిధిలోని రాఘవేందర్‌రావు, లావణ్య, కృష్ణ, చంద్రశేఖర్, వెణుగోపాల్, బాలాజీ, సత్యనారాయణ, మల్లేషం డీఎంను కోరారు. గత వారంలో డయల్ యూవర్ సమావేశానికి షాపూర్‌నగర్ నుంచి దుండిగల్ వరకు బస్సును వేయించామని మాధవి తెలిపారు. మీరందించిన ఫిర్యాదులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి ఆయా రూట్లలో బస్సులను నడిపించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి
మీ ప్రాంతంలోని సమస్యలను
ఈ నెంబర్‌లకు ఫోన్ చేసి తెలపొచ్చు

బేగంపేట -	9985411082
అమీర్‌పేట -	9393482469
పద్మారావునగర్-	9291147147
సనత్‌నగర్-	9866305718
రాంగోపాల్‌పేట-	9000532942

లోకల్ గైడ్

● బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో పూజలు

ఉదయం 5 గంటల నుంచి 6.30 గంటల వరకు ఎల్లమ్మ అమ్మ వారి నిజరూప దర్శనం. అభిషేకం, అలంకారం, బాలభోగం, నీరాజము, 6.30 గంటల నుండి 8.15 వరకు స్వర్ణపుష్పార్చన. 6.30 గంటల నుండి 8.30 వరకు అతిశీఘ్ర దర్శనం. ఉదయం 7.30 గంటలకు కుంకుమార్చన, బోణం, ఒడి బియ్యం. ఉదయం 9 గంటలకు నిత్యహోమం, 10 గంటలకు ఆది, మంగళ వారాలు మినహా నిత్య కళ్యాణం. 9 గంటలకు విశేష చండీహోమం, ప్రతీ పౌర్ణమికి సాయంత్రం 6 గంటలకు అమ్మవారికి ప్రత్యేక పంచహారతులు, ఆది, మంగళ వారాల్లో ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంట ల వరకు అమ్మవారికి మహానివేదన, సాయంత్రం 5.30 గంట లకు అమ్మవారికి వాహనసేవ, ప్రతి ఆది, మంగళవారాల్లో మాత్రమే. ప్రతి సోమ, బుధ, గురు, శనివారాల్లో సాయంత్రం 5.30 గంటలకు తిరువీధి సేవ, ప్రతి ఉదయం 7.30 గంటలకు సా యంకాల అవసర నివేదన, నీరాజనం, మంత్రపుష్పం, ప్రసాద వితరణ, రాత్రి 8.30 గంటలకు పవళింపు సేవ, దేవాలయ ద్వారా బంధనం.

● శ్రీ కట్టమైసమ్మ మహాలక్ష్మి దేవాలయంలో

ఉదయం 6 గంటలకు సుప్రభాతం..
ఉదయం 7 నుంచి 7.30 వరకు అభిషేకం..
ఉదయం 8 నుంచి 8.15 వరకు బాల భాగం..
ఉదయం 8.15 నుంచి మధ్యాహ్నం 1 వరకు అర్చనలు.. సర్వదర్శనం..
మధ్యాహ్నం 1.15 నుంచి 1.30 వరకు మహానివేధన..
సాయంత్రం 5 నుంచి 5.30 వరకు అర్జిత సేవలు...
సాయంత్రం 5.30 నుంచి రాత్రి 8.30 వరకు

సర్వదర్శనం.. అర్చనలు..

రాత్రి 8.45 నుంచి 9 వరకు మంగళ హారతి.. పవళింపు సేవ...
సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో

సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో ఉదయం 6గంటలకు ఆంజ నేయస్వామి వారికి అభిషేకం, సింధూర, ఆకుపూజ, విశేషార్చనలు, దుర్గామాతకు ఉదయం 6గంటల నుంచి అభిషేకాలు, అలంకరణ, విశేష కుంకుమార్చణ, మధ్యాహ్నం 3గంటలకు రాహుకాల పూజలు.

● సోమవారం

హనుమాన్ దేవాలయంలో ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు స్వామివారికి సామూహిక అభిషేకం, 11గంటలకు విశేష అలంకరణ, మహా నివేదన హారతి, సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకు అర్చనా కార్యక్రమం,.

● మంగళవారం

హనుమాన్ దేవాలయంలో ఉదయం 6 గంటలకు అభిషేకం, మూల విరాట్ మధ్యాహ్నం 3 గంటలకు రాహుకేతువుల విశేష పూజలు.

● బుధవారం

ఉదయం హనుమాన్ దేవాలయంలో 5 గంటల నుంచి 6 గంటల వరకు గణపతి హోమం నిర్వహిస్తారు.

ప్రతిరోజు ఉదయం 5గంటలకు సుప్రభాతసేవ, 6 గంటలకు అభిషేకం, అష్టాభిషేకం, గంధం, విభూతి కనకాభిషేకం, 7 గంటలకు మహాహారతి, 8గంటలకు నిత్యార్చనలు, ఉదయం 11.30 గంటలకు మహా నైవేధ్యం.

● గురువారం

ఉదయం 6 గంటలకు కాగడ హారతి, 7 గంటల నుంచి అభిషేక పంచామృత, అలంకరణ, అష్టోత్తరం, మహా హారతి కీర్తిప్రసాదం, మధ్యాహ్నం 12 గంటలకు హారతి, అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 6.30 గంటల నుంచి ధూపహారతి,సేజ హారతి 9 గంటల వరకు.

● శుక్రవారం

ఉదయం 6 గంటలకు అమ్మవారికి కుంకుమార్చనలు, 7 గంటలకు పూజలు, 10.30 గంటలకు రాహుకేతువుల పూజ, మధ్యాహ్నం అభిషేకం, సింధూర పూజ, తమలపాకుల పూజ, అష్టోత్తరం

● శనివారం

ఉదయం 6 గంటల నుంచి దీపారాధన, సుప్రభాత సేవ, సహస్రనామార్చన, బాలభోగం, అర్చనలు.

బేగంపేట పోలీస్, విభాగాల అధికారుల నెంబర్లు

● ఏసీపీ .. రంగారావు...	.9490616418
● సీఐ.. జగన్	9490616419
● డీఐ ... బలరాం రెడ్డి..	9490616420
● అడ్మిన్ ఎస్సై.. నాగరాజు .	9490616850

ఎక్కడికక్కడే చెత్త, చెట్ల కొమ్మలు

ఎస్సార్‌నగర్ వాటర్ వర్క్స్ కార్యాలయంలో పేరుకుపోయిన చెత్త- ఫుట్‌పాత్‌పై పోసిన మట్టి కుప్పలు

అమీర్‌పేట: ఎస్సార్‌నగర్‌లోని వాటర్‌వర్క్స్ కార్యాలయం ప్రధాన వీధి 2 ఆర్‌టీలో రెండు నెలలుగా ఫుట్‌పాత్‌లపై మట్టికుప్పలు, చెట్ల కొమ్మలు పేరుకుపోగా, కొన్ని ఇళ్లపై భారీ వృక్షాలు వంగి ప్రమాద ఘంటికలను మోగిస్తున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పచ్చని చెట్లు, చక్కని రహదారులు, వీఐపీలు నివసించే ఈ ఏరియాలోని ఫుట్‌పాత్‌లు అధ్వానంగా తయారవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్వయంగా వాటర్‌వర్క్స్ కార్యాలయంలో లారీల కొద్ది చెత్తా చెదారం పేరుకుపోయి విషపురుగులకు ఆలవాలంగా తయారైందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు నెలల నుంచి ఇక్కడి ఫుట్‌పాత్‌లపై పోసిన మట్టిని తొలగించాలని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఇదిగో.. అదిగో అంటూ హామీలిస్తున్నారే తప్ప శుభ్రం చేయడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటర్ వర్క్స్ కార్యాలయం, కుడి, ఎడమ వీధుల్లో ఉన్న మట్టిని వెంటనే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

వాటర్ వర్క్స్ కార్యాలయ వీధిలో ఇంటిపై వంగిన వృక్షం

చెట్టును వెంటనే తొలగించాలి

కొంత కాలంగా కురుస్తున్న వర్షాలు, గాలులకు ఎస్సార్‌నగర్‌లోని వాటర్ వర్క్స్ కార్యాలయం 2ఆర్‌టీలోని పలుచోట్ల ఇళ్లపై చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. తన ఇంటిపై ఓ భారీ వృక్షం వంగిపోయింది. ఇది ఎప్పుడు కూలుతుందోనన్న భయం వెంటాడుతోంది. ఈ చెట్టును తొలగించాలని ఎన్నిసార్లు సంబంధిత శాఖ అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదు. కార్పొరేటర్ స్పందించి పరిసరాల్లో కూలిన, వంగిపోయిన చెట్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలి.

- ప్రభాకర్, స్థానికుడు

ఫుట్‌పాత్‌లపై మట్టికుప్పలను తొలగించాలి

రెండు నెలలుగా ఎస్సార్‌నగర్‌లోని 2ఆర్‌టీ వాటర్‌వర్క్స్ కార్యాలయం కుడి, ఎడమ వీధుల్లోని ఫుట్‌పాత్‌లపై మట్టి పేరుకుపోయింది. పాములు, తేళ్లు, జర్రులు, లాంటి విషపురుగులు సంచరిస్తున్నాయి. ఈ విషయమై ఎన్నోసార్లు సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి మట్టి కుప్పలను తొలగించేలా ఆదేశాలు జారీ చేయాలి.

- వి.వి.సత్యనారాయణ

వరదనీరు అరికట్టడానికి శాశ్వత చర్యలు

రహదారి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి, షాబాదు శ్రీనివాస్‌రావు

సనత్‌నగర్: సంజయ్‌గాంధీ చౌరస్తాలో వరద నీరును అరికట్టడానికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కృషి చేశారని సంజయ్‌గాంధీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు షాబాదు శ్రీనివాస్ అన్నారు. సంజయ్‌గాంధీ చౌరస్తాలో ఆదివారం అర్ధరాత్రి వరకు కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు దగ్గరుండి రహదారి పనులను చేశారు. స్థానిక కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి సోమవారం చౌరస్తాలో జరిగిన రహదారి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎన్నోయేళ్లుగా వరదనీరు, డ్రైనేజీ నీరు చేరి రాకపోకలకు అంతరాయం కలగడమే కాకుండా ఇళ్లలోకి చేరేవని, గతంలో చిన్న పైపుల కారణంగా సమస్య తీవ్రంగా మారిందని తెలిపారు. దీంతో స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా కొద్ది రోజుల నుంచి పనులు ప్రారంభించామని, వర్షం కారణంగా ఆలస్యమైనప్పటికీ దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం లభించిందని కార్పొరేటర్ అన్నారు. వివిధ ప్రాంతాల నుంచి, బస్తీల నుంచి పెద్ద ఎత్తున వరద నీరు నెహ్రూ నగర్ వాసులు భయంతో వణికిపోయేవారని, ఈ సమస్యను అధిగమించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు బాల్‌రెడ్డి, స్థానికులు, వార్డు కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయం హుండీ ఆదాయం రూ.16,96,040

హుండీలను లెక్కిస్తున్న అర్చక సిబ్బంది

అమీర్‌పేట: బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో సోమవారం హుండీలను లెక్కించారు. 34 రోజులకు సంబంధించి 17 హుండీలలో 16లక్షల 96వేల నలభై రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వాహణ అధికారి ఎం.వి.శర్మ వెల్లడించారు. సికింద్రాబాద్ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్ స్వీయ పర్యవేక్షణలో ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన లెక్కింపు సాయంత్రం 6 గంటలకు ముగిసింది. వచ్చిన ఆదాయంలో ఒక లక్షా 21వేలు 699 అన్నదానానికి సంబంధించింది కాగా, మిగతాది గర్భగుడిలోని హుండీల ద్వారా వచ్చిందని ఈవో తెలిపారు.
ఇకపోతే 44 యూఎస్ డాలర్లు కాగా, సింగపూర్‌కు చెందిన మరో 10 డాలర్లు శ్రీలంకకు చెందిన 20రూపాయల కరెన్సీ వచ్చింది. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ సాయిబాబాగౌడ్, ధర్మకర్తలు అశోక్‌యాదవ్, నారాయణరాజు, ఎం.రమేశ్, లక్ష్మి, సూపరింటెండెంట్ శర్మ, తదితరులున్నారు.

ఎర్రగడ్డ రైతు బజార్‌లో కూరగాయల ధరలు(కి. రూపాయలలో)

ఎర్రగడ్డ: టమాట 43, నల్లవంకాయ 23, పొడుగు వంకాయ 23, బెండకాయ 25, పచ్చిమిర్చి 23, బజ్జి మిర్చి 30, క్యాప్సికం 37, పచ్చ కాకరకాయ 18, తెల్ల కాకర 13, పందిరి బీర 21, బీర 15, క్యాబేజి 15, క్యారెట్ 40, దొండకాయ 13...26, బీన్స్ 33, గింజ చిక్కుడు 43, చిక్కుడు 23, గోకరకాయ 21, కీర 13, దోసకాయ 18, బీట్‌రూట్ 23, ఉల్లిగడ్డ 26, ఆలుగడ్డ 14, చామగడ్డ 25, కందగడ్డ 18, కాలీఫ్లవర్ 13, సొరకాయ 13, పొట్లకాయ 13, అల్లం కోహీర్ (పావు కిలో)15, తెల్ల అల్లం (పావుకిలో) 15, వెల్లుల్లి (పావుకిలో) 20.

విభిన్న వినాయకులు

ఓల్డ్ బోయిగూడలో సప్తద్వారాల మధ్య వెంకటేశ్వరుని రూపంలో గణపతి- -ఘాస్‌మండిలో ఏర్పాటుచేసిన మండపం

• ప్రత్యేక ఆకర్షణలో గణపతి మండపాలు, వివిధ దేవతా మూర్తుల ఆకృతులు • వాడవాడలా మార్మోగుతున్న లంబోధర నామస్మరణ

రాంగోపాల్‌పేట్: వినాయక చవితి వచ్చిందంటే నగరమంతా పండుగ వాతావరణం ఉంటుంది. నవ రాత్రులు వీధి వీధినా వెలసిన విగ్నేశ్వరులకు భక్తులు పూజలు చేస్తారు. రాజకీయ నాయకులు పోటీపడి వినాయక మండపాలను వివిధ ఆకృతులతో ఏర్పాటుచేస్తారు. ఈ సంవత్సరం కూడా ఇదే ఆనవాయతీగా మండపాలు ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్‌లో టకారబస్తీ, ఘాస్‌మండి, ఓల్డ్ బోయిగూడ, ఆదయ్యనగర్, బండిమెట్, పాన్‌బజార్‌లలో నాయకులు ఏర్పాటు చేసిన మండపాలకు భక్తులు తరలి వచ్చి పూజలు చేస్తున్నారు. వాడవాడలా గణపతి నామస్మరణ మార్మోగుతోంది.

బండిమెట్‌లో జి.నాగేందర్ ఆకర్షణీయమైన సెట్టింగ్ వేసి అందులో వినాయకుడితోపాటు జోగులాంబ సూక్ష్మ ఆలయాన్ని ప్రదర్శిస్తుండగా, మంత్రి పద్మారావు ఆధ్వర్యంలో 36 సంవత్సరాల నుంచి అశోక్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో కాళికాదేవి రాక్షస సంహారాన్ని కదిలే బొమ్మలు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయి. టకారబస్తీలో డి.రవీందర్ నేతృత్వంలో అశోక్ వ్యాయామశాల గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆకర్షణీయమైన సెట్‌లో విఘ్నేశ్వరుడిని నెలకొల్పారు. ఆదయ్యనగర్‌లో తలసాని రవీందర్ యాదవ్ నేతృత్వంలో న్యూ స్టార్ ఫ్రెండ్స్ అసోసియేషన్ వారు బొంబాయి నుంచి తెచ్చిన భారీ గణపతిని నెలకొల్పి బంగారు ఆభరణాలు తొడిగి భక్తుల దర్శనార్థం ఉంచారు. ఓల్డ్ ఘాస్‌మండిలో మాజీ కార్పొరేటర్ అత్తెల్లి మల్లికార్జున్‌గౌడ్ నేతృత్వంలో ఓల్డ్ బోయిగూడ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో కృష్ణుడి చరిత్రలోని కంస వధను తెలిపే కదిలే బొమ్మలు భక్తులకు కనువిందు చేస్తున్నాయి. రోజూ రాత్రి భక్తతలకు అన్నదానం నిర్వహిస్తున్నారు. పాన్‌బజార్‌లో మాజీ కార్పొరేటర్ శీలం ప్రభాకర్ నేతృత్వంలో గోపాలకృష్ణ భజన మండలి వారు ఒకవైపు ఆంజనేయస్వామి, మరోవైపు నరసింహస్వామి ఉన్న వినాయక విగ్రహాన్ని ఏర్పాటుచేసి భైరవనాథ్ అనే మాంత్రికుడిని వైష్ణోదేవి సంహరించే ఇతి వృత్తంతో కదిలే విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఇలా నాయకులు భక్తులను తమ మండపాల వైపు ఆకర్షించేందుకు తమ శక్తికొద్దీ ప్రయత్నిస్తున్నారు.



బండిమెట్‌లో విఘ్నేశ్వరుడు



అశోక్ యువజన సంఘం ఆధ్వర్యంలో లంబోదరుడు- టకారబస్తీలో మండపం- మాంత్రికుడు భైరవనాథ్‌ను సంహరించే వైష్ణోదేవి



పాన్‌బజార్‌లో నరసింహ, హనుమాన్..ఆదయ్యనగర్‌లోని మండపం-ఓల్డ్ బోయిగూడలో గణపతి

లోకల్ గైడ్

ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సెక్టార్లు..

అమీర్‌పేట: సంజీవరెడ్డినగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు,కొట్లాటలు,ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాలు, మో సాలు తదితర వాటిపై పోలీసులకు సమాచారం అందించవచ్చు. పీఎస్‌లో 24గంటలపాటు సిబ్బంది అందుబాటులో ఉం టారు.

- ఏ.వెంకటేశ్వరరావు-డీసీపీ, పశ్చిమమండలం 9490616552
- ఎం.వెంకటేశ్వర్లు - ఏసీపీ, పంజాగుట్ట 9490616609
- వాహిదుద్దిన్ - సీఐ, ఎస్ఆర్‌నగర్ 9490616619
- సతీష్ - డీఐ, ఎస్ఆర్‌నగర్ - 9490616232
- శ్రీనివాస్ - డీఎస్ఐ, ఎస్ఆర్‌నగర్ -9490616320
- అజయ్‌కుమార్-ఎస్ఐ, పరిపాలనా విభాగం -9490616625
- ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ నెంబర్ - 27852386
- బోరబండ ఔట్‌పోస్ట్ నెంబర్ - 27852302

సెక్టార్ -1: లక్ష్మణ్ - ఎస్సై 9490616734 మైత్రివనం, శ్రీనివాస్ నగర్ ఈస్ట్, ఎస్ఆర్ నగర్ ఎస్ఆర్‌టి, కుమ్మర్ బస్తీ, కనకదుర్గ టెంపుల్, గురుద్వార, సిక్వాడి, డీకే రోడ్, బేగంపేట ఫ్లై ఓవర్, బీజేఆర్ నగర్, ప్రకృతి చికిత్సాలయం, ప్రశాంత్ నగర్, శ్యామ్‌కరం రోడ్, లీలానగర్, రేణుకా నగర్, ఈడెన్ అపార్ట్‌మెంట్

సెక్టార్-2

నవీన్‌కుమార్ - ఎస్సై 9490616371. ఈ సెక్టార్ పరిధిలో బల్కంపేట, ఎస్ఆర్‌నగర్, బాపునగర్, ఈఎస్ఐ క్వాటర్స్, పెట్రోల్ బంక్, శ్రీరామ్ నగర్, లింగయ్య నగర్, ఆదిత్య నగర్, ఉదయ్‌నగర్, చాణుక్యనగర్, సీటైప్ కాలనీ, దాసారం బస్తీ, శామాలకుంట, మోడల్‌కాలనీ, సుందర్‌నగర్ కాలనీ, నెహ్రూ నగర్‌కాలనీలు

సెక్టార్-3

నరేష్‌కుమార్ - ఎస్సై 9490616088 ఈ సెక్టార్ పరిధిలో మధురా నగర్, వెంగళ్‌రావు నగర్, ఏజీ కాలనీ, కళ్యాణ్‌నగర్, ఎల్లారెడ్డిగూడ, యూసుఫ్‌గూడ, సుల్తాన్ నగర్, నటరాజ్ నగర్, జెక్‌కాలనీ, ఎర్రగడ్డ, వికాస్‌పూర్ కాలనీ, సిద్దార్థ నగర్, అమీర్‌పేట ఎక్స్‌రోడ్ ఉన్నాయి.

సెక్టార్-4

సుధీర్‌కుమార్ - ఎస్సై 8333900183 దీని పరిధిలో ఎస్ఆర్‌నగర్ మెయిన్‌రోడ్ సిగ్నల్ నుండి కళ్యాణ్‌నగర్ చౌరస్తా, జీటీఎస్ కాలనీ, శ్రీరామ్ నగర్ చౌరస్తా, ఎర్రగడ్డ రైతుబజార్, గోకుల్ థియేటర్, సనత్‌నగర్ ఎక్స్‌రోడ్, మోతీనగర్ చౌరస్తాలు ఉన్నాయి.

సెక్టార్-5

నగేష్ - ఎస్సై 8333900182 ఈ సెక్టార్ పరిధిలో బోరబండ, శ్రీరామ్‌నగర్, మోతీనగర్, సారధిసోసైటీ, కళ్యాణ్ నగర్, వీఆర్ నగర్, ప్రభాత్ నగర్, స్వరాజ్ నగర్, బాబాసైలాని నగర్, రాజునగర్, ఇందిరానగర్, హెచ్ఎస్ నగర్, హెచ్ఆర్ ఫేజ్2, ఇందిరా ఫేజ్2, అంకమ్మ బస్తీ, అంజయ్య నగర్, కూసల బస్తీ, హెచ్ఆర్‌టీ నగర్, పెద్దమ్మ నగర్, శిల్పా నగర్, తులసీ నగర్, బంజార నగర్, సాయిబాబా నగర్, భరత్‌నగర్, మధురా నగర్, ఎన్ఆర్ఆర్‌పురంలోని సైట్1, సైట్2, సైట్3, సైట్4, సైట్5, అన్నా నగర్, బ్రాహ్మణ్‌వాడి,అంబేద్కర్ నగర్, సంతోష్‌నగర్ ఉన్నాయి.

ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ పీఎస్ అధికారుల ఫోన్ నెం..

వెంగళరావునగర్: ట్రాఫిక్ సమస్యలు, రహదారి ఆక్రమణలు, తదితర సమస్యలపైన ఎస్ఆర్‌నగర్ ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదులు చేయవచ్చు. అధికారుల ఫోన్ నెంబర్లు....

- రామలింగరాజు - సీఐ, ఎస్ఆర్‌నగర్ 9490616344
- బి.శివశంకర్ - ఎస్సై, ఎస్ఆర్‌నగర్ 7382296563
- జి.గోవిందరావు - ఎస్సై, ఎస్ఆర్‌నగర్ 7382296569
- ఎం.శంకర్ - ఎస్సై, ఎస్ఆర్‌నగర్ 7382296547
- యూ.శ్రీనివాస్‌రావ -ఎస్సై, ఎస్ఆర్‌నగర్- 9666546180

● శ్రీ కట్టమైసమ్మ మహాలక్ష్మి దేవాలయంలో పూజలు

ఉదయం 6 గంటలకు సుప్రభాతం,ఉదయం 7 నుంచి 7.30 వరకు అభిషేకం, ఉదయం 8 నుంచి 8.15 వరకు బాలభాగం..ఉదయం 8.15 నుంచి మధ్యాహ్నం 1 వరకు అర్చనలు.. సర్వదర్శనం..మధ్యాహ్నం 1.15 నుంచి 1.30 వరకు మహానివేధన.. సాయంత్రం 5 నుంచి 5.30 వరకు అర్జిత సేవలు...సాయంత్రం 5.30 నుంచి రాత్రి 8.30 వరకు ,

సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో ఉదయం 6గంటలకు ఆంజ నేయస్వామి వారికి అభిషేకం, సింధూర, ఆకుపూజ, విశేషా ర్చనలు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
అశోక్ : 9985401223

అన్నదానం మహాదానం: కార్పొరేటర్

అమీర్‌పేట: అన్ని దానాలలోకెల్లా అన్నదానం మహాదానమని అమీర్‌పేట కార్పొరేటర్ శేషుకుమారి అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం బల్కంపేట డివిజన్ దళిత సంఘం నాయకుడు ప్రముఖ టీఆర్ఎస్ నేత వనం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్పొరేటర్ శేషుకుమారి పలువురికి భోజనం వడ్డించారు. ఏటా నవరాత్రి ఉత్సవాల్లో అన్నదానం చేయడం శుభపరిణామమన్నారు.

గాయత్రి హోమంలో పాల్గొన్న తలసాని

గాయత్రి హోమంలో పాల్గొన్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, అధ్యక్షుడు సహదేవ్‌గౌడ్, కార్పొరేటర్లు

సనత్‌నగర్: ఎస్ఆర్‌నగర్ సీనియర్స్ సిటిజన్స్ ఆధ్వర్యంలో బీకేగూడ సీనియర్ సిటిజన్ కార్యాలయంలో నిర్వహించిన గాయత్రి హోమంకు రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొని పూజలు నిర్వహించారు.

సోమవారం సనత్‌నగర్ డివిజన్‌లోని బీకేగూడ సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో గాయత్రీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, కార్పొరేటర్లు లక్ష్మీబాల్‌రెడ్డి, శేషుకుమారి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి తలసానిని నూతనంగా ఎంపికైన సీనియర్ సిటిజన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు సహదేవ్‌గౌడ్, కార్యదర్శి పార్థసారథి, రమేష్, అనంతరెడ్డి, బాల్‌రెడ్డి, సీనియర్ సిటిజన్ దంపతులు, తదితరులు పూజల్లో పాల్గొన్నారు.

న్యాయం జరిగేదాకా పోరాటం

అంబేద్కర్‌నగర్ బస్తీ వాసులతో మర్రి శశిధర్ రెడ్డి

బేగంపేట: అంబేద్కర్‌నగర్ వాసులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాడుతూనే ఉంటానని సనత్‌నగర్ మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాంగోపాల్‌పేట డివిజన్‌లోని ఆబేద్కర్‌నగర్‌లో ఆయన పర్యటించారు. అనంతరం ఇక్కడ వరుసగా చోటు చేసుకుంటున్న సంఘటనలపై విలేకరులతో మాట్లాడారు. గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను పక్కనబెట్టి ఎలాంటి నిర్మాణం పనులు చేపట్టలేమని అటు ప్రభుత్వం, ఇటు మంత్రి తలసాని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ మాటలకు కట్టుబడి ఉండకుండా ఎలాంటి కోర్టు అనుమతులు లేకుండా అంబేద్కర్‌నగర్‌లో పురపాలకశాఖ మంత్రి కేటీఆర్‌తో హడావుడిగా శంకుస్థాపన చేయించడం ఎంత వరకు సమంజసమన్నారు.

ఈ విషయమై మొదటి నుంచి ప్రశ్నిస్తూనే ఉన్నానని, ఇందుకు తనపై రెండు పేజీల ప్రెస్‌నోట్‌ను విడుదల చేసి ప్రజలను తప్పుదారి పట్టించేలా వ్యవహరించారన్నారు. నాలుగు నెలల క్రితం ఇక్కడ భూమి పూజ చేసి నమ్మకం కలిగించారని, ఈ నెల 21న మంత్రి తలసాని ఈ బస్తీని సందర్శించి మూడు రోజుల్లో ఖచ్చితంగా ఇళ్లను కూల్చివేస్తామని హెచ్చరించడం ఎంత వరకు సమంజసమన్నారు.

ఇందులో భాగంగా జీహెచ్ఎంసీ అధికారులు కుట్రపూరితంగా 636 సెక్షన్ కింద నోటీసులు తయారు చేసి ఈ నెల 24న సంతకం చేయించి, 25న సాయంత్రం రాత్రి 7.30కు వచ్చి ఇక్కడి ప్రజలకు ఇవ్వడానికి ప్రయత్నిస్తే అడ్డుకోవడం జరిగిందన్నారు. తిరిగి 26న వచ్చి ఇంటి తలుపులపై అతికించి వెళ్లడం జరిగిందని, వరుసగా మూడు రోజులు కోర్టుకు సెలవులు రావడాన్ని

అంబేద్కర్‌నగర్‌లో స్థానికులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

దృష్టిలో పెట్టుకొని కుట్రపన్నారని ఆరోపించారు. అనంతరం బస్తీవాసులు వచ్చి తనకు సమస్య విన్నవించడం జరిగిందని, ఈ నోటీసుల్లో 3 రోజుల్లో ఇక్కడి ఇళ్లు కూల్చడానికి అయిన ఖర్చు బస్తీవాసులతో వసూలు చేస్తామంటూ ఇందులో ఉన్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ పురపాలక కార్యదర్శి నవీన్‌మిట్టల్‌తో పాటు సీపీ మహేందర్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకపోవడం జరిగిందన్నారు. 26న ఇచ్చిన నోటీసులకు 30 వరకు గడువు ఉంటుందని వెల్లడించారు. ఈ విషయమై తాను కోర్టును ఆశ్రయించగా ఇరువాదనలు విన్న న్యాయమూర్తి సోమవారం ముందుగా షోకాజ్ నోటీసులు ఇచ్చారా? స్థానికులతో ఇయరింగ్ చేశారా? అంటూ ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించినట్లు వెల్లడించారు.

ఈ పరిస్థితుల్లో ఎలా నోటీసులు బలవంతంగా ఇస్తారని ప్రశ్నిస్తూ జీహెచ్ఎంసీ జారీ చేసిన 636 నోటీసు చెల్లదంటూ తీర్పు ఇస్తూ ప్రజల వాదనలు వింటూ నోటీసులు జారీ చేసి తదుపరి జీహెచ్ఎంసీ సెక్షన్ ప్రకారం నడుచుకోవాలని సూచించినట్లు శశిధర్ రెడ్డి పేర్కొన్నారు.

అన్ని వర్గాలకు సమన్యాయం: ఎమ్మెల్యే

ఎర్రగడ్డ: టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాలకు సమన్యాయం చేయడానికి పూర్తి స్థాయిలో కృషిచేస్తున్నారని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లో సెవెన్ సీటర్స్ ఆటో యూనియన్ కార్మికులు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు టీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరుతున్న వారికి సముచిత స్థానం కల్పించడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

'గణేశ్ నిమజ్జనానికి భారీ బందోబస్తు'

ఎర్రగడ్డలో పర్యటిస్తున్న డీసీ రమేష్, ట్రాఫిక్ సీఐలు రాజు, వెంకట్

ఎర్రగడ్డ: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేశ్ నిమజ్జనంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ సర్కిల్- 10 డిప్యూటీ కమిషనర్ రమేష్ తెలిపారు. ఎర్రగడ్డ డివిజన్‌లో ట్రాఫిక్ బాలానగర్ సీఐ రాజు, సనత్‌నగర్ సీఐ వెంకట్, ఇతర అధికారులతో కలిసి ఆయన సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ గణేశ్ నిమజ్జనం సందర్భంగా ప్రయాణం సాఫీగా సాగేందుకు రోడ్లకు మరమ్మతులు, ప్యాచ్ వర్క్ పనులు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వెంటనే ఎర్రగడ్డ మూసాపేట బ్రిడ్జి నుంచి మీటర్ ఫ్యాక్టరీ మీదుగా హేమావతినగర్, డాన్‌బాస్కో స్కూల్ ప్రాంతాలలోని రోడ్లకు మరమ్మతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పనులను తాత్కాలికంగా నిర్వహిస్తున్నప్పటికీ వినాయక నవరాత్రి ఉత్సవాలు ముగిసిన అనంతరం ఈ ప్రాంతంలో శాశ్వత రోడ్డును నిర్మించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి ఇప్పటికే రూ.10 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. దీంతో పాటు మరికొన్ని రోడ్ల నిర్మాణాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే పరిస్థితులను చక్కబెడుతున్నట్లు ట్రాఫిక్ అధికారులు పేర్కొన్నారు. వినాయక మండపాలు అధికంగా ఉన్న ప్రాంతాల నుంచి నిమజ్జనానికి ఇతర ప్రాంతాల నుంచి ఊరేగింపులను వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వారు తెలిపారు.

కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ కృష్ణ, డీఈ మహ్మద్ రవూఫ్, ఏఈ సునీల్, స్థానిక, ఎంఐఎంనాయకులు సాయిలు, ఆమీర్, రామ్మోహన్, అన్వర్‌ఖాన్, నయీం పాల్గొన్నారు.

'రుబెల్లా పట్ల అప్రమత్తంగా ఉండాలి'

విద్యార్థులకు వ్యాక్సిన్ ఇస్తున్న డాక్టర్ బిందు

అమీర్‌పేట: ప్రాణాంతకమైన మీజిల్స్, రుబెల్లా వ్యాధిపట్ల స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అమీర్‌పేట కార్పొరేటర్ శేషుకుమారి పిలుపునిచ్చారు. ఎస్సార్‌నగర్ అర్బన్ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం ధరంకరమ్ రోడ్డులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుమారు 700 మంది విద్యార్థులకు రుబెల్లా వ్యాక్సిన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శేషకుమారి మాట్లాడుతూ 9 సంవత్సరాలు మొదలుకొని 15 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఈ వ్యాక్సిన్ వేయించాలన్నారు.

అనంతరం మెడికల్ ఆఫీసర్ బిందు అశోక్ మాట్లాడుతూ ప్రధానంగా గర్భిణులకు ఈ వ్యాధి సోకితే గర్భస్త శిశువుపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. పిండం ఎదుగుదల ఆగిపోయి బలహీనంగా జన్మిస్తారన్నారు. ఈ వ్యాధి సోకిన వారు నిమోనియా, ఎన్‌సిఫైలేటిస్‌తో పాటు బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్స్ వచ్చే అవకాశాలు ఉంటాయన్నారు. ఈ క్యాంపులు వచ్చే నెల 2 వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఏర్పాటు చేసి వ్యాక్సినేషన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. 2వ తేదీ తర్వాత డివిజన్ శివారు ప్రాంతాల్లో పర్యటించి డ్రాపౌట్స్ పిల్లలకి ఈ వ్యాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందుకు అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు చురుగ్గా పాల్గొనాలని బిందు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో యాదయ్య, ప్రధానోపాధ్యాయురాలు పరమేశ్వరమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్

localguide

ఉజ్జయిని మహంకాళి ఆలయంలో పూజలు

ప్రతినిత్యం (సోమ, బుధ, గురు, శని వారాల్లో)

ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు అభిషేకం,6 గంటల నుంచి 11.30 వరకు అర్చనలు, మధ్యాహ్నం 12 గంటల వరకు షోడషోపచార పూజ, హారతి, మహానివేదన, ద్వారబందనం.
సాయంత్రం 4 నుంచి 5.30 గవ. వరకు అర్చనలు. సా. 5.30 నుంచి 6.30వరకు సంధ్యాహారతులు. సా. 6.30 నుండి రాత్రి 8.30 నిమిషాల వరకు అర్చనలు.
రాత్రి 8గం. అమ్మవారి పవళింపు సేవ (అద్దాల మండపంలో)

శుక్రవారం

ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు నిజ అభిషేకం.
ఉదయం 6 గంటల నుంచి మ. 12.30 వరకు అర్చనలు.

మధ్యాహ్నం

12.30 నుంచి 1.30 వరకు షోడషోపచార పూజ, ద్వారబంందనం.
సాయంత్రం 5.30 నుంచి 6.30 వరకు సంధ్యాహారతులు.
సాయంత్రం 6.30 నుంచి రాత్రి 9.30 వరకు అర్చనలు.

రాత్రి

8 గంటలకు అమ్మవారి పవళింపు సేవ(అద్దాల మండపంలో)
రాత్రి 9.30 నుంచి రాత్రి 10 గంటలవరకు షోడషోపచార పూజ, హారతి,మంత్రపుష్పం,అవదారాయలు,పవళింపుసేవ,ద్వారబందనం.

మంగళ వారం, ఆదివారం

ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు అభిషేకం.
ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు అర్చనలు.
మ.1నుంచి 1.30 వరకు షోడషోపచార పూజ, ద్వార బందనం.
సాయంత్రం 4 గంటల నుంచి 5.30 నిమిషాల వరకు అర్చనలు.
సాయత్రం 5.30 నిమిషాల నుంచి 6.30 వరకు సంధ్యాహారతులు.
సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8.30వరకు అర్చనలు
రాత్రి 8 గంటలకుఅమ్మవారి పవళింపుసేవ (అద్దాల మండపంలో)
రాత్రి 8 నుంచి 9 గంటల వరకు షోడషోపచారపూజలు, హారతి, మంత్రపుష్పం అవదారాయాలు, పవళింపు సేవ, ద్వారభందనం.

బొల్లారం రైతుబజారులో కూరగాయల ధరలు

తిరుమలగిరి: కిలో ఒక్కింటికి రూపాయల్లో....టమాట-45, వంకాయలు-28, బెండకాయలు-18, క్యారట్-43, దోసకాయలు-13, చిక్కుడుకాయలు-38, పొట్లకాయ-13, సొరకాయ-15, మునగ-28, గోకరకాయలు-18, బీన్స్-43, బీట్‌రూట్-21, దొండకాయలు-28, ఆలుగడ్డ-16, కాకరకాయలు-21, చామగడ్డ-28, బీరకాయలు-18, కీర-13, క్యాప్సికం-28, పచ్చిమిర్చి-21, క్యాబేజి-15, క్యాలిఫ్లవర్-19, ఉల్లిగడ్డ-26.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

మీ ప్రాంతంలోని సమస్యలను ఈ నెంబర్‌లకు ఫోన్ చేసి తెలపొచ్చు

సికింద్రాబాద్ 99854 11024, బోయిన్ పల్లి 8179335234
మారేడ్‌పల్లి 90145 32199, చిలకలగూడ9849821758
బౌద్ధనగర్ 90000 44454, అడ్డగుట్ట 99854 13813
తిరుమలగిరి 89784 41431

రోడ్డు తవ్వారు.. పనులు మధ్యలో ఆపేశారు

●సంజీవ్‌పురం మధ్యలో రోడ్డు ప్యాచ్‌వర్క్ పనులలో నిర్లక్ష్యం ● తవ్విన గుంతలో ఒక్కరోజే పడిన ఎనిమిది మంది వాహనదారులు

బౌద్ధనగర్: బౌద్ధనగర్ డివిజన్ సంజీవ్‌పురంలో రోడ్డు ప్యాచ్‌వర్క్ పనులను మధ్యలో ఆపివేయడంతో పలువురు స్థానికులు, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. దీంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్యాచ్‌వర్క్ పనులు పూర్తి చేయాలని, చాలా మంది పిల్లలు, రోడ్డుమీద వెళ్లే వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారని, బస్తీ వాసులు పలుమార్లు అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లినా వారు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాఘవగార్డెన్ వెనుక రోడ్డుకు ప్యాచ్‌వర్క్‌ల నిమిత్తం ఎనిమిది లక్షల రూపాయలను మంజూరు చేశారు. నెల రోజుల క్రితం పనులను మొదలు పెట్టారు. రోడ్డును తవ్వి కొద్దిమేర పనులను చేసి పదిహేను రోజుల నుంచి పనులను నిలిపేశారు. ఎటువంటి హెచ్చరికబోర్డులు ఏర్పాటు చేయకుండా రోడ్డును తవ్వేసి నిర్లక్ష్యంగా వదిలివేశారు. దీంతో పిల్లలతో పాటు మహిళలు, ద్విచక్రవాహనదారులు రాత్రుళ్లు తవ్విన రోడ్డులో పడుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రమాదాల విషయాన్ని స్థానిక కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లేందుకు ఫోన్‌చేసిన లిఫ్ట్ చేయడం లేదని, ఇంటికి వెళ్లినా అందుబాటులో ఉండడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పద్మారావు కల్పించుకుని తొందరగా ప్యాచ్‌వర్క్ రోడ్డుపనులను పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

సగం పనులు చేసి వదిలివేయడంతో ప్రమాదకరంగా ఉన్న రోడ్డు

వీధి దీపాలు వెలగకపోవడంతో...

సంజీవ్‌పురంలో వీధి దీపాలు వెలగక ఈ రోడ్డులో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

శుక్రవారం రాత్రి కురిసిన భారీవర్షాలకు తవ్విన రోడ్డు గుంతల్లో వర్షపునీరు నిలిచిపోవడంతో ఎనిమిదిమంది వాహనదారులు ఆ గుంతల్లో పడ్డారని స్థానికులు తెలిపారు. రోడ్డు పనులు చేపట్టినప్పుడు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయవలసిన బాధ్యత అధికారులపై ఉందని, అధికారుల, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో రోడ్డుపనులు ముందుకు సాగడం లేదన్నారు. ప్రజల ప్రాణాలతో అధికారులు చెలగటం ఆడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

రెండు సంవత్సరాల నుంచి...

సంజీవ్ పురంలో రెండు సంవత్సరాల నుంచి గుంతలు పడిన రోడ్డుతో ఇబ్బందులు పడుతున్నాం. ఇటీవల మొదలు పెట్టిన ప్యాచ్‌వర్క్‌పనులను అధికారులు నిర్లక్ష్యంగా మధ్యలో ఆపివేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు తగిన చర్యలు తీసుకుని ప్యాచ్‌వర్క్ పనులను తొందరగా పూర్తి చేయాలి.

- నారాయణ, సంజీవ్‌పురం

వీధిదీపాలు వెలగక ప్రమాదాలు

సంజీవ్‌పురంలో వీధి దీపాలు వెలగకపోవటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ద్విచక్ర వాహనదారులతో పాటు పిల్లలు తవ్వినరోడ్డులో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రిళ్లు చీకటిగా ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి. ఇప్పటికైనా ప్యాచ్‌వర్క్ పనులను తొందరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

- ఉపేందర్, సంజీవ్‌పురం

అధికకారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు

సంజీవ్‌పురంలో అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయి. కేవలం రోడ్డు ప్యాచ్‌వర్క్ పనుల కోసం ఎనిమిది లక్షల రూపాయలు మంజూరైనా ఇప్పటికీ పనులు పూర్తి చేయకపోవడంలో అధికారుల లోపం స్పష్టంగా కనిపిస్తోంది. ప్యాచ్‌వర్క్ పనులు పూర్తి చేయకపోవడంతో బస్తీవాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుమీద కుప్పలు, కుప్పలుగా తవ్విన రోడ్డు మట్టి ఉండడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. సంజీవ్‌పురం రోడ్డు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతాం.

-మాయబ్రహ్మ నర్సింహ, సామాజిక కార్యకర్త

బోయిన్‌పల్లిలో నీట మునిగిన పలు ప్రాంతాలు

వాణి కాన్వెంట్ స్కూల్ రహదారి నీటమునిగిన దృశ్యం

బోయిన్‌పల్లి: ఆదివారం రాత్రి సోమవారం ఉదయం కురిసిన వర్షానికి బోయిన్‌పల్లిలోని పలు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీటమునిగాయి. 6వ వార్డు నుంచి ఓల్డ్ బోయిన్‌పల్లి, సీతారాంపురం, మర్రి రాంరెడ్డి కాలనీ, కల్యాణి టాకీస్, హస్మత్‌పేట్, భవానీనగర్‌లకు వెళ్ళే ప్రధాన రోడ్లన్నీ పూర్తిగా వర్షం నీటితో చెరువును తలపించాయి. ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన చెందిన వాహనదారులు ఎక్కడికక్కడే వాహనాలను నిలిపివేశారు. మల్లారెడ్డి గార్డెన్ ముందు ఉన్న ప్రధాన రహదారి వరదతో నిండుకుండలా ప్రవహించింది. బోర్డు సభ్యుడు పాండుయాదవ్ అధికారులను సిబ్బందిని రంగంలోకి దింపి సమస్యను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇబ్బందిగా ఉన్న ప్రాంతాలలో మ్యాన్‌హోల్స్ తెరిచి వర్షం నీరు సాఫీగా వెళ్ళేందుకు తగిన చర్యలు తీసుకున్నారు.

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

బోయిన్‌పల్లి: బోయిన్‌పల్లి కంటోన్మెంట్ 6వ వార్డు పరిధిలోని పుల్లారెడ్డి బంగ్లా ముందు ఉన్న హైదరాబాద్ స్వీట్ షాపు వద్ద మ్యాన్‌హోల్ కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. ఈ మూలమలుపు ఓల్డ్ బోయిన్‌పల్లి సీతారాంపురం, కల్యానిటాకీస్, సీఎంఆర్ స్కూల్, సెయింట్ పీటర్స్ స్కూల్, చైతన్యస్కూల్స్‌లతో పాటు పలుకాలనీలకు వెళ్ళే ప్రధాన రహదారి. ఈ దారిలో కొంతకాలంగా మ్యాన్‌హోల్ కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. గణపతి నిమజ్జనం కూడా ప్రారంభం కావడం, నాలుగురోజులుగా కురుస్తున్న వర్షపు నీరు ఈ గుంతలో నిలిచి మ్యాన్‌హోల్ కనబడకపోవడంతో వాహనదారులు ఇందులోపడి ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బోర్డు అధికారులు స్పందించి ఇక్కడ సమస్యను పరిష్కరించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

కుంగిపోయిన మ్యాన్‌హోల్

● సన్మానం

మారేడుపల్లి సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు రాజేశ్వర్‌వర్మకు అరుదైన గౌరవం లభించింది. హంపి (విజయనగరం) పీఠాధీశులు విద్యారణ్య వీరూపాక్ష భారతి మహాస్వామి రాజేశ్వర్‌శర్మను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. శాస్త్ర గ్రంథములను పరిశోధించి శ్రీ పత్యంగిర నిత్యార్చనమ్ అనే పేరుగల గ్రంథమును రచించినందుకు ఈ అవకాశం లభించిందన్నారు.

- మారేడుపల్లి

పేదకుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది: పద్మారావు

చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి పద్మారావు, కార్పొరేటర్లు

బౌద్ధనగర్: తెలంగాణలో ఉన్న పేదకుటుంబాలను టీఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి టి.పద్మారావు అన్నారు. సోమవారం నావాలగుండులోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నలభైమంది లబ్ధిదారులకు సుమారు 25లక్షల రూపాయల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ముషీరాబాద్, మారేడుపల్లి మండల తహసీల్దార్లు శైలజ, సుగుణలతో కలిసి ఆయన అందజేశారు. పేదకుటుంబంలో యువతుల వివాహం నిమిత్తం 75వేల రూపాయలను అందజేస్తున్నామని, వీటితో పేదకుటుంబాల జీవితాలలో వెలుగులు నింపుతాయన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కోసం నేరుగా మండల కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. బ్రోకర్లను ఆశ్రయించవద్దన్నారు. బ్రోకర్లు పేదవారిని మోసం చేసినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సామల హేమ, భార్గవి, ధనంజనగౌడ్, సరస్వతి, విజయకుమారి ఉన్నారు.

'శిథిలావస్థకు చేరిన ఇళ్లను ఖాళీ చేయండి'

ఇంటిలోపల పరిశీలిస్తున్న కార్పొరేటర్, డిప్యూటీ కమిషనర్

చిలకలగూడ: ఇటీవల భారీ వర్షాలు కురుస్తున్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలని, శిథిలావస్థకు చేరిన ఇళ్ల వెంటనే ఖాళీ చేయాలని మెట్టుగూడ డివిజన్ కార్పొరేటర్ పి.ఎన్.భార్గవి పేర్కొన్నారు. ఆదివారం అర్ధరాత్రి గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజేందర్‌తో కలిసి కార్పొరేటర్ డివిజన్‌లో విస్తృతంగా పర్యటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కూలడానికి సిద్ధంగా ఉన్న ఇళ్లలో నివశిస్తున్న వారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్ళాలన్నారు. లోతట్టు ప్రాంతాలవారు అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు.

మారేడుపల్లి సిండికేట్‌బ్యాంక్ కాలనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి పూజలు చేస్తున్న కాలనీ సభ్యులు మనోహరరావు, శివన్న, కృష్ణమోహన్, చంద్రశేఖర్, ఫన్‌స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు.

- మారేడుపల్లి

ప్రాణాంతకంగా... శిథిల భవనాలు

- కొరడా ఝుళిపిస్తున్న జీహెచ్ఎంసీ అధికారులు
- మూడు నెలల్లో 116 పురాతన భవనాల నేలమట్టం
- ఇరుకు గల్లీల్లోని శిథిల భవనాలకు తాళం

సికింద్రాబాద్: వర్షాకాలం అనగానే ఠక్కున గుర్తుకు వచ్చేవి... పురాతన భవనాలు. శిథిలావస్థకు చేరుకుని, ఏ క్షణంలో కూలిపోతాయో తెలియని భవనాలంటే ప్రతి ఒక్కరూ జడుసుకోవలసిందే. ముఖ్యంగా... వానా కాలంలో రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్లేటప్పుడు, పరిసరాల్లో పురాతన భవనాలను చూసి, గుండెలను అరచేతిలో పెట్టుకోవలసిన పరిస్థితి. జంటనగరాల్లోని ఇతర ప్రాంతాలలో మాదిరిగా సికింద్రాబాద్‌లో కూడా పురాతన భవనాలు ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయి. ఏ నిమిషాన ఏ భవనం కూలుతుందో, ఎందరి ప్రాణాలను బలి తీసుకుంటుందోన్న బెంగ అటు అధికారుల్లోనూ ఉంది. దీనికి తగ్గట్టుగానే గతంలో సిటీలైట్ హోటల్, నాన్‌కింగ్ రెస్టారెంట్‌లోని కొంత భాగం, తదితర భవనాలు కూలిపోయి పలువురి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పురాతన భవనాల అంశాన్ని సీరియ్‌సగా తీసుకుంది. పురాతన భవనాల్లో నివసిస్తున్న వారితోపాటు దారిన వెళ్లే వారి ప్రాణాలు పోతున్నందున, వీటిని నేలమట్టం చేయాలని వర్షాకాలం ముందే రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జీహెచ్ఎంసీ యంత్రాంగాన్ని ఆదేశించారు. దాంతో జీహెచ్ఎంసీ అధికారులు మ రోసారి పురాతన భవనాల ఫైలు బూజు దులిపారు. జీహెచ్ఎంసీ సికిం ద్రాబాద్ సర్కిల్ పరిధిలో గతంలో జారీ చేసిన నోటీ సులను అధికారులు పరిశీలించారు. తా జాగా మరోసారి శిథిల భవనాల్లో నివసిస్తున్న వారికి నోటీసులు జారీ చేశారు. వెంటనే భవనాలను ఖాళీ చేయాలని, లేకపోతే కూల్చివేస్తామని హెచ్చరించారు. చాలా మంది కోర్టును ఆశ్రయించారు. దాంతో కోర్టుల్లో కేసులను వెకేట్ చేయించడంపై కసరత్తు ప్రారంభించారు. కొన్నింటిలో విజయం సాధించారు. వాటితోపాటు కోర్టు కేసులు లేని పురాతన భవనాలను నేలమట్టం చేయడం ప్రారంభించారు. మే 28వ తేదీ నుంచి ఆదివారం వరకు మొత్తం 116 శిథిల భవనాలను కూల్చివేశారు.

మోండా మార్కెట్ డివిజన్‌లో పురాతన ఇంటికి తాళం వేస్తున్న అధికారులు

ముఖ్యంగా మూడు, నాలుగు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడం, ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో... పురాతన భవనాలపై ప్రత్యేక దృష్టి సారించారు. జీహెచ్ఎంసీ ఉత్తర మండల కమిషనర్ శంకరయ్య పర్యవేక్షణలో సికింద్రాబాద్, బేగంపేట్ సర్కిళ్ల ఉపకమిషనర్లు కె.రవికుమార్, శైలజల ఆధ్వర్యంలో టౌన్‌ప్లానింగ్ ఏసీపీ రాజేందర్ తదితర సిబ్బంది ప్రధాన, సర్వీసు రోడ్లపై ఉన్న వాటిని నేలమట్టం చేస్తున్నారు. ఇరుకు గల్లీల్లో ఉన్న భవనాలకు తాళాలు వేస్తున్నారు. కూల్చివేయడానికి వాహనాలు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో ఇరుకు గల్లీల్లోని భవనాలను ఖాళీ చేయించి, వాటికి తాళం వేస్తున్నారు. సమయం చూసి, వాటిని కూల్చివేయాలని నిర్ణయించారు. ఈలోపు.... అవి కూలిపోకుండా, దారిన వెళ్లే వారి ప్రాణాలు పోకుండా ఉండడానికి కర్రలు, ఇనుప కడ్డీలు ఏర్పాటు చేస్తున్నారు.

పురాతన ఇంటికి నోటీసు అతికిస్తున్న జీహెచ్ఎంసీ ఉద్యోగి

ప్రాణం కన్నా ఆస్తి మిన్న కాదు

మనిషి ప్రాణం కన్న ఆస్తి మిన్న కాదన్న సత్యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. శిథిల భవనాలను కూల్చివేయాలని, ప్రాణ నష్టం జరగకుండా చూడాలని జీహెచ్ఎంసీ కమిషనర్ డాక్టర్ జనార్ధన్‌రెడ్డి నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయి. దాంతో ఉత్తర మండల కమిషనర్ శంకరయ్య పర్యవేక్షణలో సికింద్రాబాద్, బేగంపేట్ సర్కిళ్ల పరిధుల్లోని శిథిల భవనాల కూల్చివేత పనులు ముమ్మరంగా చేపడుతున్నాము. లష్కర్ మంత్రులు తీగుళ్ల పద్మారావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లతోపాటు అన్ని డివిజన్ల కార్పొరేటర్లు ఈ విషయమై జీహెచ్ఎంసీకి పూర్తి సహకారాన్ని అందిస్తున్నారు. ప్రజలు కూడా పరిస్థితిని అర్థం చేసుకోవాలి. శిథిలావస్థకు చేరుకున్న భవనాలను ఖాళీ చేయాలి. వారు సొంతంగా నేలమట్టం చేసుకున్నా ఫర్వాలేదు. కూల్చివేత బాధ్యతలను మాకు అప్పగించినా ఫర్వాలేదు. గత మూడు నెలల్లో 116 పురాతన భవనాలను నేలమట్టం చేయగలిగాం. 10 భవనాలకు తాళం వేశాం. 35 భవనాల యజమానులు మరమ్మతులు చేసుకుంటున్నారు. మరో 160 పురాతన భవనాల మిగిలి ఉన్నాయి.

- రవికుమార్, సికింద్రాబాద్ సర్కిల్ ఉపకమిషనర్

దోమల నివారణపై అవగాహన

దోమల నివారణపై అవగాహన కల్పిస్తున్న ఎంటమాలజీ సిబ్బంది, అధ్యాపకులు

చిలకలగూడ: దోమలతో వ్యాధులు ప్రబలే అవకాశముందని, వర్షాకాలంలో జాగ్రత్తగా ఉండాలని ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్ ఎర్రం శ్రీనివాస్ పేర్కొన్నారు. మెట్టుగూడ అప్సా కేంద్రంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం దోమల నివారణపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ రూపొందించిన మస్కిటో యాప్‌ను యువతీ యువకుల మొబైల్ ఫోన్లలో డౌన్‌లోడ్ చేయించారు. దోమల గురించి అడిగిన 16 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంటమాలజీ సిబ్బంది యు.అరవింద్, తన్వీర్ అహ్మద్, అప్సా కేంద్రం మేనేజర్ వి.క్రాంతికిషోర్, అధ్యాపకులు నీలకంఠ మహదేవ్, కవిత, రంజితరెడ్డి, వేణు, బి.నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు వ్యాక్సిన్

చిన్నారులకు తట్టు(మిజిల్స్), పొంగు(రుబెల్లా) నివారణ కోసం వాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు తార్నాక కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి హరి సూచించారు. సోమవారం తార్నాక డివిజన్‌లోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో వాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, స్కూలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తుకారాంగేట్‌లోని సరస్వతి విద్యాలం స్కూలులో రుబెల్లా వ్యాక్సిన్ వేస్తున్న అడ్డగుట్ట ఆరోగ్యకేంద్రం వైద్యులు. కార్యక్రమంలో పాల్గొన్న స్కూలు ప్రన్సిపాల్ తానీషా, వైద్యసిబ్బంది, తదితరులు ఉన్నారు.

- అడ్డగుట్ట/ఉప్పల్

లవకుశ నాటిక ప్రదర్శన

బోయినపల్లిలోని సాయిపద్మజా ఎవెన్యూ కాలనీలో ఏర్పాటు చేసిన మండపం వద్ద చిన్నారులు లవకుశ నాటికను ప్రదర్శించారు. ఈ నాటిక పలువురిని ఆకర్షించింది. నాటికలో పాల్గొన్న చిన్నారులను స్థానికులు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాలనీవాసులు అనసూర్య, పద్మ, మమత, మంజుల, శైలజ, సుహాసిని, తదితరులు పాల్గొన్నారు.

- బోయిన్‌పల్లి

బైక్ ఢీకొని ప్రైవేటు ఉద్యోగి దుర్మరణం

రోడ్డు దాటుతుండగా ఘటన

బోయినపల్లి: రోడ్డుదాటుతున్న వ్యక్తిని వేగంగా వచ్చిన బైక్ ఢీకొనడంతో పాదచారి అక్కడికక్కడే మరణించాడు. బోయినపల్లి తవాయిపురంలో నివాసముంటున్న ఆర్.వి.అశోక్(45) ప్రైవేటు ఉద్యోగి. విధులు ముగించుకుని సోమవారం రాత్రి ఇంటికి వెళ్తున్నాడు. సత్యం వైన్స్ సమీపంలో రోడ్డు దాటేందుకు ప్రయత్నిస్తుండగా అదే సమయంలో అతివేగంగా వచ్చిన బైక్ అశోక్‌ను ఢీకొట్టింది. తలకు బలమైన గాయాలు కావడంతో అతడు ఘటనా స్థలంలోనే మరణించాడు. బైక్ నడుపుతున్న గంగాధర్‌ను స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్‌రెడ్డి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మరణించిన అశోక్

శారీస్ మేళా

మారేడుపల్లి సిండికేట్ బ్యాంక్ కాలనీలో సోమవారం శ్రీ మహాలక్ష్మి శారీస్ మేళాను సికింద్రాబాద్ తాడ్‌బంద్ హనుమాన్ ఆలయ ధర్మకర్త క్యాసా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. కంపెనీ అవుట్‌లెట్ ధరలకే వినియోగదారులకు అందుబాటులో ఉంచామని, ఈ డిస్కౌంట్ మరో వారంరోజులపాటు ఉంటుందని నిర్వాహకులు విజయ్‌కుమార్ తెలిపారు.

- మారేడుపల్లి

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
అంజయ్య : 99859 21364
డి.వి.అశోక్ : 99859 21365

ఆలుగడ్డబావిలో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న మెట్టుగూడ కార్పొరేటర్ పి.ఎన్.భార్గవి, తదితరులు.

- చిలకలగూడ

నార్త్‌జోన్ పరిధిలో 2,185 మండపాలు

నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు : డీసీపీ సుమతి

అడ్డగుట్ట: నార్త్‌జోన్ పరిధిలో 2,185 మండపాలు ఉన్నాయని, ఆయా ప్రాంతాల్లో ఎలాంటి గొడవలు జరుగకుండా ప్రత్యేక అదనపు బలగాలను రప్పించామని నార్త్‌జోన్ డీసీపీ సుమతి చెప్పారు. సోమవారం ఆమె ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు. వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే సమయంలో పోలీసులు నిబంధనలు పాటించాన్నారు. క్రమపద్ధతిలో ట్యాంక్‌బండ్‌కు తీసుకెళ్లేందుకు మండపాల నిర్వాహాకులు బాధ్యత వహించాలని తెలిపారు. ఈ జోన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్టేషన్లలో అదనంగా పోలీసుల్ని రప్పించామని తెలిపారు. గతేడాది కంటే తక్కువగా మండపాలు ఉండడం వల్ల ప్రశాంత వాతవరణంలో నిమజ్జనాలు చేసే విధంగా పోలీసులు కూడా శ్రమించి పని చేస్తున్నారు.

నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకోవాలి: సీఐ

గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా వైభవంగా జరుపుకోవాలని తుకారాం గేట్ పోలీస్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ చెప్పారు. తుకారాంగేట్ పోలీస్టేషన్ పరిధిలో తుకారాంగేట్, సాయినగర్, అడ్డగుట్ట, వెంకట్‌నగర్, బుద్ధానగర్, ఈస్ట్ మారేడుపల్లి, లోహియనగర్, ఇందిరాలక్ష్మీనగర్ వంటి ప్రాంతాల్లో 210 మండపాలు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రతా ఏర్పాట్లు చేశామని, 24గంటలు పోలీసు సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తారనిన్నారు. ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లు, ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్లు, ఆరుగురు కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు 16మంది తొలి విడుతలో సిబ్బంది బందోబస్తులో ఉన్నారని, బక్రీద్ పండుగ సమయంలో అదనంగా మరో పోలీస్ బృందం అడ్డగుట్టకు చేరుకుంటుందన్నారు. ఒక్కొక్క ఎస్సైకి మూడు క్లస్టర్లలో పనిచేస్తూ 210 మండపాలకు సంబంధించి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటారని అన్నారు. తుకారాంగేట్ పోలీసులు మండపాల నిర్వాహాకులతో వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు పోలీసులు ఇచ్చే సందేశాన్ని పరిశీలించుకోవాల్సిన బాధ్యత మండపాల నిర్వాహకులకు ఉందని పోలీసులు చెబుతున్నారు. నిమజ్జనం చేసే సమయంలో పోలీసులు సూచించిన మేరకే నిబంధనలు పాటించాలని, ఎలాంటి గొడవలు జరగకుండా పూర్తి స్థాయిలో భద్రత కల్పిస్తున్నామని సీఐ రమేష్ చెప్పారు.

నార్త్‌జోన్ పరిధిలో ఉన్న మండపాలు

పోలీస్టేషన్ పేరు	గణేశ్ మండపాలు
1) గోపాలపురం	067
2) చిలకలగూడ	435
3) లాలాగూడ	135
4) తుకారాంగేట్	204
5) మహంకాళి	137
6) కార్ఖానా	103
7) మార్కెట్	124
8) మారేడుపల్లి	164
9) బేగంపేట్	352
10) బోయిన్‌పల్లి	258
11) తిరుమలగిరి	106
12) బొల్లారం	100

నార్త్‌జోన్‌లో 2,185 మండపాలు ఉన్నాయి. తొమ్మిది రోజు దాదాపు 80 శాతం విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు

వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు

వినాయక చవితి నవరాత్రోత్సవాలు లష్కర్‌లో వైభవంగా జరుగుతున్నాయి. కాలనీలు, బస్తీల్లో ఆకర్షణీయమైన మండపాల్లో కొలువుదీరిన గణనాథులు... ఆబాల గోపాలం పూజలు అందుకుంటున్నారు. గణపతి బొప్పా మోరియా, మాఖన్ లడ్డూ చోరియా... అంటూ గణేషుని స్తుతిస్తూ, ఆటపాటలతో భక్తిప్రవృత్తులను చాటుకుంటున్నారు. భిన్న పరిమాణాలు, విభిన్న ఆకృతులలో కొలువుదీరిన గణనాథులను చూసి తరించేందుకు భక్తులు మండపాల వద్ద బారులు తీరుతున్నారు.

- సికింద్రాబాద్ జోన్ బృందం

రెండో వార్డులో గణేషునికి పూజలు చేస్తున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు సాద కేశవరెడ్డి

కంటోన్మెంట్ వర్క్‌షాప్‌లో గణనాధునికి పూజలు చేస్తున్న బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎస్.వి.ఆర్.చంద్రశేఖర్, తదితరులు

జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో గణేషునికి పూజలు చేస్తున్న ఉపకమిషనర్ రవికుమార్ తదితరులు

బొల్లారం టీఆర్‌టీ క్వార్టర్స్‌లో గణేశ్ మండపంలో పూజలు నిర్వహిస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జైప్రకాష్

సీతాఫల్‌మండి టీఆర్‌టీ కాలనీలో జూనియర్ మనోరంజన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ వినాయకుడు

యువసేన ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకున్న మంత్రి పద్మారావు, కార్పొరేటర్లు సామల హేమ, భార్గవి, ధనంజనగౌడ్

సంచారపురికాలనీలోని మహాగణపతిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సాయన్న, బోర్డు సభ్యుడు మహేశ్వర్‌రెడ్డి

చిలకలగూడ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన మండపంలో పూజలు చేస్తున్న టీడీపీ సీతాఫల్‌మండి అధ్యక్షుడు జీవీ కృష్ణ, కార్యదర్శి సాయియాదవ్

మాణికేశ్వర్‌నగర్‌లోలో వినాయక మండపంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ సరస్వతి, టీఆర్ఎస్ గ్రేటర్ యువజన అధ్యక్షుడు హరి

హలో.. ఆంధ్రజ్యోతి Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, సంబంధిత చిత్రాలు, సమాచారాన్ని వాట్సప్ ద్వారా పంపాలన్నా ఆంధ్రజ్యోతి ప్రతినిధిని ఈ కింది సెల్ నెంబర్లలో సంప్రదించండి

మియాపూర్: 9885619096
మాదాపూర్: 9703663744
రాయదుర్గం: 9246394121
శేరిలింగంపల్లి: 9989299155
చందానగర్: 8498809082
ఖైల్‌కాలనీ: 9348999990
ఐడీఏబొల్లారం: 9550604756
హైదర్‌నగర్: 9985400078
గచ్చిబౌలి: 9949848421,
వివేకానందనగర్: 9390881116

పనుల్లో జాప్యం.. జనం పాలిట శాపం..

అధికారుల అశ్రద్ధతో పూర్తికాని డ్రైనేజీ పనులు.. మురుగుతో ఇబ్బందులు పడుతున్న గౌతమీనగర్ వాసులు

అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ

పైకప్పులు లేక ప్రమాదకరంగా మారిన మ్యాన్ హోల్స్

చందానగర్: చందానగర్‌సర్కిల్-21 ఇంజనీరింగ్ అధికారులు. అధికారుల నిర్లక్ష్యం, అనాలోచిత ప్రణాళిక వల్ల నెల రోజుల్లో పూర్తి కావాల్సిన అభివృద్ధి పనులు ఐదు నెలలైనా కాకపోవడంతో కాలనీ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. చందానగర్ డివిజన్ గౌతమీనగర్ కాలనీలో గత 20 సంవత్సరాల క్రితం నిర్మించిన ఓపెన్ డ్రైనేజీ శిథిలమవడంతో పునర్‌నిర్మాణ పనులకోసం జీహెచ్ఎంసీ రూ.10లక్షలు మంజురు చేసింది. ప్రస్తుతం ఉన్న ఓపెన్ డ్రైనేజీలో నుంచి విజయరాఘవ అపార్ట్‌మెంట్ రోడ్డు వరకు పైప్‌లైన్ వేయాలని, ఈ డ్రైనేజీకి నాలుగు అంతర్గత డ్రైనేజీలను కూడా నిర్మించి అనుసంధానం చేయాలని అధికారులు నిర్ణయించారు. మే నెలలో నిర్మాణ పనులను ప్రారంభించారు. నేటికీ పూర్తి కాకపోవడంతో నానా అవస్థలకు గురవుతున్నామని కాలనీవాసుల అధికారుల తీరుపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాత ఓపెన్ డ్రైనేజీని తవ్వి పైకప్పు వేశారు. ఏడు చోట్ల మ్యాన్‌హోల్స్ నిర్మించి వాటిపై మూతలు అమర్చలేదు. రెండు చోట్ల అంతర్గత రహదారులను అస్తవ్యస్థంగా కూల్చివేశారు. దీంతో రాకపోకల సమయంలో ప్రమాదలకు గురవుతున్నామని స్థానికులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైప్‌లైన్ నిర్మాణ పనులు పూరైనా మురుగునీరు సాఫీగా వెళ్లడంలేదు. ప్రస్తుతం నిర్మించిన పై కప్పులు దిగువగా ఉండడంతో మురుగనీరు వెళ్లడంలేదు. నాలా వరకు నూతనంగా పైప్‌లను నిర్మిస్తే తప్పా సమస్య పరిష్కారం కాదని కాలనీవాసులు అంటున్నారు. ఇప్పటికెనా అధికారులు స్పందించి గంగారం చెరువు నుంచి వచ్చే నాలా వరకు పైపులైన్‌ను నిర్మించాలని కోరుతున్నారు.

ప్రజా ధనం వృథా..

అధికారుల అనాలోచిత ప్రణాళితో ప్రజా ధనం వృధా అవుతోంది. మురుగునీరు సాఫీగా వెళ్లేందుకు సరైన ప్రణాళిక లేకపోవడంతోనే సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. ఆరు నెలల నుంచి డ్రేనేజీ సమస్యను పరిష్కారించాలని కార్యాలయాల చుట్టూ కాలనీవాసులు తిరిగినా సమస్య తీరలేదు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలి.

- మహ్మద్ ఖాజా, కాలనీవాసి

సమస్యను పరిష్కరిస్తాం ..

గౌతమీనగర్‌లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నది వాస్తవమే. ప్రస్తుతం నిర్మించిన పైపులైన్లను గంగారం చెరువునుంచి వచ్చే నాలా వరకు నిర్మిస్తే సమస్య పరిష్కారం అవుతుంది. ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేస్తాం.

- మణిపాల్, సర్కిల్-21 డీఈఈ

దుర్వాసనతో భరించలేకపోతున్నాం...

పైప్పులు వేసి కొన్ని చోట్ల మ్యాన్‌హోల్స్ నిర్మించారు. మ్యాన్‌హోల్స్‌కు పైకప్పులు అమర్చలేదు. దీంతో ప్రమాదకరంగా మారడమే కాకుండా తీవ్ర దుర్వాసన వస్తోంది. దీంతో చిన్నారులు, వృద్ధులు అనారోగ్యాలకు గురవుతున్నారు. ఇటీవల ముగ్గురు చిన్నారులు ఆస్పత్రి పాలయ్యారు. ఇప్పటికైనా మిగిలిన పనులను త్వరితగతిన పూర్తిచేసి సమస్యను పరిష్కరించాలి.

- పెంచలయ్య, కాలనీ వాసి

జ్యోతి వారధి

విద్యుత్ సమస్య ఉందా ?

'ఆంధ్రజ్యోతి' దృష్టికి తీసుకురండి

మీ ప్రాంతంలో విద్యుత్ సమస్యలు ఉన్నాయా అయితే మీ మస్యలు ఆంధ్రజ్యోతికి తెలపండి.. అధిక బిల్లులు లో,హై ఓల్టేజ్ ఉందా కొత్త మీటర్ల మంజూరులో జాప్యం? విద్యుత్ సరఫరాలో అంతర్యాయం? ఇంకా మీ ప్రాంతంలో విద్యుత్ సరఫరా కోసం స్తంభాలు వేశారా? విద్యుత్ వృధా అవుతోం.. వంటి విద్యుత్ సమస్యలు ఉంటే ఆంధ్రజ్యోతి దృష్టికి మీ పేరు, ప్రాంతం, అక్కడి సమస్యల గురించి చెప్పండి. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తాం -రాయదుర్గం

ఫోన్ చేయాల్సింది ఈ ప్రాంతాల వారు..

రాయదుర్గం, ఖాజాగూడ, నానక్‌రాంగూడ, గచ్చిబౌలి, టెలికాంనగర్, మధురానగర్, జీపీఆర్‌ఏక్వార్టర్స్, గౌలిదొడ్డి, గోపన్‌పల్లి, జర్నలిస్టు కాలనీ, ఎన్‌టీఆర్‌నగర్, తాజ్‌నగర్, నలగండ్ల హుడాకాలనీ, నలగండ్ల గ్రామం, తారాగనర్, లింగంపల్లి, గోపీనగర్, నెహ్రూనగర్, గుల్‌మొహర్‌కాలనీ, నేతాజీనగర్, సుదర్శన్‌నగర్, అంజయ్యనగర్, మసీదుబండ, సిద్ధిక్‌నగర్, కొండాపూర్, శ్రీరానగర్, కేమ్‌లేట్ లేఔట్, ఇందిరానగర్, చందానగర్, హుడాకాలనీ, ఆర్టీసీ కాలనీ, హఫీజ్‌పేట్, మియాపూర్, దీప్తిశ్రీనగర్, ఏపీహెచ్‌బీ కాలనీ, వినాక్‌నగర్, లక్ష్మీఎన్‌క్లేవ్, కొత్తగూడ, ప్రశాంత్‌నగర్, గోపాల్‌రెడ్డి నగర్, భిక్షపతినగర్, జూబ్లీఎన్‌క్లేవ్, మార్తాండనగర్, రాఘవేంద్రకాలనీ

తేదీ: ఈ నెల 29, 30, 31 (మంగళ, బుధ, గురువారం)
సమయం: ఉ. 8 నుంచి మ. 10 గంటల వరకు
సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు
ఫోన్, చేయాల్సిన నెం: 92463 94121
email: slpzone99@gmail.com

లోకల్ గైడ్

localguide

నల్లగండ్ల మార్కెట్‌లో కూరగాయల ధరలు

శేరిలింగంపల్లి: (కిలో రూపాయాల్లో) టమాట 45, వంకాయ 30, బెండకాయలు 40, బీరకాయ 30, క్యాబేజీ 15, క్యారెట్ 35, దొండకాయలు 38, చిక్కుడు కాయలు 50, గోరుచిక్కుడు 40, ఆలుగడ్డ 23, దోసకాయ 25, చామగడ్డలు 40, క్యాప్సికం 40, బీన్స్ 50, కాకర 45, ఉల్లిగడ్డ 30, పచ్చిమిర్చి 50, కీరా 30, సొరకాయ(ఒకటి) 20, పాలకూర 10కి4కట్టలు, కొత్తిమీర 20కి 4కట్టలు, మెంతికూర 10కి 4కట్టలు, తోటకూర 10కి 4, గోంగూర 10కి 4కట్టలు, ములక్కాయలు 20కి 5.

బుధవారం సంతలు

మాదాపూర్: గుట్టలబేగంపేట్‌లోని కావూరిహిల్స్ ఫేజ్-2లో సంత
రాయదుర్గం: ఖాజాగూడలో సంత
మియాపూర్: మియాపూర్ బొల్లారం ఎక్స్‌రోడ్డు ఖాళీప్రదేశంలో సంత.
చందానగర్: గౌతమీనగర్ మున్సిపల్‌పార్కు, జవహార్‌నగర్ కాలనీ శ్రీదేవి థియేటర్‌ముందు రహదారి పొడవున సంత.

ఆధ్యాత్మికం

ఐడీఏబొల్లారం:హనుమాన్‌దేవాలయం,బాలాజీదేవాలయాల్లో ఉ.6-మ.12గంటలవరకు, సా.4-8గంటల వరకు పూజలు.
మాదాపూర్: గుట్టలబేగంపేట, సాయినగర్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయాలు, సాయినగర్‌లోని దుర్గమాత దేవాలయంలో.
మియాపూర్: మియాపూర్, ప్రశాంత్‌నగర్, ఓల్డ్‌హాఫీజ్‌పేట, మార్తాండ్ నగర్, దీప్తిశ్రీనగర్ ధర్మపురి క్షేత్రం, గోక్కుల్‌ప్లాట్స్ ఆంజనేయస్వామి ఇలయాల్లో పూజలు
చందానగర్: గంగారం, చందానగర్ ఆంజనేయస్వామిఆలయాలు, రెడ్డి కాలనీ రామాలయంలో ఉ.5.30-8.30గంటల వరకు పూజలు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పొదుపు సంఘాల సమాఖ్య సభ్యులతో డీసీ మమత

సమాఖ్య సభ్యులతో మాట్లాడుతున్న డీసీ మమత

శేరిలింగంపల్లి: పొదుపు సంఘాల మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని వృద్ధిలోకి రావాలని శేరిలింగంపల్లి సర్కిల్-20 ఉపకమిషనర్ మమత మహిళా సంఘాల సభ్యులకు పిలుపునిచ్చారు. సోమవారం సర్కిల్ కార్యాలయం టౌన్ లెవల్ ఫెడరేషన్ (సమాఖ్య) సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో సుమారు 1600 పొదుపు సంఘాలు కొనసాగుతున్నాయని.. వీటి సంఖ్యను మరింత పెంచాలని సమాఖ్య సభ్యులకు సూచించారు. కొత్తగా ఏర్పాటు చేసే సంఘ సభ్యుల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారికి క్లుప్తంగా చెప్పి సంఘాలను ఏర్పాటు చేయాలని సూచించారు. సంఘాలు ఏర్పాటు చేసుకుంటే వారికి లాభనష్టాలు, ప్రభుత్వ పరంగా వారికి వచ్చే పథకాల గురించి వివరించాలన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటు పరిసర ప్రాంతాలపై వారికి పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని, పరిసర ప్రాంతాల పరిశుభ్రత, అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏ సమస్యలున్నా వెంటనే అధికారుల దృష్టికి తీసుకువచ్చేవిధంగా సభ్యులను చైతన్య వంతులను చేయాలని పేర్కొన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో వ్యాపించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సభ్యులకు సూచించారు. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన దీపం పథకాన్ని మహిళ సంఘాలు ఉపయోగించుకోవాలని.. అవసరమైన వారు కొత్తగా గ్యాస్‌కనెక్షన్ తీసుకోవచ్చని ఆమె సూచించారు. గ్యాస్ కనెక్షన్ లేనివారు ప్రాజెక్టు అధికారిని కలిసి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.

కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి గీత, ఏఎంహెచ్‌వో బిందుభార్గవి, సమాఖ్య సభ్యులు వీణా, కల్పన, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూలో నేటి నుంచి జాతీయ సదస్సు

సెంట్రల్‌యూనివర్సిటీ: హైదరాబాద్ సెంట్రల్‌యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ ఆడిటోరియంలో ఈనెల 29, 30 తేదీల్లో సెంటర్ ఫర్ ఇన్నోవేషన్స్ ఇన్ పబ్లిక్ సిస్టమ్స్ (సీఐపీఎస్) (హైదరాబాద్), హెచ్‌సీయూ, ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సదస్సు జరగనుంది. 'రీవిజిటింగ్ ట్రైబుల్ పోలిసిస్, రీసెర్చి అండ్ ఇన్నోవేషన్స్'పై జరిగే ఈజాతీయ సదస్సు ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ ప్రభుత్వం సోషల్ వెల్ఫేర్ అండ్ ట్రైబుల్ వెల్ఫేర్ మంత్రి నక్కా ఆనంద్‌బాబు హాజరువుతారని సదస్సు కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ బీవీ శర్మ సోమవారం విలేఖరులకు తెలిపారు. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగ్, రిటైర్డు ఐఏఎస్ అధికారి డాక్టర్ నివేదిత పి. హరాన్, ఏపీ ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ స్పెషల్ కమిషనర్ డాక్టర్ ఎం. పద్మ ప్రారంభ సభకు అతిథులుగా హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. వీసీ అప్పారావు అధ్యక్షత వహిస్తాని.. 30వతేదీన జరిగే ముగింపు కార్యక్రమానికి ఐఏఎస్ అధికారి కె. పద్మనాభయ్య, ఏపీ ప్రభుత్వ ట్రైబుల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ రామ్‌ప్రకాష్ సిసోడియా, హెచ్‌సీయూ స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ పి. వెంకట్రావ్ హాజరవుతారని వివరించారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 75 మందికి జైలు

మియాపూర్: కూకట్‌పల్లి 9వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు పరిధిలో వివిధ ప్రాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వ్యక్తులకు కూకట్‌పల్లి 9వ మెట్రోపాలిటన్ కోర్టు న్యాయమూర్తి దుర్గాప్రసాద్ జైలు శిక్ష ఖరారు చేశారు. 34మందికి రెండురోజులు, 16మందికి మూడు రోజులు, 8మందికి నాలుగు రోజులు, నలుగురికి ఆరు రోజులు, ఇద్దరికి ఏడు రోజులు, ఒకరికి 8రోజులు, మరో ఇద్దరికి 10రోజులు జైలు శిక్షలను ఖరారుచేశారు.

ఆందోళనలో 'ఎన్‌క్లేవ్' వాసులు

గోడ కూలిన సెల్లార్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే, సీపీ, కార్పొరేటర్, తహసీల్దార్

మియాపూర్: గత మూడు రోజుల నుంచి కురిసిన వర్ష బీభత్సంతో ఇంకా లోతట్టు ప్రాంతవాసులు కోలుకోలేదు. అపార్ట్‌మెంట్ సెల్లార్లలోకి వచ్చిన నీరు బయటకు తీసివేయడానికి అపార్ట్‌మెంట్ వాసులు నానాయాతన పడుతున్నారు. రోడ్లపై నిలిచిన వరద నీరు గుంతల్లోనే ఉండడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది.

దీప్తిశ్రీ నగర్‌లోని హేమదుర్గా ఎస్టేట్, శ్రీకృష్ణదేవ రాయకాలనీ, సీబీఆర్‌ఎస్టేట్, దుర్గాఎస్టేట్ ప్రాంతాల్లో పరిస్థితి ఇంకా మారలేదు. వరదనీరు అక్కడే ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదిలావుండగా మదీనాగూడలో సెల్లార్ నిర్మాణం గోడ కూలిన ఘటనలో సత్యనారాయణ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌కు ప్రమాదం పొంచివుండటంతో మూడు రోజుల క్రితమే 60ప్లాట్లకు చెందిన కుటుంబ సభ్యులను ఖాళీ చేయించారు. ఎప్పుడేం జరుగుతుందోనని అక్కడ పోలీసులు పికెట్ ఏర్పాటు చేశారు.

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ నవతారెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు బొబ్బ నవతారెడ్డి, శేరిలింగంపల్లి తహసీల్దార్ తిరుపతిరావు, సైబరాబాద్ కమిషనర్ సందీప్‌శాండిల్యా, ఏసీపీ రవికుమార్, ఇన్‌స్పెక్టర్ హరిశ్చంద్రారెడ్డి సెల్లార్ వద్ద గోడ కూలిన ప్రాంతంలో మట్టినింపే పనులను పరిశీలించారు. తగుజాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

బాధిత అపార్ట్‌మెంట్‌వాసులు ఎప్పుడు ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఆదర్శనగర్ నుంచి గంగారంకు వెళ్లే నాలాను ఉషోదయ సిగ్నేచర్ వద్ద నాలాను దారిమళ్లించడానికి ప్రయత్నించిన అధికారులను స్థానికులు అడ్డుకుని పనులు నిలిపివేయించారు.

గోడ కూలిన ప్రాంతాన్ని.. సెల్లార్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ.. కార్పొరేటర్ నవతారెడ్డి

నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇచ్చిన

అధికారులను సస్పెండ్ చేయాలి

బాధితులకు భరోసా ఇవ్వాలి: కార్పొరేటర్ నవతారెడ్డి

ప్రహరీ కూలడంతో ముప్పు పొంచి ఉన్న సత్యనారాయణ ఎన్‌క్లేవ్

మియాపూర్: నాలాను దారి మళ్లించి భారీ నిర్మాణం చేపట్టడం ద్వారా లోతట్టు ప్రాంతాలు వరదనీటితో మునిగిపోతాయని రాష్ట్ర మంత్రికి, జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులకు, కలెక్టర్‌కు, ఎమ్మెల్యేకు, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించక పోవడంతోనే నేడు అపార్ట్‌మెంట్ ప్రమాదానికి సెల్లార్ తవ్వకం కారణమైందని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ నవతారెడ్డి తెలిపారు.

నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ నిర్మాణం చేపట్టిన బిల్డర్‌పై కేసులు నమోదు చేయాలని.. సత్యనారాయణ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్ బాధితులకు న్యాయం చేయాలని కార్పొరేటర్ అపార్ట్‌మెంట్‌వాసులతో కలిసి సోమవారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. మదీనగూడ జాతీయ రహదారి పక్కన ఉన్న నాలాను మళ్లించి నిబంధనలు ఉల్లంఘించి సెల్లార్ తవ్వడంవల్లే ప్రహరీ కూలిపోయిందన్నారు. దీంతో పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ కూడా ప్రమాదంలో పడిందని అధికారులు తేల్చిచెప్పడంతో మూడు రోజులుగా 60 కుటుంబాలు ప్లాట్లు ఖాళీ చేసి బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో గడపాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నాలాలు ఆక్రమించి భవంతులు కట్టి వరదముంపునకు కారణమైన బిల్డర్లపై కూడా కేసులు నమోదు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇచ్చిన అప్పటి అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

మాకు న్యాయం చేయండి: అపార్ట్‌మెంట్ వాసులు

నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ తవ్వి అపార్ట్‌మెంట్ ప్రమాదానికి కారణమైన బిల్డర్‌పై చర్యలు తీసుకోవాలని తమకు శాశ్వత పరిష్కారం చూపాలని సత్యనారాయణ ఎన్‌క్లేవ్‌కు చెందిన సంక్షేమ సంఘం అధ్యక్షురాలు ఇందిరాదేవి, ప్లాట్‌ఓనర్స్ వెంకటేశ్వరరావు, నర్సిమియా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాలాను మూసివేసి సెల్లార్ తవ్వడం వల్ల వరదనీరు సెల్లార్‌లోకి వచ్చి తమ అపార్ట్‌మెంట్‌కు అనుకుని ఉన్న గోడ కూలడంతో పాటు అపార్ట్‌మెంట్‌కు కూడా ముప్పు పొంచి ఉందని.. దీనికి కారణమైన బిల్డర్, అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే తమ అపార్ట్‌మెంట్ స్థలాన్ని పరీక్షించి భవిష్యత్‌లో అపార్ట్‌మెంట్‌కు ఎటువంటి ప్రమాదం లేదని నిపుణులతో పరిశీలించి భరోసా ఇవ్వాలని కోరారు.

సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న సైబరాబాద్ సీపీ సందీప్ శాండిల్యా

గార్డులు నిబద్ధతతో పనిచేయాలి: కమాండెంట్

గౌరవ వందనం స్వీకరిస్తున్న కమాండెంట్ సత్యనారాయణ.. ఉత్తమ గార్డుకు బహుమతి అందజేస్తున్న దృశ్యం

గచ్చిబౌలి: నిబద్ధతతో పనిచేస్తే మంచి గుర్తింపు వస్తుందని కొండాపూర్ 8వ బెటాలియన్ కమాండెంట్ హెచ్. సత్యనారాయణరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర జెన్‌కో సెక్యూరిటీ గార్డుల శిక్షణ ముగింపు కార్యక్రమం సోమవారం కొండాపూర్ 8వ బెటాలియన్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ శిక్షణలో నేర్చుకున్న అంశాలు ఉద్యోగంలో ఎంతగానో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో జెన్‌కో సంస్థ డిప్యూటీ సెక్రటరీ సుజాత, 8వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ఎస్. రవిచంద్ర, డీఎస్పీ శ్రీనివాసరావు, కోర్సు డైరెక్టర్ చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు. సత్యనారాయణ శిక్షణ పొందిన సెక్యూరిటీ గార్డుల నుంచి గౌరవ వందన స్వీకరించారు. ఉత్తమ గార్డులకు బహుమతులు అందజేశారు.

ఇంటింటికీ నల్లా కనెక్షన్: కార్పొరేటర్

సమావేశంలో మాట్లాడుతున్న జగదీశ్వర్‌గౌడ్

మియాపూర్: ప్రతి ఇంటికి నల్లాకనెక్షన్ ఇచ్చేలా జలమండలి అధికారులు ఏర్పాట్లు చేయాలని మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్ జలమండలి అధికారులను కోరారు. ఈ సందర్భంగా హఫీజ్‌పేట కార్యాలయంలో ప్రజావాణిలో జరిగిన అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా హఫీజ్‌పేటగ్రామం, ఆల్విన్‌కాలనీ, మైత్రీనగర్, సాయినగర్, జనప్రియనగర్, పర్‌ఫెక్ట్‌టవర్స్, గంగారం, మదీనగూడ, సుభాష్‌నగర్, ఆదిత్యనగర్, కృష్ణనగర్, భిక్షపతినగర్, దీప్తిశ్రీనగర్, ఇజ్జత్‌నగర్, ఖానామేట్, తండా ప్రాంతాల్లో నీటికనెక్షన్లు ఇచ్చేలా అధికారులు పనులు వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎం వెంకటేశ్వర్లు, మేనేజర్లు నాగప్రియ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆక్రమణలను తొలగించాలి

యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రవికుమార్

జెడ్సీకి వినతి పత్రం ఇస్తున్న రవికుమార్‌యాదవ్

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నాలాల ఆక్రమణ తొలగించడంలో జీహెచ్‌ఎంసీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని నిరసిస్తూ యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వెస్ట్‌జోన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. భారీ వర్షాలకు మియాపూర్‌లోని దీప్తిశ్రీనగర్ వద్ద నాలా ఆక్రమణతో వర్షపునీటితో పలు అపార్ట్‌మెంట్లు మునిగిపోయిన విషయం తెలిసిందే. ముంపునకు కారణం అధికారుల నిర్లక్ష్యమే నని యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం వెస్ట్‌జోన్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జోనల్ కమిషనర్ హరిచందనకు వినతి పత్రం అందజేశారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ గత వర్షాకాలంలో ముంపునకు గురై ప్రజలు నష్టాల పాలయ్యారని.. నాలాల ఆక్రమణల తొలగింపునకు నిధులు మంజూరైనా పనులు ప్రారంభించలేదని ఆరోపించారు. అధికార పార్టీలో నాలాలను మింగిన నాయకులున్నారని, వారిని కాపాడేందుకే అధికారులు ప్రయత్నిస్తున్నారని.. ప్రజలకు జరిగే నష్టం వారికి పట్టడంలేదని ఆరోపించారు. మియాపూర్-గంగారం వరకు నాలాలపైనిర్మాణాలను వెంటనే తొలగించాలని. అలాగే గచ్చిబౌలిలోని బర్లకుంట చెరువు నుండి ఖాజాగూడ పెద్దచెరువు వరకు గల నాలాను సైతం విస్తరించాలని ఆయన కోరారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ఎల్లేశ్, మహిపాల్‌యాదవ్, అనిల్‌కుమార్, సదానంద్ యాదవ్, గఫూర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్: భిక్షపతినగర్, భవానిపురం, సురక్షా విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 7నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాజ్‌కుమార్ తెలిపారు. జవహర్‌కాలనీ రోడ్డు నెం. 1, 2, 3, 4, 5, 6 శ్రీదేవి థియేటర్, భిక్షపతిఎన్‌క్లేవ్, ఓల్డ్‌ముంబాయ్‌రోడ్డు, వేముకుంట, చందానగర్, గౌతమినగర్, వేమనకాలనీ, రెడ్డికాలనీ, భవనీపురం గుట్ట, విద్యానగర్, సురక్షా హిల్స్, బీహెచ్‌ఈఎల్ ఫ్రెండ్స్‌కాలనీ, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

నిమజ్జనం రోజు అప్రమత్తంగా ఉండాలి

చెరువుల వద ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్, సిబ్బంది

మియాపూర్: భక్తులకు అసౌకర్యం కలగకుండా చెరువుల వద్ద నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలిపారు. మియాపూర్‌లోని గురున్నాథం చెరువు వద్ద సోమవారం ఆయన నిమజ్జన ఏర్పాట్లను టీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల కొలను నిర్మాణ పనులకు అడ్డంకిగా మారినా నిమజ్జనం జరుగుతున్న చెరువుల వద్ద విద్యుత్, అత్యవసర ఏర్పాట్లను చేసి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఉప్పపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాస్, రాజుయాదవ్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గురున్నాథం చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

గోపీ చెరువు వద్ద.. కార్పొరేటర్ రాగం

శేరిలింగంపల్లి: వినాయక నిమజ్జనానికి వస్తున్న భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూడాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నిమజ్జనాల కోసం స్థానిక గోపీ చెరువులో అధికారులు చేస్తున్న ఏర్పాట్లను ఆయన సోమవారం సందర్శించి పరిశీలించారు. చెరువులోకి నేరుగా వెళ్లకుండా బారికేడ్లను ఏర్పాటు చేయాలని, లైటింగ్‌ను మరింత మెరుగుపరచాలని, విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేసేందుకు క్రేన్ సదుపాయం కల్పించాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. నిమజనం సందర్భంగా భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వీరేశంగౌడ్, జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, డీఈ రాజుకుమార్, ఏఈ సురేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కోనేరు వద్ద ఏర్పాట్లు చేస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

మల్కం చెరువు వద్ద ఏర్పాట్లు..

రాయదుర్గం: రాయదుర్గం మల్కం చెరువులో నిర్మించిన వినాయక నిమజ్జన కోనేరు వద్ద జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఏర్పాట్లు పూర్తి చేశారు. గచ్చిబౌలి, రాయదుర్గం చుట్టు పక్కల ప్రాంతాలనుంచి వినాయక విగ్రహాలను నిమజ్జనం నిర్వహించేందుకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండ రాత్రి వేళల్లో ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేశారు.

కరెంటు సరఫరా నిలిచిపోతే ప్రత్యామ్నాయంగా జనరేటర్లు ఏర్పాటు చేశారు. కోనేటికి వినాయకులను తీసుకువచ్చే వాహనాలు సులువుగా తిరిగేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. వినాయకుడి నిమజ్జనంతో పాటు నీళ్లల్లో వేసే పూజా సామగ్రిని, నిమజ్జనం అనంతరం వ్యర్థాలను జీహెచ్‌ఎంసీ సిబ్బంది వెంటనే తొలగించి కోనేరులో నీరు బురదమయంగా మారకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు.

ఏరియా ఆస్పత్రి అభివృద్ధికి కృషి

జనరేటర్‌ను ప్రారంభించిన సూపరింటెండెంట్

జనరేటర్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్లు నాగభూషణం, కళావతి,వరదాచారి

గచ్చిబౌలి: కొండాపూర్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ నాగభూషణం అన్నారు. ఆస్పత్రి ఆవరణలో నూతనంగా ఏర్పాటుచేసిన 125కేవీ జనరేటర్‌ను ఆయన డాక్టర్ కళావతి, ఆర్ఎంవో డాక్టర్ వరదాచారితో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ నాగభూషణం మాట్లాడుతూ ఆస్పత్రిని కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా అభివృద్ధిచేస్తున్నామని, వైద్యుల సంఖ్య కూడా పెంచామని, 24గంటలు వైద్యులు రోగులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. నీటిసమస్య కొంతమేర పరిష్కరించామని, మంజీరా నీరు అవసరమైన మేర రావడంలేదన్నారు. రోగులకు వైద్యులు అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పుల్లారెడ్డి తోపాటు పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

'నవోదయ' రెండో దశ ఫలితాల విడుదల

రాయదుర్గం: జవహర్ నవోదయ విద్యాలయలో ప్రవేశ పరీక్ష రెండవ దశ ఫలితాలు సోమవారం వెలువడ్డాయి. రంగారెడ్డి జిల్లా పాఠశాలకు 9 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఈశ్వరమ్మ తెలిపారు. 2017-18 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో చేరేందుకు నిర్వహించిన పరీక్షా ఫలితాలు మొదటి దశను గతంలో ప్రకటించారు. రెండవ దశ ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా పాఠశాలలకు రోల్ నెంబర్ ఎన్ 08331, ఏ 04205, బీ 03002, ఎఫ్ 04333, ఐ 05123, ఐ 06507, జే 08418, ఎన్ 04651, ఓ 01161 హాల్‌టికెట్ నెంబరు కలిగిన అభ్యర్థులు ఎంపికయినట్లు పేర్కొన్నారు.

సన్మార్గం చూపేది ఉపాధ్యాయులే: జగదీశ్వర్

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్

మియాపూర్: దేశానికి దశ, దిశ నిర్దేశించే శక్తి యువతకు ఉందని ఆ యువతను సరైన మార్గంలో నడిపించే గొప్పతనం ఒక ఉపాధ్యాయులకే ఉందని కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి మండల పీఆర్‌టీయూ సర్వసభ్య సమావేశాన్ని మదీనగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీకి ఆయన అభినందనలు తెలిపారు. అధ్యక్షుడిగా ఎస్.మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎన్.ధన్‌రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తామని కార్పొరేటర్ వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రాంచందర్‌రావు, సభాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, హెడ్‌మాస్టర్ యూసఫ్, ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాపిరెడ్డి కాలనీలో 'డబుల్ బెడ్‌రూం' స్థల పరిశీలన

జిల్లా కలెక్టర్‌కు నివేదిక: ఆర్డీఓ శ్రీనివాస్

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ప్రాజెక్టునిర్మాణం కోసం పాపిరెడ్డి కాలనీలో స్థలాన్ని పరిశీలించారు. సోమవారం ఉదయం రాజేంద్రనగర్ ఆర్డీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలోశేరిలింగంపల్లి తహసీల్దార్ తిరుపతిరావు, జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఏసీపీ హరి, ఇతర అధికారులు స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ స్థలానికి సంబంధించిన వివరాలను అధికారులకు వివరించారు. పాపిరెడ్డి కాలనీలో డబుల్ బెడ్ రూమ్‌ప్రాజెక్టు నిర్మాణానికి చాలా అనువుగా ఉంటుందని ఇలాంటి స్థలం మరెక్కడా లేదని జిల్లా అధికారులు తలచుకుంటే నిర్మాణానికి ఎలాంటి అడ్డంకులు ఉండవని కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూమ్ ప్రాజెక్టుకోసంస్థలాన్ని పరిశీలిస్తున్నామని.. అందులో భాగంగానే పాపిరెడ్డి కాలనీలోని ఖాళీ స్థలాన్ని కూడా పరిశీలించామని అన్ని వివరాలను జిల్లా కలెక్టర్‌కు నివేదికను సమర్పిస్తామన్నారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండలకార్యాలయం, జీహెచ్‌ఎంసీ, ఆర్డీవో కార్యాలయాలకు చెందిన ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీనివాస్, కార్పొరేటర్ రాగం తదితరులు

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
బాలరాజు : 9985410659
సతీష్‌బాబు : 9985921392

కుషాయిగూడ మార్కెట్‌లో కూరగాయల ధరలు

ఏఎస్‌రావునగర్: కుషాయిగూడ మార్కెట్‌లోని హోల్‌సెల్, రిటైల్‌లలో కూరగాయల ధరలు సోమవారం కేజీ చొప్పున ధర రూపాయల్లో ఈ విధంగా ఉన్నాయి. బీన్స్-40, బీరకాయ-30, పచ్చిమిర్చి-30, టమోట-40, బెండకాయ-35, వంకాయ-32, కాకరకాయ25, గోకరకాయ-40, క్యాప్సికమ్-30, ఆలుగడ్డ-15, కీర-20, దోసకాయ-35, సోరకాయ ఒక్కటి-25, చామగడ్డ-20, బీట్‌రూట్-40, క్యాబేజి-20, క్యారెట్-50, ఉల్లిపొర-40, ఉల్లిగడ్డ-30, గుమ్మడికాయ-25, నిమ్మకాయలు డజను-24, మునక్కాయ ఒక్కటి-2 చొప్పున అమ్మకాలు జరుగుతున్నాయి.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

ఉప్పల్ - 93910 50676, కాప్రా - 9347516565
నాచారం - 9703261459, ఏఎస్‌రావునగర్ -9848266193
రామంతాపూర్ - 9849046476, బోడుప్పల్ - 9394969799, మేడిపల్లి - 9703026910

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రదర్శన నిర్వహిస్తున్న ఇంజనీర్ గిరి తదితరులు

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రదర్శన

రామంతాపూర్ : రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో సోమవారం ప్రేరణ స్వచ్ఛంద సంస్థ, వాకర్స్ క్లబ్, న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేరణ అధ్యక్షుడు ఇంజనీర్ గిరి మాట్లాడుతూ సమాజంలో డ్రగ్స్ కారణంగా విద్యార్థులు, యువత జీవితాలు విచ్ఛిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు. డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు చెడువ్యసనాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక సేవా దృక్పథంతో ఈ తరహా కార్యక్రమాలను మరింత పెద్దఎత్తున నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, రాజేందర్, వెంకట నారాయణ, వెంకటస్వామి, ఎంబీపీ యాదగిరి, న్యాయవాదులు ఓగిరాల రమేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నాచారంలోని హెచ్ఎంటీనగర్ చెరువు సమీపంలో మ్యాన్‌హోల్ కూలిపోవడంతో సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యను వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు పోతగాని గోపాల్‌గౌడ్, ఎం.డి.అన్వర్, సాజిద్, కాలనీ వాసులు శ్రీనివాస్‌యాదవ్, అంజి యాదవ్, యాదగిరి, గణేష్, ఈఈ కోటేశ్వరరావు, డీఈ మాత్యునాయక్, ఏఈ అభిషేక్, చిల్ల అశోక్, మల్లికార్జున్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. **- నాచారం**

రామంతాపూర్ శ్రీనగర్‌కాలనీ వినాయక మండపం వద్ద మ్యాన్‌హోల్ నుంచి డ్రైనేజీ మురుగునీరు పొంగి పొర్లి రోడ్డుపైకి చేరుతుండటంతో మండప నిర్వాహకులు, భక్తులు అవస్థలు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. **- రామంతాపూర్**

రామంతాపూర్‌లో తాగునీటి కటకట

- జలమండలి అధికారులకు రాజేంద్రనగర్, శ్రీరామకాలనీ వాసుల మొర
- సరిపడా తాగునీటి సరఫరా జరగక స్థానికుల అవస్థలు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

ఖాళీ బిందెలతో మహిళలు, స్థానికులు

రామంతాపూర్: తాగునీటి కటకటను నివారించండిసార్! అంటూ రామంతాపూర్ పరిధిలోని రాజేంద్రనగర్, శ్రీరామకాలనీ వాసులు జలమండలి అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. డివిజన్ పరిధిలోని రాజేంద్రనగర్, శ్రీరామకాలనీ తదితర కాలనీల్లో గత రెండు నెలలుగా నీటి సరఫరా సరిగ్గా జరగకపోవడంతో స్థానికులు చాలా అవస్థలు పడుతున్నారు. నీటిసరఫరా స్వల్ప ఒత్తిడితో జరుగుతుండటంతో సరిపడినంతగా తాగునీరు అందక ఈ ప్రాంతాల్లోని వందకుపైగా కుటుంబాలు మంచినీటి కోసం తిప్పలు పడుతున్నాయి. వర్షాలు కురుస్తున్నప్పటికీ తాగునీరు సరైనరీతిలో సరఫరా కాకపోవడంతో మంచినీళ్లను కొనుగోలుచేసి తాగవలసిన పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. జలమండలి అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యధోరణి కారణంగానే తాగునీటి సమస్య నెలకొంటుందని స్థానికులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో హడ్కో నిధులతో మిషన్ అర్బన్ భగీరథ పథకంలో భాగంగా తాగునీటి పైప్‌లైన్‌లను ఏర్పాటు చేస్తున్న జలమండలి అధికారులు తమ ప్రాంతంలో నీటి ఎద్దడిని నివారించేందుకు చర్యలు చేపట్టడం లేదని స్థానికులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. చుక్కరాల్ని నల్లాలతో అవస్థలు పడుతున్నామని, రోజు విడిచిరోజు జరుగుతున్న నీటిసరఫరా తగురీతిలో జరగకపోవడంతో కేవలం రెండు నుంచి మూడు బిందెల తాగునీరు లభిస్తుందని పలువురు స్థానిక మహిళలు వాపోతున్నారు. నీటి ఎద్దడిని నివారించాలని విన్నవిస్తే అధికారులు, సిబ్బంది కుంటిసాకులతో కాలం వెళ్లదీస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో ఎన్నో ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన పైప్‌లైన్ల స్థానంలో నూతన పైప్‌లైన్ల ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. అదేగాక పురాతన పైప్‌లైన్ల లీకేజీల కారణంగా మురుగునీరు పైప్‌లోకి చేరి కలుషిత నీరు సరఫరా జరుగుతోందని స్థానిక మహిళలు పేర్కొంటున్నారు. తాగునీటి సరఫరా, నీటి కాలుష్యం తదితర సమస్యలను గురించి సంబంధిత జలమండలి అధికారులకు తెలిపినా ప్రయోజనం శూన్యమని మహిళలు ధ్వజమెత్తుతున్నారు. సమస్యను పరిష్కరిస్తామని ప్రజాప్రతినిధులు, అధికారులు హామీలనిచ్చి నెలలు గడుస్తున్నా ఇప్పటికీత ఎలాంటి పనులను ప్రారంభించకపోవడం ఎంతవరకు సమంజసమని పలువురు పేర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో ఎన్నో ఏళ్లక్రితం తక్కువ అంగుళాలతో ఏర్పాటుచేసిన తాగునీటి పైపులకు జలమండలి సిబ్బంది ఎడాపెడా నూతన కనెక్షన్లను ఇవ్వడంతో అందరికి సరిపడా నీటి సరఫరా జరగకపోవడంతో సమస్య రానురాను మరింత జఠిలంగా మారుతోంది. దీనికితోడు ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు సైతం పనిచేయకపోవడంతో స్థానిక ప్రజలు తాగు, వాడుక నీటి కోసం పడుతున్న బాధలు వర్ణనాతీతం. జల మండలి అధికారులకు సమస్యను గురించి ఎన్నిమార్లు తెలిపినా స్పందించడం లేదని, ఇకనైనా తమకు తాగునీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రిజర్వాయర్ పూర్తయితే సమస్యకు పరిష్కారం

రామంతాపూర్ బృందావన్ గార్డెన్స్‌లో శరవేగంగా కొనసాగుతున్న రిజర్వాయర్ నిర్మాణ పనులు పూర్తయితే డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల్లో తాగునీటి సమస్య పరిష్కారం అవుతుంది. దీనికి గాను భగాయత్ బస్తీలతోపాటు తాగునీటి సరఫరా సరిగాజరగని బస్తీలు, కాలనీల్లో పైప్‌లైన్ల ఏర్పాటు పనులను దశలవారీగా చేపట్టడం జరుగుతుంది. అదేగాక ప్రజలకు మెరుగైన రీతిలో తాగునీటిని సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నాం.

- రవినాయక్, జల మండలి మేనేజర్

తాగునీటి కోసం తిప్పలు పడుతున్నాం

తాగునీటి సరఫరా సరిపడినంతగా జరగకపోవడంతో గుక్కెడు నీటికోసం తిప్పలు పడుతున్నాం. గత మూడు నెలల నుంచి సన్నటిధారతో నీరు సరఫరా అవుతుండటంతో కేవలం రెండు నుంచి మూడు బిందెల తాగునీరు మాత్రమే అందుతుంది. తాగునీటి సరఫరాను మెరుగుపరచాలని ఎన్నిసార్లు అధికారులకు, నాయకులకు తెలిపినా పట్టించుకోవడం లేదు. ఇకనైనా తాగునీటి కష్టాలను తీర్చేందుకు అధికారులు, నాయకులు చర్యలు తీసుకోవాలి.

- జి.యాదమ్మ, శ్రీరామకాలనీ

కలుషిత నీటి సరఫరాతో కష్టాలు

కలుషిత నీటిసరఫరాతో తాగునీటి కోసం కష్టాలు పడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. గతంలో ఎన్నో ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన పైపులకు లీకేజీలు ఏర్పడడం ద్వారా జరుగుతోన్న నీటి కాలుష్యంతో మంచినీరు తాగే వీలులేక ఇబ్బందులు పడుతున్నాం.తాగునీటి సరఫరా సైతం అంతంత మాత్రంగానే జరుగుతోంది. తాగునీరు, నీటి కాలుష్య సమస్యలను గురించి అధికారులకు, నాయకులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదు. ఈ విషయంలో సంబంధిత అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయాలి.

- బి.హైమావతి, రాజేంద్రనగర్

యూసుఫ్‌బీపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి : పీఓడబ్ల్యూ

ఏఎస్‌రావునగర్: మౌలాలి హౌసింగ్ బోర్డు కాలనీ కైలాసగిరిలోని ఓ చిన్నప్లాట్ వివాదంలో స్థానిక ప్రగతి మహిళా సంఘం అధ్యక్షురాలు సయ్యద్ యూసుఫ్‌బీపై దాడిచేసిన అదే బస్తీకి చెందిన పి.రాందాస్ తోపాటు అతని అనుచరులను వెంటనే అరెస్ట్ చేయాలని వివిధ మహిళా సంఘాల నాయకులు సోమవారం కుషాయిగూడ ఏసీపీకి విన్నవించారు. బాధితురాలు సయ్యద్ యూసుఫ్‌బీతోపాటు పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు సంధ్య, నాయకురాలు విజయ, చైతన్య మహిళా సంఘం రాష్ట్ర నేతలు జ్యోతి, జయ, స్వప్న, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాళ్లు సరళ, లక్ష్మీబాయి, భారతి, సృజన, మణెమ్మ తదితరులు ఏసీపీని కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ ఘటన వివరాలను వెల్లడించారు. కైలాసగిరి బస్తీలో 25 ఏళ్లుగా జమీల్‌బాయి, జాఫర్‌బీ అనే మహిళలు ఒక్కొక్కరు 25 చదరపు గజాల ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారు. వీరి అసలు స్థలాలు అదే ప్రాంతంలో 1990లో రోడ్డు వెడల్పులో భాగంగా కోల్పోవడంతో అప్పటి మున్సిపల్ చైర్మన్ బండారి రాజిరెడ్డి సూచన మేరకు వారు సమీపంలోని ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారు. కాగా ఇటీవల జమీల్‌బాయి, జాఫర్‌బీలు ఆ స్థలాల్లో ఎవరికి వారు చిన్న గదులు నిర్మించుకునేందుకు ప్రయత్నిస్తుండగా అదే బస్తీకి చెందిన పి.రామ్‌దాసు అనే వ్యక్తి అభ్యంతరం వ్యక్తంచేస్తూ ఇక్కడి నుంచి ఖాళీచేసి వెళ్లిపోవాలంటూ ఆ గుడిసెలను రాత్రివేళ కూల్చివేశారు. దీంతో బాధిత మహిళలు స్థానికంగా ఉండే ప్రగతి మహిళా సంఘం అధ్యక్షురాలు సయ్యద్ యూసుఫ్‌బీని ఆశ్రయించారు. ఈ విషయమై ఆమె ఈ నెల 23న ఘటనా స్థలానికి వెళ్లి రాందాసుతో మాట్లాడే ప్రయత్నం చేయగా ఆయన కొంతమంది అనుచరులతో కలిసి సయ్యద్ యూసుఫ్‌బీపై దాడిచేసి గాయపరిచారు. ఈ విషయమై వెంటనే కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని అయినా నిందితులను అరెస్ట్ చేయడంలో పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ఆరోపించారు. ఇంకా ఏసీపీని కలిసిన వారిలో మహిళా సంఘం నాయకులు సుశీల, లత తదితరులు ఉన్నారు.

కుషాయిగూడ ఏసీపీని కలిసి బయటకు వస్తున్న మహిళా సంఘం ప్రతినిధులు

ఉప్పల్ భరత్‌నగర్ శివాజీ యూత్ అసోసియేషన్ నాయకులు రావుల అఖిలేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే ప్రభాకర్, బీజేపీ నాయకులు గొరిగె కృష్ణ, శ్రీనివాస్ శర్మ, రావుల బాలకృష్ణ, ఫణిందర్ తదితరులు.

- ఉప్పల్

డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

కాలనీల్లో నిలిచిపోయిన మురుగు, వరద నీటిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి, జెడ్‌సీ గంగాధర్‌రెడ్డి

నాచారం : డివిజన్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు నాచారం కార్పొరేటర్ శాంతి పేర్కొన్నారు. సోమవారం జోనల్ కమిషనర్ గంగాధర్‌రెడ్డితో కలిసి ఇందిరానగర్, రాఘవేంద్రనగర్‌లో నిలిచిపోయిన మురుగునీరు, వరద నీటిని ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో ఎన్నో ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన భూగర్భ డ్రైనేజీ పైపులు చిన్నసైజులో ఉండి సామర్థ్యం తక్కువగా ఉండటం వల్ల నేడు కాలనీల్లో వెలసిన బహుళ అంతస్థుల భవనాలు, పెరిగిన జనాభాకు డ్రైనేజీ సమస్య పలుమార్లు ఉత్పన్నం అవుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె పేర్కొన్నారు. గత శనివారం రాత్రి కురిసిన భారీవర్షాలకు సీల్డ్ చాంబర్, మ్యాన్‌హోల్ కుంగిపోవడం, భూగర్భ డ్రైనేజీ బ్లాక్ కావడంతో వరదనీరు, డ్రైనేజీనీరు కాలనీల్లో నిలిచిపోవడం, ముందుకు వెళ్లకపోవడంతో విద్యుత్ మోటార్లను ఏర్పాటుచేసి డ్రైనేజీ నీటిని, వరద నీటిని బయటకు పంపే ఏర్పాట్లు చేస్తున్నామని ఆమె తెలిపారు. వీలైనంత త్వరగా 900ఎంఎం డయా పైప్‌లైన్ సామర్థ్యం గల భూగర్భ డ్రైనేజీని ఏర్పాటుచేసి సమస్యను శాశ్వత పరిష్కారంచేసే దిశగా కృషి చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ పంకజ, ఆర్డీవో హన్మంతరెడ్డి, ఎస్ఈ రాజేందర్, ఈఈ కోటేశ్వరరావు, డీఈ మాత్యనాయక్, ఏఈ అభిషేక్, డీఈ ఇరిగేషన్ ప్రసీద, ఏఎంహెచ్‌వో మంజుల, సాయిజెన్ శేఖర్, మల్లికార్జున్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల ఉప ఎన్నిక విజయంపై టీడీపీ విజయోత్సవాలు

బాణాసంచా కాల్చి సంబరాలను జరుపుకుంటున్న టీడీపీ నాయకులు

ఉప్పల్: ఉప్పల్‌లో టీడీపీ నాయకులు నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల విజయోత్సవాన్ని జరుపుకున్నారు. సోమవారం ఉప్పల్ టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు కందికంటి అశోక్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో విజయోత్సవాలు జరుపుకున్నారు. బాణాసంచా పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో గెలుపు తెలుగుదేశం పార్టీ, చంద్రబాబునాయుడు పనితీరుకు నిదర్శనమని, రాబోయే అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో తెలంగాణలోనూ ఇలాంటి విజయమే పునరావృతమవుతుందని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణలో టీడీపీ నాయకులు రేవంత్‌రెడ్డి, దేవేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణలో టీడీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ టీడీపీ నాయకులు కోల రవి, పబ్బర్తి శేఖర్‌రెడ్డి, బజారు జగన్నాథ్‌గౌడ్, కల్లూరి వేణు, ప్రకాష్, లక్ష్మణ్, డాక్టర్ అశోక్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో టీడీపీకి ఆదరణ తగ్గలేదు

నాచారం : ప్రజల్లో టీడీపీకి ఆదరణ తగ్గలేదని నాచారం డివిజన్ టీడీపీ నాయకులు పాండు రంగాగౌడ్, కె.రాంబాబు పేర్కొన్నారు. నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గెలుపొందిన నేపథ్యంలో సోమవారం నాచారం డివిజన్ టీడీపీ ఆధ్వర్యంలో సంబరాలను జరుపుకున్నారు. స్వీట్లను పలువురికి పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి పనులే నంద్యాల అసెంబ్లీ ఉపఎన్నికల్లో టీడీపీ విజయం సాధించిందని వారు పేర్కొన్నారు. తెలంగాణలో సైతం టీడీపీకి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని అన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాలకు టీడీపీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారు అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జూపల్లి వేణు, ఏర్పుల నాగరాజు, వీరాంజనేయులు, ఠాకూరి అశోక్, సాబేర, రంగారావు, కిష్టయ్య, ప్రేమ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీసహస్ర లింగేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్‌గా జ్ఞానేశ్వర్

జ్ఞానేశ్వర్‌తో పాటు ట్రస్టీ సభ్యులు

ఏఎస్‌రావునగర్: ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లోని శ్రీ సహస్ర లింగేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్‌గా పి.జ్ఞానేశ్వర్ ఎన్నికయ్యారు. ట్రస్టీ సభ్యులుగా పి.జ్ఞానేశ్వర్‌తోపాటు కే.సత్యనారాయణ గుప్తా, గొల్ల పద్మ, నారా జనార్దన్, వుట్ల యాదగిరి, ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఆలయ పూజారి జి.సురేష్ శర్మను నియమిస్తున్నట్లు దేవాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా ఈస్ట్ జోన్ అధికారులు ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. సోమవారం ఆలయ ఆవరణలో సమావేశమైన ట్రస్టీ సభ్యులు చైర్మన్‌గా జ్ఞానేశ్వర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్‌కుమార్, ఆలయ ఈవో శ్రీనివాస్‌లు వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client Shriram City Union Finance Limited, Kukatpally Branch is dealing with financing business in the course of business Sri.A.K.Suresh, S/o. Late A.S.Kochukutty, approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e., All that the Double Bed Room Flat No.102, in First Floor of "SAI RESIDENCY" with a Total R.C.C. plinth area of 924 Sq.feet including all common areas, passages, staircase, Two Wheeler Parking etc, together with proportionate undivided share in land admeasuring 40Sq.yards or 33.4 Sq.mtrs, Out of 400Sq.yards, Situated at Hasthinapuri Colony, Ammuguda, Medchal Dist. and Bounded as follows:-
NORTH: Staircase, Corridor & Flat No.103, **SOUTH:** Open to Sky, **EAST:** Open to Sky, **WEST:** Flat No.101, towards security for the loan availed by him. If any person or persons having any claim, right, within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

Sd/- **S. SRINIVAS RAO, A. SUPRIYA**
ADVOCATES
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500 039.
Cell : 9948104019

PUBLIC NOTICE

My Client Mrs. G. Revathi W/o. Mr. G. Nagaraju entered into agreement of sale with Mr. Lakki Reddy Narsimha Reddy S/o. Mr. S. Malla Reddy, R/o. Peerzadiguda Village, Medipally Mandal, Medchal Malkajgiri District to purchase the schedule property. Mr. Lakki Reddy Narsimha Reddy purchased the land admeasuring 16 Guntas 7 Sq.Yards in Sy.No.53 A & 76 under a sale deed registered as document No.4497 of 1979 registered in the office of Sub Registrar, Hyderabad East. It is stated that the said original sale deed was lost and not traceable.

Any person having any objection/claim against the property be inform the undersigned in writing with supporting documents WITHIN ONE WEEK from the date of this notice. Objections received after one week will not be entertained and my client will proceed further with the transaction.

SCHEDULE

All that the house in Plot No.3 Part in Survey Nos.53 A & 76 admeasuring 177 Sq.Yards or 147.97 Sq.Mts., (out of 16 Guntas 7 Sq.Yards) situated at Peerzadiguda Village and Municipality, Medipally Mandal, Medchal Malkajgiri District, Telangana State and bounded by:
NORTH: Owner's land, **SOUTH:** Road, **EAST:** Owner's Land, **WEST:** Owner's Land.

Sd/- **A. ANIL KUMAR,**
No.16-11-269, Moosarambagh, Malakpet, Hyderabad-500 036. **Ph: 9030871138**

ఆనందోత్సాహాల మధ్య గణనాథుల నిమజ్జనం

రామంతాపూర్ : గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మూడో రోజైన ఆదివారం రాత్రి రామంతాపూర్, హబ్సిగూడ డివిజన్ల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నెలకొల్పిన వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవాన్ని నిర్వాహకులు ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. ఈ సందర్భంగా డప్పు చప్పుళ్లు, బ్యాండ్ వాయిద్యాలు, బాణాసంచా పేలుళ్లు, యువతీ, యువకుల నృత్యాల మధ్య విగ్రహాలను వివిధ వాహనాలపై ఊరేగింపుగా వీధుల గుండా తీసుకువెళ్లి వినాయకసాగర్‌కు తరలించారు. వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవ ఊరేగింపులో పాల్గొన్న టీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జి బేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు గణేశ్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా నిమజ్జనోత్సవ ఊరేగింపుల్లో యువకులు సంయమనంతో మెలిగి శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఉత్సవాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రభుత్వం భారీ ఎత్తున పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఆర్.కుమారస్వామి నాయకులు పాల్వాయి మధుసూదన్‌రెడ్డి, మండపాల నిర్వాహకులు హన్మంత్ గుప్తా, రంగస్వామి, గణేశ్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఊరేగింపులో పాల్గొన్న బేతి సుభాష్‌రెడ్డి తదితరులు

ఆయిల్ గోదాంలో అగ్ని ప్రమాదం

బోడుప్పల్: బోడుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని గౌతమినగర్‌లో ఉన్న ఆయిల్ గోడౌన్‌లో అగ్ని ప్రమాదం నెలకొంది. సోమవారం తెల్లవారు జామున ఆయిల్ గోడౌన్‌లో మంటలు చెలరేగడంతో స్థానికులు పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఈ మేరకు అగ్నిమాపక అధికారులు ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. పోలీసులు, స్థానికుల కథనం మేరకు పాడుబడిన గోడౌన్‌లో కొందరు వ్యక్తులు అక్రమంగా పలు రకాల ఆయిల్ వ్యర్థాలను ఆ గోడౌన్‌లో వేడి చేసి విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి తెల్లవారు జామున సమయంలో ఆ ఆయిల్‌కు మంటలు అంటుకోవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
నరేష్ : 99859 08909
ఎం. అరుణ్ : 99854 02127

ఉప్పల్ లక్ష్మారెడ్డి కాలనీలో బింగి భరత్‌గౌడ్, పంగ రాజేశ్వర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి బండారి లక్ష్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ శివారెడ్డి, కార్పొరేటర్ గోపు సరస్వతి సదానంద్, దయాకర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, ఆకుల మహేందర్, నాగుల ప్రభాకర్, పల్లె రాజ్ కుమార్ తదితరులు - ఉప్పల్

మేడిపల్లి రామాలయాన్ని కాపాడాలి: బీజేపీ

కూల్చివేసిన రామాలయం కమాన్

బోడుప్పల్: కబ్జాదారుల చెర నుంచి మేడిపల్లిలోని పురాతన ఆలయాన్ని కాపాడాలని కోరుతూ పీర్జాదిగూడ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు ఎడవెల్లి రఘువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సోమవారం జగన్నాథరెడ్డిని కలిసి రామాలయం కబ్జా వివరాలను ఆయనకు వివరించారు. సర్వే నెం.12, 13, 14, 15లలో 1978 రిజిస్ట్రేషన్ ప్రకారం ఫైళ్లలో 12 గుంటల భూమి ఉన్నట్లు, అట్టి భూమి లే అవుట్‌లో కూడా చూపినట్లు సీఐకి వివరించారు. కాగా దేవాలయ హక్కుదారులమంటూ స్థానిక వ్యక్తిరాముగౌడ్‌తోపాటు మరికొందరు 800 గజాల స్థలాన్ని కబ్జా చేశారని, స్వామివారి కల్యాణమండపం, దేవతామూర్తుల విగ్రహాలను తొలగించినట్లు వారు పేర్కొన్నారు. బీజేపీ నాయకుల ఫిర్యాదు మేరకు సదరు రామాలయానికి సంబంధించిన లే అవుట్, ఫైళ్లను పరిశీలించి ఆ వ్యక్తులపై కేసు నమోదు చేశారు.

పార్కు స్థలాన్ని కాపాడండి... కమిషనర్‌కు వినతి

బోడుప్పల్: పీర్జాదిగూడ మున్సిపాలిటీ పరిధిలోని పర్వతాపూర్ సాయి ఐశ్వర్య కాలనీ పార్కు స్థలాన్ని కాపాడాలని బీజేపీ అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాలనీ వాసులు కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సోమవారం కమిషనర్‌కు వారు సాయి ఐశ్వర్యకాలనీ హిల్ పార్కులో గత కొంతకాలంగా కొంత మంది వ్యక్తులు పార్కు స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు విన్నవించారు. నాలుగు ఎకరాల స్థలంలో పార్కుస్థలాన్ని అప్పటి లేఅవుట్ ప్రకారం వదిలి వేయగా ఇటీవల దానిలో రెండెకరాల స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు కాలనీ వాసులు వివరించారు. ఆదివారం రాత్రి పార్కులోని జాతీయజెండా దిమ్మెను కూల్చివేసినట్లుగా వారు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కమిషనర్ స్పందిస్తూ.. పార్కు స్థలాన్ని కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు లోడే చంద్రయ్యగౌడ్, ఎల్.ఇంద్రారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కాప్రా సర్కిల్ వాసవి క్లబ్, వనితక్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో కైలాసగిరి ఆలయంలో గోపూజ నిర్వహించారు. అనంతరం కృష్ణానగర్ కాలనీలోని న్యూవిజన్ ఫౌండేషన్‌లో ఆశ్రయం పొందుతున్న పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు రాజేందర్, బీఆర్ రావు, ప్రేమ్‌కుమార్, రత్నం, కృష్ణమూర్తి, వీరేశం తదితరులు పాల్గొన్నారు. - కాప్రా

చర్లపల్లి డివిజన్ చక్రీపురం కాలనీ హైటెన్షన్ రోడ్డులో ఇటీవల వర్షాలకు రోడ్లపై ఏర్పడ్డ గుంతలను సోమవారం జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ ఇంజనీరింగ్ సిబ్బంది మట్టితో పూడ్చివేశారు. వర్షాలకు రోడ్లు గుంతలతో గతుకుల మయంగా మారడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతుండడంతో కాలనీ వాసులు విజ్ఞప్తి మేరకు అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, టీఆర్ఎస్ నాయకుడు జి.బాబు గంగపుత్ర, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.
- ఏఎస్‌రావునగర్

కాప్రాలో ఎల్ఈడీ వెలుగులు

- దశలవారీగా ఏర్పాటు
- చర్లపల్లి డివిజన్‌లో పూర్తి
- ప్రధాన రహదారులకు ప్రాధాన్యం
- సీసీఎంఎస్ విధానం అమలు
- తగ్గనున్న విద్యుత్ బిల్లు



జడ్‌టీఎస్ రహదారిలో వెలుగుతున్న ఎల్ఈడీ లైట్లు, బల్బుల ఏర్పాటును పరిశీలిస్తున్న డీసీ పంకజ

కాప్రా: జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్‌లో ఎల్ఈడీ వెలుగులు మొదలయ్యాయి. ప్రధాన రహదారుల్లో, చౌరస్తాల్లో వెలుగులు విరజిమ్ముతున్నాయి. తక్కువ వ్యయం, ఎక్కువ మన్నిక, విద్యుత్ పొదుపు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని జీహెచ్ఎంసీలో ఎల్ఈడీ బల్బులను ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఈఈఎస్ఎల్ ఆధ్వర్యంలో ఎల్ఈడీ వీధిదీపాల ఏర్పాటు కొనసాగుతోంది. ఈ క్రమంలో కాప్రా సర్కిల్‌లో ఇప్పటివరకు ఉన్న వీధి దీపాలు, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ల స్థానంలో ఎల్ఈడీ బల్బులను ఏర్పాటు చేస్తున్నారు. సర్కిల్‌లోని కాప్రా, ఏఎస్‌రావునగర్, చర్లపల్లి, హెచ్‌బీకాలనీ, మల్లాపూర్, నాచారం డివిజన్లలో మొత్తం 17,575 వీధిదీపాలు ఉండగా వీటన్నింటికీ దశలవారీగా ఎల్ఈడీ బల్బుల ఏర్పాటు ప్రక్రియకు నెలరోజుల క్రితం శ్రీకారం చుట్టారు. ముందుగా చర్లపల్లి డివిజన్‌లో ప్రారంభించి అక్కడ పూర్తిస్థాయిలో ఎల్ఈడీ బల్బులను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఏఎస్‌రావునగర్, హెచ్‌బీకాలనీ డివిజన్లలో ఎల్ఈడీ బల్బుల ఏర్పాటు కొనసాగుతోంది. ఆయా ప్రాంతాల్లో ఇప్పటివరకు 5 వేల ఎల్ఈడీ బల్బులను ఏర్పాటు చేశారు. కాప్రా, మల్లాపూర్, నాచారం డివిజన్లలో ఎల్ఈడీ బల్బుల ఏర్పాటు పనులు మొ దలు కావాల్సి ఉంది. ప్రస్తుతం జెడ్‌టీఎస్-ఎన్ఎఫ్‌సీ ప్రధానరహదారి, ఈసీఐఎల్ చౌరస్తా-కుషాయిగూడ డిపో ప్రధాన రహదారి, రాధికా చౌరస్తా, సైనిక్‌పురి పూలే విగ్రహం ప్రధాన రహదారి, శ్రీనివాస్‌నగర్-కందిగూడ హైటెన్షన్ లైన్ ప్రధాన రహదారి, హెచ్‌బీకాలనీ మీసేవా-కైలాసగిరి రహదారిలో ఎల్ఈడీ బల్బులను ఏర్పాటు చేశారు. ఈ రహదారులన్నీ రాత్రి సమయాల్లో ఎల్ఈడీ కాంతులతో మెరిసిపోతున్నాయి. కాగా ఈఈఎస్ఎల్ సంస్థ నేషనల్ లైటింగ్ కోడ్ ప్రకారం రహదారుల్లో 150 వాట్స్, 70 వాట్స్ ఎల్ఈడీ బల్బులను ఏర్పాటుచేస్తోంది. అంతకుముందు వాటి స్థానం లో 250 వాట్స్, 150 వాట్స్ బల్బులు ఉండేవి. కాగా ఎల్ఈడీ బల్బుల ఏర్పాటుతో 50 నుంచి 60 శాతం వరకు విద్యుత్ ఆదా కానుంది. సర్కిల్ మొత్తంలో ప్రతినెల దాదాపు రూ.60 లక్షల వరకు విద్యుత్ బిల్లును అధికారులు చెల్లిస్తూ వచ్చారు. ఇప్పుడీ విద్యుత్ బిల్లు సగానికి తగ్గే అవకాశం ఉంది.

సర్కిల్‌లో దశలవారీగా ఎల్ఈడీ వీధిదీపాలను ఏర్పాటు చేస్తున్నాం. పాత వీధిదీపాలను తొలగించి వాటి స్థానంలో ఎల్ఈడీ బల్బులను ఏర్పాటుచేసే బాధ్యతలను ఈఈఎస్ఎల్ సంస్థ నిర్వహిస్తోంది. ప్రస్తుతం చర్లపల్లి డివిజన్‌లో పనులు పూర్తి కాగా ఏఎస్‌రావునగర్, హెచ్‌బీకాలనీ డివిజన్లలో కొనసాగుతున్నాయి. కాప్రా, మల్లాపూర్, నాచారం డివిజన్లలో ఎల్ఈడీ బల్బుల ఏర్పాటు పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఇప్పటివరకు ఆయా ప్రాంతాల్లోని రహదారుల్లో 35 శాతం వరకు ఎల్ఈడీ బల్బులను ఏర్పాటు చేశారు. వచ్చే దీపావళి నాటికి సర్కిల్ మొత్తంలో ఎల్ఈడీ బల్బుల ఏర్పాటు ప్రక్రియ పూర్తవుతుంది. ఎల్ఈడీ బల్బుల ఏర్పాటులో చిన్నచిన్న లోపాలు తలెత్తితే వాటిని వెంటనే సవరిస్తున్నారు. ఎల్ఈడీలతో ఎక్కువ వెలుగు, తక్కువ విద్యుత్ బిల్లు రానుంది. కొన్నిచోట్ల పాత వీధిదీపాలు వెలగడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. ఎల్ఈడీలు అమర్చి తొలగించిన పాతవాటిని వెలగని వీధిదీపాల స్థానంలో తాత్కాలికంగా ఏర్పాటు చేస్తున్నాం. చర్లపల్లి డివిజన్‌లో ప్రస్తు తం కొనసాగుతున్న సీసీఎంఎస్ విధానాన్ని దశల వారీగా అన్ని డివిజన్లలో ప్రవేశపెడతాం.

సీసీఎంఎస్ విధానం అమలు

సర్కిల్‌లో ఎల్ఈడీ బల్బుల ఏర్పాటుతోపాటు వాటి నిర్వహణ కోసం సీసీఎంఎస్ విధానాన్ని అమలు చేస్తున్నారు. ఈ కంప్యూటర్ కంట్రోల్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా వీధిదీపాల నిర్వహణ ఆటోమేటిక్‌గా కొనసాగుతోంది. సాయంత్రం చీకటిపడుతున్న సమయంలో వీధి దీపాలు వాటంతట అవే వెలగడం, ఉదయంగానే ఆగిపోవడం సీసీఎంఎస్ ప్రత్యేకత. కాగా ప్రస్తుతం ఎల్ఈడీ బల్బుల ఏర్పాటు పూర్తయిన చర్లపల్లి డివిజన్‌లో మాత్రమే సీసీఎంఎస్ విధానాన్ని కొనసాగిస్తున్నారు. ఇందుకోసం డివిజన్‌లో 106 సీసీఎంఎస్ బాక్సులను ఏర్పాటు చేశారు. మిగతా డివిజన్లలో ఎల్ఈడీ బల్బుల ఏర్పాటు పూర్తికాగానే ఆ డివిజన్లలోనూ దశలవారీగా సీసీఎంఎస్ విధానాన్ని అమలు చేయనున్నారు. భవిష్యత్తులో ఇక్కడి సీసీఎంఎస్‌ను జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయానికి అనుసంధానం చేయనున్నారు. దీంతో సర్కిల్‌లోని వీధిదీపాల నిర్వహణ కంట్రోలింగ్ అంతా ప్రధాన కార్యాలయం నుండే జరిగే అవకాశం ఉంది.

- బి.రవీంద్ర, ఎలక్ట్రికల్ డీఈఈ, కాప్రా సర్కిల్

ఆయిల్ ట్యాంకర్ల అక్రమ పార్కింగ్ ఎత్తివేతకు చర్యలు

ట్యాంకర్ల అక్రమ పార్కింగ్ స్థలాన్ని పరిశీలిస్తున్న టీఎస్ఐఐసీ అధికారులు

ఏఎస్‌రావునగర్: చర్లపల్లి పారిశ్రామికవాడ ఫేజ్-3లోని పెట్రోలియం ఆయిల్ కంపెనీల ఎదుట ప్రధాన రహదారిపై ఆయిల్ ట్యాంకర్ల అక్రమ పార్కింగ్‌ను ఎత్తివేసేందుకు చర్యలు తీసుకుంటామని టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ బి.మాధవి, చర్లపల్లి ఐలా కమిషనర్ విజయ పేర్కొన్నారు. సోమవారం వారితో పాటు ఐలా కార్యదర్శి జక్కా రోషిరెడ్డి, డీఈ శ్రీనివాస్, సభ్యులు రాంబాబు, గోపాలకృష్ణ సదరు రోడ్డును పరిశీలించారు. నిత్యం వందలాది ఆయిల్ ట్యాంకర్‌లు ఆయా కంపెనీల ఎదుట విచ్చలవిడిగా పార్కింగ్ చేయడం వల్ల ఎన్ఎఫ్‌సీ నుంచి చర్లపల్లికి వెళ్లే ప్రధాన రహదారిలో ఇతర వాహనాల రాకపోకలకు తీవ్రఅంతరాయం ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు. ఆయిల్ ట్యాంకర్ల అసోసియేషన్ ప్రతినిధులలో మరోసారి చర్చించి వాహనాల పార్కింగ్‌కు ప్రత్యామ్నాయ స్థలాన్ని ఎంపిక చేయడం లేక, ఆయా కంపెనీల లోపల పార్కింగ్ స్థలాలలో నిలిపివేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

'మాటల గారడీతో యువతను మోసగిస్తున్న ప్రభుత్వం'

ఏఎస్‌రావునగర్: నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.బాలమల్లేష్ పేర్కొన్నారు. సోమవారం కమలానగర్‌లోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో నిర్వహించిన ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా విస్తృతస్థాయి కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. వెంటనే డీఎస్సీ నిర్వహించాలని, పోటీ పరీక్షలకు హాజరయ్యే నిరుద్యోగులకు ప్రభుత్వం ఉచితంగా శిక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి జి.ఐలయ్య, నాయకులు దశరథ్, దామోదర్‌రెడ్డి, వరమ్మ, లక్ష్మి, మహేష్, సత్యప్రసాద్, బాలు, సోమాచారి, సతీష్ కుమార్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

'అభయ' ఉషకు ఉమెన్ ఎక్సలెన్సీ అవార్డు

ఏఎస్‌రావునగర్: సమాజంలో మహిళలకు వివిధ సంస్థల ద్వారా విశిష్ట సేవలు అందిస్తున్న ఆయా సంస్థల ప్రతినిధులకు నగరంలోని వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమెన్ ఎక్సలెన్సీ-2017 అవార్డులు ప్రదానం చేశారు. ఇందులో భాగంగా ఏఎస్‌రావునగర్ డివిజన్ నార్త్ కమలానగర్‌కు చెందిన అభయ ఫౌండేషన్ సంస్థ డైరెక్టర్ ఉషాధీరమ్‌కు నగరంలోని వే ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ చైర్మన్ గంటా స్వామి, ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, రేఖా శ్యాంనాయక్‌లు ఆమెను సత్కరించి అవార్డును అందజేశారు. అభయ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎంతోమంది మహిళలకు ప్రతి యేటా ఉచితంగా కుట్టుశిక్షణ, డిజైనింగ్, అల్లికలు, పచ్చళ్లతయారీ తదితరాల్లో శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో సంస్థ కృషి చేస్తుంది.

ఉషాధీరంను అవార్డుతో సత్కరిస్తున్న వే ఫౌండేషన్ ప్రతినిధులు

'నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం కల్పించాలి'

రామంతాపూర్: ప్రభుత్వ నామినేటెడ్, పార్టీ పదవుల్లో తగిన ప్రాధాన్యతను కల్పించాలని కోరుతూ సోమవారం మంత్రి కేటీఆర్‌ను కలిసి టీఆర్ఎస్ హబ్సిగూడ డివిజన్ నాయకుడు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తులకు తగిన న్యాయం చేయాలని ఆయన మంత్రికి విన్నవించారు. మంత్రిని కలిసిన వారిలో టీఆర్ఎస్ ఉప్పల్ ఇన్‌చార్జి సుభాష్‌రెడ్డి, రఘుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి
మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ కింది నెంబర్లలో సంప్రదించండి.

● హిమాయత్‌నగర్- 9985406882
● అఫ్జల్‌గంజ్ -9985499090
● బర్కత్‌పుర- 9391109283
నాంపల్లి - 9885034776

లోకల్ గైడ్

విద్యుత్ సరఫరా నిలిచిపోతే.. ఫిర్యాదు చేయాల్సిన ఫోన్ నెంబర్లు

హైదరాబాద్ : గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని టీఎస్ఎస్‌పీడీసీఎల్ బేగంబజార్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయాలి..

● కోఠి డీహెచ్ఎంఎస్, కుత్బిగూడ, బడిచౌడి, కాచిగూడ క్రాస్‌రోడ్స్, ఈడెన్‌బాగ్, తిలక్‌రోడ్, బొగ్గులకుంట, నయాబజార్ తదితర ప్రాంతాలు సుల్తాన్‌బజార్ ఫ్యూజ్‌కాల్ ఆఫీసర్ పరిధిలోకి వస్తాయిన ఈ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే ఫ్యూజ్ కాల్ ఆఫీసర్ నెంబర్ 94906 19830 నెంబర్‌లో ఫిర్యాదు చేయాలి. అదేవిధంగా ఏడీఈ 9440812948, ఏఈ 94408 12966, సీబీడీ ఏడీఈ 94408 12948 ఫోన్‌నెంబర్లలో ఫిర్యాదు చేయాలి.

● ఉస్మాన్‌గంజ్, ముక్తియార్‌గంజ్, అఫ్జల్‌గంజ్, మహబూబ్‌గంజ్, రిసాలాఅబ్దుల్లా, జాంబాగ్, పూలమార్కెట్, ట్రూప్ బజార్, ప్రాంతాలు ట్రూప్ బజార్ ఫ్యూజ్‌కాల్ ఆఫీస్‌కు వస్తాయి ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ నెంబర్ 9490619832, ఏడీ ఈ 9440812948, ఏఈ 9440812967, సీబీడీ ఏడీఈ 9440812948 నెంబర్‌లకు ఫిర్యాదు చేయాలి.

● నింబోలిఅడ్డా తక్కిజాలి, చాదర్‌ఘాట్, ఇసామియాబజార్, ఉస్మా న్ షాహి, అఫ్జల్‌గంజ్, బసేరా హోటల్ తదితర ప్రాంతాల్లో పుత్లిబౌలి ఫ్యూజ్ కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఈ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ 94906 19834, ఏడీఈ 94408 12948, ఏఈ 94408 14321, సీబీడీ ఏడీఈ 94408 12948 నెంబర్లలో ఫిర్యాదు

● అఫ్జల్‌గంజ్ బస్‌స్టాప్, అఫ్జల్‌గంజ్ అపోజిట్ దర్గా, గోల్‌మసీద్, సీనా హోటల్, చగన్‌లాల్ స్వీట్ హౌజ్, బేగంబజార్ లక్ష్మిమాత ఆలయం, కోల్సావాడి, నర్సరీ, ఉస్మానియా ఎస్ఎస్ డెంటల్ కళాశాల ప్రాంతాలు ఫీల్‌ఖానా ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఈ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫ్యూజ్‌కాల్ ఆఫీస్: 9490619836, ఏడీఈ 9440812930, ఏఈ 94408 12968, సీబీడీ ఏడీఈ 9440812948 నెంబర్లలో ఫిర్యాదు చేయాలి.

● జుమ్మెరాత్‌బజార్, ఊంట్‌వాడీ, కోఫియానాకా, బేదర్‌వాడీ, దాల్ మండీ, బేగంబజార్, ఛత్రి, చాక్నావాడీ, పాన్‌మండీ తదితర ప్రాంతాలు చుడీబజార్ ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ పరిధిలోకి వసాత్యఇ. ఆయా ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ నెంబర్ 94906 19838, ఏడీఈ 9440812930, ఏఈ 94408 12970, సీబీడీ ఏడీఈ 94408 12948 నెంబర్లలో ఫిర్యాదు చేయాలి.

● ఆహ్వానం

కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్. భగవంత్‌రావు, బీజేపీ నాయకులు ఉదయభాస్కర్‌రావు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5న జరిగే సామూహిక గణేష్ ఊరేగింపులకు ముఖ్య అతిథిగా రావాలని సోమవారం ఆయనను కలిసి ఆహ్వానించారు. -అఫ్జల్‌గంజ్

● రుబెల్లా వ్యాక్సిన్

గౌలిగూడలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రూబెల్లా వ్యాక్సిన్‌లను వేయించి విద్యార్థులకు సర్టిఫికేట్లను అందజేస్తున్న జాంబాగ్ డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు పి. నరేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి దుర్గం రాధాకృష్ణ, మెట్టు వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయులు, నర్సులు -అఫ్జల్‌గంజ్

రోగుల సహాయకులకు షెల్టర్

● నిలోఫర్ ఆస్పత్రిలో నూతన భవనం నిర్మాణం ● త్వరలో అందుబాటులోకి ● రెండు రాష్ట్రాల ప్రజలకు తీరనున్న కష్టాలు

నాంపల్లి: చాన్నాళ్లుగా ఎదురుచూస్తున్న రోగుల సహాయకుల కల త్వరలో సాకారం కానుంది. వారు 24 గంటలపాటు నిలువ నీడకు నోచుకోనున్నారు. అన్ని హంగులతో తీర్చిదిద్దిన నూతన షెల్టర్ భవనం త్వరలో వారికి అందుబాటూలో రానుంది. కొత్త భవనం ప్రారంభానికి సిద్ధమవుతోంది. బల్దియా, ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజా నిధులతో ఈ భవనం రూపుదిద్దుకుంది. చాన్నాళ్లుగా రోగుల రోగుల వెంట వస్తున్న సహాయకుల పడుతున్న ఇబ్బందులు తీరనున్నాయి. వారి వినతుల మేరకు పాలకులు సానుకూలంగా స్పందించారు. వెంటనే షెల్టర్ నిర్మాణానికి లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారు. పనులు మొదలు నుంచి ఎలాంటి ఆటంకాలు లేకుండానే అధికారులు యుద్ధప్రాతిపదికన పనలుఉ పూర్తి చేశారు. ఈ షెల్టర్ భవనంలో అన్ని పనులు పూర్తయ్యాయి.

● రోజూ ఆస్పత్రికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వేల మంది రోగులు, వారి తాలూకు మనుషులు చికిత్సల కోసం వస్తుంటారు. ఇందులో చాలామంది పేదలే ఉంటారు. బయట లాడ్జింగ్, హోటళ్లలో బస చేసేందుకు ఆర్థిక స్థోమత లేకనే తప్పనిసరి పరిస్థితుల్లో ఆస్పత్రి ప్రాంగణలో ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడే చెట్ల నీడలో రోజుల తరబడి బస చేస్తున్నారు. దీంతో రోగులు, సహాయకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వచ్చేది. బాత్‌రూంకి వెళ్లేందుకు కూడా ఇబ్బందికరంగా ఉండేది. బయట ప్రైవేట్ మరుగుదొడ్లను ఉపయోగించుకోవాల్సి వచ్చేది. రోగుల వెంట వస్తున్న సహాయకులు వందల సంఖ్యలో కొన్ని రోజుల పాటు వానకు తడస్తు, ఎండుకు ఉక్కిరిబిక్కిరయ్యేవారు.

● ఈ పరిస్థితుల నుంచి రోగులు, వారి సహాయకులను గట్టెక్కించేందుకు ఆస్పత్రి వర్గాల ప్రత్యేక చొరవకు ఎట్టకేలకు ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించారు. గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తుల్లో రోగుల సహాయకులకు అనుకూలంగా అన్ని వసతులతో పక్క భవనాన్ని నిర్మించారు. కింద, పైన అంతస్తుల్లో బాత్‌రూంలు, నీటి, కరెంట్, డ్రైనేజీ సౌకర్యం తదితర మౌలిక వసతులు కల్పించారు. కింద, పైన సుమారు 200 మంది పైగా రోగులు సహాయకులు ఇందులో ఉండవచ్చు.. రాత్రి వేళలో పడుకునేందుకు కూడా అనుకూలంగా ఉంది. త్వరలో ఆస్పత్రి వర్గాలు రోగుల సహాయకులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. త్వరలో రోగుల సహాయకుల షెల్టర్‌ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. తొలిసారిగా ఆస్పత్రి ఆవరణలో రోగుల సహాయకుల సౌకర్యార్థం ఉంచబోతున్నారు.



నిలోఫర్ ఆస్పత్రిలో ఆధునిక హంగులతో నిర్మించిన రోగుల సహాయకుల షెల్టర్ భవనం

రోగులు, సహాయకుల్లో హర్షాతిరేకాలు

ఆస్పత్రి చరిత్రలో తొలిసారిగా రోగుల వెంట వస్తున్న సహాయకుల సౌకర్యార్థం కొత్త భవనం పనులు ముగించడంతో త్వరలో అందుబాటులో రానుంది. ఇన్నాళ్లపాటు రోగుల సహాయకులు ఆస్పత్రి ఆవరణలో ఇబ్బందికర పరిస్థితుల్లో ఉండేవారు. ఈ భవనం కూడా త్వరలో అందుబాటులో రానున్న దృష్ట్యా ఈ కష్టాలు తీరనున్నాయని పలువురు సహాయకులు చెబుతున్నారు. ఆస్పత్రిలో కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధితోపాటు చికిత్సలకు సంబంధించిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన యంత్ర పరికరాలు రోగులకు చికిత్సలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో రోగుల సహాయకుల కోసం నిలువ నీడ కల్పించేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలను వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

యుసుఫెన్ దర్గాలో ఉర్స్ షురూ

నాంపల్లిలోని యుసుఫెన్ దర్గా

నాంపల్లి: నాంపల్లిలో చారిత్రాత్మకమైన యుసుఫెన్ దర్గా ఉర్స్ ఉత్సవాలు ఘనంగా, భక్తి ప్రవత్తుల మధ్య ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ మహమ్మద్ సలీం పవిత్ర స్థలిలో ప్రత్యేక ప్రార్థనలతో ఉర్స్ వేడుకలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా బాబా సమాధులపై పుష్పగుచ్ఛాలు ఉంచి ప్రార్థనలు చేశారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న ఉర్స్ ఉత్సవాల్లో దేశ, విదేశాల నుంచి అసంఖ్యాకంగా భక్తులు విచ్చేస్తున్నారు. ఈ మేరకు వారికి ఎలాంటి ఇబ్బందులు,, అసౌకర్యాలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను నిర్దేశించారు. దర్గా పరిసరాల్లో రోడ్లను అభివృద్ధి, మరమ్మతులతోపాటు పరిశుభ్రత చర్యలను నిర్వహించాలని ఆదేశించారు. లోపల తిరిగి భక్తులకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నంకాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు సీఈవో మన్నాన్ ఫారూఖ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కులాలు, మతాలకతీతంగా భక్తులు రావడంతో ఈ ప్రాంతంలో ఆధ్యాత్మికతవాతావరణం సంతరించుకుంది. పవిత్ర స్థలిలో బాబా సమాధులపై భక్తులు పూలు చల్లి ప్రార్థనలు నిర్వహించారు. భక్తి ప్రవచనలు తదితర కార్యక్రమాలు జరిగాయి. హబీబ్‌నగర్ పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. 29,30వ తేదీల్లో మరో రెండురోజుల పాటు జరుగుతాయని దర్గా నిర్వాహకులు తెలిపారు.

టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు

విద్యార్థికి సభ్యత్వం అందజేస్తున్న నందకిశోర్ వ్యాస్

అఫ్జల్‌గంజ్: గోషామహల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇప్పటి వరకు 60వేల వరకు టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు అందించామని టీఆర్ఎస్ రాష్ట్రనాయకుడు నందకిశోర్ వ్యాస్ పేర్కొన్నారు. సోమవారం నిజాం కాలేజీ విద్యార్థులకు టీఆర్ఎస్వీ నగర అధ్యక్షుడు క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నందకిశోర్ వ్యాస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు కండువా కప్పి టీఆర్ఎస్వీ సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నందకిశోర్ వ్యాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత భారీ సంఖ్యలో పార్టీలో చేరుతున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధిపై ప్రధాన దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

● జాంబాగ్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి సీకే మూర్తి ఆధ్వర్యంలో ఉస్మాన్‌గంజ్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పార్టీ గోషామహాల్ డివిజన్ ఇన్‌ఛార్జి ఆల పురుషోత్తంరావు, విశాల్‌గౌడ్, శ్రీధర్ యాదవ్, వాసులు ముఖ్య అతిథులుగా హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు -అఫ్జల్‌గంజ్

గన్‌ఫౌండ్రీ చిరాగ్‌అలీలేన్‌లో వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న టీఆర్ఎస్ నాయకుడు కె. మురళీధర్ రెడ్డి

జిన్సీ చౌరాయి వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జరిగిన పూజలో పాల్గొన్న బీజేపీ నగర ఉపాధ్యక్షుడు గోవింద్‌రాఠి

జాంబాగ్‌లోని వినాయక మండపంలో జరిగిన పూజలో పాల్గొన్న టీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు ఎస్. ధన్‌రాజ్

దండాలయ్యా..ఉండ్రాలయ్యా

నాలుగోరోజు వైభవంగా గణపతి పూజలు ● వర్షంలోనూ మండపాలకు పోటెత్తిన భక్తులు

గోషామహల్ నియోజకవర్గంలోని జాంబాగ్, గన్‌ఫౌండ్రీ, గోషామహల్, బేగంబజార్ డివిజన్లలో గణపతి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఒక పక్క రోజు విడిచి రోజు సాయంత్రం సమయంలో వర్షం కురుస్తున్నా భక్తులు వినాయకుడి పూజలకు పోటెత్తుతున్నారు

- అఫ్జల్‌గంజ్

గోషామహల్ నియోజకవర్గంలో సోమవారం నాలుగోరోజు వాడవాడలా ఉండ్రాలయ్యకు భక్తులు పూజలు చేశారు. బస్తీలు, కాలనీలు, అపార్టుమెంట్లు, వీధుల్లో మండపాల్లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేస్తున్నారు. గోషామహాల్ నియోజకవర్గం పరిసర ప్రాంతాలలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. గణపతి నామస్మరణ మార్మోగుతోంది. పగలంతా ఎవరి పనుల్లోవారు నిమగ్నమై సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు గణపతి సన్నిధిలో పూజలు చేస్తున్నారు.

● గన్‌ఫౌండ్రీ డివిజన్ చిరాగ్‌అలీలేన్‌లోని ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కె. మురళీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఆయనను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. జిన్సీ చౌరాయివద్ద ముతాయి భజన్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో బీజేపీ నగర ఉపాధ్యక్షుడు గోవింద్‌రాఠి పూజలు నిర్వహించారు. జాంబాగ్ డివిజన్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో టీఆర్ఎస్ యువజన విభాగం ఉపాధ్యక్షుడు ఎస్. ధన్‌రాజ్ హాజరై విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహించారు. ఆయనను మండప నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అదే విధంగా పటేల్‌నగర్‌లో జగపతి మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో టీఆర్ఎస్ జాంబాగ్ డివిజన్ ఉపాధ్యక్షుడు పి. నాగరాజ్ యాదవ్ ఎ విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్, రామస్వామి, వీరేష్, రాఘవేందర్, జగపతిసాయి పాల్గొన్నారు. గోషామహల్ డివిజన్‌లోని అభ్యుదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నందకిశోర్‌వ్యాస్, కార్పొరేటర్ పరమేశ్వరీ సింగ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి దుర్గం రాధాకృష్ణ, అధ్యక్షుడు పి. నరేందర్ యాదవ్, మెట్టు వెంకటేష్, రాజుసింగ్, అమర్‌సింగ్, పాపాబాయి, స్వప్నాగుప్తా పూజలు నిర్వహించారు.

పోలీసుల తనిఖీలు

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు, మండపాల నిర్వాహకులు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నారు. ప్రతీ మండపం వద్ద పెట్రోలింగ్, బీసీలు అణువణువునా తనిఖీలు చేస్తూ అనుమానాస్పద వ్యక్తులు, వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

వినాయక మండపంలో పూజల్లో పాల్గొన్న టీఆర్ఎస్ నాయకుడు సంజయ్ సింగ్

వినాయక పూజల్లో పాల్గొన్న టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నందకిశోర్ వ్యాస్, పి. నరేందర్ యాదవ్, దుర్గం రాధాకృష్ణ

మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జరిగిన పూజలో పాలొన్న టీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు పి. నాగరాజు యాదవ్

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

11వ పీఆర్సీని నియమించాలి: శ్రీనివాస్‌గౌడ్

నాంపల్లి: ఉద్యోగులకు సంబంధించిన 11వ పీఆర్సీనీ ప్రభుత్వం వెంటనే నియమించేందుకు చర్యలు తీసుకోవాలని పాలమూర్ ఎమ్మెల్యే, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం చైర్మన్ వి. శ్రీనివాస్ గౌడ్ కోరారు. ప్రస్తుతం పీఆర్సీ గడువు వచ్చే ఏడాది జూన్‌కు ముగియనున్న ఈ నేపథ్యంలో కొత్త వేతన సవరణ కమిషన్‌ను ఏర్పాటు చేయాల్సి ఉందనీ, ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తానని భరోసా ఇచ్చారు. సోమవారం రాత్రి నాంపల్లిలోని గెజిటెడ్ భవన్‌లో జరిగిన నగర గెజిటెడ్ అధికారుల సంఘం కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. అలానే ఉద్యోగుల ప్రయోజనాల కోసం సీపీఎస్ స్కీం విధానాన్ని కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలి, పాత పద్ధతి పెన్షన్ స్కీంను మళ్లీ అమలుచేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఆంధ్రలో విధులు నిర్వహిస్తున్న తెలంగాణ ఉద్యోగులను స్వరాష్ట్రానికి రప్పించేందుకు అవసరమైన చర్యలకు తీసుకోవాలని కోరారు. ఉద్యోగులు, జర్నలిస్టుల సౌకర్యార్థం అన్ని జిల్లాల్లో వెల్‌నెస్ కేంద్రాలను ఏర్పాటుచేయాలి, ఇళ్ల కేటాయింపులు జరగాలని కోరారు. కార్యక్రమానికి నగర గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యదర్శి లక్ష్మీనారాయణ, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షురాలు వి.మమత, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, నాయకులు ఎంబి కృష్ణాయాదవ్, బి.వెంకటయ్య పాల్గొన్నారు.

● సుకుమార్‌సింగ్ యాదవ్‌కు సన్మానం

నగరంలో జరిగిన కార్యక్రమానికి హాజరైన రాజ్యసభ సభ్యుడు సుకుమార్‌సింగ్ యాదవ్‌ను సోమవారం మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, టీపీసీసీ కార్యదర్శి జి. నరేందర్ యాదవ్, నందులాల్‌గోప్, శివ్ శరణ్, గజానంద్ చౌదరి, రఘునంద్ గోప్, జయవీర్ యాదవ్ ఆధ్వర్యంలో సత్కరించారు -అఫ్జల్‌గంజ్

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client Shriram City Union Finance Limited, Dilsukhnagar Branch, is dealing with financing business in the course of business Sri. K.Paulson, S/o. Late Nagesh, approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e., All that the house property bearing Municipal No.13-3-506/38/121/1/A, (Corresponding to part of Old Municipal No.13-3-506/38/121/1), admeasuring 48.61 Sq.yards, or 40.63 Sq.mtrs, situated at Keshav Swamy Nagar, Jiaguda,Hyd. dist. and Bounded as follows:- **NORTH:** Road, **SOUTH:** Neighbours House No.13-3-506/38/121, **EAST:** Neighbours House No.13-3-506/38/121/1, **WEST:** 20'-0" Wide Road towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

Sd/- **S. SRINIVAS RAO, A. SUPRIYA**
ADVOCATES
Uppal, Hyderabad-500 039.
Cell : 9948104019

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
గోవిందరావు : 9703618721
అనీల్ : 9985403628

కార్యాలయం ముందు పార్క్ చేసిన ద్విచక్రవాహనం మాయం

బర్కత్‌పుర: కార్యాలయం ముందు పార్క్ చేసిన ద్విచక్రవాహనం చోరీకి గురైంది. ఈ సంఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. లాల్‌దర్వాజలో నివాసం ఉండే ప్రశాంత్ ఓ ఏజెన్సీలో సేల్స్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 17న కాచిగూడలోని సంస్థ కార్యాలయానికి వచ్చిన ప్రశాంత్ తన ద్విచక్రవాహనం ఏపీ11ఏటీ4494ను పార్కుచేసివెళ్లాడు. మధ్యాహ్నం కార్యాలయం నుంచి కిందికి వచ్చి చూడగా ద్విచక్రవాహనం కనిపించలేదు. సోమవారం కాచిగూడ పీఎస్‌లో ప్రశాంత్ ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కాచిగూడ నుంచి రాయలసీమకెళ్లే ఆర్టీసీ బస్సుల వేళలు

కాచిగూడ, బర్కత్‌పుర ఆర్టీసీ డిపోల నుంచి రాయలసీమకు సూపర్‌లగ్జరీ బస్సులను నడుపుతున్నారు. ప్రతి రోజూ ఈ రెండు డిపోల నుంచి బస్సులు బయలుదేరి మొదట కాచిగూడ రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌కు వస్తాయి. అక్కడి నుంచి నేరుగా మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ గుండా సీమాంధ్రకు వెళుతున్నాయి. ప్రయాణికులు ఈ ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవచ్చు. ముందుగా అడ్వాన్స్ రిజర్వేషన్ చేయించుకోవచ్చు.

1. **హైదరాబాద్ - నంద్యాల:** (సర్వీసనెం.1227) వయా జడ్చర్ల, కొత్తకోట, పెబ్బేర్,కర్నూల్.
   బయలుదేరు సమయం: 16:45గంటలకు
2. **హైదరాబాద్ - కుప్పం:** సర్వీస్‌నెం.1753, వయా జడ్చర్ల, కర్నూల్, అనంతపురం, మదనపల్లి, పలమనేరు, వి.కోట) బయలుదేరు సమయం : 18:45 గంటలకు
3. **హైదరాబాద్-కడప:**(సర్వీస్‌నెం.1742, వయా జడ్చర్ల, కర్నూల్, నంద్యాల, ఆళ్లగడ్డ, మైదుకూరు) బయలుదేరు సమయం : 11:40 గంటలకు
4. **హైదరాబాద్ - మైదుకూరు:** (సర్వీస్ నెం 1748, వయా జడ్చర్ల, కర్నూల్, కోవెలకుంట్ల, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు) బయలుదేరు సమయం : 07:40 గంటలకు
5. **హైదరాబాద్ - ధర్మవరం:** (సర్వీస్ నెం1746, వయా జడ్చర్ల, కర్నూల్, డోన్, గుత్తి) బయలుదేరు సమయం: 06:15 గంటలకు
6. **హైదరాబాద్ - తాడిపత్రి:** వయా జడ్చర్ల, కర్నూల్.
   బయలుదేరు సమయం : 07:00గంటలకు

సంతలు

అంబర్‌పేట నియోజకవర్గంలోని ఐదు మున్సిపల్ డివిజన్లలో ప్రజలకు తాజా కూరగాయలు అందించేందుకు వారంతపు సంతలు నిర్వహిస్తున్నారు. ఒక్కోరోజు ఒక్కోప్రాంతంలో సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు జరుగుతున్నాయి.
ఆదివారం: బాగ్అంబర్‌పేట, పాములబస్తీ, తిలక్‌నగర్, **సోమవారం:** రహత్‌నగర్, చప్పల్‌బజార్, మోతీమార్కెట్, మేదరబస్తీ, న్యూనల్లకుంట, **మంగళవారం :** సోమసుందర్‌నగర్, ఓవైసీనగర్, బర్కత్‌పుర పీఎఫ్ కార్యాలయం ప్రధానగేట్ పక్కన, వ్యవసాయ శాఖ డీసీఎం మొబైల్ వ్యాన్, **బుధవారం:** బర్కత్‌పుర అర్చక భవన్, **గురువారం:**పటేల్‌నగర్‌చౌరస్తా, శ్రీనివాసనగర్, బర్కత్‌పుర లింగంపల్లి చౌరస్తా, బతుకమ్మకుంట. **శనివారం:** అంబర్‌పేట ప్రేమ్‌నగర్ రిషి విద్యానికేతన్ స్కూల్ సమీపంలో.. సంతలు జరుగుతాయి.

రూ.5 భోజన కేంద్రాల సమాచారం

అంబర్‌పేట నియోజకవర్గం పరిధిలోని ఐదు మున్సిపల్ డివిజన్లలో జీహెచ్‌ఎంసీ అన్నపూర్ణ పథకం ద్వారా రూ.5 భోజన కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ భోజన కేంద్రాలు ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు తెరచుకుని ఉంటాయి. గోల్నాక డివిజన్‌లో డీమార్ట్ ఎదురుగా, అంబర్‌పేట డివిజన్‌లో అలీకేఫ్ చౌరస్తా వద్ద సీవరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ప్రధాన గేట్ పక్కన, కాచిగూడ డివిజన్ చప్పల్‌బజార్ పాత మంజీర హోటల్ పక్కన, బాగ్అంబర్‌పేట డివిజన్‌లోని సిండికేట్ బ్యాంకు సమీపంలోని బతుకమ్మకుంట వద్ద, నల్లకుంట డివిజన్ ఫీవర్ ఆస్పత్రి సమీపంలోని శివానందనగర్‌లో రూ.5 భోజన కేంద్రాలు ఏర్పాటు చేశారు. సామాన్య ప్రజలు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవచ్చు.

బాగ్అంబర్‌పేటలో వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న టీఆర్ఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి, పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, మండప నిర్వాహకులు - రాంనగర్

నాలుగో రోజూ గణేశుడికి ఘనంగా పూజలు

- మండపాల వద్ద అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు

అంబర్‌పేట నియోజకవర్గం పరిధిలో లంబోదరుడికి నాలుగోరోజూ ఘనంగా పూజలు నిర్వహించారు. నియోజకవర్గంలోని అంబర్‌పేట, బాగ్అంబర్‌పేట, నల్లకుంట, గోల్నాక, కాచిగూడ డివిజన్లలో కొలువుదీరిన వినాయక మండపాల వద్ద ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు సోమవారం పూజలు నిర్వహించారు. మండపాల వద్ద అన్నదాన, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. విద్యార్థులకు మండప నిర్వాహకులు వివిధ సాంస్కృతిక పోటీలు నిర్వహించారు.

- బర్కత్‌పుర/నల్లకుంట

బాపూనగర్‌లో శ్రీసాయి యంగ్‌మెన్స్ అసోసియేషన్ ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహిస్తున్న బాగ్అంబర్‌పేట కార్పొరేటర్ పద్మావతిరెడ్డి

తిలక్‌నగర్‌లో ప్రతిష్ఠించిన భారీ వినాయకుడి వద్ద పూజలు నిర్వహిస్తున్న మాజీమంత్రి సి.కృష్ణా యాదవ్

- అంబర్‌పేట డివిజన్ బాపూనగర్‌లో శ్రీసాయి యంగ్‌మెన్స్ అసోసియేషన్ ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్ద బాగ్అంబర్‌పేట కార్పొరేటర్ కె.పద్మావతిరెడ్డి, మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్ పూజలు నిర్వహించారు. అసోసియేషన్ నిర్వాహకులు కె.అశోక్ కుమార్, డి.దయాకర్‌యాదవ్, చందు, సాయికిరణ్, రాజు, సురేందర్, సందీప్, ఎస్‌వీఆర్ ఫంక్షన్ అధినేత వినీత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- మాజీమంత్రి సి.కృష్ణాయాదవ్ కాచిగూడ, గోల్నాక, నల్లకుంట డివిజన్లలోని పలు ప్రాంతాల్లో వినాయక విగ్రహాలవద్ద జరిగినపూజల్లో పాల్గొన్నారు.
- కాచిగూడ డివిజన్ చప్పల్‌బజార్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద కార్పొరేటర్ ఎక్కాల చైతన్య కన్నా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వాహకులు కె.మల్లేషయాదవ్‌ను కార్పొరేటర్ ఎక్కాల చైతన్య కన్నా శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నేతలు ఎక్కాల కన్నా, అశోక్‌రెడ్డి, మున్నాసింగ్, శేఖర్, కిట్టు, లావణ్య, అంజమ్మ, సునీత పాల్గొన్నారు.
- జీహెచ్‌ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు బర్కత్‌పుర కాచిగూడ తదితర ప్రాంతాల్లోని వినాయక విగ్రహాల వద్ద పూజలు నిర్వహించారు.
- బీజేపీ మాజీ కార్పొరేటర్ కన్నె ఉమాదేవి కాచిగూడ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లోని వినాయక మండపాల వద్ద జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. బీజేపీ నగర ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.
- నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవీ రమేష్ దంపతులు తిలక్‌నగర్‌లో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రవీందర్, చంద్రయ్య ముదిరాజ్, హేమ, వెంకటేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.
- అంబర్‌పేట కార్పొరేటర్ పులి జగన్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో గణనాథుడికి పూజలు చేశారు.
- గోల్నాక డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో వినాయక మండపాల వద్ద కార్పొరేటర్ కాలేరు పద్మావెంకటేష్, మాజీ కార్పొరేటర్ కాలేరు వెంకటేష్ గణనాథులకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఆర్.కె.బాబు, జగన్‌యాదవ్, బి.లింగం గౌడ్, డోర్నాల భరత్‌రాజ్, బి.శ్రీకాంత్ పాల్గొన్నారు.
- కాచిగూడ ఆర్టీసీ డిపోలో సోమవారం వినాయక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ చందర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

బర్కత్‌పుర హౌసింగ్ బోర్డుకాలనీలో పూజలు నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ రాంబాబు

కాచిగూడ చప్పల్‌బజార్‌లో మల్లేష్‌ను సత్కరిస్తున్న కార్పొరేటర్ ఎక్కాల చైతన్య కన్నా

తిలక్‌నగర్‌లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ శ్రీదేవి

నల్లకుంటలో పాదయాత్ర నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కిషన్ రెడ్డి

వర్షపునీరు నిల్వకుండా పటిష్ఠ చర్యలు : ఎమ్మెల్యే

బర్కత్‌పుర: నల్లకుంట డివిజన్‌లోని పలు ప్రాంతాలలో వర్షపునీరు నిల్వ కుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే జి.కిషన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వర్షపునీరు సజావుగా వెళ్లేందుకు పైపులైన్ల నిర్మాణం చేపట్టాలని ఇందుకోసం ప్రతిపాదనలు రూపొందించాలని ఆయన సూచించారు. సోమవారం డివిజన్‌లోని ఇందిరానగర్, తిలక్‌నగర్ మెయిన్ రోడ్డు, ఫీవర్ ఆసుపత్రి, కేర్ మోడల్ స్కూల్ తదితర ప్రాంతాల్లో అధికారులతో కలిసి ఎమ్మెల్యే పాదయాత్ర చేసి, సమస్యలను తెలుసుకున్నారు. స్థానికుల వినతులపై ఎమ్మెల్యే కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. వర్షపునీరు నిల్వకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రతిపాదనలు రూపొందిస్తే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు శ్యాంరాజ్, నాయకులు శ్రీనివాస్, అమృత, వరలక్ష్మి, సంధ్య, మధుసూదన్, సురేష్ యాదవ్, ఏకే బాబు, గోపి, ధర్మేందర్, కేవీ.నర్సింగ రావు, స్థానికులు శ్రీకాంత్, బాలకృష్ణ, రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

వీరన్న గుట్టపై శ్యామ్‌బాబా మందిరం

లోకల్ గైడ్

కాచిగూడ రైల్వే స్టేషన్ ఎదురుగా వీరన్న గుట్టపై శ్యామ్‌బాబా మందిరం వెలసింది. ఈ మందిరం ప్రాంగణంలోని శ్యామ్‌బాబా వీరభద్రస్వామి, బలరామకృష్ణులు, పార్వతీ వరమేశ్వరులు, సీతారామాంజనేయస్వామి, గణపతి దేవాలయం, నవగ్రహాలు, నల్లపోచమ్మ ఆలయాలు ఉన్నాయి. ఈ దేవాలయం రాష్ట్ర పర్యాటక శాఖ జాబితాలో చేరింది. నిత్యం వందలాది మంది భక్తులు ఈ దేవాలయానికి వస్తుంటారు.
ఆలయ సమయాలు: శ్యామ్‌బాబా మందిర్‌ను ప్రతిరోజూ ఉదయం 5 గంటలకు తెరుస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మూసివేస్తారు. తిరిగి సాయంత్రం 4నుంచి రాత్రి 10.30 గంటల వరకు ఈ దేవాలయం తెరిచి ఉంటుంది.
నిత్యాన్నదానం: శ్యామ్‌బాబా మందిర్ ప్రాంగణంలో నిత్య అన్నదానం నిర్వహిస్తున్నారు. శ్యామ్ మందిర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ అన్నదానం జరుగుతోంది. ప్రతిరోజూ మధ్యాహ్నం 12 నుంచి 1.30గంటల వరకు ఈ అన్నదానం చేస్తారు.
ఉచిత యోగా: శ్యామ్‌బాబామందిర్ ప్రాంగణంలో రోజూ ఉదయం 6నుంచి 7.30గంటల వరకు ఉచిత యోగాశిబిరాన్ని నిర్వహిస్తున్నారు.
ఉచిత ఫిజియోథెరపీ కేంద్రం: శ్యామ్‌బాబా మందిర్ ప్రాంగణంలో ఉచిత ఫిజియోథెరపీ కేంద్రం నిత్యం పనిచేస్తోంది. ప్రతిరోజూ సాయంత్రం 6 నుంచి రాత్రి 8గంటల వరకు ఈ ఉచిత ఫిజియోథెరపీ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవచ్చు.

ఓసీల సమస్యలపై స్పందించాలి

బర్కత్‌పుర: ఓసీల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించకపోతే జాతీయస్థాయిలో ఉద్యమిస్తామని ఓసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి హెచ్చరించారు. బషీర్‌బాగ్‌లోని న్యూఎమ్మెల్యే క్వార్టర్స్‌లో గల సంఘం కార్యాలయంలో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నేతలు కరుణాకర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ మేజర్ జనరల్ సిన్హా నివేదికనుఅమలుచేయాలని డిమాండ్‌చేశారు.

రోగులతో ఫీవర్ ఆసుపత్రి కిటకిట

- భారీ వర్షాలతో జ్వరాలబారిన పడుతున్న నగర ప్రజలు
- వాననీరు నిలువ ఉండడంతో పెరుగుతున్న ఈగలు, దోమలు
- డెంగీ, మలేరియా వ్యాధులతో చేరుతున్న రోగులు

ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న రోగులు

బర్కత్‌పుర: నల్లకుంటలోని ఫీవర్ ఆసుపత్రికి రోగుల తాకిడి పెరిగింది. నాలుగు రోజులుగా నగరంలో భారీ వర్షాలు కురుస్తుండడం, వాతావరణంలో పెనుమార్పులు రావడం వల్ల ప్రజలు జ్వరాల బారినపడుతున్నారు. ఫీవర్ ఆసుపత్రి ప్రాంగణం రోగులతో కిటకిటలాడుతోంది. ఫీవర్ ఆసుపత్రికి రోగుల తాకిడి సోమవారం బాగాపెరిగింది. ఆసుపత్రి ప్రాంగణం, ఓపీ విభాగం కిటకిటలాడింది. జ్వరాలు, వాంతులు, విరేచనాలు, జలుబు, గొంతు నొప్పి, దగ్గు, మలేరియా, డెంగీ వంటి సమస్యలతో రోగులు ఆసుపత్రికి తరలివచ్చారు. భారీ వర్షాలకు ముందు రోగుల తాకిడి అంతంత మాత్రం ఉండగా మూడు రోజులుగా రోగుల తాకిడి పెరిగింది. ఈ నెల 23న ఫీవర్ ఆసుపత్రికి స్వైన్‌ఫ్లూ కేసు వచ్చిన విషయం విదితమే. అదే విధంగా డెంగీ, మలేరియా కేసులు కూడా పెరుగుతున్నాయి. భారీ వర్షాలతో ఎక్కడ పడితే అక్కడ మురికినీరు నిలవ ఉండడంతో ఈగలు, దోమలు వృద్ధిచెంది డెంగీ, మలేరియా కేసులు పెరుగుతున్నాయి.

కిక్కిరిసిన ఓపీ ప్రాంగణం

ఫీవర్ ఆసుపత్రికి రోగుల తాకిడి పెరుగుతుండడంతో వైద్యులు కూడా అందుకు తగ్గట్టు వైద్య సేవలు అందిస్తున్నారు. సోమవారం రోజే సుమారు 1200 మంది ఓపీ విభాగంలో చికిత్సలు పొందారు. ముఖ్యంగా వైరల్ ఫీవర్, వాంతులు, విరేచనాలు, జలుబుతో బాధపడుతున్న వారు ఎక్కువగా ఫీవర్ ఆసుపత్రికి వస్తున్నారు. డెంగీ, మలేరియా కేసులు కూడా క్రమేపీ పెరుగుతున్నాయి. మూసీ నది పరివాహక ప్రాంతాల నుంచి వచ్చిన వారిలో మలేరియా లక్షణాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని ఆసుపత్రి వైద్యులు పేర్కొంటున్నారు. ఒకవైపు భారీ వర్షాలతోపాటు మరోవైపు డ్రైనేజీలు పొంగిపొర్లుతూ మంచినీటి పైప్‌లైన్‌లో కలుస్తున్నాయి. ఆ నీటిని తాగిన వారు రోగాల బారినపడుతున్నారు. గొంతు నొప్పి, విరేచనాలతో బాధపడుతున్న వారు ఫీవర్ ఆసుపత్రిలో చేరుతున్నారు. ప్రతి రోజూ ఫీవర్ ఆసుపత్రికి వస్తున్న వారిలో సుమారు 20 నుంచి 50 మంది వరకు ఇన్‌పేషంట్లుగా చేరుతున్నారు. దీంతో వార్డుల్లో బెడ్‌లు రోగులతో నిండిపోతున్నాయి. అయితే ఫీవర్ ఆసుపత్రిలో అన్ని రకాల జ్వరాలకు మెరుగైన వైద్య చికిత్సలు అందుతుండడంతో రోగులు త్వరితగతిన కోలుకుంటున్నారు. మలేరియా, డెంగీ రోగులకు రక్తపరీక్షలు నిర్వహించి వైద్యం అందిస్తున్నారు.

ఓపీ విభాగంలో బారులు తీరిన రోగులు, వారి కుటుంబీకులు

చిన్నారితో ఆసుపత్రికి వచ్చిన వృద్ధురాలు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల వైరల్ ఫీవర్‌తోపాటు పలు రకాల జ్వరాలబారిన నగర ప్రజలు పడుతున్నారు. ఇటీవల స్వైన్‌ఫ్లూ కేసు కూడా ఆసుపత్రికి వచ్చింది. విరేచనాలు, జ్వరం, వాంతులు, గొంతు నొప్పితో వచ్చే రోగుల సంఖ్య కూడా పెరుగుతోంది. ప్రజలు ఎలాంటి ఆందోళనా చెందాల్సిన అవసరంలేదు. ఫీవర్ ఆసుపత్రిలో అన్నిరకాల మందులూ అందుబాటులో ఉన్నాయి. రోగులకు మెరుగైన వైద్యచికిత్సలు అందిస్తున్నాం. సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

- డా.శంకర్, సూపరింటెండెంట్, ఫీవర్ ఆసుపత్రి

విద్యుత్ అమరవీరులకు నివాళులర్పిస్తున్న సీపీఐ నగర సమితి నాయకులు

బర్కత్‌పుర: ఉమ్మడి ఏపీలో 12సంవత్సరాల పాటు విద్యుత్ చార్జీలు పెరుగకపోవడం విద్యుత్ పోరాట అమరుల త్యాగాలఫలితమేనని సీపీఐ నగరసమితి కార్యదర్శి ఇ.టి. నర్సింహ అన్నారు. విద్యుత్ పోరాటం జరిగి 17ఏళ్లు నిండిన సందర్భంగా సోమవారం బషీర్‌బాగ్‌లోని విద్యుత్ అమరవీరుల స్థూపం వద్ద సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజలకు ఇష్టానుసారంగా హామీలు ఇస్తున్నారని, కానీ ఏ ఒక్కటీ అమలుకు నోచుకోవడంలేదని ఆరోపించారు. హామీలు అమలు చేయకపోతే ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్రసమితి సభ్యుడు వెంకటేషం, నగరకార్యవర్గ సభ్యుడు నర్సింహా, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో ప్రసంగిస్తున్న బత్తుల చంద్రమౌళి

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను పటిష్ఠంగా అమలు చేయాలి-దళిత సంఘాల జేఏసీ

బర్కత్‌పుర: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను పటిష్ఠంగా అమలు చేయాలని దళిత సంఘాల జేఏసీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు చంద్రమౌళి, సదస్సు నిర్వాహణ కమిటీ కన్వీనర్ బొజ్జా యాదగిరి డిమాండ్ చేశారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం రాష్ట్రస్థాయి దళిత బహుజన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వారు మాట్లాడుతూ సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించకుండా ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికే ఖర్చు చేయాలని వారు కోరారు. ఎన్నికలకు ముందు సీఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. ఈ సదస్సులో జేఏసీ నేతలు ఎన్.కనకయ్య, టి.వెంకటరాజం, సిద్ది మల్లేశం, జగదీష్, శంకర్‌గౌడ్, సన్ని, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ డివిజన్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యం : శ్రీదేవీ రమేష్

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రీదేవీ రమేష్

బర్కత్‌పుర: నల్లకుంట డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలనూ శాశ్వతంగా పరిష్కరించి ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకువెళ్తున్నట్లు డివిజన్ కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవీరమేష్ అన్నారు. డివిజన్‌లోని సంజయ్‌గాంధీనగర్ నుంచి విజ్ఞాన్‌పురి హట్స్ వరకు వర్షపు నీటి పైపులైను నిర్మాణ పనులను సోమవారం కార్పొరేటర్ ప్రారంభించారు. రూ.5.1లక్షలతో ఈ పైపులైనును నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా గరిగంటి శ్రీదేవీ రమేష్ మాట్లాడుతూ ప్రజలు వర్షపునీరు పోవడానికి పైపులైను నిర్మించాలని కోరారని దీనికి అనుగుణంగా నిధులు మంజూరు చేయించి పనులను చేపట్టామన్నారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే తక్షణమే వాటిని పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో ఎల్‌ఈడీ లైట్లను ఏర్పాటు చేస్తున్నామని దీనివల్ల విద్యుత్ ఆదా అవుతుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నగర నాయకుడు గరిగంటి రమేష్, బస్తీవాసులు బాలయ్య, బిక్షపతిగౌడ్, పోచయ్య, సత్యనారాయణ, శంకర్, ప్రసాద్, యాదయ్యరాజు, మహేశ్వరీ, అనసూయ, సోని, భారతమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన

ఇందు మూలంగా శ్రీమతి A.గీత, సహాయక కార్య నిర్వాహక ఇంజినీరు, ఆర్.డబ్ల్యు.యస్ &యస్, ఉప-విభాగము, కర్నూలు వారికి తెలియజేయడమేమనగా మీరు అనధికారికంగా 11.06.2007 నుండి సెలవులో పోయినేటికి రానందున మీపై డిపార్టుమెంటు రూలు 20(2)&(3); 20(5) (C) ఆఫ్ APCS (CC&A) రూల్స్ 1991 ప్రకారం ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ ఆర్డర్ యివ్వబడినది. మరియు మీ మీద డిపార్టుమెంటు ఎంక్వయిరీ వేయడం జరిగినది. సదరు కాపీని రిజిస్టర్ పోస్ట్ ద్వారా **ఇంటి నెం. 1-8-708/B2, ఉదయ మెడో, ఫ్లాట్ నం. 202, శంకర మఠము వెనుక, నల్లకుంట, హైదరాబాదు-44** అడ్రసుకు పంపగా ఆ అడ్రసులో లేరని తిరిగి మాకు అందినది. మరల చివరి నోటీసు 09.08.2017న మా దగ్గర హాజరు కమ్మని మీకు అదే అడ్రసుపై రిజిస్టర్‌లో పంపినాము. తిరిగి మాకు మీరు పై అడ్రసులో లేరని అందినది. అందుకై యీ పత్రికా ప్రకటన యిస్తూ మీరు ఎంక్వయిరీ ఆఫీసరు అయిన పర్యవేక్షక ఇంజినీరు, ఆర్.డబ్ల్యు.యస్ & యస్, కర్నూలు వారి ఎదుట **08.09.2017**న హాజరు కావలసిందిగా కోరడమైనది. మీరు హాజరు కాని పక్షములో మీపై నిబంధనల మేరకు తదుపరి చర్య తీసుకొనబడును.

సం/- (డి.వెంకట రమణ), ప్రెజెంటింగ్ ఆఫీసరు, ఆర్.డబ్ల్యు.యస్ & యస్ డిపార్టుమెంటు, కర్నూలు.

ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి

గోవిందరావు : 97036 18721
చంద్రమోహన్ : 9985400064

'కాలం చెల్లిన వాహనాలపై చర్యలు తీసుకోవాలి'

కవాడిగూడ: సీఎన్‌జీ, ఎల్‌పీజీ గ్యాస్ వినియోగిస్తూ కాలం చెల్లిన వాహనాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ విని యోగదారుల హక్కుల సంస్థ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రామగిరి హరిబాబు సోమవారం ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. వి.రవియాదవ్, జి.శివకుమార్, సుగుణ్‌రాజ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. కాలంచెల్లిన సీఎ న్‌జీ, ఎల్‌పీజీ గ్యాస్ వినియోగిస్తూ వాహనాలు నడుపుతున్నవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి చర్యలు తీసుకోవాలని కోరారు.

'దోమల నివారణపై అవగాహన కల్పించాలి'

రాంనగర్: బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లో దోమల నివారణ కోసం ప్రజలు, విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు జీహెచ్‌ఎంసీ మలేరియా విభాగం అధికారులు బస్తీలు, పాఠశాలల్లో అవగాహన కార్య క్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కార్పొరేటర్ కె.పద్మావతిరెడ్డి అన్నారు. జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో బాగ్‌అంబర్‌పేటలోని దయానంద్ స్కూల్‌లో సోమ వారం దోమల నివారణ, అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దోమల నివార ణకు తీసుకోవాల్సిన చర్యలను జీహెచ్‌ఎంసీ అధికా రుల ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. విద్యార్థులకు వాటిని తెలియజేసి తమ ఇంట్లో ఆ విధంగా నివా రణ చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. ఇంట్లో నీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు. ముఖ్యంగా టైర్లు, కుండలు, మట్టి పాత్రలు ఉంటే దోమలు ఎక్కువగా వృద్ధి చెందుతాయని, దీంతో అనారోగ్యం పాలవుతారని అన్నారు. దోమల నివారణ చర్యలు బస్తీలలో చేపట్టాలని ఆమె అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఎంటమా లజీ ఎఈ నరేష్‌రెడ్డి, దయానంద్ స్కూల్ కరస్పాం డెంట్ రాఘవేందర్, నాయకులు రవి, అనసూయ, ఎం.ఎస్.రెడ్డి, కెంచె మహేష్ పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కె.పద్మావతిరెడ్డి, అధికారులు

హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల నుంచి రూ.16.40 లక్షల ఆస్తిపన్ను వసూలు

రాంనగర్: అంబర్‌పేట సర్కిల్-16 పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, వ్యాపార వాణిజ్య సంస్థలు, గృహనిర్మాణదారుల నుంచి రావాల్సిన ఆస్తిపన్ను బకాయిలను వసూలుచేసేందుకు జీహెచ్‌ఎంసీ 16 అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని డీడీ కాలనీలోని కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన హోటల్ మేనేజ్ మెంట్ కళాశాల నుంచి రావాల్సిన ఆస్తిపన్ను బకాయి రూ.16.40 లక్షలు చెక్కును సోమవారం ఎఎంసీ నారాయణరావు వసూలుచేశారు. కార్యక్ర మంలో జీహెచ్‌ఎంసీ టాక్స్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం అధ్యక్షుడిగా నరేందర్

నల్లకుంట: అంబర్‌పేట నియోజకవర్గం పద్మశాలీ సంఘం నూతన అధ్యక్షుడుగా ఎనుగంటి నరేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నియోజ కవర్గ సంఘం ప్రతినిధులు ఆయనను కొత్త అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం అధ్యక్షుడు గోశిక యాదగిరి, కత్తుల సుదర్శన్‌రావు ఆయ నకు నియామకపత్రాన్ని అందజేసి నరేందర్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. నరేందర్ మాట్లాడుతూ సంఘం ప్రతినిధులు, పెద్దలు, అన్ని డివిజన్ల సభ్యులతో కలిసి సంఘాన్ని మరింత పటిష్టం చేయడా నికి కృషి చేస్తానన్నారు. ఐక్యతతో ముందుకు వెళ్తానన్నారు. తనను నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నుకునేందుకు సహకరించిన సంఘం నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

బాపూజీనగర్‌లో అన్నదానంలో పాల్గొన్న టీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కె.బాబూరావు తదితరులు

బాపూజీనగర్‌లో అన్నదానం

ముషీరాబాద్: ముషీరాబాద్ డివిజన్ బాపూజీనగర్‌లో ఓం గంగా భవానీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వ రుడి మండపం వద్ద డాక్టర్లు శైలజ, విక్రమ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. సోమవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా టీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కె.బాబూరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా గణనాథుడికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనను అసోసియేషన్ నిర్వాహకులు సన్మానించారు. ఉత్సవాలను ఐక్యంగా జరుపుకోవాలని కోరారు.

'ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి'

రాంనగర్: జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు సర్కిల్ కార్యా లయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ముషీరాబాద్ నియోజకవర్గంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకో వాలని సర్కిల్-15 డీఎంసీ కృష్ణశేఖర్ సూచించారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జీహెచ్‌ఎంసీకి సంబంధించిన సమస్యలు, వివాదాలు ఉంటే ప్రజావాణిలో తమ దృష్టికి తీసుకురావా లని సూచించారు.

రాంనగర్‌లోని బాప్టిస్ట్ చర్చి వద్ద ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద యూత్ అసోసియేషన్ సభ్యుల పూజలు

నోట్ పుస్తకాలు పంచుతున్న వి.శ్రీనివాస్‌రెడ్డి, అప్సా డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

'పేద విద్యార్థులకు చేయూతనివ్వాలి'

రాంనగర్: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు కావాల్సిన పాఠ్య పుస్త కాలు, దుస్తులు, ఇతర వ స్తువులు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని రాంనగర్ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల లకు అప్సా స్వచ్ఛంద సంస్థ, ఎన్టీపీసీ సంస్థలు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. ఆజా మాబాద్‌లోని వీఎస్టీ యూనియన్ కార్యాలయ ఆవరణలో కొనసాగుతున్న కార్మిక శాఖ ప్రభుత్వ పాఠ శాల విద్యార్థులకు ఎన్టీపీసీ, అప్సా సంస్థ సంయుక్తాధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం నోట్ పుస్త కాలు ఇతర వస్తువులను అందజేశారు. కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో అప్సా సంస్థ కృషిని ఇతర సంస్థలు స్ఫూర్తిగా తీసుకుని పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో అప్సా సంస్థ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, వీఎస్టీ యూనియన్ ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణమూర్తి, రాజశేఖర్‌గౌడ్, బొట్టు రమేష్, పార్వతి, విజయ్, అనూష పాల్గొన్నారు.

'గణేశ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి'

ముషీరాబాద్: నగరంలో గణేశ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని భాగ్యనగర గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి భగవంతరావు అన్నారు. సోమవారం ముషీరాబాద్‌లో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుడి మండపాన్ని సందర్శించిన భగవంత రావు, విజయకుమార్ ప్రత్యేక పూజలు చేశారు. అసోసియేషన్ నిర్వాహకులు నవీన్‌గౌడ్, నాగు, విజ యకుమార్ ఆయనను సన్మానించారు. అనంతరం భగవంతరావు మాట్లాడుతూ ప్రతిరోజు మండపా లలో పూజలు నిర్వహిస్తూ ఆధ్యాత్మికతను ప్రజల్లో పెంపొందించాలన్నారు. గణేశ్ ఉత్సవ నిర్వాహకులు కంచి కుమార్, కుషాల్, సాయి, అనిల్, శ్రీనివాస్, శివ పాల్గొన్నారు.

కనుల పండువగా బిల్వార్చన

చిక్కడపల్లి: ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని లక్ష్మీగణపతి దేవాలయంలో జరుగుతున్న స్వామివారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి బిల్వార్చన కనులపండువ నిర్వహించారు. బిల్వాలతో స్వామివారిని ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి సుప్రభాతం, బిందెతీర్థం అనంతరం మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, గణపతి హోమం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళల ఆధ్వర్యంలో సామూహిక లలిత, విష్ణుసహస్రనామ పారాయణోత్స వాలు నిర్వహించారు. భజన, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పల్లకిసేవ, బలిహరణ, నివేదన, హారతి, మంత్రపుష్పం వేదపండితులు జరిపించారు. సోమవారం ఆలయానికి విచ్చేసిన ముషీరాబాద్ బీజేపీ ఎమ్మెల్యే డా. కె.లక్ష్మణ్‌ను ఆలయ ఛైర్మన్ బీఎన్.శ్రీనివాస్‌రావుయాదవ్, ఈవో దేవనాథం సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు కాశీనాథశర్మ, ధర్మకర్తలు చింగి శ్రీని వాసరావు, మురళీధర్, కిషోర్‌కుమార్, వై.చంద్రశేఖర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

రూబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న పులి జగన్

'రూబెల్లా వ్యాక్సిన్‌ను వేయించాలి'

అంబర్‌పేట: తట్టు, అమ్మతల్లి లాంటి వ్యాధులు రాకుండా తల్లిదండ్రులు తమ చిన్నారులకు రూబెల్లా వ్యాక్సిన్ తప్పకుండా వేయించాలని అంబర్‌పేట కార్పొరేటర్ పులిజగన్ అన్నారు. శని వారం అంబర్‌పేట ప్రగతి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రూబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. పులిజగన్ మాట్లాడుతూ అమ్మతల్లి వ్యాధి రాకుండా తెలంగాణ ప్రభుత్వం చిన్నారుల కోసం ఏర్పాటుచేసిన రూబెల్లా వ్యాక్సిన్ ఉపయోగకరమైందన్నారు. కార్యక్రమంలో పాఠశాల కర స్పాండెంట్ మధు, ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, టీఆర్‌ఎస్ నాయకులు విష్ణువర్ధన్, రవి, బాబుమియా పాల్గొన్నారు.

ప్రేమ్‌నగర్‌లో వినాయకున్ని దర్శించిన ఎమ్మెల్యే రాజాసింగ్‌ను సన్మానిస్తున్న జైకుమార్, తదితరులు

అంబర్‌పేటలో వినాయకులను దర్శించుకున్న ఎమ్మెల్యే రాజాసింగ్

అంబర్‌పేట: గోషామహల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రాజా సింగ్ ఆదివారం రాత్రి అంబర్‌పేట నియోజకవర్గంలోని పలు బస్తీలలో ఏర్పాటుచేసిన వినాయకుడి విగ్రహాలను దర్శించుకు న్నారు. అంబర్‌పేట డివిజన్‌లోని ప్రేమ్‌నగర్, పటేల్‌నగర్, బాపూ నగర్, చెన్నారెడ్డినగర్, నరేందర్‌నగర్ తదితర బస్తీలలో వినాయ కుడి విగ్రహాలకు ఆయన పూజలు నిర్వహించారు. ప్రేమ్‌నగర్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శ్రీరామ్ యువసేన అంబర్‌పేట నియోజకవర్గం కన్వీనర్ జైకుమార్ రాజాసింగ్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శంకర్ పాల్గొన్నారు.

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి
చార్మినార్ జోన్ పరిధిలోని సమస్యలను పై నెంబర్‌లకు ఫోన్ చేసి తెలపవచ్చు

రాజేంద్రనగర్	9985411065
చార్మినార్/పహాడిషరీఫ్	98484 15181
చాంద్రాయణగుట్ట	80084 95517
మదీన	99486 61189
హసన్‌నగర్	9393363212

లోకల్ గైడ్

ఫలక్‌నుమా రైతుబజార్‌లో కూరగాయల ధరలు

చాంద్రాయణగుట్ట: ఫలక్‌నుమా రైతుబజార్‌లో కూరగాయల ధరలు (కిలోకు) ఈ విధంగా ఉన్నాయి. ఈ రోజు ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయని రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్ ముజీబుద్దీన్ ఖాన్ తెలిపారు.

ఉసిరికాయ 23, బీట్‌రూట్ 23, కాకరకాయ 25, సొరకాయ15, వంకాయ 30, క్యాబేజీ 13, క్యాప్సికమ్ 29, క్యారెట్ (లోకల్) 26, క్యారెట్ (బెంగుళూరు) 52, గోబిపువ్వు 13, గోరుచిక్కుడ 19, చామ గడ్డ 30, దోసకాయ 13, దొండకాయ 20, మునగకాయలు 40, ఉల్లి గడ్డ 25, చిక్కుడుకాయ 43, బిన్నీస్(లోకల్) 40, పచ్చిమిర్చి 25, మామిడికాయ 25, ఉల్లి పొరక 35, పచ్చి బఠానీ 50, అరటికాయ9, కీర 10, బెండకాయ 23, ఆలుగడ్డ 15, బూడిద గుమ్మడికాయ 10, ముల్లంగి 9, బీరకాయ 19, పొట్లకాయ 19, నిమ్మకాయలు 22-24 (డజన్), టమోట 39, కందగడ్డ 20

ఆధ్యాత్మిక సమాచారం

చాంద్రాయణగుట: లాల్‌దర్వాజ శ్రీ సింహవాహిని మహంకాళి దేవాలయంలో ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు అభిషేకం, 7 గంటలకు కుంకుమార్చన, 7-30 గంటలకు మహాహారతి, మధ్యాహ్నం 1 గంటకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని, ఆలయ నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం 6-30 గంటలకు కుంకుమార్చన, 7-30 గంటలకు హారతి, 8-30 గంటల వరకు ప్రత్యేక పూజలు ఉంటాయి.

● అక్కన్నమాదన్న శ్రీ మహంకాళి దేవాలయంలో ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు అభిషేకం, ప్రత్యేక అలంకరణ, 9 గంటలకు మహా హారతి, 11 గంటలకు అర్చనలు, తీర్థ ప్రసాదాలు తిరిగి సాయంత్రం 6 గంటలకు అర్చన, 7 గంటలకు హారతి, 7-30 గంటలకు పవలింపు సేవ ఉంటాయి.

రాజేంద్రనగర్: బుద్వేల్ శివాంజనేయస్వామి దేవాలయంలో ప్రతి శనివారం రాత్రి 9 గంటల నుంచి 10-30 గంటల వరకు భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అంతేకాకుండా ప్రతి ఏకాదశి, అమావాస్య, పౌర్ణమి రోజులలో భజనలు ఉంటాయి. ప్రతి శనివారం దేవాలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

అవగాహనలేకే తప్పుదారి: కార్పొరేటర్

హసన్‌నగర్: ఖురాన్, హదీసులపై అవగాహన లేని కొంతమంది ముస్లింలు తప్పుదారి పడుతున్నారని శాస్త్రిపురం కార్పొరేటర్ మహ్మద్ మిస్బావుద్దీన్ అన్నారు. సోమవారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ ఇటీవల సుప్రీంకోర్టు త్రిపుల్ తలాక్‌పై ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని, అయితే అందులోని సామాజిక అంశాలను మరింత లోతుగా విశ్లేషించాల్సిన అవసరముందన్నారు. ఇస్లాం మతం మహిళలకు అధిక గౌరవం, ప్రాధాన్యమిస్తుందని, ఇస్లాం మతంలో ఎక్కడా వెనువెంటనే తలాక్ ఇచ్చే సంప్రదాయం లేదన్నారు. తలాక్ ఇవ్వడానికి ఇస్లాం మతంలో నియమ నిబంధనలు స్పష్టంగా ఉన్నాయన్నారు. భార్యాభర్తల మధ్య విబేదాలు వచ్చినప్పుడు ఇరువురు పెద్దల సమక్షంలో రాజీకి ప్రయత్నించాలని, అప్పటికే ఇద్దరి మధ్య సయోధ్య కుదరకపోతే ఒకసారి తలాక్ అని చెప్పిన తర్వాత మరో నెలరోజుల తర్వాత మరోసారి తలాక్ అని చెప్పాల్సి ఉంటుందని, చివరగా మూడో నెలలో మూడోసారి తలాక్ అని చెప్పి విడాకులు పొందవచ్చన్నారు. విడాకుల విషయంలో స్త్రీ, పురుషులిద్దరికీ సమాన హక్కు ఉంటుందన్నారు. భర్తతో కలిసి కాపురం చేయలేనని భార్య నిర్ణయించుకున్నప్పుడు ఆమె ఖులా పేరుతో భర్తతో విడిపోవచ్చన్నారు. అంతేకాని ఇస్లాం మతం మహిళలకు ఎలాంటి అన్యాయం జరగనివ్వదన్నారు. ఈ విషయంలో ముస్లిం మతగురువులు, ఉలమాలు పెళ్లి సమయంలోనే వధూవరులకు అవగాహన కల్పించాలన్నారు. ఇస్లాంలో తలాక్ ఇవ్వడం ప్రవక్త ముహమ్మద్‌కు ఇష్టం ఉండదని, భార్యకు విడాకులు ఇవ్వడం అంటే అల్లాను బాధపెట్టడమేనని ఇస్లాం బోధించిందన్నారు. ఇప్పటికైనా షియా, సున్నీ విబేధాలను పక్కనపెట్టి ఉలమాలు అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఒకవేళ భార్య వల్ల ఎలాంటి పొరపాట్లు జరిగినా వారిని క్షమించి హాయిగా సంసారం సాగించాలని, విడాకుల వరకు పరిస్థితి రాకుండా చూసుకోవడం మంచిదని అన్నారు.

పూజలందుకొంటున్న గణనాథుడు

చాంద్రాయణగుట్ట: వాడవాడలా గణేశ్ మండపాలలో కొలుదీరిన గణనాథుడికి నిర్వాహకులు, స్థానికులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. దీంతో పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉప్పుగూడలో శ్రీ వినాయక యూత్ అసోసియేషన్ తాడెం శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆకారంలో గణేశ్ మండపాన్ని రూపొందించడంతో భక్తులు శ్రీనివాసుడు రూపంలో ఉన్న గణనాథుడిని దర్శించుకోవడానికి భక్తులు పెద్దసంఖ్యలో వస్తున్నారు.

సుధా టాకీస్ వద్ద ఏర్పాటు చేసిన భారీ గణపతి మండపం



శ్రీనివాసుడి ఆకారంలో వినాయకుడు

భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి కార్యదర్శి కొడిమహేందర్, దక్షిణ మండలం ఇన్‌చార్జి సీహెచ్ రూప్‌రాజ్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఆర్‌ఎస్‌ఎస్ దక్షిణ క్షేత ప్రచారక్ ఆలే శ్యామ్‌జీ పాతనగరంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేశ్ నిమజ్జనం చేయడానికి వారాలతో సం బంధం లేదని, అనంత చతుర్ధశి రోజు నిమజ్జనం చేయవచ్చన్నారు. సెప్టెంబర్ 5 మంగళవారం వస్తుందని, ఎలాంటివి పట్టించుకోకుండా నిమజ్జనం చేయాలన్నారు.

ఉప్పుగూడలో తిరుమల తిరుపతి దేవస్థానంలో ఆకారంలో ఏర్పాటు చేసిన మండపం

మట్టి గణపతిని పూజిస్తున్న చిన్నారులు

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్‌పల్లిలో వినాయకుడికి పూజలు చేస్తున్న మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి

'చెత్త, జంతు వ్యర్థాలను తొలగించేలా చర్యలు చేపట్టాలి'

చార్మినార్: గణేశ్ ఉత్సవాలు, బక్రీద్ సందర్భంగా ఎక్కడ చెత్త పడకుండా జీహెచ్‌ఎంసీ, పోలీస్‌శాఖ సంయుక్తంగా చెత్త, జంతు వ్యర్థాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని దక్షిణ మండలం డీసీపీ వి.సత్యనారాయణ, జోనల్ కమిషనర్ ఎస్. శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం పోలీస్ అధికారులు, జీహెచ్‌ఎంసీ అధికారులతో డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గతేడాది మాదిరిగానే ఈసారి కూడా జంతు వ్యర్థాల సేకరణ కోసం పెద్దపెద్ద ప్లాస్టిక్ కవర్లను పంపిణీ చేస్తున్నామన్నారు. మసీదులు, మదర్సాల ద్వారా ప్లాస్టిక్ కవర్లను పంపిణీ చేస్తామన్నారు. గణేశ్ మండపాల వద్ద అన్నదానం చేసిన సమయంలో పూజలు చేసిన సమయంలో కూడా చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా మండపాల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం రోజు గణేశ్ మండపాల నిర్వాహకులకు ప్లాస్టిక్ కవర్లను అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతన్న జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

'నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి'

పత్తికుంట చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

రాజేంద్రనగర్: గణేశ్ నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ విజయలక్ష్మి, అధికారులతో కలిసి ఆయన పత్తికుంట చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనం రోజు పత్తికుంట వద్ద తగినన్ని క్రేన్‌లను ఏర్పాటు చేయాలన్నారు. అర్ధరాత్రి వరకు నిమజ్జనాలు జరిగే అవకాశమున్నందున లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. మరోసారి పత్తికుంట చెరువును పరిశీలిస్తానని, అప్పటివరకు ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని సర్కిల్ కమిషనర్‌కు సూచించారు.

ఐదుగురి పేకాటరాయుళ్ల అరెస్ట్

మదీన: పేకాట ఆడుతున్న ఐదుగురిని కాలాపత్తర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సోమవారం వారిని 9వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా కేసు విచారించిన మెజిస్ట్రేట్ అల్తాఫ్ హుసేన్ వారికి రెండు రోజుల జైలుశిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. వివరాలివిధంగా ఉన్నాయి.. ఖాజా పహాడి ప్రాంతంలో ఓ స్థావరంలో పేకాడుతున్నారని విశ్వసనీయ సమాచారమందుకున్న కాలాపత్తర్ ఇన్‌స్పెక్టర్ రుద్రభాస్కర్ ఆదేశాల మేరకు ఎస్సై సందీప్‌కుమార్ సిబ్బందితో కలిసి వెళ్లి స్థావరంపై దాడిచేశారు. పేకాడుతు న్న మహ్మద్ హుసేన్ (40), మహ్మద్ మోసిన్‌ఖాన్ (38), మహ్మద్ ఇస్మాయిల్ (47), భారశెట్టి జగన్నాథ్ (37), సయ్యద్ మతీన్(26)లను అరెస్ట్ చేశారు. కేసును ఎస్సై దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసుల అదుపులో నిందితులు

ఫొటో మీది... ప్రచురణ మాది..

మీ ప్రాంతంలోని ఎలాంటి సమస్యలనైనా ఆంధ్రజ్యోతి ద్వారా అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలంటే 9010953101 వాట్సప్ నెంబర్‌కు ఫొటోలతో పాటు మీ పేరు రాసి పంపండి. వాటి పరిష్కారానికి మేము కూడా అధికారులతో మాట్లాడుతాం.

- చార్మినార్ జోన్

పాతబస్తీలో బక్రీద్ సందడి

జోరుగా పొటేలు, మేకల కొనుగోలు

మదీన: పాతబస్తీలో బక్రీద్ పండుగ హడావుడి మొదలైంది. పండుగ రోజు మేకలు, గొర్రెలను బలివ్వడం ముస్లింల సంప్రదాయం కావడంతో ఆర్థిక స్థోమత ఉన్న ముస్లింలు పశువులను కొనుగోళు చేస్తున్నారు. నగర చుట్టుపక్కన ప్రాంతాలనుంచే కాకుండా విజయవాడ, గుంటూరు, కర్నూలు, శ్రీశైలం, కల్వకుర్తి, నల్గొండ, మిర్యాలగూడ, జనగాం తదితర ప్రాంతాల నుంచి వ్యాపారులు మేకలు, గొర్రె పొటేళ్లను తెచ్చి పాతబస్తీలో విక్రయిస్తున్నారు. ప్రధాన రహదారుల పక్కన టెంట్లు ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. దీంతో పాతబస్తీలో ఎక్కడ చూసినా ఎక్కడ చూసినా మేకలు, గొర్రెలు గుంపులుగా కనబడుతున్నాయి. పాతబస్తీలోని పిసల్‌బండ, సంతోష్‌నగర్, చాంద్రాయణగుట్ట, బార్కస్, బండ్లగూడ, దారుల్ షిఫా, అలీజాకోట్ల, అలియాబాద్, ఫతేదర్వాజ, జూపార్కు, హుస్సేనిఆలం, బహదూర్‌పురా, కామాటిపురా, ఖిల్వత్ తదితర ప్రాంతాలలో ఎక్కడచూసినా గొర్రెల మందలే కనబడుతున్నాయి. ఒక్కో గొర్రె పొటేలు, మేక రూ. 5వేల నుంచి రూ.15వేల వరకు ధర పలుకుతున్నాయి. గత సంవత్సరం కంటే ధరలు అధికంగానే ఉన్నట్టు వ్యాపారులు, కొనుగోలుదారులు అంటున్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్

సెప్టెంబర్ 2న బక్రీద్‌ను జరుపుకోవడానికి ముస్లింలు సిద్ధమవుతున్నారు. త్యాగానికి ప్రతీకగా జరుపుకునే ఈ బక్రీద్‌ను ఈదుల్ జుహా అని కూడా అంటారు. ఈ పండుగ దైవప్రవక్తలలో హజ్రత్ ఇబ్రాహీం (అలై), వారి కుమారుడు హజ్రత్ ఇస్మాయీల్(అలై)ల త్యాగనిరతిని స్మరించుకుంటారు. దైవప్రవక్త హజ్రత్ ఇబ్రాహీం(అలై) ఒకసారి తన కుమారుడు ఇస్మాయిల్ గొంతుపై తన చేతులారా కత్తి నడిపించినట్టు కలగంటారు. దాన్ని ఆయన దైవాజ్ఞగా భావించి తన కుమారు డు ఇస్మాయిల్‌ను దైవమార్గంలో బలి ఇవ్వడానికి సిద్ధపడతాడు. ఆ తర్వాత తన కుమారున్ని ఒక మైదాన ప్రాంతానికి తీసుకెళ్లి దైవాజ్ఞ అమలు చేయడానికి సిద్ధపడతారు హజ్రత్ ఇబ్రాహీం(అలై). అంతే, తన ఆజ్ఞను శిరసావహించేందుకు సిద్ధమైనందుకు అల్లాహ్ ప్రసన్నుడై హజ్రత్ ఇస్మాయిల్ స్థానంలో అదే బలిపీఠంపై ఒక గొర్రెను ఉంచుతాడు. ఈ చారిత్రక ఘటనను స్మరిస్తూ ముస్లింలు బక్రీద్‌ను జరుపుకుంటారు. తన కుమారున్ని బలి ఇవ్వడానికి సిద్ధపడిన హజ్రత్ ఇబ్రాహీం (అలై), బలి కావడానికి సిద్ధపడ్డ కుమారుడు ఇస్మాయిల్(అలై)ల త్యాగాన్ని స్మరిస్తూ ప్రతి ముస్లిం బక్రీదు పండుగ రోజుకు ఈద్గాకు వెళ్ళి ప్రత్యేక నమాజులు చేస్తారు. అనంతరం మేకలు, గొర్రెలను ఖుర్బానీ ఇస్తారు.

బక్రీద్ సందర్భంగా కొనసాగుతున్న గొర్రెలు, మేకల క్రయవిక్రయాలు

మూడు భాగాలు

ఖుర్బానీ ఇచ్చిన జంతువు మాంసాన్ని మూడు భాగాలు చేస్తారు. ఇందులో ఒక భాగాన్ని ఖుర్బానీ ఇచ్చిన వ్యక్తి కుటుంబానికి, రెండో భాగాన్ని పేదలకు, మూడో భాగాన్ని బంధుమిత్రులకు పంపిణీ చేయాలని ఇస్లాం ఆదేశించింది. దాని ప్రకారమే ప్రతి ముస్లిం ఖుర్బానీ మాంసాన్ని మూడు భాగాలు సమానంగా పంచుతారు. బక్రీద్ రోజు కాకుండా ఆ తర్వాత రెండు రోజుల వరకు ఖుర్బానీ (బలి) ఇవ్వడానికి వీలుండడంతో రెండు రోజుల వరకు కూడా జంతువుల అమ్మకాలు, ఖుర్బానీ(బలి)లు కొనసాగుతాయి.

● కలెక్టర్‌కు వినతి

జంగమ్మెట్ డివిజన్‌లో జేఎన్ఎన్‌యూఆర్ఎం ఆధ్వర్యంలో 2005లో నిర్మించిన 36 ఎల్ఐజీ క్వార్టర్స్ శిథిలావస్థకు చేరుకున్నాయి. వాటికి మరమ్మతులు చేయాలని కోరుతూ సోమవారం బస్తీవాసులు కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ యోగితారాణాకు వినతిపత్రం అందజేశారు. - చాంద్రాయణగుట్ట

● అమరవీరులకు నివాళి

బషీర్‌బాగ్‌లో విద్యుత్ అమరవీరులకు నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు ఈటీ నర్సింహ, చంద్రమోహన్‌గౌడ్, వెంకటేశ్, హరినాథ్ గౌడ్, తదితరులు - చాంద్రాయణగుట్ట

బాలింత ఆత్మహత్య

చాంద్రాయణగుట్ట: రెండు నెలల బాలింత ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలానికి చెందిన సుమలత (22) రామస్వామి భార్యాభర్తలు. వీరికి ఓ కుమారుడు. రామస్వామి, సుమలతది ప్రేమ వివాహం. సుమలత కుటుంబసభ్యులకు రామస్వామితో వివాహం చేయడం ఇష్టంలేదు. అయినా వీరిద్దరు వివాహం చేసుకొని 2017లో పాతబస్తీ ఉప్పుగూడ సాయిబాబానగర్‌లో నివాసముంటూ రామస్వామి కారుడ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు.

సుమలత (ఫైల్), కుమారుడు

మనోవేదకు గురైందా?

సుమలత, రామస్వామి పెద్దలు అంగీకరించకపోవడంతో వీరిద్దరు ప్రేమ వివాహం చేసుకోవడంతో సుమలత తల్లిదండ్రుల ప్రేమనురాగాలకు దూరమమైంది. తనకు కొడుకు పుట్టినా తల్లిదండ్రులు పట్టించుకోకపోవడం, వారు నిర్వహించాల్సిన శుభకార్యాలు నిర్వహించకపోవడంతో సుమలత కొద్దిరోజులుగా తీవ్ర మనోవేదకు గురైందని స్థానికులు, రామస్వామి కుటుంబసభ్యులు తెలిపారు.

ఏం జరిగింది?

సోమవారం ఉదయం 8 గంటల సమయంలో రామస్వామి పని కోసం బయటికి వెళ్లాక ఇంటి తలుపులు పెట్టుకొని చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకుంది. సుమారు 9 గంటల సమయంలో స్థానికంగా నివసించే రామస్వామి సోదరి పిల్లవాడికి స్నానం చేయించడానికి రామస్వామి ఇంటికి వెళ్లేసరికి తలుపు గడియ వేసి ఉంది. ఎంత కొట్టినా తీయకపోవడంతో తలుపును గట్టిగా నెట్టి చూసేసరికి సుమలత ఉరేసుకొని కనిపించింది. తల్లి పక్కన పడుకున్న రెండు నెలల బాలుడు గుక్కపట్టి ఏడవడం అందరినీ కంట తడి పెట్టించింది. సమాచారమందుకున్న ఛత్రినాక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సుమలత మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తఖియుద్దీన్ తెలిపారు.

'ప్రభుత్వ భూముల కబ్జాకు యత్నిస్తే చర్యలు'

చాంద్రాయణగుట్ట: ప్రభుత్వ భూములను కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే ఎంతటివారినైనా వదిలిపెట్టేది లేదని బండ్లగూడ తహసీల్దార్ పి.వేణుగోపాల్ అన్నారు. సోమవారం మండల కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సకాలంలో అర్హులకు అందజేయడం తమ లక్ష్యమన్నారు. కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలను జాప్యం లేకుండా తక్షణమే జారీచేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి పథకాలను వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించాలని సిబ్బందిని ఆదేశించారు. తాను బాధ్యతలు స్వీకరించిన నెల రోజుల్లో 298 షాదీముబారక్, 50 కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశామన్నారు. కార్యక్రమంలో వీఆర్‌ఓ సలీమ్, సీనియర్ అసిస్టెంట్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న తహసీల్దార్ వేణుగోపాల్

శ్మశాన వాటిక ప్రహరీ నిర్మాణానికి 12లక్షలు

నార్సింగ్: కోకాపేటలో శ్మశాన వాటిక పనులకు సోమవారం సర్పంచ్ రామేశ్వరం మంజులాయాదగిరి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్మశాన వాటికకు ప్రహరీ కావాలని గ్రామస్థుల ఆకాంక్ష అని, వారి కోరిక మేరకు 12లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశామన్నారు. ఈ కార్యాక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ నాయకులు విజయ్‌బాబు, యాదగిరి, హరిశంకర్, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక ప్రహరీ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ మంజులాయాదగిరి

బాలుడి అదృశ్యం

చాంద్రాయణగుట్ట: ఉప్పుగూడ హనుమాన్‌నగర్‌కు చెందిన ఎం.శివ(10) ఈనెల 26వ తేదీన గణేశ్ మండపం వద్ద ఆడుకోవడానికని వెళ్లి తిరిగి రాలేదు. ఆందోళన చెందిన బాలుడి తల్లిదండ్రులు చుట్టుపక్కన వెతికినా కనిపించకపోవడంతో తల్లి ఎం.లావణ్య ఛత్రినాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై వినయ్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. బాలుడి ఆచూకీ తెలిసినవారు 9490616500, 9491743480లకు సమాచారం అందించాలని కోరారు.

ఎం.శివ (ఫైల్)

పొంగుతున్న డ్రైనేజీ

హసన్‌నగర్: డ్రైనేజీలు పొంగడంతో ప్రజలు అనారోగ్యాల బారినపతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హసన్‌నగర్‌లో పొంగుతున్న డ్రైనేజీల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హసన్‌నగర్ ప్రధాన రహదారిలో తారా మెడికల్ హాల్ నుంచి ఖాదర్ జిమ్ వరకు డ్రైనేజీ పొంగిపొర్లుతోందని, ఈ విషయంపై రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయంపై జీహెచ్ఎంసీ యాప్‌నకు ఆన్‌లైన్‌లో ఫిర్యాదుచేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయానికి మూడు కిలోమీటర్ల దూరంలోనే ఈ సమస్య ఉన్నా ఇప్పటివరకు పరిష్కారం కావడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు పలుమార్లు పిరిశీలించారు.. కానీ ఎలాంటి మరమ్మతులు చేయకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు.

హసన్‌నగర్‌లో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ

ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి

గోవిందరావు : 9703618721
రాజ్‌కుమార్ : 99859 21389

పూజలు నిర్వహిస్తున్న ఈటల రాజేందర్, సురేష్ ముదిరాజ్

పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటునందించాలి

● ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్

అఫ్జల్‌గంజ్: పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి గోషామహల్ డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు సురేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఈటెల రాజేందర్ దంపతులు పాల్గొని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ భాగ్యనగర్ గణేష్ ఉత్సవాలు ప్రపంచ ఖ్యాతిని గడించే విధంగా ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భక్తి వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. సామూహిక గణేష్ నిమజ్జనోత్సవాలకు తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు దత్తు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా గోవులను తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

అఫ్జల్‌గంజ్: అక్రమంగా గోవులను తరలిస్తున్న ఓ వ్యక్తిని సుల్తాన్‌బజార్ పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 5 గోవులు, ఒక లేగదూడ, వాటిని తరలిస్తున్న టాటా ఏస్ వాహనంతో పాటు నిందితుడిని అరెస్టు చేశారు. నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి సంతలో ముషీరాబాద్ భోలక్‌పూర్ నివాసి ఎండీ రహీముద్దీన్ వీటిని కొనుగోలు చేసి వైద్య ధృవీకరణ పత్రం లేకుండా టాట్ ఏస్‌లో తరలిస్తున్నాడు. సమాచారం అందుకున్న సుల్తాన్‌బజార్ పోలీసులు డ్రైవర్ ముజీద్‌ను సైతం అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

నేడు అన్వరూల్ కళాశాలలో జాబ్‌మేళా

నాంపల్లి: హబీబ్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఈనెల 29 తేదీన మల్లేపల్లి అన్వరూల్ కళాశాల ఆవరణలో మేగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం వరకు ఉద్యోగ మేళా జరుగనుంది. ఇందులో సుమారు 60 కంపెనీలు, ఉత్పత్తి సంస్థల ప్రతినిధులు పాల్గొంటారని హబీబ్‌నగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పి.మధుకర్ స్వామి తెలిపారు.

పదో తరగతి ఉత్తీర్ణత సాధించన యువత నుంచి పీజీ వరకు ఐటీ, ఇంజినీరింగ్ తదితర రంగాల్లో విద్యార్హత కల్గిన యువత పాల్గొనవచ్చని సూచించారు. జాబ్ మేళాను నగర పోలీస్ కమిషనర్ మహేందర్ రెడ్డి ప్రారంభిస్తారని, పశ్చిమ మండల డీసీపీ వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొంటారని ఆయన వివరించారు. ఇతర వివరాల కోసం 9490601592 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

నేడు పీసీఎస్‌కు వ్యతిరేకంగా ఉద్యోగుల ర్యాలీ

నాంపల్లి: కంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీంకు వ్యతిరేకంగా మంగళవారం టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా అధ్వర్యంలో ఉద్యోగుల భారీ బైక్ నిర్వహించనున్నారు. ర్యాలీలో సుమారు 500 మంది ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొంటారని జిల్లా అధ్యక్షుడు ముజీబ్ హుస్సేనీ తెలిపారు. నాంపల్లిలోని గృహకల్ప ప్రాంగణం నుంచి ద్విచక్రవాహనాల ఊరేగింపు ప్రారంభమై గాంధీభవన్, కేర్ ఆస్పత్రి, ఎంజే మార్కెట్, కేర్ ఆస్పత్రి, ట్రూప్‌బజార్, సియాసత్ దినపత్రిక, అబిడ్స్ మీదుగా హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ వరకు సాగుతుందని ఆయన వివరించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తామన్నారు.

తాగి వాహనాలు నడుపుతున్న వారికి జైలుశిక్ష

మియాపూర్: కూకట్‌పల్లి 9వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్‌కోర్టు పరిధిలో ఉన్న వివిధ ప్రాంతాల్లో తాగి వాహనాలు నడుపుతున్న వ్యక్తులకు కూకట్‌పల్లి 9వ మెట్రోపాలిటన్ కోర్టు న్యాయమూర్తి దుర్గాప్రసాద్ జైలుశిక్ష ఖరారు చేశారు. 34 మందికి రెండురోజులు, 16 మందికి మూడు రోజులు, 8 మందికి నాలుగు రోజులు, నలుగురికి ఆరు రోజులు, ఇద్దరికి ఏడు రోజులు, ఒకరికి 8 రోజులు, మరో ఇద్దరికి 10 రోజులు జైలు శిక్షలను ఖరారు విధించారు.

50 లక్షలతో ప్లేగ్రౌండ్, పార్క్ నిర్మాణం

● ఓవైసీ పార్కులో మౌలిక వసతుల కల్పన ● మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు ● చిన్నారులకు ఆట వస్తువులు

డివిజన్‌లోని క్రీడాకారులు ఆటలు ఆడడానికి, ప్రాక్టీస్ చేసుకోవడానికి ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారు. యువకుల సమస్యలను పరిష్కరించేందుకు జనప్రియ అపార్ట్‌మెంట్స్ పక్కన జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో ఓవైసీ ప్లేగ్రౌండ్ అండ్ పార్క్ నిర్మించడంతో క్రీడాకారులకు వెసులుబాటు కలిగింది. క్రికెట్ ప్రాక్టీస్, ఫుట్‌బాల్, వాలీబాల్ తదితర రంగాల్లో యువకులు ప్రాక్టీస్ చేస్తున్నారు.

ఎర్రగడ్డ: ఎర్రగడ్డ డివిజన్‌లో క్రీడాకారులకు గ్రౌండ్, పార్క్ లేకపోవడంతో అనేక సమస్యలు ఏర్పడుతున్నాయి. యువత క్రీడలవైపు ఆసక్తి చూపడం లేదు. ఈ విషయాన్ని కొందరు క్రీడాకారులు మాజీ కార్పొరేటర్‌కు అప్పట్లో మొరపెట్టుకున్నారు. దీంతో మాజీ కార్పొరేటర్ సదాశివయాదవ్ తన నిధుల నుంచి 50 లక్షల రూపాయల నిధులను కేటాయించి జనప్రియ అపార్ట్‌మెంట్స్ పక్కన ప్లేగ్రౌండ్, పార్క్‌ను నిర్మించారు. నవంబర్ 2014లో అప్పటి మేయర్ మాజిద్‌హుస్సేన్ ప్రారంభించి ఉపయోగంలోకి తెచ్చారు. గ్రౌండ్‌లో అదనంగా మరుగుదొడ్లు, డ్రెస్సింగ్ రూంలు ఏర్పాటు చేసి మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ప్లే గ్రౌండ్‌లో నేటికీ మౌలిక వసతులు కల్పించలేదు. దీంతో క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డివిజన్‌లోని పలు బస్తీలలో ఉన్న క్రీడాకారులు ఈ గ్రౌండ్‌కు తెల్లవారుజామునే వచ్చి ఆటలు ఆడడంతో పాటు కసరత్తులు చేస్తున్నారు.

క్రీడాకారులకు ఎంతో మేలు

జనప్రియ అపార్ట్‌మెంట్స్ పక్కన నిర్మించిన ఓవైసీ పార్క్, గ్రౌండ్ క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. పార్క్ నిర్మించిన అనంతరం సౌకర్యాలను కల్పించడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు చేస్తున్న కృషి అభినందనీయం. పార్క్‌ను మరింత అభివృద్ధి పరిచే దిశలో చిల్డ్రన్స్ పార్క్, వాటర్ ఫౌంటెయిన్, మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటుచేస్తుండడం వల్ల పార్క్‌కు వచ్చే చిన్నపిల్లలకు, గ్రౌండ్ ను ఉపయోగించే క్రీడాకారులకు ఎంతో సౌలభ్యంగా ఉంటుంది.

- రామ్మోహన్, బీ.శంకర్‌లాల్‌నగర్

క్రీడాకారులకు ఉపయోగం

ఓవైసీ ప్లేగ్రౌండ్ నిర్మించాక క్రీడాకారులకు ఎంతో ఉపయోగంగా మారింది. రంజీ, డిస్ట్రిక్, స్టేట్ లెవెల్ పోటీలలో పాల్గొనే క్రికెట్ క్రీడాకారులు ఇక్కడ గంటల తరపడి ప్రాక్టీస్ చేస్తూ ప్రావీణ్యం సాధిస్తున్నారు. డివిజన్‌లోని శంకర్‌లాల్‌నగర్, ఆనంద్‌నగర్, హేమావతినగర్, సుల్తాన్‌నగర్, ప్రేమ్‌నగర్ బస్తీలకు చెందిన యువకులు ఆటల్లో ప్రాక్టీస్ చేస్తూ పలు రకాల పోటీలలో పాల్గొంటున్నారు. కేవలం క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాలే కాకుండా ఇతర క్రీడాకారులూ ఇక్కడ సాధన చేస్తున్నారు. ఇతర క్రీడలతో పాటు కరాటేలో శిక్షణ కూడా ఇస్తున్నారు. గ్రౌండ్‌లో క్రికెట్ నెట్ ప్రాక్టీస్ గ్రౌండ్ నిర్మాణానికే సుమారు 20 లక్షల రూపాయల నిధులను వెచ్చించారు. దీంతో క్రికెట్ ప్రాక్టీస్ కోసం ఈ గ్రౌండ్ అనుకూలంగా ఉండడంతో ఇతర ప్రాంతాల నుంచి కూడా క్రీడాకారులు ఇక్కడికి వస్తున్నారు. పార్క్, గ్రౌండ్‌లలో, పార్క్ బయట ఎమ్మెల్యే గోపీనాథ్, కార్పొరేటర్ షాహీన్‌బేగం పలు అభివృద్ధి పనులు చేస్తున్నారు. ఓవైసీ గ్రౌండ్ పక్కన సుమారు 10 లక్షల రూపాయల నిధులతో రోడ్డును అభివృద్ధి పరిచారు.

చిల్డ్రన్స్ పార్క్, వాటర్ ఫౌంటెయిన్ పనులు

పార్క్‌ను అభివృద్ధి పరిచే నేపథ్యంలో పార్క్‌లో చిల్డ్రన్స్ పార్క్‌ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. చిన్న పిల్లల ఆట వస్తువుల ఊయ్యాల, జారుడుబల్ల, తదితర వస్తువులతో పాటు వాటర్ ఫౌంటెయిన్‌ను కూడా ఏర్పాటు చేయడానికి పనులు నిర్వహిస్తున్నారు. గ్రౌండ్‌లో ప్రాక్టీస్ చేసే క్రీడాకారులకు వెసులుబాటుగా ఉండేందుకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసం టెండర్లను కూడా ఆహ్వానించారు. గ్రౌండ్‌లో మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణం కూడా త్వరలో జరుగనుంది.

జీహెచ్‌ఎంసీ ఓవైసీ ప్లేగ్రౌండ్, పార్క్

సౌకర్యాలను పెంచాలి

ఎర్రగడ్డలో క్రీడాకారులకు గ్రౌండ్‌ను నిర్మించడం వల్ల వారికి ఎంతో ఉపయోగకరంగా మారింది. సుదూర ప్రాంతాలకు వెళ్లే క్రీడాకారులు ప్రస్తుతం ఇంటికి దగ్గరలోనే క్రీడలను నిర్వహించుకోవడానికి వెసులుబాటు ఉంది. కానీ గ్రౌండ్‌లో మరిన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తే క్రీడాకారులకు ఇంకా సౌకర్యవంతంగా ఉంటుంది. గ్రౌండ్‌ను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుతూ పరిసరాలను కూడా ప్రతిరోజూ శుభ్రం చేయడం అవసరం. గ్రౌండ్ పక్కన ఉన్న పార్క్‌లో గ్రీనరీని ఏర్పాటు చేస్తే క్రీడాకారులకు ఆహ్లాదంగా ఉంటుంది.

- మహ్మద్ ఆమీర్, ఎర్రగడ్డ

ప్రాచీన కళలను కాపాడుకుందాం: చక్రపాణి

సోమాజిగూడ: ప్రాచీన కళలను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఘంటా చక్రపాణి అన్నారు. శ్రీ రామనుజాచార్య సహస్రాబ్ది సందర్భంగా స్ఫూర్తి థియేటర్ ఫర్ ఎడ్యుకేషనల్ పపెట్రి, ఆర్ట్ ఆధ్వర్యంలో సోమవారం రవీంద్రభారతిలో తోలు, కొయ్య బొమ్మల ప్రదర్శన జరిగింది. కార్యక్రమానికి తెలుగు విశ్వవిద్యాలయం ఉప కులపతి ఎస్.వీ సత్యనారాయణ, సంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ రామనుజ పీడిత వర్గాలకు ఎంతో మేలు చేశారన్నారు. ఆయన జీవిత తత్వాన్ని జోడించి ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమన్నారు. స్ఫూర్తి థియేటర్ డైరెక్టర్ పద్మిని రంగరాజన్ మాట్లాడతూ అంతరించి పోతున్న కళలకు జీవం పోసి భవిష్యత్ తరాలకు పరిచయం చేయడమే సంస్థ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో రామకృష్ణ మఠ్ ప్రతినిధి స్వామి శితికంఠనంద, అనంత్ టెక్నాలజీ డైరెక్టర్ శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బొమ్మల ప్రదర్శన..

ఏ దేశంలో అయినా నాటకానికి పూర్వరంగం వీధి నాటకాలు.. తోలు, కొయ్య బొమలు.. సంస్కృతి నాటకాలకు ఈ బొమ్మలే నాంది. అంతరించి పోతున్న కళలను భవిష్యత్ తరాలకు పరిచయం చేసేందకు నిర్వహించిన బొమ్మల ప్రదర్శన చూపరులను ఆలోచింపజేసింది.

కార్యక్రమంలో పాల్గొన్న ఘంటా చక్రపాణి తదితరులు, ప్రదర్శనలో ఉంచిన తోలు బొమ్మలు

పుస్తకావిష్కరణలో పాల్గొన్న రచయితలు

'ఉద్యమంలో స్త్రీలది క్రియాశీల భాగస్వామ్యం'

అఫ్జల్‌గంజ్: తెలంగాణ స్త్రీలు రచయిత్రులుగా, కవయిత్రులుగా, ఉద్యమకారిణిలుగా ఉద్యమంలో క్రియాశీల భాగస్వామ్యం వహించారని అలాంటి వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని వక్తలు పేర్కొన్నారు. సోమవారం తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రచురించిన 'కదనంలోనూ, కథనంలోనూ మేమే' గ్రంథావిష్కరణ జరిగింది. పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపాన్యాసం చేస్తూ తెలంగాణలో స్త్రీ చైతన్యం ఎప్పటి నుంచో ఉందని, ఈ చైతన్యాన్ని తట్టి లేపడానికి సురవరం ప్రతాపరెడ్డి స్త్రీలకు స్వాతంత్ర్యం ఎందుకు?' అని ఒక వ్యాసం రాశారని అన్నారు. ప్రముఖ రచయిత్రి ముదిగంటి సుజాతారెడ్డి మాట్లాడుతూ ఉద్యమంలో సాహిత్య సుజన చేసిన స్త్రీల సాహిత్యాన్ని, ఉద్యమ నారీమణుల అనుభవాలను పుస్తకంలో రికార్డు చేసిన పరిషత్తు కృషి ప్రశంసనీయమన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న డాక్టర్. అమృతలత మాట్లాడుతూ కథనంలోనూ, కదనంలోనూ ఉన్నాం, కానీ తెలంగాణ స్త్రీలమైన మనం పరిపాలనలో పరాయివాళ్లమైనాం అన్నారు. కార్యక్రమంలో అనిశెట్టి రజిత, కొల్లాపురం విమల, జూపాక సుభద్ర, నెల్లుట్ల రమాదేవీ, కొండపల్లి నిహారిణి, మేరీ మాదిగ, షాజహానా, వాణి దేవులపల్లి, జ్వలిత, జలజ, ఆర్. కమల, బండారు విజయ, పరిషత్తు కోశాధికారి రామారావు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి
మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి

సరూర్‌నగర్, ఆర్‌కేపురం, లింగోజిగూడ	99854 11064	చంపాపేట, కర్మన్ ఘాట్	9666809700
గడ్డిఅన్నారం, చైతన్యపురి	99854 11565	సంతోష్‌నగర్, రక్షాపురం	8712127489
సైదాబాద్, అక్బర్‌బాగ్, మాదన్నపేట, ఐఎస్‌సదన్	99854 04043	కొత్తపేట	9848632021
బడంగ్‌పేట, మీర్‌పేట, జిల్లెల్లగూడ	94407 83545	మన్సూరాబాద్, నాగోల్	9490747807
ఆజంపుర, చాదర్‌ఘాట్, మలక్‌పేట, ముసారాంబాగ్	99850 04556	వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్, హస్తినాపురం	9985410133/9391912999

బక్రీద్‌కు ఒకరోజు ముందే ప్లాస్టిక్ కవర్ల పంపిణీ

- వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పారవేయకుండా ఉండేందుకే 1.32లక్షల కవర్లు సిద్ధం
- సమీక్షా సమావేశంలో జీహెచ్‌ఎంసీ సౌత్ జోన్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

డీసీలతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న జీహెచ్‌ఎంసీ సౌత్‌జోన్ జెడ్సీ శ్రీనివాస్‌రెడ్డి

చాదర్‌ఘాట్ : బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని పాతబస్తీలోని రోడ్లకిరువైపులా ఎక్కడపడితే వ్యర్థా లను పారవేయకుండా ఉండేందుకు శుక్రవారం మధ్యాహ్నం నుంచే మజీద్‌ల వద్ద ప్లాస్టిక్ కవర్లను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు జీహెచ్‌ఎంసీ సౌత్‌జోన్ జోనల్‌కమిషనర్ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన బక్రీద్ పర్వదినం సందర్భంగా నిర్వహించే ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌పై డిప్యూటీ కమిషనర్లు వి.విజయభాస్కర్‌కుమార్, మోహన్‌రెడ్డి, రవీందర్, సామ్రాట్ అశోక్, డిప్యూటీ సీటీవో శ్రీనివాస్, ఏఎంహెచ్‌వోలు డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ ఖాద్రీ, డాక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డితో సమీక్షా సమావేశం నిర్వహించారు. బక్రీద్ పర్వదినానికి ఒక రోజు ముందే ముస్లింలకు ప్లాస్టిక్ కవర్లను పంపిణీ చేసేందుకు 1.32లక్షల ప్లాస్టిక్ కవర్లను సిద్ధ చేశామని జెడ్సీ వివరించారు. మలక్‌పేట సర్కిల్-6 పరిధిలో 59 కేంద్రాలను, సంతోష్‌నగర్ సర్కిల్-7లో 46 కేంద్రాలను, చాంద్రాయణగుట్ట సర్కిల్-8లో 51కేంద్రాలను గుర్తించి ప్లాస్టిక్ కవర్ల పంపిణీ చేస్తామన్నారు. వ్యర్థాల తొలగింపు కోసం 300 వాహనాలను సిద్ధంచేశామని, వాటిపనితీరుపై డీసీలు, ఏఎంహెచ్‌వోలు, శానిటేషన్ సూపర్‌వైజర్లు నిరంతరం పర్యవేక్షిస్తారని తెలిపారు. వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగింపునకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం గణేశ నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నందున చెత్త డంపర్ల వద్ద వ్యర్థాలను తొలగించేందుకు 35 జేసీబీలను సిద్ధ చేశామన్నారు. వ్యర్థాలను అవసరమైన చోట తొలగింపు పనుల పర్యవేక్షణ స్థానిక పోలీసులు కూడా నిర్వహించనున్న తరుణంలో పోలీస్‌స్టేషన్ల వారీగా వాహనాలను కేటాయించడంతోపాటు 16 జేసీబీలను సిద్ధం చేశామన్నారు. 128మంది శానిటేషన్ సిబ్బంది ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌లో ఉంటారని జోనల్ కమిషనర్ తెలిపారు. బక్రీద్ సందర్భంగా నిర్వహించే వ్యర్థాల తొలగింపు కోసం రూ.1.62కోట్లను మంజూరు చేయగా, ప్రత్యేకశానిటేషన్ డ్రైవ్‌కోసం రూ.5.41లక్షలు మంజూరు చేసినట్లు ఆయన వివరించారు.

రోడ్డు పనులను పరిశీస్తున్న కార్పొరేటర్ స్వప్నారెడ్డి

త్వరలోనే రోడ్ల సమస్యలకు పరిష్కారం: స్వప్నారెడ్డి

సైదాబాద్: డివిజన్‌లో వర్షాల కారణంగా పాడైన రోడ్ల స్థానంలో కొత్త రోడ్లు వేసేందుకు అన్ని చర్యలూ చేపట్టామని ఐఎస్‌సదన్ కార్పొరేటర్ సామ స్వప్నాసుందర్ రెడ్డి తెలిపారు. సోమవారం సీసీ రోడ్డు నిర్మాణపనులను ఆమె పరిశీలించారు. ప్రతి సమస్యకూ దశలవారీగా పరిష్కారం చూపుతానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎసీ ఏఈ కృష్ణమోహన్, వార్డు సభ్యుడు బాలరాజురెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు విఠల్ సింగ్, అనిల్‌కుమార్, పద్మజ,శివకుమార్, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను తెలుసుకుంటున్న కార్పొరేటర్ రమణారెడ్డి

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ట్రంక్ లైన్ : కార్పొరేటర్

సంతోష్‌నగర్ : చంపాపేట డివిజన్‌లోని రాజిరెడ్డినగర్‌లో భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు కార్పొరేటర్ సామ రమణారెడ్డి అన్నారు. సోమవారం రాజిరెడ్డినగర్ కాలనీలో డ్రైనేజీ పొంగిపొర్లుతూ తలెత్తుతున్న సమస్యలను కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కార్పొరేటర్ జీహెచ్‌ఎంసీ ఈఈ శంకర్‌లాల్‌నాయక్, ఏఈలు ప్రసాద్, నరసింహారావును పిలిపించి సమస్య పరిష్కారానికి చర్యలుతీసుకోవాలన్నారు. సమస్య శాశ్వత పరిష్కారానికి మూడు అడుగుల ఎత్తైన ట్రంక్‌లైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీరంజన్‌రెడ్డి, కార్యదర్శి రంగారెడ్డి, ప్రసాద్, ప్రేమ్‌కుమార్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్: ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం 11కేవీ సింగరేణి కాలనీ, జీఏ బ్యాంకు కాలనీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని టీఎస్‌ఎస్‌పీడీసీఎల్ డీఈ విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. సింగరేణి కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, జీఏ బ్యాంకు కాలనీ ఫీడర్ పరిధిలో 3నుంచి సాయంత్రం 5.30 గంటల వరకువిద్యుత్ కోతలు ఉంటాయని డీఈ పేర్కొన్నారు.

కోలుకుంటున్న విద్యుదాఘాతం బాధితులు

దిల్‌సుఖ్‌నగర్ : చెట్టు కొమ్మలో ఇరుక్కున్న మొబైల్ ఇయర్ ఫోన్స్ తీయబోయి విద్యుదాఘాతానికి గురైన ఘటనలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుల ఆరోగ్యపరిస్థితి నిలకడగానే ఉంది. దిల్‌సుఖ్‌నగర్ గౌతంనగర్ కాలనీలో భవంతి కింద ఉన్న స్నేహితుడికి రెండో అంతస్థు నుంచి సెల్‌ఫోన్ ఇయర్ ఫోన్లు వేస్తుండగా విద్యుత్‌షాక్ ఘటన్‌లో ఒకరు దుర్మరణం, మరో ముగ్గురు యువకులు గాయాలపాలైన విషయం విదితమే. మురళీ అనే యువకుడి కుడి చేయి, కాలుకు బలమైన గాయాలవడంతో చికిత్స పొందుతున్నాడు. సోమవారం అతని ఆరోగ్య పరిస్థితి కొంత మెరుగుపడ్డట్లు వైద్యులు వెల్లడించారని పోలీసులు తెలిపారు. స్వల్పగాయాలపాలైన మన్మథరావును సోమవారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేసినట్లు తెలిపారు.

ప్రజల దృష్టిని మళ్లించడానికే కొత్త కొత్త పథకాలు

కేసీఆర్ పాలనలో ఏ పథకమూ పూర్తి కాదు : మాజీ మంత్రి సబితారెడ్డి

మాట్లాడుతున్న మాజీ మంత్రి సబితారెడ్డి

సరూర్‌నగర్ : తెలంగాణ సీఎం కేసీఆర్ తమ పాలనపై వస్తున్న ప్రజావ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికే రోజుకో పథకం ప్రకటిస్తూ ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని మాజీ మంత్రి పి.సబితారెడ్డి ఆరోపించారు. ఈ ఐదేళ్లలో ఏ ఒక్క పథకమూ పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోదని, అందుకే తాజాగా 'భూసర్వే' అంటూ కొత్త పాట అందుకున్నారని ఆమె ధ్వజమెత్తారు. జిల్లెలగూడ మునిసిపాలిటీలోని గాయత్రీనగర్‌కు చెందిన వంటేరు నర్సింహారెడ్డి తన అనుచరగణంతో కలిసి ఆదివారం రాత్రి సబితారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ టీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే మన గ్రామం-మన ప్రణాళిక పేరుతో ఓ పథకం ప్రవేశపెట్టి హడావిడి చేశారని, నెల రోజుల పాటు సభలు ఏర్పాటు చేసి సమస్యల వివరాలు సేకరించారని అన్నారు. అయితే నేటికీ సదరు ప్రణాళికలకు మోక్షం కలుగులేదని, అదంతా బూడిదలో పోసిన పన్నీరయిందని ఆమె ఆరోపించారు. తాజాగా చేపట్టిన హరితహారం పేరుతో రూ.420కోట్ల ప్రజాధనం మట్టిలో కలిపేస్తున్నారని, నాటిన మొక్కల్లో 10శాతం కూడా ఎదగడంలేదని ఆమె అన్నారు. ఇక బతుకమ్మ చీరల పేరుతో మరో ప్రచారానికి తెర తీశారని, కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే డ్వాక్రా సంఘాల్లోని కోటి మంది మహిళలకు వెంటనే వారి డిపాజిట్లపై వడ్డీ విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. చేపల పెంపకం, గొర్రెల పంపిణీ, హరితహారం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ.. ఇవన్నీ కంటికి కనిపించని భారీ కుంభకోణాలని ఆమె ఆరోపించారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆమె దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లావణ్యబీరప్ప, కాంగ్రెస్ జిల్లెలగూడ కమిటీ అధ్యక్షుడు నాగేశ్‌యాదవ్, అర్కల భూపాల్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బాలమణి, పార్వతమ్మారాంచందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, పి.మాధవి, మీనానాగేశ్, లార్డ్స్ బీరప్ప, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మనోహర్‌రెడ్డి

మహేశ్వరంలో గెలుపు మాదే : మనోహర్ రెడ్డి

సరూర్‌నగర్ : మహేశ్వరం నియోజకవర్గంలో టీఆర్‌ఎస్ తరపున తానే పోటీ చేస్తానని, సబితమ్మకు దమ్ముంటే తనపై గెలవాలని టీఆర్‌ఎస్ నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జి కొత్త మనోహర్‌రెడ్డి సవాల్ విసిరారు. తాను మళ్లీ మహేశ్వరం నుంచే పోటీ చేస్తానంటూ ఇటీవల మీర్‌పేట పాదయాత్రలో సబితారెడ్డి చేసిన ప్రకటనను తాము స్వాగతిస్తున్నామని, అవినీతి-కుంభకోణాల్లో కూరుకుపోయిన ఆమెకు ఇక్కడి ఓటర్లే తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. సోమవారం బాలాపూర్ చౌరస్తాలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల చెల్లెమ్మగా చెప్పుకునే సబితారెడ్డికి మహేశ్వరంలో పోటీచేసే అర్హత లేదన్నారు. సీఎం కేసీఆర్ సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టిక్కెట్ ఇస్తానన్నారు కదా? అని విలేకరులు ఆయనను ప్రశ్నించగా.. ఎన్నికలప్పుడు అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా తాము కట్టుబడి ఉంటామని అన్నారు. ఇక్కడ అభ్యర్థి ముక్యం కాదని, టీఆర్‌ఎస్ పార్టీ గెలుపే లక్ష్యమని ఈ సమావేశంలో టీఆర్‌ఎస్ నాయకులు మేకల రవీందర్‌రెడ్డి, శివ ప్రసాద్, సుధాకర్, అశోక్, సందీప్‌యాదవ్, అన్వర్, సాబేర్, హన్మంత్‌రావు, అలీ, రవి, రాజు, వెంకట్‌గౌడ్ పాల్గొన్నారు.

నంద్యాలలో టీడీపీ గెలుపుతో దిల్‌సుఖ్‌నగర్‌లో సంబురాలు

దిల్‌సుఖ్‌నగర్: నంద్యాల ఉపఎన్నికలో టీడీపీ గెలుపు వైఎస్సార్‌సీపీకి చెంప పెట్టు అని గడ్డిఅన్నారం డివిజన్ టీడీపీ అధ్యక్షుడు కృష్ణయాదవ్ అన్నారు. టీడీపీ అభ్యర్థిభూమ బ్రహ్మానంద రెడ్డి గెలిచన సందర్భంగా సోమవారం డివిజన్‌ని పీ అండ్ టీ కాలనీ, వీవీ నగర్ చౌరస్తాలో పార్టీ శ్రేణులు బాణి సంచాకాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జగన్‌యాదవ్, సునిల్, సురేందర్, రాములు, అజయ్,సున్ని, శ్రీను, శేఖర్ పాల్గొన్నారు.

సరూర్‌నగర్: ఏపీలోని నంద్యాలలో టీడీపీ అభ్యర్థి విజయంతో తెలంగాణ టీడీపీలో కూడ నూతనోత్సాహం వచ్చిందని టీడీపీ బాలాపూర్ మండల కమిటీ అధ్యక్షుడు యెడ్ల మల్లేశ్‌ముదిరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నంద్యాల స్ఫూర్తితో మహేశ్వరం నియోజకవర్గంలోనూ పనిచేసి, తమ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

బాణాసంచా కాల్చుతున్న టీడీపీ నాయకులు

31న శ్రద్ధాబాద్ గణేశ్ ఉత్సవ సమితి సమావేశం

సైదాబాద్: శ్రద్ధాబాద్ ప్రాంత గణేష్ ఉత్సవ సమితి సర్వసభ్య సమావేశం గురువారం సాయంత్రం 6.30 గంటలకు సైదబాద్ ప్రధాన రహదారిపై ఉన్న సమితి కార్యాలయంలో జరుగుతుందని సమితి చైర్మన్ గౌరిశంకర్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు దాసరి బాలప్ప తెలిపారు. ఈ సభకు వీహెచ్‌పీ నాయకులు జి.రాఘవరెడ్డి, డాక్టర్ భగవంత్‌రావు, బద్దం బాల్‌రెడ్డి, డాక్టర్ కృష్ణారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరవుతారని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సామూహిక గణేస్ నిమజ్జన కార్యక్రమాల ఏర్పాటుపై చర్చించనున్నారని వారు తెలలిపారు.

చెరువులా మారిన రోడ్డుపై వాహనదారుల అవస్థలు

మోటార్లతో నీటిని తోడిస్తున్న మీర్‌పేట కమిషనర్ వసంత

ఆర్‌సీఐ రోడ్డుపై అదే 'అవస్థ'..!

- చెరువులా మారిన రహదారి
- ప్రయాణికుల సర్కస్ ఫీట్లు
- మొరాయిస్తున్న వాహనాలు
- పట్టించుకోని డిఫెన్స్ అధికారులు

సరూర్‌నగర్ : అటు మంద మల్లమ్మ చౌరస్తా నుంచి ఇటు బాలాపూర్ చౌరస్తాలోని ఎలైట్ జూనియర్ కాలేజీ వరకు అందమైన 'ఆర్‌సీఐ' రహదారి అది! అక్కడి వరకు రోడ్డును విస్తరించి, డివైడర్ నిర్మించి లైట్లు సైతం ఏర్పాటు చేసి మొక్కలు నాటి పచ్చదనంతో నింపారు డిఫెన్స్ అధికారులు. కానీ ఆ తర్వాతే మొదలవుతుంది అసలు నరకం!! డిఫెన్స్ అధికారులు తమ ఆధీనంలోని ఈ రహదారిని కేవలం కొంత వరకే విస్తరించి వదిలేయడంతో, ఎలైట్ కాలేజీ నుంచి బాలాపూర్‌లోని శివాజీ చౌక్ వరకు ప్రయాణికులకు నరకం కనిపిస్తోంది. చినుకు పడితే చాలు.. ఇక్కడ ఇక్కట్లు వర్ణనాతీతం..

అటూ ఇటూ ఎత్తు.. మధ్యలో వంపు..

ఆర్‌సీఐ రోడ్డులో బాలాపూర్‌చౌరస్తా దాటిన తర్వాత ఎలైట్ కాలేజీ వద్ద ఉన్న మలుపు 'మిషన్ కాకతీయ'లో పూడిక తీసిన చెరువులా మారింది. రోడ్డుకు ఇరుపక్కలా ఎత్తు ఉండడంతో మధ్యలోని వంపు ప్రాంతం వరద నీటితో నిండిపోయి తటాకాన్ని తలపిస్తోంది. దాంట్లో నుంచి వాహనాలు సాఫీగా వెళ్లలేక ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. గతంలో రోడ్డుకు ఓ పక్కన వ్యవసాయ భూములు ఉండేవి. దాంతో అప్పట్లో ఎంత భారీ వర్షం కురిసినా వరద నీరంతా ఆ పొలాల గుండా దిగువకు ప్రవహించేది. ఇప్పుడు పొలాలు మాయమై, వాణిజ్య సంస్థలు వెలిశాయి. సదరు సంస్థల యజమానులు ఎత్తు ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టి, రోడ్డు పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని మట్టితో నింపేశారు. ఈ కారణంగానే వరద నీరు దిగువకు వెళ్లలేక రోడ్డుపైనే నిలిచిపోతోంది.

కింద పడుతున్న ద్విచక్ర వాహనదారులు..

చెరువులా మారిన రోడ్డు మీద లావుపాటి రాళ్లు, భవన నిర్మాణ వ్యర్థాలు కూడా ఉండడంతో ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి కింద పడిపోతున్నారు. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం దాకా 15 మందికి పైగా ఇలా కిందపడ్డట్లు స్థానికులు చెప్పారు.

మొరాయిస్తున్న వాహనాలు..

ద్విచక్ర వాహనాలతోపాటు ఆటోలు, కార్లు సైతం నీటిలో మునిగి ఆగిపోతున్నాయి. ప్రయాణికులతో ఉన్న ఆటోలు ఆగిపోవడంతో గత్యంతరం లేక కిందకు దిగి నడుం లోతు నీటిలో నడుచుకుంటూ బయటకు రావాల్సి వస్తోంది. ఒక్క వాహనం ఆగిపోతే మిగతా వాహనాల రాకపోకలు సైతం నిలిచిపోతున్నాయి.

రోడ్డు క్లోజ్ చేసే అవకాశం..?

మంగళవారం నాటికి కూడా పరిస్థితిలో మార్పు రాకపోతే బాలాపూర్ చౌరస్తా నుంచి బాలాపూర్ శివాజీ చౌక్ వైపు వాహనాల రాకపోకలు నిలిపివేసే సూచనలు కనిపిస్తున్నాయి. వాహనదారులు నీటిలో పడి గాయాలపాలవుతున్నందున తాత్కాలికంగా రోడ్డును క్లోజ్ చేసి లెనిన్‌నగర్, బడంగ్‌పేట పాత గ్రామపంచాయతీ, సీకేఆర్-కేటీఆర్ గార్డెన్స్ మీదుగా ఆర్‌సీఐ రోడ్డుకు ట్రాఫిక్‌ను మళ్లించాలని అధికారులు యోచిస్తున్నారు.

ఎంత తోడినా...

పరిస్థితిని గమనించిన మీర్‌పేట కమిషనర్ వసంత ఆదివారం మొత్తం అక్కడే ఉండి, మునిసిపల్ సిబ్బందితో మోటార్లు ఏర్పాటు చేయించి రోడ్డు మీద నిలిచిన నీటిని మొత్తం ఖాళీ చేయించారు. అయితే రాత్రి పొద్దుపోయాక ఎగువన గల సాయినగర్‌తో పాటు డిఫెన్స్ సంస్థలోని నీరు కూడ దిగువకు ప్రవహించడంతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. దాంతో అధికారులు ఏం చేయాలో అర్థంకాక తలపట్టుక్కూర్చున్నారు.

ఎయిర్‌పోర్టుకు వెళ్లే వారికి ఇబ్బందులు..

ఈ రోడ్డు ఎయిర్‌పోర్టుకు వెళ్లే వారికి దగ్గరి దారి కావడంతో వందలాది వాహనాలు ఇదే రోడ్డులో వెళ్తుంటాయి. ఆర్‌సీఐ, ఏఆర్‌సీఐ, ఇమారత్, డీఎంఆర్‌ఎల్ తదితర డిఫెన్స్ సంస్థలకు చెందిన వాహనాలు సైతం ప్రయాణిస్తుంటాయి. దాంతో నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డు ప్రస్తుతం చెరువుగా మారి అందరి సహనాన్ని పరీక్షిస్తోంది. విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులు ఫ్లైట్ మిస్ అవుతుందంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలువురు ప్రయాణికులు విమానాశ్రయం నుంచి వెనక్కి తిరిగి వచ్చిన సందర్భాలూ ఉన్నాయన్నారు.

ఎమ్మెల్యే సందర్శన..

విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి సోమవారం ఉదయం ఆర్‌సీఐ రోడ్డును సందర్శించారు. వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, రెండు మునిసిపాలిటీల కమిషనర్లు వసంత, జ్ఞానేశ్వర్, ఏఈ రామ్మోహన్ రావు, డిఫెన్స్ అధికారులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే తీగల.. శివాజీ చౌక్ నుంచి బాలాపూర్ చౌరస్తా మీదుగా మంత్రాలచెరువు దాకా వరద నీటి కాలువ నిర్మించాల్సిందిగా డిఫెన్స్ అధికారులకు సూచించారు. దీనికి అంగీకరించిన అధికారులు.. రోడ్డుపై నీరు మొత్తం ఖాళీ అయిన తర్వాత అంచనాలు రూపొందించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

వెంటనే శాశ్వత చర్యలు చేపట్టాలి..

అధికారులు, ప్రజా ప్రతినిధులు, డిఫెన్స్ అధికారులు వెంటనే స్పందించి ఈ రోడ్డుపై సమస్యలు తలెత్తకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. లేనట్లయితే రోడ్డుపై బైఠాయించి ఆందోళన నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కేవలం పర్యటనలు జరిపి ఫొటోలు దిగిపోతే సమస్య పరిష్కారమవుతుందా? అని వారు ప్రశ్నిస్తున్నారు. చిత్తశుద్ధితో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రోడ్డు చెరువులా మారడంతో పోలీసులకూ తప్పని 'రాంగ్ రూట్' ప్రయాణం

ఇదీ రోడ్డు దుస్థితి

నీటిలో మొరాయించిన ఆటోను తోసుకొస్తున్న డ్రైవర్

లోకల్ గైడ్
localguide

సరూర్‌నగర్ రైతు బజార్‌లో ధరలు

టమాట(లోకల్)45-00, టమాట(618) 45-00, వంకాయ 35-00, బెండకాయ 23-00, పచ్చిమిర్చి25-00, కాకరకాయ 25-00, బీరకాయ19-00, క్యాలీఫ్లవర్ 13-00,క్యాబేజీ 13-00, క్యారెట్ 55-00, దొండకాయ 29-00, ఆలుగడ్డ 15-00, ఉల్లిగడ్డ 28-00, గోకరకాయ 19-00, దోసకాయ 13-00, సొరకాయ(1)15-00, పొట్లకాయ(1)19-00, అరటికాయ(1) 9-00, చిక్కుడుకాయ 50-00, చామగడ్డ 31-00, ములగకాడ 44(కేజీ), కందగడ్డ 20-00, బీట్‌రూట్ 23-00, కీర 11-00, ఫ్రెంచ్‌బీన్స్ 44-00, క్యాప్సికమ్ 29-00.

గమనిక: ఈ రోజు ఉదయం 9 గంటల వరకే ఈ ధరలు అమలులో ఉంటాయి. **- ఎల్‌బీనగర్**

రోడ్డుపై గుంతల్లో నిల్చున్న నీరు

అధ్వానంగా కామినేని చౌరస్తా - సీరీస్ దారి

కొత్తపేట: వారం రోజలుగా కురుస్తున్న వర్షానికి కామినేని చౌరస్తా సమీపంలో కాలనీల్లో అంతర్గత దారులు, ప్రధాన రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. తూతూ మంత్రంగా మరమ్మతులు చేపడుతుండడంతో వారం రోజులకే పలుచోట్ల మళ్లీ రోడ్డు గుంతలమయమై ఇబ్బందుల తప్పడంలేదు. కొత్తపేట డివిజన్‌లో కామినేని చౌరస్తా నుంచి సీరీస్ దారిలో గుంతలు ప్రయాణికులను, వాహనదారులను ఇబ్బందులు పెడుతున్నాయి. శివగంగ కాలనీ సమీపంలో రోడ్డు తరచూ ఆర్టీసీ కాలనీ వైపు నుంచి వచ్చే వర్షంనీటితో పాడవుతోంది. అపుడప్పుడు తాత్కాలికంగా మరమ్మతులు చేపడుతున్నా, జీహెచ్ఎంసీ అధికారులు ఈ సమస్యకు శాస్వత పరిష్కారం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. మరమ్మతులు చేపడుతున్నా, నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతోనే ఈ దారిలో సమస్యలు తప్పడంలేదంటున్నారు. గుంతలు పడినచోట్ల మరమ్మతులు సత్వరమే చేయాలని, నాణ్యత, ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలనీ కాలనీల ప్రజలు కోరుతున్నారు.

ఆనంద్‌కు స్వాగతం పలుకుతున్న
యూనియన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సత్యం

ఆర్టీసీ ఎన్‌ఎంయూలో చేరిన బీకేయూ దిల్‌సుఖ్‌నగర్ డిపో కార్యదర్శి

చాదర్‌ఘాట్ : ఆర్టీసీ బీకేయూ దిల్‌సుఖ్‌నగర్ డిపో కార్యదర్శి ఎం.ఆనంద్ సోమవారం నేషనల్ మజ్దూర్ యూనియన్‌లో చేరారు. యూనియన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సత్యం సమక్షంలో ఆనంద్ ఎన్‌ఎంయూలో చేరారు. డిపోలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎన్‌ఎంయూ పోరాడుతుందన్న విశ్వాసాన్ని ఆనంద్ వ్యక్తం చేశారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
రాజు :9985402786

3 నుంచి వెంకటేశ్వరస్వామి ఆలయంలో 'ప్రతీ నోట అన్నమయ్య పాట'

వనస్థలిపురం: వనస్థలిపురం, కమలానగర్‌లోని భూసమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో 'ప్రతీ నోట అన్నమయ్య పాట' నిర్వహిస్తున్నట్లు శ్రీసాయిశృతి మ్యూజిక్ అకాడమీ నిర్వాహకులు తెలిపారు. సెప్టెంబర్ 3 నుంచి 24వరకు ప్రతీ అదివారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ, ప్రదర్శన, అన్నమయ్య పాటల శీర్షికను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వయస్సుతో సంబంధం లేకుండా అందరూ పాల్గొనవచ్చన్నారు. పూర్తి వివరాలకు 8374927736లో సంప్రదించవచ్చు.

సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి, సీపీఎం నేతలు నర్సింహ, భూపాల్ తదితరులు

వీఎంహోం భూమిని రాచకొండ కమిషనరేట్‌కు ఇవ్వడం దుర్మార్గం : వక్తలు

ఎల్‌బీనగర్: విక్టోరియా మెమోరియల్ హోం భూములను రాచకొండ పోలీస్ కమిషనరేట్‌కు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. విక్టోరియా మెమోరియల్ హోం భూముల రక్షణపై సీపీఎం రంగారెడ్డి జిల్లాకమిటీ ఆధ్వర్యంలో కొత్తపేటలోని బాబుజగ్జీవన్‌రామ్ భవన్‌లో సోమవారం రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహోన్నతమైన ఆశయంతో నిజాంనవాబు విక్టోరియా మెమోరియల్‌హోంకు భూములు కేటాయిస్తే పాలకులు తమ స్వార్థం కోసం వాటిని దారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. వీఎంహోం భూములను ఇతరులకు కట్టబెట్టకుండా అనాథల కోసం వసతిగృహాలు, కళాశాలలు, సాంకేతిక శిక్షణ సంస్థలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. వీఎంహోం భూములపై ప్రభుత్వానికి ఎలాంటి అధికారమూ లేదన్నారు. ఆ భూములకు కేవలం కేర్‌టేకర్‌గా వ్యవహరించాలే తప్ప వాటిని ఇష్టానుసారం ఇతరులకు కట్టబెట్టడం తగదన్నారు. రాచకొండ కమిషనరేట్‌కు కేటాయిస్తూ జారీ చేసిన జీఓ నంబర్ 48ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని సమావేశం డిమాండ్ చేసింది. రైతుబజార్ లీజు బకాయిలు రూ.35కోట్లను వెంటనే విడుదల చేయాలని, అనాథ విద్యార్థులకు ఉపయోగపడుతున్న వీఎం హోమ్‌ను అభివృద్ధిచేయాలని సమావేశంకోరింది. వీఎంహోంలో శాశ్వత ప్రాతిపదికన ఉపాధ్యాయులను నియమించాలని, భూములను రీసర్వే చేయించాలని డిమాండ్ చేసింది. వీఎంహోం నిర్వాహణ కమిటీలో పూర్వవిద్యార్థులకు స్థానం కల్పించాలని కోరింది. వీఎంహోం భూములపై ఎవరికీ ఎలాంటి హక్కులూ లేవని వీఎం హోం పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎంఆర్‌సీ సంఘం జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టీడీపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, సీపీఎం రాష్ట్రకార్యదర్శివర్గసభ్యుడు డీజీ నర్సింహ, జిల్లా కార్యదర్శి భూపాల్, వైఎస్ఆర్‌సీపీ ఎల్‌బీనగర్ కోఆర్డినేటర్ బీవీరమణ, కాంగ్రెస్‌పార్టీ ఎస్సీసెల్ చైర్మన్ చిరంజీవి, కేవీపీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎల్లయ్య, టీడీపీ సరూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడుఅరవింద్‌కుమార్, వెంకటగాంధీ, కృష్ణంరాజు, సుందర్ నారాయణ, అశ్విన్‌సింగ్, దళిత సంఘాల జేఏసీ చైర్మన్ ఈదుల పరశురాం, పొన్నాల నర్సింహారావు, కుమార్, సారంగి సంజీవ, సీపీఐ, టీపీఎఫ్, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, టీవీవీ నేతలు, వీఎంహోం పూర్వ విద్యార్థులు ఎంఆర్‌పీఎస్ మహిళా నేతలు, తెలంగాణ జనశక్తి, తెలంగాణ జన జాగృతి ప్రతినిధులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో...

విక్టోరియా మెమోరియల్ హోం భూములను రాచకొండ కమిషనరేట్‌కు కేటాయిస్తూ జారీ చేసిన జీఓ నంబర్ 48ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. కొత్తపేటలోని శివానీ మహిళా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో పీడీఎస్‌యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల అధ్యక్షుడు రియాజ్ అధ్యక్షతన సోమవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రేటర్ హైదరాబాద్ నాయకురాలు అనురాధ మాట్లాడుతూ వీఎంహోం భూములు కాపాడుకోవటం కోసం విద్యార్థి సంఘాలు సమరశీల పోరాటాలు చేయాలన్నారు. టీవీవీ రంగారెడ్డి జిల్లా ప్రధానకార్యదర్శి చిత్రం సైదులు మాట్లాడుతూ అనాథ విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని వీఎంహోం మనుగడ దెబ్బతినకుండా ప్రభుత్వ చర్యలుండాలన్నారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు రాము మాట్లాడుతూ వీఎంహోంలో ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలను కలుపుకుని వీఎంహోం భూముల పరిరక్షణ కోసం ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. సమావేశంలో పీడీఎస్‌యూ ప్రధాన కార్యదర్శి పరుశురాం, టీవీవీ కార్యదర్శి రమణ, ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు మహేష్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి రమాకాంత్, టీవీఎవీ కన్వీనర్ నవీన్, బీసీ విద్యార్థి సంఘం కార్యదర్శి చందు, రంజిత్, నాగరాజు, మౌనిక, రాహుల్, ప్రశాంత్, శ్రీనాథ్, శ్రీను పాల్గొన్నారు.

మాదన్నపేట వాటర్‌ట్యాంకు వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడిని దర్శించుకుంటున్న బీజేపీ యాఖత్‌పురా నియోజకవర్గ కన్వీనర్ నిరంజన్‌యాదవ్. -సైదాబాద్

గడ్డిఅన్నారం గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లో కొలువుదీరిన శివలింగానికి అభిషేకం చేస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు మల్లారెడ్డి తదితరులు

పూజలందుకుంటున్న గణనాథుడు

కొత్తపేట: కొత్తపేట డివిజన్ పరిధిలోని మోహన్‌నగర్ శృంగేరి కాలనీ, సమతాపురి, న్యూ సమతాపురి కాలనీల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో సోమవారం గణనాథుడికి భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. గణేష్ ఉత్సవ సమితి ఎల్‌బీనగర్ కో కన్వీనర్ నీరంకి రవి మోహన్‌నగర్ శృంగేరి కాలనీలో మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేయించారు. పూజల్లో సీనియర్ బీజేపీ నాయకులు, బండ్లగూడ గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధి కటకం నర్సింగ్ రావు, కొత్తపేట కన్వీనర్ కన్నయ్య, ప్రతినిధులు అశోక్, బాపురెడ్డి, మనీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. సమతాపురి కాలనీలో తిరంగ యూత్ అసోసియేషన్ వారి గణేష్ మండపం వద్ద గణపతి హోమం నిర్వహించారు. స్థానికులు, పరిసర కాలనీల వారు హోమ ప్రత్యేక పూజలకు హాజరయ్యారు. ఈ ప్రత్యేక పూజల్లో వార్డు కమిటీ సభ్యులు ప్రవీణ్ గౌడ్, స్థానికులు ఎం.ఎస్.పూజిత, ఆందోల్ సునీల్ కుమార్, ప్రభావతి, ఆచంట వెంకట రమణారావు, వాణిశ్రీ పాల్గొన్నారు. అదే విధంగా న్యూ సమతాపురి కాలనీలో చిన జీయర్‌స్వామి రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన గణనాథుడికి ఉద్వాసన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేషుడిని నిమజ్జనం నిమిత్తం సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌కు తరలించారు.

మైత్రీనగర్‌లో ఏర్పాటు చేసిన గణేశుడికి కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు పూలు నిర్వహించారు. పూజల్లో కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు. -ఎల్‌బీనగర్

ఓల్డ్‌మలక్‌పేటలోని సాయిగణేశ్ భవన్ ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన విఘ్ననాథునికి పూజలు చేస్తున్న శ్రీపోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, కమిటీ అధ్యక్షుడు రవికుమార్ తదితరులు. -చాదర్‌ఘాట్

శృంగేరీ కాలనీలో గణేశ్ మండపాన్ని సందర్శించిన భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులు

వాణినగర్ గణనాథుడిని దర్శించుకుంటున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్

నిమజ్జనానికి తరలిన గణనాథులు

దిల్‌సుఖ్‌నగర్: ఆది, సోమవారాల్లో సరూర్‌నగర్ మినీట్యాంక్‌బండ్‌లో జోరుగా నిమజ్జనం గావించారు. సెలవు దినం కావడంతో ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు నిమజ్జనానికి పెద్ద ఎత్తున మినీట్యాంక్ బండ్‌కు తరలివచ్చాయి. యువతీ, యువకులు సరూర్‌నగర్ చెరువుకట్టపై డ్యాన్సులు వేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మండపాలలో ప్రతిష్టించిన భారీ విగ్రహాలు తక్కువ సంఖ్యలో నిమజ్జనానికి తరలివచ్చాయి. ముఖ్యంగా ఇళ్లలో ప్రతిష్టించిన ఏకదంతుని ప్రతిమలను నిమజ్జనం చేసేందుకు ఎక్కువ మంది భక్తులు మినీట్యాంక్‌బండ్‌కు తరలివచ్చారు. మూడో రోజు కూడ గణనాథని విగ్రహాలు బాగానే వస్తాయని భావించిన అధికారులు అందుకు తగ్గట్లు రెండు క్రేన్‌లను అందుబాటులో ఉంచారు. సాయంత్ర 5 గంటల నుంచి ఒక్కొక్కటిగా నిమజ్జన వాహనాలు సరూర్‌నగర్ చెరువుకట్టపైకి క్యూ కట్టాయి.

పటిష్ఠ బందోబస్తు..

మూడవ రోజు నిమజ్జనాన్ని పురస్కరించుకుని సరూర్‌నగర్ మినీట్యాంక్ బండ్‌పై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సరూర్‌నగర్ పోలీసులు పటిష్ఠ బందోబస్తు చేపట్టారు. అదేవిధంగా పెద్ద విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు కట్టపై రెండు క్రేన్‌లను ఏర్పాటు చేశారు. పోలీసు సిబ్బందితో పాటు పలు శాఖల అధికారులు కట్టపై తిష్ట వేశారు. ఎల్‌బీనగర్ జోన్ డీసీపీ ఎంవీరావు, ఏసీపీ వేణుగోపాల్‌రావుల పర్యవేక్షణలో సరూర్‌గనర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.లింగయ్య ఆధ్వర్యంలో నలుగురు ఎస్ఐలు, 30 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు చేపట్టారు. దీంతో పాటు నిమజ్జనానికి తరలివచ్చే ప్రాంతాల్లో సుమారు 60 మంది సిబ్బందితో పికెట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిమజ్జన ఏర్పాట్లను జీహెచ్ఎంసీ ఉపకమిషనర్లు సరోజ, విజయకృష్ణ సోమవారం పరిశీలించారు. బండ్‌పై పడిన చెత్తను చూసి శానిటరీసూపర్‌వైజర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు చెత్తను తరలించాలని ఆదేశించారు. అనంతరం క్రేన్‌ల పని తీరును పరిశీలించారు.

సరూర్‌నగర్ పోలీసులు నిమజ్జన ఏర్పాట్లకు సంబంధించి జీహచ్‌ఎంసీ, విద్యుత్, జలమండలి, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో రెండు సార్లు కో-ఆర్డినేషన్ సమావేశాలు నిర్వహించడం సత్ఫలితాన్నిచ్చింది.

ట్రాఫిక్ పోలీసుల స్పెషల్‌డ్రైవ్

305 కేసుల నమోదు

చాదర్‌ఘాట్: మలక్‌పేట ట్రాఫిక్ పోలీసులు సోమవారం నిర్వహించిన స్పెషల్‌డ్రైవ్‌లో నిబంధనలు ఉల్లంఘించిన 305 మందిపై కేసులు నమోదు చేశారు. మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె.వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో 8 బృందాలతో కూడిన 50 మంది సిబ్బందితో చాదర్‌ఘాట్, గడ్డిఅన్నారం చౌరస్తా, శ్రీపురంకాలనీ బస్టాపు సమీపంలో, ముసారాంబాగ్ ఆర్టీఏ కార్యాలయం ఎదుట ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఉదయం 11 నుంచి మధ్యా హ్నం 2గంటల వరకు, సాయంత్రం 4నుంచి 6గంటల వరకు నిర్వహించిన స్పెషల్‌డ్రైవ్‌లో 305 మంది వాహనాదారులపై కేసులు నమోదు చేశారు. ఇందులో 290 మంది ద్విచక్రవాహనాదారులు హెల్మెట్ లేకుండా వాహనాలను నడుపుతూ పట్టుబడగా, 15 మంది వాహనాదారులు డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనం నడుపుతున్న వారు. వీరిపై ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు నమోదు చేయడంతోపాటు ట్రాఫిక్ ఉల్లంఘన పాయింట్లు కూడా నమోదయ్యాయని మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె.వెంకట్‌రెడ్డి తెలిపారు. ట్రాఫిక్ ఉల్లంఘించిన వాహనదారులు జరిమానాలు చెల్లించుకుండా సంచరిస్తున్న మరికొన్ని వాహనాలను పరిశీలించి పెండింగ్‌లో ఉన్న సుమారు లక్ష రూపాయల వరకు జరిమానాలను కట్టించారు.

ఒకే రోజు 600 చలాన్లు...

మలక్‌పేట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ వాహనాలను నడుపుతున్న 600 మందిపై కెమెరాల ద్వారా చలాన్లు విధించారు. కెమెరాల చలాన్లను విధించిన వాహనాదారులపై ట్రాఫిక్ పాయింట్లు కూడా నమోదయ్యాయని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె.వెంకట్‌రెడ్డి తెలిపారు.